# ఆసక్తి

## రాబోవు తరాలకు
## శిష్యత్వము కొరకు
## 7 నిబద్ధతలు

డేవిడ్ మైఖేల్

Truth:78

# ఆసక్తి

## రాబోవు తరముల
## శిష్యత్వము కొరకు
## ఏడు నిబద్ధతలు

డేవిడ్ మైఖేల్

Truth:78

*Zealous:*
*7 Commitments for the Discipleship of the Next Generations*

by David Michael

TELUGU
© 2023 Truth78.

Production: English

Managing Editor: Steve Watters

Designers: Daniel Carroll (cover) and Laura Johns (interior)

Editorial Review: Karen Hieb, Sally Michael, Sherri Moran, Jill Nelson, and Candice Watters Theological Review: Gary Steward

All rights reserved. No part of this publication may be reproduced in any form without written permission from Truth78.

Scriptures are taken from The Holy Bible Telugu - OV- The Bible Society of India version

Used by permission. All rights reserved.

ISBN: 978-1-952783-64-7

Truth.78

*Equipping the Next Generations to Know, Honor, and Treasure God*

Truth78.org
info@Truth78.org
(877) 400-1414

రాబోవు తరముల యొక్క శిష్యత్వము కొరకు
ప్రయాసపడుతున్న పరిచారకులకు

అంకితం

*నా జనులారా, నా బోధకు చెవియొగ్గుడి.*
*నా నోటిమాటలకు చెవియొగ్గుడి.*
*నా నోరు తెరచి ఉపమానము చెప్పెదను.*
*పూర్వకాలపు గూఢవాక్యములను నేను తెలియజెప్పెదను.*
*మాకు తెలిసిన సంగతులను*
*మా పితరులు మాకు వివరించిన సంగతులను చెప్పెదను.*
*యెహోవా స్తోత్రార్హ క్రియలను*
*ఆయన బలమును ఆయన చేసిన ఆశ్చర్యకార్యములను*
*దాచకుండ వాటిని వారి పిల్లలకు మేము చెప్పెదము.*
*రాగల తరములలో పుట్టబోవు పిల్లలు దాని నెరుగునట్లును*
*వారు లేచి తమ పిల్లలకు దానిని వివరించునట్లును*
*వీరును దేవునియందు నిరీక్షణ గలవారై*
*దేవుని క్రియలను మరువకయుండి*
*యథార్థహృదయులు కాక దేవుని విషయమై స్థిరమనస్సు*
*లేనివారై తమ పితరుల వలె తిరుగబడకయు మూర్ఖతయు*
*తిరుగుబాటును గల ఆ తరమును పోలియుండకయు*
*వారు ఆయన ఆజ్ఞలను గైకొనునట్లును*
*ఆయన యాకోబు సంతతికి శాసనములను నియమించెను.*
*ఇశ్రాయేలు సంతతికి ధర్మశాస్త్రము ననుగ్రహించెను.*
*మన పితరులు తమ పుత్రులకు దానిని*
*తెలుపవలెనని వారికాజ్ఞాపించెను.*

కీర్తన 78:1–8

# విషయసూచిక

మొదటి భాగము: ఆసక్తి అనగా ఏమిటి?
దానికి అంత ప్రాముఖ్యత ఎందుకు? ....................................9

రెండవ భాగము: రాబోవు తరములవారి శిష్యత్వము కొరకు
ఏడు నిబద్ధతలు............................................................ 25

1 – రాబోవు తరముల విశ్వాసము కొరకు లేఖనానుసారమైన
దర్శనమును హత్తుకొనుట ........................................................ 27

2 – సంఘమునకు మరియు గృహమునకు మధ్య దృఢమైన
సంబంధమును పెంపొందించుట ........................................................ 41

3 – దేవుని సంకల్పమంతటి యొక్క వెడల్పు,
మరియు లోతును గూర్చి ఉపదేశించుట ............................................ 53

4 – యేసు క్రీస్తు యొక్క మహిమ సువార్తను ప్రకటించుట ............................ 63

5 – మనస్సుకు హృదయమునకు మరియు
చిత్తమునకు శిక్షణనిచ్చుట ........................................................ 73

6 – దేవుని సార్వభౌమత్వపు కృప మీద
ఆనుకొని ప్రార్థించుట ........................................................ 87

7 – దేవుని మహిమ కొరకు దేవుని
ఆరాధించుటను ప్రోత్సహించుట ........................................................ 97

మూడవ భాగము: అధైర్యపడవద్దు ........................................................ 109

**కృతజ్ఞతలు** .................................................................................... 119

**అనుబంధం 1** .................................................................................... 121
నిబద్ధతలను బలపరచు వనరులు

**అనుబంధం 2** .................................................................................... 125
రాబోవు తరములను గూర్చిన దర్శనము

**అనుబంధం 3** .................................................................................... 135
ప్రాముఖ్యమైన 10 సువార్త సత్యములు

**అనుబంధం 4** .................................................................................... 139
ఒక తరమువారు మరియొక తరములవారి యెదుట
నీ క్రియలను కొనియాడుదురు

Truth 78 **గురించి** .................................................................................... 149

# ఆసక్తి

రాబోవు తరముల యొక్క శిష్యత్వము కొరకు
ఏడు నిబద్ధతలు

# ఆసక్తి అంటే ఏమిటి?
# దానికి అంత ప్రాముఖ్యత ఎందుకు?

**లోతుగా ఆలోచిస్తే** మనము ఆశ్చర్యపోతాము. మన పిల్లలకు మనము బైబిల్ ఇస్తాము, సత్యమును ఉపదేశిస్తాము, ఆలోచింపజేసే ప్రశ్నలను అడుగుతాము, ప్రార్థనలో నడిపిస్తాము, మంచిని ధృవీకరిస్తాము, పాపమును ఎదిరిస్తాము, అనుసరించునట్లు మంచి ఉదాహరణలను చూపిస్తాము, మంచి స్నేహితులను కనుగొనుటకు ఉపకరిస్తాము. అయితే ఇవన్నీ జరిగిన తరువాత, 'మనం చేస్తున్నదంతా వారిలో నిజంగా పనిచేస్తోందా?' అని ఒకసారి మనము లోపలికి తొంగి చూస్తే మనము తప్పక ఆశ్చర్యపోతాము.

వారు బైబిల్ చదువుతారు, అంతేకాదు దానిలోని కొన్ని భాగములను కంఠస్థము కూడా చేస్తారు, సత్యమును నమ్ముచున్నామని కూడా చెబుతారు, మనమడిగిన ప్రశ్నలకు మంచి జవాబులిస్తారు, ప్రార్థన చేస్తారు, మంచి పనులు చేస్తారు, తమ పాపమును ఒప్పుకొంటారు, మనలను మాదిరిగా చేసికొని అనుసరిస్తారు, మంచి స్నేహితులను కూడా కలిగియుంటారు. కానీ మనము సరిగా చూచినప్పుడు లేక ఆలోచించినప్పుడు 'ఈ ఫలములు నిలిచివుంటాయా?' అని మనకు సందేహము కలుగక తప్పదు.

భక్తిగల తల్లిదండ్రులు ఇంటి పనులతోను, పాఠశాల తదితర పనులతోను, సామాజిక కార్యకలాపములతోను అలసిపోయి కూడా వారి పిల్లలు ఆత్మీయంగా వర్థిల్లుటను కన్నులారా చూడాలనే ఆశతో వారికి ఉత్తమమైన అవకాశములను ఏర్పాటు చేసి వారిని ఎంతో నమ్మకముగా సండేస్కూలుకు తీసుకొని వచ్చుటను మనము గమనిస్తాము. అయితే లోతుగా మనము ఆలోచించి చూచినప్పుడు, వారి తీరికలేని జీవితపు ఇరుకు సందులలోకి చొచ్చుకు వెళ్ళిన దేవుని వాక్యము, 'దేవుని యందును ఆయన వాక్యమునందును వారికి గల నమ్మకమును కొనసాగించుటకు సరిపోతుందా?' అని అనుకోకుండా ఉండలేము.

యువకులు యౌవనస్థుల కూడికలకు, ఆరాధనకు, స్తుతి గానములు పాడుటకు, నిత్యజీవమునిచ్చు మాటలను వినుటకు వెళతారు. ఆ సమయములో వారి హృదయాల లోను మనసులలోను ఉండేది కేవలము మంచి దుస్తులను ధరించి ప్రత్యేకముగా

కనబడాలనే ఆశ, సామాజిక మాంద్యము యొక్క ఆకర్షణ, స్నేహితులు కలిగి యున్నవాటిని గూర్చిన ఆపేక్ష, తమ హృదయములను దోచుకొన్నవారిచే తృణీకరింప బడుదుమేమో అన్న భయము మాత్రమే. వీటిని గూర్చి మాత్రమే వారు ఆలోచిస్తారు తప్ప, క్షణమాత్రముండు తమ జీవితము యొక్క అంతమును గూర్చి అసలు ఆలోచించరు. వీటిని గూర్చి మనము లోతుగా ఆలోచించినప్పుడు వారు వింటున్న దేవుని వాక్యము మరియు వారు పాడుచున్న కీర్తనలు దారి మళ్లిన వారి హృదయముల లోనికి లోతుగా చొచ్చుకుపోయి వారిని 'క్రీస్తు స్వరూపము లోనికి మార్చుతాయా?' అని మనకు అనుమానము కలుగక మానదు.

ఈ లోకపు అబద్దములకు తాము వినిన 'సత్యము'ను అమ్మివేసి, ఆ అబద్దము లతో ఎదుగుచూ, అబద్ధపు జీవితాలు జీవిస్తున్న తమ పిల్లలను చూచి గుండెలు పగిలేటట్లు ఏడుస్తూ నిట్టూర్పులు విడిచే తల్లిదండ్రులు నిరంతరం మనకు కనిపిస్తూ ఉంటారు.

తమ పిల్లలు నిత్యజీవమునిచ్చు 'ఇరుకు మార్గము' నుండి వైదొలగి నాశనమునకు నడిపించు సువిశాలమైన పాపపు మార్గములలో జీవించుటను చూచి కుమిలిపోతున్న తల్లిదండ్రుల రోదనలు అనునిత్యం మనకు వినిపిస్తూ ఉంటాయి.

తమ పిల్లల నోటనుండి దేవుని తిరస్కరించు మరియు తమ జీవితాలలోని శూన్యతను సూచించు కఠినమైన మాటలు వచ్చుటను విని వాటిని నమ్మలేక దిగ్భ్రాంతి నొందుచున్న తల్లిదండ్రులను ఎల్లప్పుడూ మనము గమనిస్తూనే ఉంటాము.

మనము మన పిల్లలకు పద్ధతిగా వివాహములను జరిపిస్తాము. ఆ బిడ్డలు తమకు పుట్టిన అందమైన పిల్లలు పెరిగి పెద్దవుతున్నప్పుడు వారిని సంఘ కార్యకలాపాలలో చురుకుగా పాల్గొనేలా చేస్తుంటారు, తమ వృత్తులలో కొనసాగుతూనే తమ పిల్లలకు నీతి మాటలు బోధిస్తూ నీతియుక్తమైన పనులను చేస్తూ మాదిరి జీవితాలను వారి యెదుట ప్రదర్శిస్తుంటారు. కాని, వీటన్నిటి తరువాత తమ పిల్లలు వారికి బోధింపబడిన నీతిగల పనులనే చేస్తున్నారా లేదా, వారిలో రక్షణకరమైన విశ్వాసమున్నదా లేదా, అని వారికి ఆశ్చర్యము కలుగక మానదు.

ఇవన్నీ లోతుగా ఆలోచించినప్పుడు, మన ఇంట పెరుగుతున్న పిల్లలు సంఘ కార్యక్రమములలో చురుకుగా పాల్గొంటూ, క్రమంగా తరగతి గదులలో కూర్చుంటూ, క్రీస్తును హత్తుకొని, 'ఆయనే మన మహదైశ్వర్యము' అని ఆయనను ఆసక్తితో వెంబడించువారి గుంపులో ఉండుటను చూసినప్పుడు మనకు మహానందము కలుగుతుంది. అలా కాక, వారు తమ నిత్యానందమునకు ఆధారమైన దానిని

తిరస్కరించి, తాము ఎన్నటికీ కనుగొనలేని ఐశ్వర్యమును వెదకు సమూహముతో కలిసి తిరుగుతుంటే మనకు ఆనందము కలుగుతుందా?

మన పిల్లలు అనంతమైన జ్ఞానమును వెదకుటను చూసి ఆనందిస్తున్నామా, లేక దుష్టుల మార్గమును అనుసరించుటను చూచి ఆశ్చర్యపోతున్నామా? మన పిల్లలు నీతిమంతుల సభలో ఉంటున్నారా లేక అపహాసకులతో కలసి కూర్చుంటున్నారా? వారు జీవమునిచ్చు దేవుని వాక్యములోనికి బలముగాను లోతుగాను వేరుపారి స్థిరముగా నిలుచు సింధూర వృక్షమును పోలిన వారుగా ఉన్నారా లేక నీరు లేని లోక విధానమును అనుసరించుచు 'తీర్పు' అను గాలికి కొట్టుకొని పోవు చెత్తవలె ఉన్నారా? వారు క్రీస్తు స్వాతంత్ర్యమందు నిలిచివున్నారా లేక క్షమాపణ లేని పాపపు శిక్షావిధిలో మునిగిపోతున్నారా? వారు దేవుని సన్నిధి వెలుగులో ఆనందిస్తున్నారా లేక నిత్యమైన అంధకారములో నాశనమైపోతున్నారా? వారు మన రక్షకుడైన రాజును గూర్చి నిత్యము స్తుతి గానములు చేస్తున్నారా లేక ఆత్మలకు శత్రువైన సాతానుడితో కలసి ఏడ్పును పండ్లు కొరుకుటయు ఉండు నిత్యాంధకారములో తమ నిత్యత్వమును గడిపేందుకు సిద్ధపడుతున్నారా?

దశాబ్దాలపాటు నేను క్రైస్తవ తల్లిదండ్రులతోను, పిల్లల పరిచర్య చేయు వాలంటీర్లతోను, యువ నాయకులతోను, ఉపదేశకులతోను, సంఘ కాపరులతోను, నా తోటి పనివారితోను ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుతూ వచ్చాను. వారిలో ఇంచుమించు అందరు కూడ తమ గృహములలోను సంఘములలోను పెరుగుచున్న పిల్లల ఆత్మలను గూర్చి శ్రద్ధ కలిగియున్నట్లుగా నేను గమనించాను. వారందరు కూడ తమ పిల్లలు క్రీస్తునందు విశ్వాసముంచాలనీ, ఆయనను వెంబడిస్తూ ఆయన బోధలకు విధేయత చూపిస్తూ జీవించాలనీ కోరుకొంటున్నారు.

తమ పిల్లల జీవితాలలో దేవుని వాగ్దానములన్నీ నెరవేరాలనీ, తమ పిల్లలు నిత్యజీవమును పొందాలనీ వారంతా కోరుకొంటున్నారు. అంతకన్నా ఎక్కవయినది వారికి మరేది ఉండదు. అయినను, వారిలోని అనేకులలో తమ పిల్లల ఆత్మలను గూర్చిన బాధ్యత మరియు భారము ఉండవలసినంతగా ఉండనట్లు నేను గమనించాను. పిల్లలు ఆత్మలో వర్ధిల్లుటకు వారిలో అందరు శ్రద్ధ తీసికొనుటలేదు, కొందరు మాత్రమే శ్రద్ధ వహిస్తున్నారు. గడచిపోతున్న వారి ఆయుష్కాలము యొక్క దినములను లెక్కించునట్లు వారు తమ పిల్లలను ప్రభావితము చేయుట లేదు. కఠిన హృదయము వలన కలుగు ప్రమాదమును గూర్చి హెచ్చరించుటకు అనేకులు సమయమును కేటాయించుట లేదు.

తమ పిల్లలకు సత్యమును గూర్చి ఎలా బోధించాలో ఎక్కువమందికి తెలియదు. ఈ విషయములో వారికి ఒక ప్రణాళిక లేదు. ఈ విషయమై 'సండే స్కూల్ సరిపోతుంది' అని అనేకులు భావిస్తున్నారు. మరి కొంతమందయితే 'క్రైస్తవ గృహము చాలు' అని అనుకొంటున్నారు. 'క్రైస్తవ స్నేహితుల ప్రభావము సరిపోతుంది' అని ఇక కొంతమంది అనుకొంటున్నారు. ఎక్కువమంది సంఘములోనూ గృహములలోనూ ఇవ్వవలసినవాటికి కాక ఇతర అంశములకు ప్రాధాన్యతనిస్తున్నారు. అనేకమంది పిల్లలు భయము చేత అచేతనులై, తల్లిదండ్రుల పరిస్థితుల వలనను, వారి నుండి తగినంత సహకారము జ్ఞానము సూచనలు ప్రోత్సాహము లేకపోవుట వలనను క్రుంగిపోతున్నారు. చాలమందిలో దేవుని వాక్యమును గూర్చిన ఆకలి గానీ ఆసక్తి గానీ లేవు. అయినను వారు దానిని గూర్చి ఏమియు చింత లేకుండా ఉన్నారు. 'ఆత్మను కలిగియుండుట లేదా లేకపోవుట అనేది ఒక దశ మాత్రమే, దానిని గురించి ఎక్కువగా పట్టించకోవలసిన పనిలేదు' అని అనేకులు కొట్టిపారేస్తున్నారు. 'వారే మారుతారు, చివరకు మా పిల్లలు బాగానే ఉంటారు' అని చాలామంది తలంచు చున్నారు. ఈ లోకసంబంధమైన వాటిని సంపాదించుకొనుటలో చాలామంది తమ పిల్లలకు సహాయము చేస్తున్నారే తప్ప, వారి ఆత్మ ఎదుర్కొనైయున్న ప్రమాదమును మరచిపోతున్నారు.

చాలమంది తల్లిదండ్రులలో రాబోవు తరమువారిని క్రీస్తు శిష్యులనుగా చేయాలనే ఆసక్తి లేదు. కాని, అలాంటి ఆసక్తి తల్లిదండ్రులలో నిజంగా ఉన్నట్లయితే, అది రాబోవు తరమువారిలో గుర్తించదగినంత మార్పును తప్పక తీసుకొనిరాగలదు. ఇది వాస్తవం.

## ఆందోళన కలిగించే విషయం

'సంఘములో పెరుగుచున్న పిల్లలలో 50 నుండి 90 శాతంమంది, తాము పెరిగి పెద్దవారై తమ ఇండ్ల నుండి వెళ్ళిపోయిన తరువాత సంఘమునకు రారు'[1] అను ఆందోళన కలిగించు గణాంకములను మేము గడచిన ఇరవై సంవత్సరములుగా చూస్తూనే ఉన్నాము. 2003 లో జార్జి బర్న ఆత్మానుసారమైన ప్రభావమును, దానిని తరువాతి రాబోవు తరముపై చూపుటలో సంఘము యొక్క వైఫల్యతను వివరించుట

1 యవ్వనస్థులు క్రైస్తవ్యాన్ని విడిచివెళ్ళడం గురించి మరిన్ని వివరాలకు https://coldcasechristianity.com/writings/are-young-people-really-leaving-christianity/ వెబ్‌సైట్‌లో చూడగలరు.

మాత్రమే గాక, దానిని ప్రోత్సహించుటకు అవసరమైన నియమములను తెలియచేసి కార్యసాధకమైన వ్యూహములను కూడా సూచించాడు.

బర్న ప్రతిపాదించిన వాటిలో కొన్ని 'ఫలితాలను సాధించుటకు' అత్యవసర మైనవిగా కనిపిస్తున్నాయి. తమ పిల్లలు సానుకూలమైన అనుభవాలు కలిగివుండుటకు ఉన్నతమైన విలువలు కలిగిన ఒక సంఘమునకు[2] సమీపముగా ఉంటే సరిపోతుందని లక్షలాదిమంది తల్లిదండ్రులు కోరుకొంటున్నట్టుగా అతడు అభిప్రాయపడ్డాడు. పిల్లల మరియు యౌవనస్థుల కూడికలకు అవసరమైన నిధులను ఖర్చుచేసి వారిని ఆకర్షించుటకు సామర్థ్యముగల సభ్యులు ఉంటే చాలునని స్థానిక సంఘములు అనుకొంటున్నాయి. రాబడి, ఎక్కువ బడ్జెట్, ఎక్కువ సిబ్బంది ఉంటే పిల్లలను పెద్ద వాళ్లయ్యేంతవరకు సంఘములో నిలిపివుంచవచ్చునని వారు భావిస్తున్నారు. నాణ్యతతో కూడిన కార్యక్రమాలు కుటుంబాలను సంఘమునకు ఆకర్షిస్తాయని అనేక సంఘాలు భావిస్తున్నాయి. అట్టి సంఘములలో అనేక సంఘములు ఇంకను రక్షణ పొందనివారికి సువార్త సందేశమును అందించే సువార్తికులను పంపిస్తే చాలుననే ఆలోచనలో ఉన్నాయి. అయితే దురదృష్టవశాత్తూ అవి మంచి ఫలితాలనివ్వక పోవుటయేగాక సంఘము దిగజారే స్థితిని కల్పిస్తున్నాయి. కారణము వారు పిల్లలను సిద్ధపరచుట మరియు క్రీస్తు శిష్యులనుగా చేయుట అను అంశములకు ప్రాధాన్యతనివ్వటం లేదు. వారు కార్యక్రమముల నాణ్యతకు గుణమునకు కాక సంఖ్యకు మాత్రమే ప్రాధాన్యత నిస్తున్నారు.

ఇలాంటి కార్యక్రమములను ఎన్నింటినో చేపట్టవచ్చును. కాని, ఇవి పిల్లల ఆత్మీయ ప్రగతికి ఆటంకము[3] కలుగజేసేవిగా ఉండకూడదు:

> *చాలా దేశములలో నూతన జన్మ అనుభవము కలిగి, సంఘమునకు క్రమముగా హాజరవుతూ, సంఘములో "స్తంభములు"గా పిలువబడే తల్లిదండ్రులు తమ తల్లిదండ్రులు తమకు ఏమి చేసారో, వాటినే తమ పిల్లలకు చేస్తున్నారు. వారు తమ పిల్లలను సంఘముల వద్ద దింపి, ఆ పిల్లల మనసులను ఆత్మానుసారముగా తీర్చిదిద్దే బాధ్యతను నిపుణులైన మత పెద్దలకు అప్పగించి వెళుతున్నారు. తమ పిల్లలను సంఘమునకును,*

---

2 George Barna, *Transforming Children into Spiritual Champions: Why Children Should Be Your Church's #1 Priority* (Ventura, Calif: Regal Books, 2003), 40-41

3 పుస్తకంలో నుండి 42

*సంఘ కార్యక్రమములకును అనుసంధానం చేస్తే సరిపోతుందని ఆ తల్లిదండ్రులు అనుకొంటున్నారు. "నా తల్లిదండ్రులు నా విషయములో అదే చేసారు, అందువలననే నేను మంచిదాననయ్యాను,[4] నా పిల్లలు కూడా అంతే" అని సంతోషముగా తెలియచేసింది ఒక పిల్లవాడి తల్లి. మేము జరిపిన పరిశోధన అంతటా ఈ మాటలే ప్రతిధ్వనిస్తున్నాయి.*

ఈ సత్యములను పత్రముల ద్వారా తెలియచేయుట మరియు వాటికి పరిష్కారమును చూపుట వంటివి పరిస్థితిని మెరుగుపరచలేకపోయాయి. బర్న తన అన్వేషణ ద్వారా కనుగొన్న సత్యములను ప్రచురించిన తరువాత పరిస్థితి మరింత హీనస్థితికి దిగజారింది. సంఘములకు క్రమంగా హాజరయ్యేవారిపై జరిపిన పరిశోధన ఒక ప్రధాన వార్తను ఈ విధముగా ప్రచురించింది: "అమెరికా దేశములో క్రైస్తవ్యము చాల వేగముగా క్షీణించిపోతున్నది."[5] ఈ విషయాన్ని గురించి లోతుగా అధ్యయనము చేసిన ఆల్బర్ట్ మెహ్లర్ ఇలా వ్యాఖ్యానించాడు: "ఈ తరమువారిని నిశితంగా పరిశీలించి చూస్తే, కేవలము 49% మాత్రమే తమ్మును తాము క్రైస్తవులమని చెప్పుకొంటున్నారు. అమెరికా దేశపు గత తరములతో పోల్చి చూస్తే ఇది చాలా తక్కువగా కనిపిస్తోంది."[6]

పరిస్థితి ఈ విధముగా మారుటకు కారణము నిధుల కొరత ఎంత మాత్రము కాదు, ప్రేరణ లేకపోవుట. ఇటువంటి దయనీయమైన పరిస్థితిలో సంఘమునకును తల్లిదండ్రులకును కావలసింది ఒక్కటే – అదే 'ఆసక్తి'. బైబిలు గ్రంథము అదే ప్రబోధిస్తోంది.

## దేవుడు 'ఆసక్తి'ని అపేక్షిస్తున్నాడు

రాబోవు తరమువారిని రాజులకు రాజైన క్రీస్తు శిష్యులనుగా తర్ఫీదు చేయుటలో మనము ఆసక్తి కలిగియుండాలని ఆదికాండము మొదలుకొని ప్రకటన వరకు బైబిల్ మనలను హెచ్చరించుచున్నది. తల్లిదండ్రులు తమ పిల్లలకు అభ్యసింపచేయాలని ద్వితీయోపదేశకాండము 6వ అధ్యాయములో దేవుడు ఇశ్రాయేలు ప్రజలకు ఆజ్ఞాపించినట్టుగా మనము చూస్తున్నాము. ఈ ఆజ్ఞ ఇవ్వబడిన సందర్భమును చూస్తే

---

4 పుస్తకంలో నుండి 78

5 "In U.S., Decline of Christianity Continues at Rapid Pace," https://www.pewforum.org/2019/10/17/in-u-s-decline-of-christianity-continues-at-rapid-pace/

6 మిలీనియల్స్‌లో ఆల్బర్ట్ మోహ్లర్ పేర్కొన్నాడు. "పెద్ద అంశం... చర్చికి హాజరు కానివారి సంఖ్య పెరగడం 1980లలో మరియు 1990ల చివరలో జన్మించిన వ్యక్తులు మరియు వారి సంఖ్య తగ్గడం" https://albertmohler.com/2019/10/22/briefing-10-22-19

మొట్టమొదటిగా అది దేవుని గురించిన 'ఆసక్తి'కి సంబంధించినదిగా తెలుస్తుంది: "నీ పూర్ణ హృదయముతోను నీ పూర్ణ ఆత్మతోను నీ పూర్ణ శక్తితోను నీ దేవుడైన యెహోవాను ప్రేమింపవలెను" (6:5). రెండవదిగా, అది ఆయన వాక్యము పట్ల 'ఆసక్తి'కి సంబంధించినదిగా కనిపిస్తుంది: "నేడు నేను నీకాజ్ఞాపించు ఈ మాటలు నీ హృదయములో ఉండవలెను" (6:6). మూడవదిగా, అది శిష్యులనుగా చేయుట పట్ల 'ఆసక్తి'కి సంబంధించినదిగా అర్థమవుతుంది: "నీవు నీ కుమారులకు వాటిని అభ్యసింపచేయవలెను" (6:7).

క్రొత్త నిబంధనలో పౌలు రోమాలో ఉన్న విశ్వాసులకు వ్రాస్తూ, "పరిశుద్ధమును దేవునికి అనుకూలమునైన సజీవ యాగముగా మీ శరీరములను సమర్పించుకొనుడని" (రోమా 12:1) వారికి ఆదేశించాడు. ఆ తరువాతి మూడు అధ్యాయములు "పరిశుద్ధమును దేవునికి అనుకూలమునైన సజీవయాగము"ను గూర్చి వివరిస్తున్నాయి. వాటిలో, "ఆసక్తి విషయములో మాంద్యులు కాక, ఆత్మయందు తీవ్రత గలవారై, ప్రభువును సేవించుడి" (రోమా 12:11) అని పౌలు రోమాలోని సంఘమును ప్రేమతో హెచ్చరించిన మాటలు కూడా ఉన్నాయి. ప్రభువు సేవలో 'ఆసక్తి' మరియు 'తీవ్రత' అవసరము. ఎందుకంటే, అట్టి సేవ మాత్రమే పరిశుద్ధముగాను దేవునికి అనుకూలముగాను ఉంటుంది.

లేఖనములలో 'ఆసక్తి' అంటే కేవలము 'అత్యుత్సాహము' కాదు. అది దేవుని యెడల ఆయన మహిమార్థమై కలిగియుండు పట్టుదల మరియు శ్రద్ధ. ఇవి దేవుని మహిమార్థము మండే గుండెల్లోంచి పెల్లుబికి వచ్చే ఉజ్జీవ జ్వాలలు. ఇవి సువార్తీకరణలోను, శిష్యులనుగా చేయుటలోను, పరిచర్య చేయుటలోను, సత్క్రియలు చేయుటలోను విరాజిల్లే అగ్ని మంటలు. ఇవి అదుపుచేయజాలని ఆరని మంటలు.

ఆసక్తి లేకుండుటను దేవుడు ద్వేషిస్తాడు. ఈ భావాన్ని లవొదికయ సంఘముతో ఆయన పలికిన మాటలలో మనము స్పష్టంగా చూడగలము: "నీ క్రియలు నేనెరుగుదును. నీవు చల్లగానైనను వెచ్చగానైనను లేవు. నీవు చల్లగానైనను వెచ్చగానైనను ఉండిన మేలు. నీవు చల్లగానైనను వెచ్చగానైనను ఉండక, నులివెచ్చగా ఉన్నావు గనుక నిన్ను నేను నా నోటనుండి ఉమ్మివేయ నుద్దేశించుచున్నాను" (ప్రకటన 3:15-16).

దేవుడు తనను గూర్చిన సత్యమును రాబోవు తరములకు అందించుటకు ఆసక్తి కలిగియున్నట్లు లేఖనములలో మనము చూడగలము. మన ఆసక్తి కేవలము దేవుని చిత్తములో సాగుట మాత్రమే కాదు, 'ఆయనను మాదిరిగా తీసుకొని ఆయన అడుగు జాడలలో నడచుట కూడ' అని రాబోవు అధ్యాయములలో మనము చూడ గలము.

## రాబోవు తరముల శిష్యత్వము కొరకై ఏడు నిబద్ధతలు

దేవుని వాక్యంలో ఏమి వ్రాయబడి వుందో, నా నలభై సంవత్సరాల పరిచర్యలో నేను ఏమి ఫలితాలు చూసానో, వాటిని ఆధారము చేసికొని రాబోవు తరముల శిష్యత్వము కొరకై ఏడు ప్రాముఖ్యమైన నిబద్ధతలు అవసరమని నేను అభిప్రాయ పడుతున్నాను. ముందున్న ఏడు అధ్యాయాలలో ఆ ఏడు నిబద్ధతలను గురించి మనము సవివరంగా ధ్యానించనైయున్నాము.

ఈ ఏడు నిబద్ధతలు చాల క్లిష్టమైనవనీ, 'ఆసక్తి' లేకుండా అవి ఫలభరితం కావనీ నేను విశ్వసిస్తున్నాను. దాదాపు మూడు దశాబ్దాలుగా రాబోవు తరముల శిష్యత్వమును గురించిన దర్శనములో నేను కొనసాగుతున్నాను. నాలాంటి దర్శనమే కలిగిన తల్లిదండ్రులతోను సంఘ నాయకులతోను కలిసి అనేక సంవత్సరాలుగా నేను ఈ పరిచర్యలో నిమగ్నమైయున్నాను. ఈ పరిచర్యకు 'దర్శనము' అవసరమని నేను గాఢంగా విశ్వసిస్తాను. అందుకే ఈ ఏడు నిబద్ధతలలో "లేఖనానుసారమైన దర్శనము"ను గురించి నేను ప్రధానంగా ప్రస్తావించాను. సంఘములో గాని కుటుంబములో గాని 'దర్శనము' లేనట్లయితే సమస్యే. కాని, 'దర్శనము' మాత్రమే ఉంటే సరిపోదు, దానికి తోడుగా 'ఆసక్తి' తప్పక ఉండాలి. అప్పుడే ఫలితాలు వస్తాయి. ఆసక్తి లోపించిన దర్శనము వాస్తవరూపం దాల్చడం కష్టం. అలాంటి దర్శనము సంఘ పరిస్థితులలో ఏలాంటి మార్పును తీసుకొనిరాలేదు.

## ఆసక్తి మరియు ఏడు నిబద్ధతలు

'ఆసక్తి' అను అంశము యొక్క 'అవసరత', రాబోవు తరములవారిని శిష్యులనుగా చేయవలెనన్న 'ఆతురత', దేవునిచే ఇవ్వబడిన ఈ బాధ్యత విషయములో అలుముకొన్న అశ్రద్ధ విషయములో 'చింత' – వీటన్నిటిని బట్టి మనంతట మనము మరొకరిని 'ఆసక్తి' గలవారినిగా చేయలేము. అంటే దీని భావము మనము 'ఆసక్తి' చేత ముట్టడి చేయబడువరకు రాబోవు తరముల కొరకు మనము ఏమీ చేయలేమని దీని భావమా? అలా ఎన్నటికి కాదు. 'ఆసక్తి' అనేది దేవుడు మన హృదయములో చేయు కార్యమే

అయినప్పటికీ, దేవుడు ఆ విషయమై మనలోను ఇతరులలోను ఆసక్తిని పెంచుటకు మనము చేయగల పనులు కొన్ని ఉన్నాయని నేను విశ్వసిస్తాను.

'శిష్యులనుగా చేయుట' అను మన లక్ష్యము విషయమై మనము మన బాధ్యతను గ్రహింప వీలగునట్లు పౌలు కొలొస్స 1:28 లో ఇలా అన్నాడు: "ప్రతి మనుష్యుని క్రీస్తునందు సంపూర్ణునిగా చేసి ఆయన యెదుట నిలువబెట్టవలెనని, సమస్త విధములైన జ్ఞానముతో మేము ప్రతి మనుష్యునికి బుద్ధి చెప్పుచు, ప్రతి మనుష్యునికి బోధించుచు, ఆయనను (క్రీస్తును) ప్రకటించుచున్నాము."

29 వ వచనములో ఆ కార్యము విషయములో పోరాడుటకు శక్తినిచ్చి కార్యసిద్ధిని కలుగజేయు ఆత్మ జరిగించు కార్యమును గూర్చి మనము చూస్తున్నాము. "అందు నిమిత్తము నాలో బలముగా కార్యసిద్ధి కలుగజేయు ఆయన క్రియా శక్తినిబట్టి నేను పోరాడుచు ప్రయాసపడుచున్నాను" అని పౌలు అంటాడు. దేవుని వలన కలుగు శక్తి ద్వారా పౌలు ప్రతి వ్యక్తిని క్రీస్తునందు సంపూర్ణునిగా చేసి నిలువబెట్టుటకు ప్రయాసపడ్డాడు. "వారందరికంటే నేనెక్కువగా ప్రయాసపడితిని, ప్రయాసపడినది నేను కాను, నాకు తోడైయున్న దేవుని కృపయే" (1 కొరింథీ 15:10) అని పౌలు కొరింథులో ఉన్న సంఘమునకు తెలియచేసాడు. ఇతరుల విశ్వాసము నిమిత్తము పౌలు ఆసక్తితో పడిన ప్రయాసము అతనిలో కార్యసిద్ధి కలుగజేసిన దేవుని ఆసక్తి యొక్క ఫలితమే.

ఇది కూడా మన విశ్వాస అనుభవము వంటిదే. విశ్వాసము అనునది మన క్రియలవలన కలిగినది కాదు, అది దేవుని వరము (ఎఫెసీ 2:8,9). అయినప్పటికీ, "విశ్వాస సంబంధమైన మంచి పోరాటము పోరాడుటకు" (1 తిమోతి 6:12) మనము పిలువబడుచున్నాము. "క్రియలు లేని విశ్వాసము మృతము", అందువలన మనము 'పరిశుద్ధత కలిగి యుండుటకు' ప్రయత్నించాలి, ఎందుకంటే "పరిశుద్ధత లేకుండా ఎవడును దేవుని చూడడు" (హెబ్రీ 12:14).

దేవుడు మాత్రమే చేయగలిగిన దానికిని, మనము తప్పక చేయవలసియున్న దానికిని మధ్యగల సంబంధమును గూర్చి ఫిలిప్పీ 2:12,13 లో ఇలా వ్రాయబడింది: "భయముతోను వణకుతోను మీ సొంత రక్షణను కొనసాగించుకొనుడి. ఎందుకనగా మీరు ఇచ్ఛయించుటకును, కార్యసిద్ధి కలుగజేసికొనుటకును, తన దయా సంకల్పము నెరవేరుటకై మీలో కార్యసిద్ధి కలుగజేయువాడు దేవుడే" అని అక్కడ వివరింపబడి యున్నది.

## ఆసక్తిలో ఎదుగుట

రాబోవు తరముల వారిని శిష్యులనుగా చేయుటకు ఆసక్తి కలిగియుండుట ఒక ప్రాముఖ్యమైన విషయము అనే ఆలోచన కలిగియుండి కూడా ఈ విషయమై నీవు సరైన ఆసక్తిని అనుభవించలేని స్థితిలో ఉంటే, రాబోవు తరముల వారిని శిష్యులనుగా చేయు విషయమై నీ వంతు పనిని నీవు పూర్తి చేయాలి. ఎందుకంటే, ఆ పని చేయాలనే నీ కోరికకు దాని విషయములో తన దయాపూర్వక సంకల్పము నెరవేరునట్లు నీలో కార్యసిద్ధి కలుగజేసేది దేవుడే. ఈ ఆసక్తిని నీవు కలిగియుండుట ఆయన సంకల్పము ననుసరించినదైతే, అది రాబోవు తరమువారికి అభ్యసింప చేయుటకు ఆయనచే నీకు ఇవ్వబడిన ఆసక్తి అయితేనే అది నీలో కలుగుతుందని నా నమ్మకము. ఆ కారణము చేతనే ఈ ఏడు అత్యవసరమైన నిబద్ధతలను, వాటి ప్రకారము నడచుకొనుటకు మరియు వాటిని నెరవేర్చుటకు అవసరమైన కృప కొరకు మాత్రమే కాక, ఆసక్తి కొరకు ఎందుకంటే అది లేకుండా వాటిని నీ సొంత ప్రయత్నములచేత కొనసాగించలేవు గనుక దేవునియందు నమ్మిక కలిగి అనుసరించుమనియు మరియు వాటిని పాటించుమనియు నేను ప్రోత్సహిస్తున్నాను.

ఇది ఏ విధముగా పనిచేస్తుందో నేను విశదీకరిస్తాను. పిల్లలు మరియు యౌవనస్థుల మధ్య పరిచర్య చేసేవారికి, ఆ పరిచర్యకు అవసరమైన వాలంటీర్లను నియమించుట చాలా కీలకమైన మరియు ప్రాముఖ్యమైన విషయమని తెలుసు. దేవుని కృప వలన అనేక సంవత్సరాల కాలములో నేను వందల కొలది వాలంటీర్లను నియమించాను. అయితే వారిలో ఎక్కువమంది వారి పరిచర్య ఆరంభములో, రాబోవు తరములవారిని శిష్యులనుగా చేసే విషయములో ఎక్కువ ఆసక్తి కలిగినవారు కాదు. ఎందుకంటే, రాబోవు తరములవారికి పరిచర్య చేసేవారు అనేక భిన్నమైన కారణములతో లేక ఉద్దేశాలతో చేస్తారు. అయినను ఈ వాలంటీర్లు 'శిష్యులనుగా చేయుట' అను పరిచర్యను ప్రారంభించిన తరువాత వారి హృదయములలో దీనిని గూర్చిన ఆసక్తిని దేవుడు అనేకమార్లు రగిలింపచేయుటను నేను గమనించాను. ఆ ఆసక్తి ద్వారా దేవుడు వారిలో పుట్టించిన క్రొత్త ఆలోచనలు, నూతన పద్ధతులు, పరిచర్య విస్తరణ, శక్తి, పట్టుదల, ప్రార్థనా పూర్వకముగా ఉండుట, వాక్యమును తరచి చూచుట, శ్రద్ధగా ధ్యానించుట వంటివి వారు చేయుటను నేను చూచినప్పుడు – ఇవన్నీ శిష్యులనుగా చేయుటను ధ్యేయముగా కలిగినవైనందున – అవి మరి ఎక్కువ ఆనందాన్ని కలిగించేవిగా ఉన్నాయి. వీరిలో ఎక్కువమంది నేను ఊహించిన దానికంటే ఎక్కువగా సాధించుటయే కాక, ఈ పరిచర్య విషయమై కొందరు నా ఆసక్తిని సమర్పణను కూడా అధిగమించారు.

మొదటిసారి నేను ఏర్పరచుకొన్న వాలంటీర్లవలె ఈ దర్శనము విషయమై నేను అన్నివేళలా అంత అంకిత భావమును కలిగివుండలేదు. గతములోకి చూచి నా ఆసక్తిని రగుల్చుటకు దేవుడు చేసిన రెండు కార్యములను గూర్చి నేను వివరించ గలను. 1974 లో నేను ఒక విశ్వాసి, విద్యావంతురాలు మరియు యౌవనస్థురాలు అయిన ఒక స్త్రీని ప్రేమించాను, ఆమె నాటనుండి నేటివరకు కూడా రాబోవు తరములవారిని శిష్యులనుగా చేసే విషయములో గొప్ప ఆసక్తి కలిగియున్నది. అంతటి ఆసక్తిగలవారు నాకు తెలిసినవారిలో వేరొకరు లేరు. నాలో ఉన్న ఆసక్తిని పెంచి దానిని కొనసాగించుటకును, దానిని గూర్చి తీరని దాహమును నాలో కలిగించుటకును దేవుడు 'సాలి'ని నాకు భార్యగా అనుగ్రహించాడు. ఆ దాహమును నాలో పెంచి పెద్దచేసి నాలుగు దశాబ్దాలుగా ఆ ఆసక్తి నాలో కొనసాగునట్లు చేయుటకు ఆమెను నాకు అనుగ్రహించాడని నేను దృఢంగా విశ్వసిస్తాను.

రెండవది 1980 లో జరిగింది. అప్పటికి నేను 26 సంవత్సరాలుగా క్రీస్తును వెంబడించే క్రైస్తవుడను మాత్రమే గాక, భక్తిపరులైన తల్లిదండ్రులు మరియు నమ్మకముగా దేవుని పరిచర్య చేయు సేవకుల పరిచయము అను ఆశీర్వాదములను పొంది యున్నాను. వీరు నా సండే స్కూల్ నుండి బైబిల్ శిక్షణా కళాశాల వరకు తమ విశ్వాసమును నాతో పంచుకొని నేను విశ్వాసములో పెరుగుటకు సహాయపడ్డారు. ఆ సంవత్సరములలో నేను దేవుని గూర్చిన జ్ఞానములోను, యేసు కొరకైన ప్రేమలోను, సువార్తను ప్రకటించాలనే ఆశలోను, క్రీస్తుకు నా జీవితాన్ని అర్పించాలనే తీవ్రమైన కోరికతోను పెరిగాను. అయితే ఆ సంవత్సరముల మధ్యలో దేవుడు నన్ను 'జాన్ పైపర్' అను ఒక యౌవనస్థుడు కాపరిగా పనిచేస్తున్న సంఘమునకు తీసుకొని వెళ్ళాడు. ఆ విధముగా ఇప్పటికీ నేను అతని బైబిల్ ఆధారిత నమ్మకమైన బోధలచే ప్రభావితుడను అవుతూనే ఉన్నాను.

నేను మునుపెన్నడూ చూడని దేవుని పరిమాణములను చూచునట్లు నా కన్నులను తెరుచుటకు దేవుడు జాన్ పైపర్ బోధలను ఉపయోగించుకొన్నాడు. ఆ విధముగా నా విశ్వాసపు వేరులు నేను ఇంతకు పూర్వము ఎరుగని సత్యముల లోనికి లోతుగా చొచ్చుకుపోయి, వాటిని గ్రహించుటకు సహాయపడ్డాయి. ఆ విధముగా నేను దేవుని కృపచేత ఇప్పటికి కూడా సత్యము విషయములోను దేవుని మహిమ విషయములోను ఆసక్తి కలిగియున్నాను. అంతేగాక, ఆ ఆసక్తిని ఇతరులకు కూడా పంచాలనే తపన కలిగిన ఒక మనుష్యుని ద్వారా దేవుని వాక్యమును గూర్చిన జ్ఞానములో ఎదుగు చున్నాను. అతని ఆసక్తి ఇతరులకు ప్రేరణనిచ్చే గొప్ప లక్షణము గలది. రాబోవు దశాబ్దములో నేను మరియు నా భార్య సాలి కూడా మహిమ గల దేవుని గూర్చిన

జ్ఞానమును గూర్చియు జీవమునిచ్చు ఆయన వాక్యములోని సత్యమును గూర్చియు రాబోవు తరమువారికి ప్రకటించాలనే ఆశతోను నిరోధించజాలని శాశ్వతమైన ఆసక్తి తోను నింపబడ్డాము.

## జ్ఞానానుసారమైన ఆసక్తి

దేవుని గూర్చిన సరైన జ్ఞానమును మరియు ఆసక్తిని మనము కలిగివుండవచ్చును గాని, రాబోవు తరములవారికి అది రక్షణకరమైనదిగా ఉండదు. రోమా 10:1-2 లో పౌలు ఇలా వ్రాసాడు: "వారు (ఇశ్రాయేలీయులు) రక్షణ పొందవలెనని నా హృదయాభిలాషయు వారి విషయమై నేను దేవునికి చేయు ప్రార్థనయునై యున్నది. వారు దేవునియందు ఆసక్తి గలవారని వారిని గూర్చి సాక్ష్యమిచ్చుచున్నాను, అయినను వారి ఆసక్తి జ్ఞానానుసారమైనది కాదు."

ఈ లేఖన భాగము మీద ప్రసంగిస్తూ జాన్ పైపర్ ఈ విధముగా అన్నాడు:

> *ఒక విధమైన ఆసక్తి ఉన్నది కాని అది రక్షణకు సరిపడే ఆసక్తి కాదు. అది మరొక రకమైన ఆసక్తియైయున్నది. అది రక్షణలో భాగమైన ఆసక్తి. వీటిలో మొదటిది జ్ఞానానుసారమైనది కాదు, రెండవది జ్ఞానానుసారమైన ఆసక్తి. పౌలుకు ప్రియులైన సహోదరులు (రక్తసంబంధులు) రక్షణ పొందవలెనని అతడు ఎంతగానో అభిలషించాడు. కాని, వారు రక్షణ పొందలేదు. అందుకు కారణము వారి ఆసక్తి జ్ఞానానుసారమైనది కాకపోవుట. దీనిని బట్టి జ్ఞానము ఎంతో ప్రాముఖ్యమైనదని తెలియుచున్నది.*[7]

తరువాత పైపర్ దీనిని రాబోవు తరములవారికి వర్తింపచేస్తూ ఇలా అన్నాడు:

> *మనము మన పిల్లల పెంపకము విషయములో శ్రద్ధ కలిగియుంటే, ఆ జ్ఞానమును పొందునట్లు మనము వారిని పెంచుతున్నామా లేదా అనేది నిజముగా చాల ప్రాముఖ్యమైనది. నీవు ఒక సంఘమునకు కాపరివైతే అది నీకు ప్రాముఖ్యమైనది. నీవొక సండే స్కూల్ ఉపాధ్యాయుడవైతే గనుక అది నీకు ప్రాముఖ్యమైనదే. నీవు ఒక చిన్న బృందానికి నాయకుడవైతే అది నీకు ప్రాముఖ్యమైనదే. జ్ఞానుసారము కాని ఆసక్తి ఒకటుంటుంది. అయితే అది వారిని నేరుగా నరకమునకు నడిపిస్తుంది.*[8]

---

7 John Piper, "Zeal for God: Deadly or Indispensable?" Kenwood Baptist Church, Cincinnati, Ohio లో ఇచ్చిన సందేశము. October 10, 2013.https://www.desiringgod.org/messages/zeal-for-god-deadly-or-indispensable

8 పుస్తకంలో నుండి

## మన పిల్లల పిల్లల విషయములో ఆసక్తి

మన కష్టము యొక్క ప్రభావము మనమెరుగని భవిష్యత్ తరముల వారిపై ప్రభావము చూపగలిగినంత గొప్పది. "రాగల తరములలో పుట్టబోవు పిల్లలు దాని నెరుగునట్లును వారు లేచి తమ పిల్లలకు దానిని వివరించునట్లును" అనే 78వ కీర్తనలోని 5వ వచనమును పరిశీలనగా చూస్తే, దానిలో కనీసము మూడు తరములను గూర్చి చెప్పబడగా వాటిలో రెండు తరములవారు ఇంకను పుట్టలేదని తెలియుచున్నది. రాగల తరములవారు తెలిసికొనునట్లు తండ్రులు తమ పిల్లలకు నేర్పించవలెనని ఆజ్ఞాపించబడియున్నారు. అంటే అప్పటికింకను పుట్టనివారికి (పుట్టబోవు వారికి), అంటే ఇంకను పుట్టని పిల్లలకు, వారు పుట్టిన తరువాత తెలిసికొనునట్లు తాతలైనవారు వారికి ఆయన కార్యములను వివరించవలెనని ఆజ్ఞాపింపబడియున్నారు. అంటే పిల్లలు తమ మనుమలకు తెలియచేయుట వలన అప్పటికింకను పుట్టని పిల్లలకు వారు పుట్టిన తరువాత అవి వివరించబడగా వారు దేవుడు చేసిన కార్యములను మరచిపోకుండా తమ నిరీక్షణను దేవుని యందుంచి జీవిస్తారు (7వ).

దేవుని గూర్చిన జ్ఞానమును ఒక తరమువారు రాబోవు తరమువారికి తెలియచేయుట అనేది దేవుడే ఏర్పరచిన విధానము. దేవుడు తనను గూర్చి వెల్లడి పరచుకొనే మార్గములు అనేకములున్నాయి. అయినను అన్ని తరములవారికి ఆయన తన్ను తాను బయలుపరచుకొనుటకు ఈ విధానమును ప్రత్యేకముగా ఏర్పరచు కొన్నాడు. నీ ప్రభావము నీ జీవితకాలములో పుట్టిన పిల్లల మీద మాత్రమే గాక, రాబోవు కాలములో పుట్టబోవు పిల్లల మీద కూడ పడుతుందనేది వాస్తవం.

## లోకములో బలమైన విశ్వాసము కొరకైన ఆసక్తి

'రాబోవు తరములకు నేర్పించాలి, వారిని శిష్యులనుగా చేయాలి' అనే విషయములలో మన ఆసక్తి దేవుని వాక్య సత్యమును అడ్డగించు లోకమును ఎదిరించుటకు మన పిల్లలకు శక్తినిచ్చేంతటి తీవ్రమైందిగా ఉండాలి. ఇది మనలను ఆశ్చర్యపరచకూడదు. ఎందుకంటే "నా నామము నిమిత్తము మనుష్యులందరి చేత ద్వేషింపబడుదురు" (లూకా 21:17) అని యేసు తన శిష్యులను హెచ్చరించాడు. "వారు మీలో కొందరిని చంపింతురు" అని 16వ వచనములో ఆయన ముందుగానే వారికి తెలియజేసాడు. దీనికి కారణము ఏమి అను విషయమును "మీరు లోక సంబంధులైన యెడల లోకము తన వారిని స్నేహించును. అయితే మీరు లోక సంబంధులు కారు. నేను

మిమ్మును లోకములో నుండి ఏర్పరచుకొంటిని. అందుచేతనే లోకము మిమ్మును ద్వేషించును" అని యేసు యోహాను 15:19 లో వారికి తెలియజేసి వివరించాడు.

యేసు తన చివరి గడియ వరకు తన శిష్యులను తగిన విధముగానే సిద్ధపరుస్తూ వచ్చాడు. మనము కూడా ఆయన శిష్యులమైతే, ఆ మాటలు మనకు కూడా వర్తిస్తాయి. గనుక ఈ విధమైన ద్వేషమును ఎదుర్కోబోయే లేక ఇప్పటికే ఎదుర్కొంటున్న మన పిల్లలను శీఘ్రముగాను, తీవ్రమైన కోరిక కలిగిన ఆలోచనతోను, దృఢమైన సంకల్పముతోను సిద్ధపరచుట అనునది మన ఆసక్తికి ఇంధనము వంటిది.

## బాధ్యత మరియు ఆనందము కొరకైన ఆసక్తి

క్రీస్తును వెంబడించువారముగా మనము మనకు అప్పగింపబడిన బాధ్యతను మన పిల్లలకు అప్పగించవలసి ఉన్నాము. కాని, బాధ్యత మాత్రమే అయితే గనుక కొంచెము బలహీనముగా అనిపిస్తుంది. అందువలన మనము మన ప్రయత్నాలలో నిరాశ చెందినప్పుడు, నిరుత్సాహపరచబడినప్పుడు, భారముగా అనిపించి విసుగు చెంది నప్పుడు అది మనకు ఏ విధముగాను సహాయపడదు. రాబోవు తరమునకు అభ్యసింపజేయుట మరియు వారిని శిష్యులనుగా చేయుట అనేది బాధ్యతకన్నా ఎక్కువ. మన పిల్లలతోను మన మనుమలతోను మన సమయమును మన ప్రతిభలను మన వనరులను పెట్టుబడి పెట్టుట అనునది వారి ఆనందములో పెట్టుబడి పెట్టుటయే. కేవలము వారి ఆనందము మాత్రమే కాదు, ఇది మన ఆనందము కూడ. క్రీస్తు తన యెదుట ఉంచబడిన ఆనందముపై తన కన్నులను ఉంచి సిలువను సహించినందున (హెబ్రీ 12:2), మనము కూడా మన యెదుట ఉంచబడిన మన పిల్లల ఆనందము నందు మన నేత్రములను ఉంచుట అనునది వారిని శిష్యులనుగా చేయుటలో మనకు ఎదురయ్యే ఎత్తు పల్లాలను భరించే శక్తిని మనకు కలుగజేస్తుంది.

"నా పిల్లలు సత్యమును అనుసరించి నడచుకొనుచున్నారని వినుటకంటే నాకు ఎక్కువైన సంతోషము లేదు" (3 యోహాను 4 వచనం) అని అపొస్తలుడైన యోహాను ప్రకటించాడు. నీ పిల్లలను గూర్చియు మరియు నీ పిల్లల పిల్లలను గూర్చియు ఏ విధమైన సమాచారము వినుట నీకు అత్యంత ఆనందమును కలుగజేస్తుంది? వారు జయము పొందిన బృందములో ఉన్నారనా? వారు హానర్స్ డిగ్రీతో పట్టభద్రులై నప్పుడా? లేక వారు క్రికెట్ టీమ్‌కి ఎంపిక చేయబడినప్పుడా? మనమున్న లోకము నిజమైన సంతోషమును కలుగజేసే సత్యమునకు తప్ప మిగతా అన్నిటికీ ప్రాధాన్యత నిస్తుంది. క్రీస్తు ద్వారా దేవునితో సమాధానపరచబడుటకన్నా ఎక్కువైన ఆనందము ఈ జీవితములో గాని లేక రాబోవు జీవితములో గాని వేరొకటి లేదు.

> "జీవ మార్గమును నీవు నాకు తెలియచేసెదవు, నీ సన్నిధిని సంపూర్ణ సంతోషము కలదు, నీ కుడిచేతిలో నిత్యము సుఖములు కలవు" (కీర్తన 16:11).

దేవునియందు గల ఈ సంతోషమును మనము అనుభవించుచుండగా, మన ఆనందము మన ఇండ్లలోను సంఘములలోను ఉన్న పిల్లలను శిష్యులనుగా చేయునట్లు మనలను నడిపిస్తుంది. రాబోవు తరముల వారు, వారి జీవితముల పట్ల ఆనందము మరియు దర్శనము కలిగిన తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయుల ద్వారా అద్భుత మైన స్ఫూర్తిని పొందగలరు.

## మనము ఆశ్చర్యపడుట

రాబోవు తరములవారి విషయములో ఆశ్చర్యపోవుట లేక ఆనందించుట మంచిదే కాని, మన ఇండ్లలోను సంఘములలోను సమాజములలోను ఉన్న పిల్లల భవిష్యత్తు ఎలా ఉండబోతుంది అను విషయమును జ్ఞానయుక్తముగా మనము ఆలోచించాలి.

అయితే భయముతో ఆశ్చర్యపడవలసిన అవసరము మనకు లేదు.

మన ప్రయత్నములు ఫలించకపోయినను ఆశ్చర్యపడవలసిన పని మనకు లేదు. మన నిరీక్షణను దేవుని యందుంచి ఆయన చిత్తమునకు వదలివేయాలి. దేవుడు ఆజ్ఞాపించిన వాటిని చేయు విషయములో మనము ఆసక్తి మరియు తీర్మానము కలిగివుంటే, మహిమా స్వరూపియైన దేవుని గూర్చిన నిరీక్షణ మనలో ఉంటే, మన గృహములలోను, సంఘములలోను, సమాజములలోను, వాటికి వెలుపటను ఏ విధమైన పరిచర్యను చేయుట దేవునికి ప్రీతికరమో మనము తెలిసికోగలము.

రాబోవు తరముల యొక్క శిష్యత్వము కొరకు మనము ఆసక్తితో ప్రార్థించినప్పుడు మనము నిరీక్షణతో కూడిన సంభ్రమాశ్చర్యములకు గురవుతాము.

# ఏడు

# నిబద్ధతలు

# మొదటి నిబద్ధత

## రాబోవు తరముల విశ్వాసము కొరకు లేఖనానుసారమైన దర్శనము

**"కార్యక్రమము"** మరియు "దర్శనము"[9] అనే పేరుగల ఇద్దరు ఊహాజనితమైన కాపరులను నేను మీకు పరిచయము చేస్తున్నాను. ఈ ఇద్దరూ కూడా పటిష్టమైన సువార్త ప్రకటన అను పరిచర్యను సంఘములలో చేస్తున్నారు. ఇద్దరూ కూడా ఎదుగుచు ఆ ఎదుగుదలలో కొనసాగుతున్న సంఘములలో సేవ చేస్తున్నారు. వేదాంత విషయాలలో నా అభిప్రాయాలు వీరి అభిప్రాయాలతో ఒక్కటైనందున, నేను వీరిరువురితో ఎక్కువ సమయమును గడుపుచూ సంతోషిస్తాను. తమ సమాజములలో తప్పిపోయిన వారి విషయములో వీరిరువురికి భారమున్నది మరియు సువార్తీకరణ ద్వారా సంఘములను బలపరచాలనే కోరిక కూడా బలముగానే ఉన్నది. వీరిద్దరు ఒకే విధముగా కనబడతారు కాని, దగ్గరగా పరిశీలిస్తే వీరు ఒకటిగా కనబడరు.

***"కార్యక్రమము" అనే కాపరి పిల్లలు మరియు యౌవనస్థుల పరిచర్య సంఘ ప్రాధాన్యతలలో ఒకటి అని విశ్వసిస్తాడు. సిబ్బందిని సంఘమునకు వచ్చు ఆదాయము అధికముగా దీనికే ఈ కాపరి ఉపయోగిస్తాడు. కార్యక్రమములకు ఈ కాపరి అధిక ప్రాధాన్యతనిస్తాడు.*** జనులకు, ప్రత్యేకించి తల్లిదండ్రులకు, వారు ఒక మంచి సంఘమును గూర్చి ఆలోచిస్తున్నప్పుడు, ఈ పరిచర్య చాల అవసరమైన పరిచర్య అను సత్యమును అతడు చాలా కాలము క్రితమే తెలిసికొన్నాడు. సంఘములో పిల్లలకు మంచి సమయము లభిస్తే వారు సంఘమునకు రావాలని ఎదురు చూస్తారని, అప్పుడు వారి తలిదండ్రులు కూడా రావాలనే ఆశను కలిగి యుంటారనియు, ఒకసారి అతడు తెలియచేసాడు. "నీవు సంఘములో పిల్లలకు సంతోషము కలుగజేసి నట్లయితే, తల్లిదండ్రులు నీ వద్దకు మందలుగా వస్తారు" అని సంఘము యొక్క

9 వారు పాస్టర్లు కానప్పటికిని నేను వారిని పాస్టర్ అని పిలుస్తున్నాను. ఎందుకంటే నా మనస్సులో ఉన్న రెండు రకాల నాయకులకు ప్రాతినిధ్యము వహించడానికి

ఎదుగుదలను గురించి ఒక పెద్ద వ్యక్తి అతనికి 30 సంవత్సరముల క్రితము చెప్పిన మాటలను అతడు ఎన్నడూ మరచి పోలేదు.

***పిల్లలు మరియు యౌవనస్థుల పరిచర్య సంఘ ప్రాధాన్యతలలో ఒకటి అని "దర్శనము" అనే కాపరి కూడ విశ్వసిస్తాడు. సిబ్బందిని మరియు సంఘమునకు వచ్చు ఆదాయము ఈ పరిచర్యకే ఇతడు ఎక్కువ ఉపయోగిస్తాడు.*** అతని సంఘములోని నాయకులు "మీ మధ్యనున్న దేవుని మందను పైవిచారణ చేయుచు దానిని కాయుడి" (1 పేతురు 5:2) అని చెప్పబడిన మాటల్లో "మంద" అంటే పిల్లలు మరియు యౌవనస్థులు కూడా ఉన్నారని, గనుక ఈ పరిచర్య లేఖనాను సారమైన బాధ్యత అని విశ్వసిస్తారు. ఈ కాపరి 30 సంవత్సరముల క్రితము తాను మొదట పనిచేసిన సంఘములోని ఒక పెద్ద చెప్పిన "ఈ సంఘములోని తల్లిదండ్రుల విశ్వాసమును కాయుట ఎంత ముఖ్యమో వారి పిల్లల మరియు యౌవనస్థుల విశ్వాసమును కాయుట కూడా అంతే ముఖ్యమైనది" అనే మాటలను ఇతడు ఎన్నడూ మరువలేదు. అప్పటి నుండి "దర్శనము" అనే ఈ కాపరి, 'ఒకరికి మరొకరు ఉపకరిస్తు, ఒకరి నొకరు కట్టుకొనుచు, ఒకరి భారములు ఒకరు భరిస్తూ, ఒకరి పట్ల ఒకరు శ్రద్ధ ఆదరణ కలిగి ఒకరినొకరు ప్రోత్సహించుకొంటు, హెచ్చరించుచు, తప్పులు దిద్దుచు, మందలించుచు, ఒకరినొకరు ప్రేమించుటకు మరియు సత్క్రియలు చేయుటకు ఒకరినొకరు ప్రేరేపించుకొనుచు' అను హెచ్చరికలు పెద్దలకు ఎంత అవసరమో పిల్లలకు మరియు యౌవనస్థులకు కూడా అంతే అవసరము అని తెలిసికొన్నాడు.

***రాబోవు తరమువారి మధ్య చేసే పరిచర్యకు "కార్యక్రమము" అనే కాపరి ఎక్కువ ప్రాధాన్యత నిచ్చాడు.*** ఎందుకంటే యౌవనస్థుల దృష్టిని మరల్చుటకు అనేకమైనవి పోటీ పడుతున్నట్లు అతనికి తెలుసు. అందువలన సంఘము వారి పట్ల తగినంత శ్రద్ధ చూపకపోతే ఈ తరము నశించిపోతుందని అతడెరుగును. అందువలన అతడు పిల్లల మరియు యౌవనస్థుల పరిచర్యకు చెందిన నాయకులకు వారి కార్యక్రమములన్నిటిలో మంచి కార్యక్రమములను జ్ఞానముతోను వివేకముతోను నిండిన అంశములను చేర్చుమని సూచిస్తాడు. పిల్లలు పురాతనమైన మరియు కాలము చెల్లిన కార్యక్రమములతో విసుగు చెందకుండా చూచుట ముఖ్యమైన విషయము అని ఆ కాపరి నాయకులకు తరచూ తెలియచేస్తాడు. పిల్లలు మరియు యౌవనస్థులు సంఘములో సరదాగా గడపగలిగితే, అప్పుడు వారిలో సంఘమును గూర్చి అనుకూల మైన అభిప్రాయములు ఏర్పడి అవి వారి జీవిత కాలమంతా నిలిచివుంటాయి.

సానుకూలమైన ఈ అనుభవాలు వారు పెద్దవారైన తరువాత కూడా సంఘమునకు వెళ్లాలనే ప్రేరణను వారిలో కలుగజేస్తాయి. అంతే కాకుండా, ఈ అలవాట్లను వారు చిన్నతనములోనే నేర్చుకొన్నందున, యౌవన ప్రాయములో సంఘమునకు వచ్చువారు పెద్దవారి వలె వస్తారు.

***రాబోవు తరమువారికి చేయు పరిచర్యకు "దర్శనము" అనే కాపరి కూడ ఎక్కువ ప్రాధాన్యత నిస్తాడు.*** యౌవనస్థుల శ్రద్ధను దృష్టిని అనేక ఇతర విషయములు ఆకర్షించునని అతనికి తెలుసు. అందువలన ఇతడు తన సంఘములో ఎదుగువారు, తమ ప్రతి అవసరము కొరకు దేవుని వైపు చూచుచు, హృదయములు దేవుని గూర్చిన స్తుతితో నిండినవై పెదవులు ఆయన అనంతమైన సామర్థ్యమును ప్రకటిస్తూ క్రీస్తును తమకు నిత్యమైన స్వాస్థ్యము అను నిరీక్షణతో వారి 20 ,40, 80 వయస్సులలో కూడా జీవించాలని ఆశిస్తాడు. వారు తమ విశ్వాసములో స్థిరపడి, అంతము వరకు నమ్మకముగా ఉండి తీర్పు దినమువరకు దానిలో నిలిచినవారై ప్రభువు సన్నిధిలో నిత్యము ఆనందించవలెనని అతడు వారి కొరకు ప్రార్థిస్తాడు. జీవిత కాలమంతా నిలిచియుండే నమ్మకములు మరియు దృక్పథములు బాల్య దినములలో రూపు దిద్దుకొంటాయని అతడెరుగును గనుక దేవుని యందు ఆనందించుమనియు, దేవుని ప్రధానముగా చేసికొని మంచి జీవితము జీవిత కాలమంతా జీవించాలనియు అతడు యౌవనస్థులను ప్రోత్సహిస్తాడు. వీరు సమస్త విషయములలోనూ దేవుని ఆధిక్యతను కనుబరచునట్లు వెలిగింపబడి, క్రీస్తు వలన కలుగు ఆనందమును ఇతరులకును కలుగునట్లు దానిని వ్యాపింపచేయాలని ఇతడు వారికొరకు ప్రార్థన చేస్తాడు.

పిల్లలకు బైబిల్‌లోని చిన్న చిన్న కథలను గూర్చి చెప్పినవే మరల చెప్పి వారికి విసుకు కలిగించుటకు బదులు, తన సంఘములో ఎదుగుచున్న పిల్లలకు, బైబిల్ లో ఉన్న లోతైన సత్యములను గూర్చి తెలిసికొనుటలో ఉన్న ఆనందమును రుచి చూచునట్లు మరియు దేవుని వాక్యములో దాగి ఉన్న అద్భుతమైన సత్యములను కనుగొనునట్లు వారిని చేయాలని ఇతడు ఆశిస్తాడు. పిల్లలు ఏమి నేర్చుకొంటున్నారో మరియు వారు నేర్చుకొనునవి వారి బైబిల్ జ్ఞానమునకు మరియు సిద్ధాంత పరముగాను బలమైన మరియు కార్యసాధకమైన పునాదిని వేయుటకును, అవసరమైన చర్యల పట్ల తగినంత శ్రద్ధ తీసికోవాలని అతడు తల్లిదండ్రులను ప్రోత్సాహిస్తున్నాడు. ఎందుకంటే అవి వారి పిల్లలను మరియు యౌవనస్థులను కూడా వారి జీవిత కాలమంతా ప్రభావితము చేస్తాయి.

***"కార్యక్రమము" అనే కాపరి మంచి వెబ్‌సైట్ ఉన్నది.*** దాని ద్వారా, మంచి సౌకర్యములు కలిగిన నర్సరీ, అన్ని వయసుల వారికి సండే స్కూల్ , పిల్లలకు మరియు యౌవనస్థులకు సరిపడే అనేక కార్యక్రమములు, చిన్న పిల్లల స్థాయి మొదలుకొని అన్ని వయసులవారికి గాయక బృందములను గూర్చి ప్రకటించ బడతాయి.

***"దర్శనము గల కాపరికి" మంచి వెబ్‌సైట్ ఉన్నది.*** దాని ద్వారా, మంచి సౌకర్యములు కలిగిన నర్సరీ, అన్ని వయసుల వారికి సండే స్కూల్ , పిల్లలకు మరియు యౌవనస్థ లకు సరిపడే అనేక కార్యక్రమములు, చిన్న పిల్లల స్థాయి మొదలుకొని అన్ని వయసులవారికి గాయక బృందములను గూర్చి – ఇవన్నియు, వారు విశ్వాస వీరులగునట్లు ఐదు విషయముల దర్శనము ననుసరించి రూపించబడి ప్రకటింపబడుతుంది. అవి:

- విశ్వమంతటిని యేలుచు దానిని తన మహత్తుగల మాటచేత నిర్వహించు (నడిపించు) చున్న దేవుని గూర్చిన సరైన అవగాహన పెంచుట
- విశ్వాసమును అభివృద్ధి పరచి కష్ట సమయములలో కూడా స్థిరముగా నిలబడునట్లు చేయు దేవుని వాక్యమును ప్రేమించి దాని ప్రకారము జీవించునట్లు చేయుట.
- దేవుని మహిమ నిమిత్తము మరియు సమస్త జనుల ఆనందము కొరకు సువార్త లోకమంతటా బలముగా ప్రకటించు(పబడు)టకు సమర్పించు కొనుట.
- పాపమును సమర్థవంతముగా ఎలా ఎదుర్కోవాలో నేర్చుకోవాలనే కోరిక ఈ లోకములోని విగ్రహములను విడిచిపెట్టి, విగ్రహములు ఇవ్వగలవని ఆశ చూపే తాత్కాలికమైన వాటికన్నా ఎన్నోరెట్లు అధికమైన నిజమైన మరియు నిత్యమైనవాటిని స్వాస్థ్యముగా పొందుటకు అవసరమైన దానిని చేపట్టుట.
- ఒకరి నొకరు ప్రేమించు తల్లిదండ్రులుగాను, తమ పిల్లలను దేవుని వైపు నడిపించుటకు సామర్థ్యము గల తల్లిదండ్రులుగాను ఉండి, తమ పిల్లల విశ్వాసమును పెంచుటలో ప్రోత్సహించుటలో సహకరించువారు గాను ఉండునట్లు చేయుట.

సంఘ నాయకులలో ఎక్కువమంది “దర్శనము గల కాపరి” వలే ఆలోచించాలనేది నా ఆశ మరియు నేను ఆసక్తితో చేయు ప్రార్థన, ఎందుకంటే పిల్లలు భవిష్యత్తులో ఎదుర్కొనబోవు శ్రమలను లేక సఫలతను సమర్థవంతముగా ఎదుర్కొని నిలుచుటకు ఉల్లాసంతో కూడిన కార్యక్రమములు మరియు ఆటలు సరిపోవు. క్రైస్తవ గృహములలోను మరియు సంఘములలోను ఎదుగు పిల్లలను శిష్యులనుగా (అభ్యసింప) చేయాలనుకొనే సంఘ నాయకులు దానిని బైబిల్‌పరమైన జ్ఞానముతో కొనసాగించాలనే ఆశ కలిగి యుండాలి.

## చేయుట, నడిపించుట

క్రైస్తవ గృహములలో పెరుగుచున్న అనేకమంది యౌవనస్థులు సంఘము నిర్వహించు “క్రియ ప్రధానమైన” కార్యక్రమములలో పాల్గొంటారు. అట్టి కార్యక్రమాలు ఏ విధమైన దిశానిర్దేశమును గాని గురిని గాని చూపించలేవు. క్రియా ప్రధానమైన పరిచర్య వర్తమానానికి ఎక్కువ ప్రాధాన్యతనిచ్చి భవిష్యత్తుకు అసలు ప్రాధాన్యత నివ్వదు. వారు పిల్లలతో ఏమి చేస్తున్నాము అనుదానికే ప్రాధాన్యత నిస్తారు తప్ప, పిల్లలను ఎక్కడకు నడిపిస్తున్నామను దానికి ప్రాధాన్యతనివ్వరు. కార్యక్రమము గల కాపరి వలెనే “దర్శనము గల కాపరి” కూడా, అన్ని సౌకర్యములు కలిగిన నర్సరీ, అన్ని వయసుల వారికి సండే స్కూల్ తరగతులు, పిల్లలకు మరియు యౌవనస్థులకు వివిధ రకాలైన కార్యక్రమాలు ఏర్పాటు చేసినప్పటికి, దర్శనముగల కాపరి చేపట్టిన ప్రతి కార్యక్రమము పిల్లలకు (వారి తలిదండ్రులకు).

ఒక అనుకూలమైన అనుభవమునిచ్చుటకు వీలుగా ఒక నిర్థిష్టమైన ఆలోచన ఉన్నది. దర్శన ప్రధానమైన కార్యక్రమము ఎప్పుడు శిష్యరికమునకు లేక అభ్యసింప చేయుటకు సంబంధించి కొన్ని ప్రత్యేకమైన లక్ష్యాలను కలిగి యుంటుంది. తమ పిల్లలు క్రీస్తును హృదయ పూర్వకముగా హత్తుకోవాలనే ఆసక్తితో కూడిన ప్రార్ధనలు ఈ లక్ష్యాల వెనుక ఉంటుంది.

దర్శనముచే నడిపించబడు తల్లిదండ్రులు క్రైస్తవ విద్యను నేర్పించువారు మరియు సంఘ నాయకులు తమ పిల్లలు వారి 10, 20, 40 వయస్సులలో ఎలా ఉండాలి అను విషయమును గూర్చి ఆలోచిస్తారు.

ఈ దిగువన ఇవ్వబడిన ప్రశ్నలను అడుగుట ద్వారా వారి ప్రాధాన్యతలకు రూపమేర్పడుతుంది:

- దేవుని గూర్చియు ఆయన వాక్యమును గూర్చియు మన పిల్లలు ఏమి నేర్చుకోవాలని మనము కోరుతున్నాము?
- సువార్తను గూర్చి వారు ఏమి అర్ధము చేసికోవాలని మనము ఆశిస్తున్నాము?
- విశ్వాసము మరియు ఆత్మ విషయమై వారి పరిపూర్ణతను తెలిసికొనుటకు వారిలో ఏ గురుతులు ఉండాలని మనము ఆశపడుతున్నాము?
- వారి ఉన్నత విద్య పూర్తి చేసేసరికి బైబిల్‌లోని ఏ భాగములను వారు చెప్పగలగాలని నీవు కోరుతున్నావు?
- వారు ఎలాంటి భర్త మరియు తండ్రి లేక భార్య మరియు తల్లిగా ఉండాలని మీరు కోరుకొంటున్నారు?
- వారు వారి పిల్లలకు ఏమి ఉపదేశించాలని మీరు కోరుకొంటున్నారు?
- వారు వారి జీవితాలలో విషాదము లేక సమస్యలను ఎదుర్కొంటున్నప్పుడు వాటికి వారు ఏ విధముగా స్పందించాలని నీవు ఆశిస్తున్నావు?
- సంపద సుఖము మరియు సఫలత అను శోధనల నుండి వారు ఎలా కాపాడబడతారు?
- వారు వారి తుదిశ్వాసను పీల్చే ముందు దేనియందు నమ్మిక యుంచాలని మీరు కోరుతున్నారు?

## బాణములు మరియు భవనములు

కీర్తన 127:3-5 మరియు 1 కొరింథీ 3:9-17, ఇవి రెండు పోలికలను వివరిస్తున్నాయి. కీర్తన 127:4 లో రచయిత పిల్లలను "బలవంతుని చేతిలోని బాణములతో" పోల్చాడు. సాధారణముగా బాణములను గూర్చి మాటలాడినప్పుడు వాటిని గురి పెట్టుటకు కూడా ఒక గురి కూడా ఉండాలి. ఈ వచనములో కీర్తన రచయిత ఆలోచనలోని "బలవంతుని బాణములకు" ఒక గురి యున్నట్లు మనకు తెలుపబడలేదు. అయినను బాణములు ఏ విధముగా ఒక గురికి ఉద్దేశించబడతాయో అదే విధముగా మన పిల్లలకు అభ్యసింపచేయుటకు ఒక ప్రత్యేకమైన గురి లేక ధ్యేయము ఉండాల్సినదే. సంఘములో దార్శనికత కలిగిన నాయకత్వము మొదటిగా ధ్యేయమును తెలియ చేయగలిగినదై యుండాలి, తరువాత తల్లిదండ్రులను, పిల్లల, యువకుల పరిచర్య చేయు సిబ్బందిని, వాలంటీర్లను, సంఘ నాయకులను మరియు

సంఘమంతటిని వారి ప్రయత్నములను ఆ ధ్యేయము విషయములో ప్రేరేపించేదై యుండాలి. అలా ధ్యేయము లేకుండా, రాబోవు తరము వారిపై పెట్టుబడి పెట్టే వారు తమ "బాణములను" వేరు వేరు దిశలలో సంధించినట్లుంటుంది, కొన్ని సమయములలో అవి ఒకదానితో ఒకటి పోటీ పడే అవకాశము కూడా లేకపోలేదు. మరి కొన్నిసార్లు ఈ "బాణములు", గురి చూడకనే వేయబడి, క్రొత్త ఆలోచన లేక యిష్టము చోటుచేసికొన్నప్పుడు మార్పు చెందవచ్చును కూడా. ఫలితముగా ఏ విధమైన ప్రగతి ఎన్నటికి సాధ్యపడదు.

దేవుని ప్రజలు (అంటే రాబోవు తరమువారు కూడా) దేవుని ఆలయము (భవనము) అనియు (9 వ వచనము), క్రీస్తు యేసే ఆ ఆలయమునకు (భవనము నకు) పునాది అనియు, తానును అపొల్లోయు ఆ పునాది మీద కట్టుచున్నామనియు పౌలు తెలియచేసాడు (1 కొరింథీ 3:9-17).

భవనము మీద కట్టుట అనేది ప్రారంభము కాక ముందు, ఆ భవనము ఏ విధముగా ఉండనైయున్నది అను ఒక ఆలోచన కలిగియుండుట ఎంతో మంచిది. ఈ ఆలోచన మరియు దాని యొక్క అంతిమ ఉద్దేశము నెరవేరునట్లు ఆ ఆలోచనను దాని మీద పనిచేయు ప్రతి ఒక్కరితో పంచుకొనుట మంచిది. వారు నిర్మించనైయున్న ఈ భవనమును గూర్చిన సరైన అవగాహన లేకుండా ఎంత గొప్ప నిర్మాణకులైన, శిల్ప కారులైన, గొప్ప పని వారైన, అనుభవశాలురైన గాని వారికి అత్యుత్తమమైన పనిముట్లు ఉన్నను, వారికి కళా నైపుణ్యమున్నప్పటికి, మరియు ఎంత గొప్ప అంకిత భావమున్నప్పటికి, వారు ఆ భవనమును నిర్మించలేరు. వారికి ఆ భవనమును గూర్చి ముందుగానే ఒక మంచి అవగాహన ఉండాలి. ఆ విధముగానే, రాబోవు తరములను శిష్యులనుగా చేయుటకు మన గృహములలో మరియు సంఘములలో జరుగుచున్న పని ఫలభరితమైనదిగాను మరియు కార్య సాధకమైనదిగా ఉండాలంటే, బైబిల్‌పరమైన దర్శనము మనము కలిగి ఉండాలి, ఆ ప్రయత్నమునకు దోహదము చేయనున్న వారందరితో దానిని పంచుకోవాలి.

## కార్యాచరణ దర్శనమునకు దోహదము చేయాలి

కార్యాచరణకు మరియు దర్శనమునకు మధ్య గల సంబంధము కీర్తన 78:1-8 లో చాలా అందముగా వివరింపబడినది. ఆ కార్యాచరణను గూర్చి అంటే రాగల తరములకు "యెహోవా స్తోత్రార్హ క్రియలను ఆయన బలమును ఆయన చేసిన ఆశ్చర్య కార్యములను దాచకుండ వాటిని వారి పిల్లలకు చెప్పు" అని 4వ వచనము

చాల అందముగా వివరింపబడినది. సండే స్కూల్‌లో పిల్లలకు దేవుడు చేసిన ఆశ్చర్య కార్యములను గూర్చిన కథలను వివరించుటకు అనేకమైన మంచి కారణాలు ఉన్నాయి. పిల్లలకు కథలు వినుట చాల యిష్టము. పిల్లలు ఒక గంటకు పైగా అర్థవంతమైన కార్యములో నిమగ్నులై సంఘములో వారు గడిపిన సమయమును బట్టి సంతోషించి, ఇంకా ఎక్కువ వినుటకు ఆసక్తితో ఎదురు చూచుటను బట్టి మనము ఆనందించగలము. అయితే 78 వ కీర్తనలో చెప్పబడిన "ఆయన ఆశ్చర్య కార్యములను పిల్లలకు చెప్పుటకు" ఇది ప్రధాన కారణము కాదు. యెహోవా చేసిన ఆశ్చర్య కార్యములను వివరించుట యొక్క ప్రాధాన్యత పిల్లల సంతోషము కొరకు కాదు, పిల్లలు వారి నిరీక్షణను దేవుని యందుంచుటకు మాత్రమే ఉపయోగపడాలి (వచనము 7). దార్శనికత కలిగి పరిచర్య చేసే నాయకుడు పిల్లలకు మంచి సమయము మరియు "ఆయన ఆజ్ఞలను అనుసరించునట్లు" చేయువరకు విశ్రమించడు. పిల్లలను శిష్యులనుగా చేయుటలో మన కార్యాచరణను 78:7 వ కీర్తన దార్శనికతతో పూర్తిగా కలిపి చూపిస్తున్నది.

మన పిల్లల శ్రద్ధను పెడత్రోవ పట్టించి దేవుని యెడలను ఆయన చేసిన మహిమ కార్యముల యెడలను వారికి గల అభిమానమును భూసంబంధమైన వాటి వైపు పురిగొల్పు వాటితో లోకము నిండియున్నది. వారు వ్యర్థమైన వాగ్దానములచే మరులుకొల్పబడి, గ్రుడ్డివారై దేవుని సత్యమును ఆబద్ధమునకు అమ్మి వేస్తారేమో అనే ఆలోచన వస్తేనే వణకుపుడుతున్నది. స్త్రీలు పురుషులు వారి నిరీక్షణను దేవుని యందు నిలిపి, వారి నిత్యమైన ఆనందము కొరకును మరియు వారి ఆత్మల విషయమై వెలిగింపబడిన చింతను కలిగిన వారై యుండాలనే తీవ్రమైన కోరికను మనము కలిగియున్నాము. ఏ విధము చేతనైనను క్రీస్తును గూర్చిన జ్ఞానమును సంపాదించు కొనుటకు మన పిల్లలు సమస్తమును నష్టముగా ఎంచుకోవాలని మనము తీవ్రమైన ఆలోచన కలిగియున్నాము. వారు ఈ యుగమునకు చెందిన రక్షించలేని లేక సంతృప్తి నివ్వలేని మాయా విగ్రహముల మోసమునకు గురై తమ ఆత్మలను అమ్ముకోకూడదు అని మనము వారి విషయమై ఆలోచిస్తున్నాము. కీర్తన 78 లోని 7 వ వచనము మన పిల్లలకు అభ్యసింప (శిష్యులనుగా) చేయుటకు మనకున్న ఆసక్తిని ప్రోత్సహించేది గాను దానిని ప్రేరేపించేదిగాను ఉన్నది.

## దర్శనమునకు అవసరమైన ఆసక్తిని రగిలించుట

ఆసక్తిని రగిలించకుండా, రాబోవు తరములవారికి అభ్యసింప (శిష్యులనుగా) చేయుటకు ఎంతో అందముగా రూపొందించిన కార్యక్రమము లేక నియమావళి, మిగిలిన అందమైన నియమావళిగానే మిగిలిపోతుంది. అట్టివి, తమ పిల్లలకు అభ్యసింపచేసి వారిని శిష్యులుగా చేయాలి అనే తల్లిదండ్రుల మరియు బోధకుల కోరికకు అవసరమైన ప్రేరణను ఇవ్వలేవు. అయితే రాగల తరమువారి ఆ ఆసక్తిని నీవు ఎలా రగిలించగలవు?

**1. *రాబోవు తరమును గూర్చిన నీ దర్శనమునకు బైబిల్‌ను ఆధారముగా చేసికొనవలెను.*** దేవుని పోలికను కలిగి యున్నవారముగా మనము, మన సృష్టికర్త యొక్క ఆలోచనలకు మరియు ప్రణాళికలకు, ఆయన కోరువాటికి మరియు ఆయన వాక్యమునకు స్పందించే సంబంధమును కూడా కలిగియున్నాము. మన దర్శనము బైబిల్ ఆధారితమైనప్పుడు ఆ దర్శనమును గూర్చి ప్రకటించుటకు మనము బైబిల్ పరమైన భాషను ఉపయోగించినప్పుడు, అది దేవుని ప్రజల హృదయములలో ప్రతిధ్వనించి వారు “ఆమేన్” లేక ‘ఆలాగుననే జరుగునుగాక!’ అని బదులిచ్చునట్లు వారిని ప్రేరేపిస్తుంది. మన దర్శనమును గూర్చి వివరించుటకు దానిని నిర్వచించుటకు సహాయపడే వచనములు బైబిల్‌లో వందలకొలది ఉన్నాయి, వాటిలో ఈ దిగువన చెప్పబడిన నాలుగు ఉదాహరణలు కూడా ఉన్నాయి:

> ***మన పిల్లలు దేవునికి భయపడి ఆయన సమస్త మార్గములలో నడచునట్లు***
>
> కాబట్టి ఇశ్రాయేలూ, నీ దేవుడైన యెహోవాకు భయపడి ఆయన మార్గము లన్నిటిలో నడచుచు, ఆయనను ప్రేమించి, నీ దేవుడైన యెహోవాను నీ పూర్ణ మనస్సుతోను నీ పూర్ణాత్మతోను సేవించి... (ద్వితీ 10:12).
>
> ***మన పిల్లలు క్రీస్తు యెడల లోతైన మరియు నిలిచియుండే ప్రేమను కలిగియుండునట్లు***
>
> నాయందు నిలిచియుండుడి, మీయందు నేనును నిలిచియుందును. తీగె ద్రాక్షావల్లిలో నిలిచియుంటేనే గాని తనంతట తానే ఏలాగు ఫలింపదో, ఆలాగే నాయందు నిలిచియుంటేనే కాని మీరును ఫలింపరు. ద్రాక్షావల్లిని నేను, తీగెలు మీరు. ఎవడు నా యందు నిలిచి యుండునో నేను ఎవని యందు నిలిచియుందునో వాడు బహుగా ఫలించును. నాకు వేరుగా

ఉండి మీరేమియు చేయలేరు. ఎవడైనను నా యందు నిలిచి యుండని యెడల వాడు తీగెవలె బయట పారవేయబడి యెండిపోవును. మనుష్యులు అట్టివాటిని పోగుచేసి అగ్నిలో పారవేతురు, అవి కాలిపోవును (యోహాను 15:4–6).

***దేవుడు తన చిత్తమంతటిని నెరవేర్చుటకు శక్తిగలవాడు అని ఆయనను గూర్చి పూర్తిగా ఎరుగునట్లు***

"...నేను దేవుడను, నన్ను పోలిన వాడెవడును లేడు, నా ఆలోచన నిలుచు ననియు, నా చిత్తమంతయు నెరవేర్చుకొనెదననియు చెప్పుకొనుచు ఆది నుండి నేనే కలుగబోవువాటిని తెలియజేయుచున్నాను. పూర్వకాలమునుండి నేనే యింక జరుగని వాటిని తెలియజేయుచున్నాను. తూర్పునుండి క్రూరపక్షిని రప్పించుచున్నాను. దూరదేశము నుండి నేను యోచించిన కార్యమును నెరవేర్చువానిని పిలుచుచున్నాను. నేను చెప్పియున్నాను, దాని నెరవేర్చెదను" (యెషయా 46:9–11).

***మన పిల్లలు సత్యవాక్యమును సరిగా ఉపదేశించునట్లు***

దేవుని యెదుట యోగ్యునిగాను, సిగ్గుపడనక్కరలేని పనివానిగాను, సత్య వాక్యమును సరిగా ఉపదేశించువానిగాను నిన్ను నీవే దేవునికి కనుపరచు కొనుటకు జాగ్రత్తపడుము (2 తిమోతి 2:15).

**2. *రానైయున్న శ్రమలను గూర్చి వారికి జ్ఞాపకము చేయుము.*** 2002 లో ఒక ఆదివారపు ఉదయమున జాన్ పైపర్ "వ్యర్థమైన నిరీక్షణ" అను శీర్షికపై రోమా 8:18–25 నుండి ప్రసంగించుటకు సిద్ధపడ్డాడు. ప్రార్థన చేసి తన ప్రసంగమును ఈ మాటలతో ప్రారంభించాడు:

ప్రభువా, ఈ సంఘము యొక్క పాదముల క్రింద బండవంటి నిరీక్షణను ఉంచుము, బాధ, శ్రమ, మూలుగుట, క్షీణించుట వంటి పెనుగాలులు వీచునప్పుడు, మా పాదములు తొట్రిల్లకుండా ఉండవలెనని నేను ఈ ప్రార్థన చేస్తున్నాను. ఈ గదిలో ఉన్న ప్రతివారు ఇప్పుడు గాని తరువాత గాని రానైయున్న క్షామకాలమందు ఆకులు వాడిపోకుండునట్లు మన వేరులు క్రిందికి పారి కొండరాతివలె స్థిరమైన మరియు సత్యమైన వాగ్దానములను అల్లుకొనునట్లు ఈ లేఖన భాగములో చెప్పబడిన నిరీక్షణతో కూడిన ఈ ఆరు అద్భుతమైన మాటలను ఉపయోగించవలెను.

ఆ సందేశమునకు పరిచయ వాక్కులు పలుకుచు పైపర్ ఈ విధముగా అన్నాడు:

> కాపరిగా నా మనస్సులో ఉన్న దానిని మీరెరుగుదురు, నేను మిమ్మును మరణమునకు సిద్ధపరుస్తున్నాను. బాధలు అనుభవించుటకు నేను మిమ్మును సిద్ధపరుస్తున్నాను. నేను మిమ్మును చూచుటకు ఆసుపత్రికి వచ్చినప్పుడు నేను మీకు బోధించను, మీ కొరకు ప్రార్థించను, మిమ్మును కౌగలించు కొంటాను అని చెప్పుటకు మిమ్మును సిద్ధపరచుచున్నాను.[10]

నా పాస్టర్ చేసిన ప్రార్థన మరియు ఆయన కోరిక, నా జీవితములో ఏ విధమైన సవాళ్ళు ఎదురైనగాని, నా వేరులు "బండవంటి సత్యము" లోకి పారేటట్లు చేయుమని నన్ను సవాలు చేసాయి. అంతేకాక, రాబోవు తరము వారిపట్ల నా హృదయమును మరియు నా దర్శనమును తెలియచేయుటకు ఆ మాటలు నాకు సహాయపడ్డాయి.

అమూల్యమైన మన విశ్వాసము నానావిధములైన ఈ శోధనల చేత పరీక్షింపబడుచున్నదని, అపో. పేతురు 1 పేతురు 1:6–7 లో తెలియచేసాడు. ఈ శ్రమలు నాకు మీకు మరియు గృహములలోని మన పిల్లలకు మన సంఘ సభ్యులకు కూడా సంభవిస్తాయి. అనివార్యమైన అట్టి శ్రమలు సంభవించినప్పుడు వారు దేవుని వాగ్దానముల యొక్క సత్యమను బండ మీద స్థిరముగా నిలిచిన వారైయుండాలని కోరుచున్నాము. ఆ విధమైనట్టి దుఃఖము, వివాహ సంబంధమైన సమస్యలు, గర్భము నిలువకపోవుట, పిల్లలు దారితప్పి తిరుగుట, అవిటితనము, కేన్సర్ (రాచపుండు), శతృత్వము, హింస మరియు అట్టివి మరే సమస్యలు వారి జీవితాలలో ఎదురైనను మనము వారికి వాక్యమునుపదేశించము, వారిని కౌగలించుకొంటాము.

***3. నీవు ఎవరినైతే ప్రేరేపించాలని కోరుకుంటున్నావో అట్టి వారికి వారి పరిస్థితులకు అనుగుణమైన భాషను ఉపయోగించుము.*** నీ సంఘములో ఉన్న వారు ఇచ్చిన సాక్ష్యములకు సరిపోయే మాటలను చెప్పుట వారి ఆసక్తిని బలపరచుటకు గొప్పగా

---

10 "Subjected to Futility in Hope—Part 2, Romans 8:18-25,"అంశముపై Bethlehem Baptist Church, Minneapolis, Minn నందు May 5, 2002 న John Piper ఇచ్చిన సందేశము. https://www.desiringgod.org/messages/subjected-to-futility-in-hope-part-2

సహాయపడుతుంది. ఉదాహరణగా మనము పాస్టర్ జాన్ బేత్లెహేమ్ బాప్టిస్ట్ సంఘము లో ప్రసంగించుచు ఉపయోగించిన మాటలను మనము ఉపయోగించుకొనవచ్చు, కారణమేమంటే,

> మనము మన పిల్లలు ఎలా ఉండాలని మనము ఆశపడుతున్నాము అను దానిని గూర్చి చెప్పినప్పుడు మన మాటల యొక్క భావమును సంఘము బాగా ఎరిగేయున్నది. బలమైన క్రైస్తవులు, దేవుని బలముగా స్థిరముగా వెంబడించుచు రానైయున్న కృప యందలి విశ్వాసము ద్వారా జీవించువారు దేవుని మహిమ కార్యములను ఏ విధమైన సంకోచము లేకుండా, ధైర్యముగా నిబ్బరముగా ప్రకటించువారు మరియు, క్రీస్తునందు ఆయన సకల జనుల ఆనందము కొరకై అన్ని విషయములలోను ఆయన సిద్ధపరచిన ప్రణాళికలోని దేవుని యొక్క సర్వాధికారమును గూర్చిన విషయములో భక్తి గలవారు.[11]

సుపరిచితమైన ఈ మాటలలో ఎక్కువ భాగము, రాబోవు తరముల వారిని సిద్ధపరచుటకు అవసరమైన ప్రభావమును చూపి వారిలోని ఆసక్తిని రగిలింపచేసే శక్తిగలవి. “పొందనైయున్న కృప కొరకు విశ్వాసముతో ఎదురుచూచుట” అనే శీర్షికపై వరుసగా చేయబడిన ప్రసంగములచే నేను ఎక్కువగానే ప్రభావితుడనై దాని భావమును గ్రహించగలిగాను. ఆ ధారావాహిక ప్రసంగములన్నీ విన్న తరువాత అదే విధమైన ప్రభావము పొందిన తల్లిదండ్రులను ఉద్దేశించి “పొందనైయున్న కృప కొరకు విశ్వాసముతో ఎదురు చూచుచు జీవించు ఒక తరమును సిద్ధపరచెదము రండి” అని నేను చెప్పగలిగాను, అది వారిలో సత్వర స్పందనను తీసుకువచ్చింది. ఆ మాటలు వారికి అర్ధవంతమైన సత్యమును జ్ఞాపకము చేయగా అది వారి పిల్లలలో ఆసక్తిని రేకెత్తించుటకు వారికి ఉపయోగపడింది.

**4. *నిత్యత్వమును జ్ఞాపకముంచుకోవాలి.*** “మాకు జ్ఞాన హృదయము కలుగునట్లుగా చేయుము, మా దినములు లెక్కించుటకు మాకు నేర్పుము” అని మోషే కీర్తన 90:12 లో ప్రార్థించాడు. మన పిల్లల దినములు లెక్కించుటలో కూడా జ్ఞానమున్నది. రెప్పపాటు కాలములో ప్రతి పిల్లవాడు రాజులకు రాజును ప్రభువులకు ప్రభువునైన వాని యెదుట నిలచి, సర్వలోకమునకు తీర్పుతీర్చు ఆయన నుండి రెండింటిలో

---

11 బేత్లెహేము సంఘ పరిచర్యలో భాగంగా ఏర్పరచుకొనిన దర్శన ప్రకటన విధానము ఆ సంఘము వెలుపట పరిచర్యలో చాలా ఉపయోగపడింది. ఆ తదుపరి కూడా ఈ విధానము కాలేజీ పార్క్ ఇండియానా పోలిస్, ఇండియానా సంఘములో నా సేవకు ఉపయోగకారిగా ఉన్నది. ఈ పుస్తకము చివర అనుబంధంలో దీనిని చూడగలరు.

ఏదో ఒక దానిని వినవలసి యున్నదను విషయమును జ్ఞాపకముంచుకోవాలి. మన పిల్లలు ఈ క్రింది మాటలలో ఏదో ఒక మాటను వినవలసి ఉంటుంది:

> "భళా, నమ్మకమైన మంచి దాసుడా, నీవు ఈ కొంచెములో నమ్మకముగా ఉంటివి .... నీ యాజమానుని సంతోషములో పాలుపొందుము" (మత్తయి 25:21).
>
> లేదా,
>
> "సోమరివైన చెడ్డ దాసుడా .... పనికిమాలిన ఆ దాసుని వెలుపటి చీకటి లోనికి త్రోసి వేయుడి అక్కడ ఏడ్పును పండ్లు కొరుకుటయు ఉండును" (మత్తయి 25:26,30).

ఈ సత్యము యొక్క వాస్తవమును గూర్చిన భారము తండ్రిగా, తాతగా మరియు నా పరిచర్యలోని ప్రాధాన్యతలను బాధ్యతను నాకు జ్ఞాపకము చేయుటయే కాక వారి నిత్యత్వమును గూర్చి, నా పిల్లలకు మరియు నా పిల్లల పిల్లలకు మరియు సంఘములోని పిల్లలకు నేర్పించాలనే నా ఆసక్తిని పోషించి పెంచుతున్నది.

జాన్ ఎంగెల్ జేమ్స్ (1785–1859), రాబోవు తరమువారికి అభ్యసింప (శిష్యులనుగా) చేయవలెనను ఆసక్తిని మరియు ఆత్మల నిత్యత్వమును గూర్చిన ఆలోచన అధికముగా కలిగి 50 సంవత్సరములు పరిచర్య చేసాడు. తల్లిదండ్రులముగా మన బాధ్యతను పట్టుదలతో చేపట్టాలి అని తెలియచేస్తూ జేమ్స్ ఒక తండ్రిగా తాను చేసే ప్రయత్నాలు నిత్యత్వములో చూపగల ప్రభావమును గూర్చి ఆలోచించగా అతనిలో వణకు పుట్టి:

> నా బిడ్డ అమర్త్యుడు (ఆత్మకు మరణము లేదు), అందువలన అతని శాశ్వతమైన గమ్యమును గూర్చిన బాధ్యత అత్యధికముగా నా పైననే ఉన్నది. నేను అతని ఉనికికి మాత్రమే కాదు కానీ కొంత మేరకు అతని నిత్య గమ్యమునకు కూడా బాధ్యుడను. అతడు పరలోకమునకు చేరుటకు, లేక నాశన కూపమునకు దిగిపోవుటకు, బహశా నేను కూడా ఒక సాధనము కావచ్చును. అతడు అపవాదితో మరియు వాని అనుచరులతో నిత్య

12 John Angell James, "Earnestness implies a deep sense of the tremendous responsibility of the parental relation" లో *The Church in Earnest,* chapter 5, section III (Boston, Mass.: Gould, Kendall, & Lincoln, 1849), 116-117.

> నరకాగ్నిలో కలసి ఉండువానిగా అతనికి నేర్పిస్తున్నానా లేక లెక్కింప నశక్యమైనంతమంది దేవదూతలతో జతవానిగా ఉండి నిత్యమహిమను ఆనందించువానిగా అతనిని సిద్ధపరుస్తున్నానా? ఓ దేవా, సహాయపడుము. ఈ సంగతులకు (ను వివరించుటకు) చాలినవాడెవడు?[12]

గనుక మన పిల్లల విషయములో మన అంతిమ దర్శనము వారు “దేవుని దూతల సమూహముతో కలసి నిత్య మహిమలో ఉండాలి”, అని ఆశ గలదై యుండాలి. అట్టి సంగతులకు, నిజముగా చాలినవాడెవడు? రాగల తరమువారై విశ్వాసము విషయములో మనము బైబిలుపరమైన దర్శనమును హత్తుకొనునట్లు, దేవుడే మనకు సహాయపడునుగాక.

## సారాంశము

పిల్లలకు మరియు యువకులకు నేర్పించుటకు లేక శిష్యులనుగా చేయుటకు దర్శనమును కలిగియుండుట అత్యంత కీలకమైన విషయము. దర్శనమును ఆధారముగా కలిగిన నాయకులకు మాత్రమే వారెటువైపు పయనిస్తున్నారో గ్రహించి వారి లక్ష్యముల విషయములో స్పష్టత కలిగినవారై, ఆ లక్ష్యములను సాధించుటకు అవసరమైన విధానములను శ్రద్ధతో అభివృద్ధిపరచి వాటిని జాగ్రత్తగా అమలు పరుస్తారు. దీర్ఘకాలమునకు అవసరమైన దర్శనమును కలిగి యుండుట ద్వారా నాయకులు మరి ఎక్కువ సమర్థవంతమైన శిష్యులనుగా చేయు కార్యక్రమమును, అనగా ప్రతి కార్యక్రమము, దాని కార్యాచరణ, పాఠ్య ప్రణాళికలను సరిగా అంచనా వేసి దానికి తగినట్లు దానిని రూపొందించి దాని ఆధారముగా దానికంటే శ్రేష్ఠమైన కార్యక్రమమును భవిష్యత్తులో రూపొందించగలరు.

***ముందుకు చూచుట:*** *ఈ దర్శనము ఎక్కడ అమలు జరుగుతుంది? శిష్యులనుగా చేయుట అను ఈ దర్శనమునకు బాధ్యత వహించేది ఎవరు?*

# రెండవ నిబద్ధత

## సంఘమునకు మరియు గృహమునకు మధ్య దృఢమైన బంధమును పెంపొందించుట

**జాన్సన్ కుటుంబమును** గ్రేస్ బైబిల్ సంఘములో ప్రతి ఆదివారము చూడగలము. తల్లిదండ్రులిరువురు కూడా అన్య కుటుంబములలో పెరిగినందున వారి పిల్లలకు సండే స్కూల్‌లోను మరియు పిల్లలకు మరియు యౌవనస్థులకు జరుగు కార్యక్రమముల ద్వారా బైబిల్ పరమైన మంచి పునాది వేయబడుచున్నందున, వారు చాల ఆనందముగా ఉన్నారు. వారి పిల్లల ఆత్మ సంబంధమైన విషయములను గూర్చి బైబిల్ జ్ఞానములో పరిపూర్ణత కలిగిన స్త్రీలు మరియు పురుషులు శ్రద్ధ వహిస్తున్నందున తమ భుజాలపై నున్న బాధ్యత అను భారము తీసివేయబడిన భావమును వారు అనుభవిస్తున్నారు. వారు తమ పిల్లలను సండే స్కూల్ ఆవరణలో విడిచిపెట్టి, హాయిగా సంఘమునకు వెళ్ళి అందరితో కలసి దేవుని ఆరాధిస్తూ ఆత్మ సంబంధమైన ఆహారమును పొందుతూ ఉంటారు. పిల్లలను పెంచుటకు ఈ సామ్యవాద యుగములో జీవితములోని తీరికలేనితనము, మరియు ఎదురయ్యే సవాళ్ళ ననుసరించి జాన్సన్ దంపతులు తమ పిల్లల ఆత్మసంబంధమైన అవసరముల కొరకు ఎక్కువగా వారి సంఘము మీదనే ఆధారపడియున్నారు.

మరొక వైపు విల్లీ కుటుంబము కూడా ప్రతి ఆదివారము అదే బెంచీలలో విశ్వాసముతో కూర్చుని ఉంటారు. అయితే విల్లీ దంపతుల నలుగురు పిల్లలు సేవలో అందరితో కలసి పాడుట, ప్రార్థన సమయములో తలలు వంచుట మరియు ప్రసంగము జరుగుచుండగా కొన్ని ముఖ్యమైన విషయములను వ్రాసికొనుట వంటివాటిలో నిమగ్నులై యుండుటను చూడగలము. ఇది యాదృచ్ఛికముగా జరిగినది కాదు. తమ పిల్లలకు అభ్యసింప చేయుట అను విషయమును వారి తలిదండ్రులు పట్టుదలతో తీసికొన్నారు. సంఘములో జరుగు సమిష్ఠి ఆరాధనలో కుటుంబమంతా కలసి పాల్గొనుట అనేదానికి ఎక్కువ ప్రాధాన్యత ఉన్నది. అయితే విల్లీ దంపతులు

తమ పిల్లలు వారమునకు ఒకసారి జరుగు ఆరాధనలో పాల్గొనుట అనేది వారు ఆత్మలో ఎదుగుదలకు కొంచెమే సహాయపడుతుంది అని నమ్ముతారు. అందువలన విల్లీ తన ఇంటివారిని అనుదినము బైబిల్ ధ్యానములో నడిపిస్తూ బైబిల్‌లోని సూచనలను తెలియచేస్తూ ఉంటాడు, ఇది అతని అనుదిన చర్య. అయితే విల్లీ పిల్లలు సంఘములో కనబడని ఒక స్థలమున్నది. అది సండే స్కూల్ మరియు పిల్లలకు యౌవనస్థులకు జరుగు ఏ కార్యక్రమములోనూ వారు కనబడరు. తమ పిల్లలను శిష్యులనుగా (అభ్యసింప) చేయు పూర్తి మరియు ప్రత్యేక బాధ్యతను వారు తీసికొన్నారు.

ఈ విధముగా, తమ పిల్లలను గాఢముగా ప్రేమిస్తూ , మరియు తమ పిల్లలు యేసును తెలిసికోవాలని, నమ్మాలని, ప్రేమించాలని బలమైన కోరిక గల రెండు కుటుంబాలకు చెందిన తల్లిదండ్రులు ఇక్కడ వున్నారు. అయినప్పటికీ ఈ రెండు కుటుంబాల తల్లిదండ్రులలో ప్రతి ఒక్కరూ కూడా, తమ పిల్లలకు అభ్యసింప (శిష్యులనుగా) చేయుటకు అత్యంత అవసరమైన మరియు దేవుని కృప ననుసరించి ఏర్పాటు చేయబడిన బాధ్యతను పూర్తిగా చూచుటలో మరియు గ్రహించుటలో విఫలమౌతున్నారు. అదేమంటే సంఘము ప్రధానము కాదు, తల్లిదండ్రుల ప్రయత్నములు సరిపోవు.

## రాబోవు తరముల వారిని శిష్యులుగా చేయు బాధ్యత ఎవరిది?

ఈ రెండు కుటుంబాల పరిస్థితి అనేక సంఘములలో జరుగుచున్న దానికి ఎక్కువగానో లేక తక్కువగానో అద్దము పడుతున్నాయి. ఈ విధమైన పరిస్థితి ఒక ఉత్కంఠతతో కూడిన రాబోవు తరము వారికి అభ్యసింపచేయుటకు ఎవరు బాధ్యత వహించాలి? అను ప్రశ్నను లేవనెత్తుతుంది. రెండు కుటుంబాలు అనుసరించు విధానములలో తీవ్రతలున్నాయి. పిల్లలకు ఆత్మానుసారమైన సత్యములను బోధించి వారిని అభివృద్ధి చేసే పూర్తి బాధ్యత సంఘానిదే అని కొందరంటారు. మరి కొందరు, పిల్లలకు అభ్యసింపచేసే పూర్తి బాధ్యత తల్లిదండ్రులదే అనియు తల్లిదండ్రులు నిర్వర్తింప వలసిన విషయములలో సంఘము చొరబడుట మంచిది కాదనియు వాదిస్తారు. వీరి ఆలోచన ప్రకారము తల్లిదండ్రులు తమ పిల్లలకు బోధించగలుగునట్లు సంఘము, బైబిల్ లో చెప్పబడిన ప్రకారము, తల్లిదండ్రులకు హెచ్చరికలిచ్చి ప్రోత్సహించుట, సూచనలిచ్చుట మరియు వారికి దేవునిచే ఇవ్వబడిన బాధ్యతను నిర్వర్తించుటకు సిద్ధపరచుట మాత్రమే చేయవలెను.

ఈ విషయమై పెనుగులాడిన అనేకమంది తల్లిదండ్రులు మరియు సంఘ నాయకులు సాధారణముగా ఈ రెండు తీవ్రమైన అభిప్రాయములకు మధ్యలో ఎక్కడో ఒక చోట ఏదో ఒకదాని వైపు మొగ్గుచూపుచు స్థిరపడతారు. అనేక సందర్భాలలో, పిల్లల ఆత్మ సంబంధమైన ఎదుగుదలకు బాధ్యత సంఘానిదా లేక తలిదండ్రులదా అనేది సందిగ్ధముగానే మిగిలిపోయింది.[13] సంఘము గృహము కలసి ఈ బాధ్యతను ఎలా కొనసాగించాలి అను విషయమును గూర్చి ఎవరూ చర్చించరు, ఉపదేశించరు.

తమ పిల్లలు సంఘ పరిచర్య ద్వారా నేర్చుకొంటున్నారని అక్కడ నిజముగా జరిగేదానికంటే ఎక్కువగా ఊహిస్తూ ఉంటారు. కొన్ని సందర్భాలలో గృహములలోనే పిల్లల పరిచర్య ఎక్కువగా జరుగుచున్నదని సంఘ నాయకులు తలుస్తూ ఉంటారు. *తల్లిదండ్రులు* లేక సంఘ నాయకులు గాని పిల్లలకు అభ్యసింప (శిష్యులనుగా) చేయు విషయములో ఎక్కువ ఆలోచన చేయుటలేదు సరిగదా దాని విషయమై వారి బాధ్యతను గూర్చి కూడా వారు ఆలోచించుట లేదు.

పిల్లలకు అభ్యసింప చేయు విషయములో ఎక్కడైతే ఉద్దేశపూర్వకమైన మరియు సమగ్రమైన క్షీణత ఉంటుందో అట్టి గృహములలోను సంఘములలోను బైబిల్ యొక్క నిరక్షరాస్యత (చదువుటలో తగ్గుదల) పెరుగుటను చూచి మనము ఆశ్చర్యపడ నవసరము లేదు.

ఈ సమస్యను పౌలు శతాబ్దాలకు పూర్వమే గుర్తించి "వారు వినని వానిని ఎట్లు విశ్వసించెదరు?" (రోమా 10:14) అని ప్రశ్నించాడు. దేవుని వాక్యమును గూర్చి సరైన అవగాహన లేకుండా వారు ఎలా విశ్వసింపగలరు? ఇట్టిది జరుగుట చూచుట మన హృదయములను బద్దలు చేస్తుంది, అయినను పిల్లలు వారి విద్యనుపూర్తి చేసి గృహములను విడచి బయట ప్రపంచములోకి వెళ్ళిన తరువాత వారికి ఏవిధమైన ప్రోత్సాహము లభించనందున క్రీస్తును ఆయన సంఘమును విసర్జించువారి సంఖ్య రోజు రోజుకు పెరిగిపోవుటను మనము చూస్తున్నాము, ఇది ఆశ్చర్యము కాదు.

ఈ విధముగా కలతపరిచే పరిస్థితిని మార్చాలి అంటే మనము పూర్తిగా దేవుని కృప మీదను మరియు సంఘము మరియు గృహము మీదను ఆనుకొని బాధ్యత అను దుప్పటిని చేపట్టి పిల్లలకు అభ్యసింప (శిష్యులనుగా) చేయాలి అను దానిని

---

13 ఈ అంశంపై మరింత సమాచారం కోసం తిమోతి పాల్ జోన్స్ రచించిన *Perspectives on Family Ministry: Three Views* (Nashville: B&H, 2009) అనే పుస్తకం చూడండి.

ముందుకు కొనసాగించాలి. ఈ బాధ్యతను గూర్చి తల్లిదండ్రులకు తెలియ చేయాలనే ప్రయత్నములో బ్రిటన్ దేశమునకు చెందిన పాస్టర్. జాన్ ఎంగెల్ తమ పిల్లల ఆత్మల బాధ్యతను గూర్చి తల్లిదండ్రులు నిత్యము జ్ఞాపకము చేసికోవాలి అని హెచ్చరించుచు 1849 లో వారిని ఈ విధముగా కోరాడు:

> మీరు (ఆలోచనా పూర్వకముగా), “నేను తండ్రిని/తల్లిని” , నేనొక క్రైస్తవ తండ్రిని/తల్లిని అని తరచూ చెప్తుంటారు. నా బిడ్డ ఆత్మను కలిగియున్నా డనియు, ఆ ఆత్మ యొక్క రక్షణ లేక నాశనము ఎక్కువగా నా మీదనే ఆధారపడి యున్నదని నేను నమ్ముచున్నాను. ఒప్పుకొంటున్నాను. అవును, నా పిల్లలు ఎన్నటికి మహిమలో ఉండుటయా లేక నరకములో ఉండుటయా అనేది నా మీదనే ఎక్కువగా ఆధారపడియున్నది. ఎంత చెప్పనశక్యమైన గంభీరమైనది! ఎంత అధిక ప్రాధాన్యత కలిగినది! నేను శ్రద్ధగా చూచు కొనుటకు వారి శరీరములు మరియు నేర్పించుటకు వారి మనస్సులు మాత్రమే కలిగిలేను వారి ఆత్మలను, క్రీస్తు నొద్దకు మరణము లేని వారి ఆత్మలను చేర్చవలసిన బాధ్యతను కూడా నేను కలిగియున్నాను. ప్రతి తల్లి/ తండ్రి, అవి మృగములైనను లేక పక్షులైనను, వాటి ప్రవృత్తిననుసరించి వాటి పిల్లలకు క్షేమమును గూర్చి తెలియచేస్తాయి. మరి నేను పిల్లలకు అభ్యసింపచేయుటను అశ్రద్ధ చేయుట ద్వారా, వారి నిత్యత్వము యొక్క నిరీక్షణను వారికి బోధించకుండా అశ్రద్ధ చేయుదునా? కడకు సముద్రములో ఉండు మకరములు కూడా వాటి పిల్లలను పెంచుతాయి – నేను వాటికంటే ఎక్కువ క్రూరముగా ఉండగలనా?[14]

మనము “సముద్రములో నివసించు మకరముల కంటే”, యోగ్యులముగా గృహములలోను సంఘములోనూ పనిచేయుటకు, సంఘము మరియు గృహము అనేవి రాబోవు తరములవారిని శిష్యులనుగా చేయుటకు దేవునిచే నెలకొల్పబడిన రెండు వ్యవస్థలను సత్యమును విశాల దృక్పథముతో గ్రహించి ఆ సత్యమును హత్తుకొనవలసి యున్నది. తల్లిదండ్రులు మరియు సంఘ నాయకత్వము, రెండు

---

14 John Angell James, “Earnestness implies a deep sense of the tremendous responsi- bility of the parental relation” లో *The Church in Earnest,* chapter 5, section III (Boston, Mass.: Gould, Kendall, & Lincoln, 1849), 115-116.

కూడా, ఇవ్వబడిన ఈ ఆధిక్యతను మరియు బాధ్యతను విశ్వాసముతో చేపట్టాలి, దేవునికి లెక్క చెప్పాలి అని గుర్తుంచుకోవాలి. వారు గృహము మరియు సంఘముల మధ్య ఒక బలమైన సంబంధము ఉండాలని ఈ రెండవ నిబద్ధత సూచించుచున్నది.

దీనిలో ఏమి ఇమిడి యున్నదో తెలుసుకొనే ముందు, ఈ బంధమును గూర్చి బైబిల్ ఏమి చెప్పుచున్నదో పరిశీలించుదము.

## లేఖనానుసారమైన విధానము

తల్లిదండ్రులకు ఈ విషయమై, బైబిల్‌లో స్పష్టముగా సూచించబడినది – "తండ్రులారా, మీ పిల్లలకు కోపము రేపక ప్రభువు యొక్క శిక్షలోను బోధలోను వారిని పెంచుడి" అని ఎఫెసీ 6:4 లోనే చెప్పబడియున్నది. "నేడు నేను నీకాజ్ఞాపించు ఈ మాటలు నీ హృదయములో ఉండవలెను. నీ కుమారులకు వాటిని అభ్యసింపచేసి ...." (ద్వితీ 6:6). అని మోషే ఇశ్రాయేలీయులతో పలికిన మాటల సందర్భములో అభ్యసింప చేయుట అను ఈ విధానము "యింట" జరుగవలసిన కార్యక్రమముగా మనము నేర్చుకొంటున్నాము. అందుకే "నీవు నీ కుమారులకు వాటిని అభ్యసింపచేసి నీ యింట కూర్చుండునప్పుడును త్రోవను నడుచునప్పుడును, పండుకొనునప్పుడును, లేచునప్పుడును వాటిని గూర్చి మాటలాడవలెను" (వచనము 7) అని తెలుపబడినది.

పిల్లలకు బోధింపవలసిన తలిదండ్రుల బాధ్యతను గూర్చి సామెతల గ్రంథ మంతటా వ్రాయబడినట్లు గ్రహించగలము. "నా కుమారుడా నీ తండ్రి ఉపదేశము ఆలకింపుము, నీ తల్లి చెప్పు బోధను త్రోసివేయకుము" అను మాటలను సామెతలు 1:8 లోను మరియు "నా కుమారుడా నీ తండ్రి ఆజ్ఞను గైకొనుము నీ తల్లి ఉపదేశమును త్రోసి వేయకుము" అని సామెతలు 6:20 లోను చదువుచున్నాము.

తిమోతి అవ్వయైన లోయి మరియు అతని తల్లియైన యునీకేలు యౌవ్వనస్థుడైన వారి మనుమడు మరియు కుమారునికి బోధించినట్లును మరియు నిజమైన విశ్వాసు లైన ఈ స్త్రీలు తమ తిమోతికి, అతని బాల్యము నుండి పరిశుద్ధ లేఖనములను పరిచయము చేసినట్లును పౌలు 2 తిమోతి 1:5 మరియు 3:15 ద్వారా తెలియ చేస్తున్నాడు.

రాబోవు తరముల వారికి అభ్యసింపచేయుటలో దేవుని ప్రజలు కలిగియుండ వలసిన సమిష్ఠి బాధ్యతను గూర్చి దేవుడు తెలియచేసిన సంఘటనలనేకము బైబిల్

లో ఉన్నాయి. ద్వితీ 6:6-7 లోని మాటలను మాటలాడినప్పుడు మోషే మనస్సులో తల్లిదండ్రులు ఉన్నారనుటలో ఏ సందేహము లేదు. అయితే ఆ సమయములో మోషే ఇశ్రాయేలీయుల సర్వ సమాజమును ఉద్దేశించి మాటలాడినందున (1:1), అతడు ఈ బాధ్యతనంతటిని సమాజమంతటి మీద పెట్టినట్లు మనము గ్రహించ గలము.

ఈ సమిష్ఠి బాధ్యతను గూర్చి మరి ఎక్కువగా వివరించుటను మనము కీర్తన 78 లో చూడగలము. దీనిలోని 3వ వచనములో "మా పితరులు మాకు వివరించిన సంగతులను చెప్పెదను" అని చెప్పి ఆ తరువాతి వచనములో, యెహోవా స్తోత్రార్హ క్రియలను ఆయన బలమును ఆయన చేసిన ఆశ్చర్య కార్యములను దాచకుండ, రాబోవు తరములలో పుట్టబోవు పిల్లలకు దానిని వివరించునట్లు ..." అని ఆసాపు మాట్లాడాడు. ఈ మాటలను బట్టి, సమాజము/సంఘము "వారి పిల్లలకు" నేర్పించ వలసిన బాధ్యతను గూర్చి ఆసాపు బలముగా మరొకసారి చెప్పుతున్నట్లు కనబడు తున్నది.

"తండ్రులు" తమ పిల్లలకు నేర్పించవలసిన వ్యక్తిగతమైన బాధ్యతను గూర్చి, 78 వ కీర్తన 5 వ వచనము ప్రత్యేకముగా మాటలాడుచున్నది. ఆ వచనము ననుసరించి, రాగల తరములవారు దేవుని ఆశ్చర్య కార్యములను గూర్చి తెలిసికొన గలుగునట్లు ఇశ్రాయేలీయులు వారి పిల్లలకు తెలియచేసిన యెడల వారు ఇంకను పుట్టనై యున్నవారు దేవుని యందు నిరీక్షణ గలవారై యుండుటకు వారికి బోధించే బాధ్యత కలిగి యున్నారనియు అది వారి సమిష్ఠి బాధ్యత అనియు వివరించుచున్నది (వచనములు 6-7). ఈ మాటలను బట్టి ఇశ్రాయేలులో ఉన్న ప్రతి స్త్రీ మరియు పురుషుడు కూడా రాబోవు తరములకు దేవుని కార్యములను గూర్చి బోధించే బాధ్యతను కలిగి యున్నారు. అప్పుడు వారు వారి తరవాత వచ్చు తరముల వారికి వాటిని గూర్చి వివరిస్తారు. ఇది వ్యక్తిగతమైన మరియు సమాజమంత నిర్వర్తించవలసిన బాధ్యత (వచనము 5).

శిష్యులనుగా చేయుట సంఘము యొక్క బాధ్యత అనియు, పిల్లలను మినహాయించాలని క్రొత్త నిబంధనలో ఎక్కడ చెప్పబడలేదు. కొలొస్సయలోని సంఘము నుద్దేశించి "ప్రతి మనుష్యుని క్రీస్తునందు సంపూర్ణుని చేసి ఆయన ఎదుట నిలువ బెట్టవలెనని సమస్త విధములైన జ్ఞానముతో మేము ప్రతి మనుష్యునికి బుద్ధి చెప్పుచు, ప్రతి మనుష్యునికి బోధించుచు, ఆయనను ప్రకటించుచున్నాము" (కొలొస్స 1:28) అని పౌలు వ్రాసాడు.

"మనమందరము విశ్వాసము విషయములోను దేవుని గూర్చిన జ్ఞానము విషయములోను ఏకత్వము పొంది, సంపూర్ణ పురుషులమగు వరకు, అనగా క్రీస్తునకు కలిగిన సంపూర్ణతకు సమానమైన సంపూర్ణత కలవారమగు వరకు ... పరిశుద్ధులు సంపూర్ణులగునట్లు క్రీస్తు శరీరము క్షేమాభివృద్ధి చెందుటకును పరిచర్య ధర్మము జరుగుటకును, ఆయన కొందరిని అపొస్తలులనుగాను, కొందరిని ప్రవక్తలనుగాను, కొందరిని సువార్తికులనుగాను, కొందరిని కాపరులనుగాను ఉపదేశకులనుగాను నియమించెను" అని పౌలు వివరించాడు (ఎఫెసీ 4:11-15).

2 తిమోతి 2:2 లో "నీవు అనేక సాక్షుల ఎదుట నా వలన వినిన సంగతులను ఇతరులకును బోధించుటకు సామర్థ్యముగల నమ్మకమైన మనుష్యులకు అప్పగింపుము" అని పౌలు తన శిష్యునికి జ్ఞాపకము చేస్తున్నాడు.

"ప్రేమ చూపుటకును సత్కార్యములు చేయుటకును ఒకని నొకడు పురికొల్ప వలెనని ఆలోచింతము" (హెబ్రీ 10:24) అని చదివినప్పుడు దీనిలో పిల్లలు కూడా భాగస్వాములుగా ఉండాలని మనము తెలిసికోవాలి. ఈ పత్రికలోని ముందటి అధ్యాయములలో, "పాపము వలన కలుగు భ్రమచేత మీలో ఎవడును కఠినపరచబడ కుండునట్లు 'నేడు' అనబడు సమయముండగానే ప్రతిదినమును ఒకనికొకడు బుద్ధి చెప్పుకొనుడి" (హెబ్రీ 3:13) అను మాటలను మనము చూచాము. ఈ వచనములోని "ఎవడును" అను మాటలో పెద్దలు మరియు పిల్లలు కూడా ఉన్నారని గ్రహించాలి.

రాబోవు తరము వారికి అభ్యసింపచేయాలి అను మన ఆసక్తికి బైబిల్‌పరమైన మరియు దేవుడు అనుగ్రహించిన బాధ్యతపై ఆధారపడి యుండాలి. తల్లిదండ్రులు, కాపరి, పెద్ద, యౌవ్వనస్థుల నాయకుడు, సండేస్కూల్ మాత్రమే కాక క్రీస్తును వెంబడించు ప్రతి విశ్వాసి కూడా యౌవనస్థులను శిష్యులనుగా చేయాలి అను బాధ్యతను మరియు భారమును కలిగి ఉండాలి.

శిష్యులనుగా చేయుటలో సంఘము లేక గృహము, దేనికది విడివిడిగా పని చేయుట వలన సాధించగలదాని కన్నా సంఘము మరియు గృహము కలిసి పనిచేస్తే సాధించగలిగినది చాల ఎక్కువగా ఉంటుంది. ఒక దానికి లేని ప్రభావమును మరియు వనరులను రెండవది అందిస్తుంది. ఆ విధముగా తమ భాగస్వామ్యము ప్రభావము చూపించి మంచి ఫలితాలను సాధించగలుగుతుంది.

## సంఘము మరియు శిష్యత్వము

సంఘ సభ్యులందరూ మరియు ప్రతి తండ్రి/తల్లి హత్తుకొనగలుగులాగున రాబోవు తరమువారిని గూర్చిన దర్శనమును సంఘము ఆదర్శవంతమైన రీతిలో చూపించ గలదు. బోధించుట ద్వారా, ప్రసంగించుట ద్వారా సంఘము ఆ దర్శనమును ప్రోత్సహించగలదు. అది ఇంటి వద్ద ఆచరించుటకు సాధ్యము కాని సమిష్ఠి ఆరాధనకు వీలు కలిగి యున్నది. పిల్లలకు యౌవ్వనస్థులకు ఆమోదకరమైన అభ్యసించు విధమును రూపొందించుటకు సంఘమునకు అది చాల అనుకూలమైనది.

గృహముతో భాగస్వామిగా ఉండి సంఘము నిర్వహించగల మరొక ప్రాముఖ్య మైన పాత్ర ఏమంటే, సహకారము, ప్రోత్సాహము, ప్రేరణ మరియు జవాబుదారి తనము కలిగిన ఒక సమాజమును “అభ్యసించువానికి” మరియు “అభ్యసింపచేయు వానికి” అందివ్వగలుగుట. యువకులైన తల్లిదండ్రులకు 2 వ వర్గమునకు చెందిన తీతుకు ఆయా సమయములలో తండ్రిగా వ్యవహరించి తాను గడించిన అనేక సంవత్సరముల అనుభవ జ్ఞానమును అతనితో పంచుకొన్నట్టి అనుభవము అవకాశము వీరికి కూడా లభించగలదు. తమ పిల్లల మరియు యౌవ్వనస్థుల విషయములో వారి తల్లిదండ్రులు కలిగిన విశ్వాసము, దర్శనము మరియు విలువలను కలిగిన ఇతర తల్లిదండ్రుల అనుభవాలను ఒకరితో మరొకరు పంచుకొనే సౌలభ్యము సంఘములో అధికముగా ఉంటుంది. సంఘములో ఉన్న ఇతర పిల్లల మరియు యౌవనస్థుల విశ్వాసమునుబట్టి మన పిల్లలు కూడా అదే దిశలో ఎదుగుటకు సంఘములో ఎక్కువ అవకాశాలు ఉన్నాయి.

రాబోవు తరమును గృహముల వద్ద మరియు సంఘములోనూ సమర్ధవంతమైన మరియు ఫలభరితమైన శిష్యులనుగా చేయుటకు అత్యంత కీలకమైనది పురుషులకు చేయబడే సమర్థవంతమైన మరియు ఫలభరితమైన పరిచర్య మాత్రమే. తన వివాహ బంధము మీద ఒక భర్తగా మరియు తండ్రిగా అతనికి గల ప్రభావము అనేది ఆ గృహములో నెలకొనే స్థిరత పైన మరియు శారీరక, ఉద్వేగ మరియు ఆత్మ సంబంధ మైన వాటి మీద చూపగల ప్రభావమును అంచనా వేయుట సాధ్యము కాని పని. పురుషులు తమ కుటుంబములకు గొర్రెల కాపరిని పోలినవారు అని సంఘము వారికి నేర్పించుటకు మరియు దానికి తగిన సహకారము మరియు అవసరమైన పరికరములను అందించుటకు సంఘము చేయు ప్రయత్నముల వలన వారి పిల్లలు మరియు వారి పిల్లల పిల్లల మరియు అనేక తరముల వరకు ప్రభావము చూపి ఫలభరితులనుగా చేయగలదు.

## తల్లిదండ్రులు మరియు శిష్యత్వము

రాబోవు తరము వారి విశ్వాసమును ప్రభావితము చేయుటకు సంఘము కలిగియున్న ప్రత్యేకమైన మరియు విశిష్టమైన అవకాశములను నేను మరి ఎక్కువగా వివరించే అవకాశమున్నను, శిష్యులనుగా చేయు విధానములో తల్లిదండ్రుల యొక్క కీలకమైన పాత్రను గూర్చి వివరించి ఈ అధ్యాయమును ముగించదలచాను.

ఒక బిడ్డ (పిల్లవాని) మీద ప్రభావము చూపుటకు తల్లిదండ్రులకు విశేషమైన అవకాశములున్నాయని చెప్పుట అతిశయోక్తి కానేరదు. తల్లిదండ్రులకు మరియు వారి బిడ్డకు మధ్య ఉండే సంబంధము అనుబంధము, ఇతర బంధముల వంటిది కాదు, దానికి ఏ బంధము సాటిరాదు, రాబోవు తరములకు దేవుని కార్యములను అభ్యసింపచేయుటకు ఇదొక అద్భుతమైన ఆస్తి. తల్లిదండ్రులముగా మనము మన సొంత బిడ్డల విషయములో ఒక ప్రత్యేకమైన మరియు విశిష్ఠమైన ఆసక్తిని, అనుబంధాన్ని, అనురాగాన్ని, జవాబుదారీతనాన్ని మరియు బాధ్యతను కలిగి ఉంటాము. విశిష్ఠమైన ఈ సంబంధమును బట్టియే మనము వారి శారీరక ఉద్వేగాల మరియు ఆత్మానుసారమైన అభివృద్ధికి లేక ఎదుగుదలకు ఈ భూమి మీద వారి విషయములో వేరెవ్వరికి ఉండనంత బాధ్యతను మరియు అంకిత భావమును కలిగియుంటాము.

సంఘము గృహముల మధ్య గల భాగస్వామ్యము విషయములో తల్లిదండ్రులు సంఘమునకు అందించే ఆస్తి జ్ఞానము. ఒక తండ్రి తన బిడ్డను గూర్చి ఎరిగినంత ఎక్కువగా, ఏ సండే స్కూల్ టీచర్ గాని లేక యూత్ నాయకుడు గాని ఎరిగి యుండే అవకాశము లేనే లేదు. తల్లిదండ్రులు వారి పిల్లల బలమును బలహీనతలను చూడగలరు, వారిపైన గల దేవుని కృపను చూడగలరు. ఆదే విధముగా వారు పాపము చేసిన యెడల దాని జాడలను కూడా వారు మాత్రమే చూడగలరు. వారు తమ బిడ్డ జీవితములో ఆత్మ సంబంధమైన ఎదుగుదలను చూడగలరు మరియు ఎదుగుదల ఎక్కడ (ఏ విషయములలో) అవసరమో కూడా తెలిసికోగలరు.

పిల్లలతో ఎక్కువ సమయము గడుపుటకును వారికి అందరికంటే ఎక్కువ సన్నిహితముగా గడుపుటకును తల్లిదండ్రులకు మాత్రమే అవకాశమున్నది. ఎక్కువ సందర్భాలలో, తమ తల్లిదండ్రులు సంఘ కార్యక్రమములలో చురుకుగా పాల్గొనే స్కూల్‌కు వెళ్ళే పిల్లలతో వారి తల్లిదండ్రులు వారమునకు నాలుగు గంటలకన్నా తక్కువే గడుపుతున్నారు. ఈ కొద్ది గంటలు చాలా ప్రభావముతో కూడినవే అయినను

వారి అనుదిన జీవితాలలో దేవుని వాక్యము యొక్క ప్రభావమును పరీక్షించుటకు గాని విచారణ చేయుటకు గాని, నిజము అని నిరూపించుటకు గాని ఆ కొద్ది సమయము సరిపోదు. ఒక యువకుడు ఒక ప్రత్యేకమైన పరిస్థితిని ఎదుర్కొని దాని విషయములో దేవుని యందలి విశ్వాసము విషయమై సవాలు చేయబడినప్పుడు, విశ్వాసముతో ముందుకు సాగుమని అతనికి ధైర్యపరచుటకు ఆ కొద్ది సమయము సరిపోదు. తల్లిదండ్రులకు ఈ అవకాశములు ప్రతిరోజూ ఉంటాయి! పిల్లలు, తల్లిదండ్రుల నడిపింపులోను మరియు వారి ప్రభావముతోను, వారు నేర్చుకొన్న సత్యమును మరియు వారి జీవితములలో దేవుడు పనిచేయుచున్నాడు అని తెలిసికోగల పరిస్థితులలోను పరిశుద్ధాత్మ వారిని అనుదినము ఉంచుతాడు.

పిల్లలు ఎంత ఎదిగిన వారి జీవిత కాలమంత ఉపయోగపడే మరియు వారి జీవితములోని అనేక దశలను మరియు వాటివలన కలిగే పరిస్థితులను ఎదుర్కొనుటకు అవసరమైన విషయములను తల్లిదండ్రులు వారి పిల్లలకు అభ్యసింపచేస్తారు. తల్లిదండ్రులు నేర్పించే ఈ విషయాలు వారి పిల్లలకు మరియు వారి పిల్లల పిల్లలకు మాత్రమే కాక తరతరముల వరకు విస్తరిస్తాయి.

ఈ అధ్యాయము ముగింపులో పాస్టర్ జాన్ యాగెల్ జేమ్స్ ఒక చక్కని మరియు సందర్భానుసారమైన విషయమును తెలియ చేసాడు. ఈ మాటలు యౌవనస్థులను ఉద్దేశించి వ్రాయబడినను, మన చర్యల ప్రభావము అనేక తరముల మీద ఉంటుందనేది అతని ఆలోచన:

> నీవు కలిగి యున్న కుటుంబ సంబంధములను గూర్చి యోచించు. నిన్ను నీవు ఏ విధమైన భర్తగా, తండ్రిగా, యజమానిగా, వ్యాపారవేత్తగా, మలుచుకోవాలనుకొంటున్నావో మరియు నీ కుటుంబ ఆర్థిక విధానమును ఏ విధముగా నడిపించాలనుకొంటున్నావో, ఊహించుకొంటున్నావో ఆలోచించుకో. ఒక స్త్రీ జీవితము తన జీవిత కాలమంతా, కుటుంబము యొక్క ఆనందము (అంటే అందులో చాలమంది ఉండవచ్చును) మరియు వారి ప్రవర్తన కూడా నీవు సాధించు వాటిననుసరించే ఉంటుంది. ఇతరుల గమ్యము కూడా నీ మీదనే ఆధారపడి ఉన్నది. ఆ విధముగా నీవు వారికి ఒక చీకటి కోణమునో లేక వెలుగు రేఖనో చూపగా అది రాబోవు తరములన్నిటిపై ప్రభావము చూపుచు కడబూర మ్రోగువరకు కొనసాగుతూనే

ఉంటుంది. దుఃఖమైన లేక ఆనందమైన శతాబ్దాల తరబడి ముందుకు సాగి చివరికి దానికి మూలమైన నీ వైపే చూపిస్తుంది.[15]

సంఘమునకు మరియు గృహమునకు మధ్య బలమైన సంబంధమును మనము పెంపొందించుచుండగా. మానవాళి మనుగడ కొరకును, రాబోవు తరమువారిని శిష్యులనుగా చేయుటకును నమ్మకము కలిగి శ్రమించుచున్నవారి నిత్యానందము కొరకును దేవుడు ఒక వెలుగు కిరణమును ప్రసరింప చేయునుగాక, అది అనేకులను శిష్యులనుగా చేయగలుగునట్లు "కడబూర మ్రోగువరకు ప్రకాశించుచు ముందుకు నడిపించునుగాక."

## సారాంశము

రాబోవు తరములు, యేసుక్రీస్తు ద్వారా దేవుని తెలిసికొని ఘనపరచి ఆయనను వారి సొంతము చేసికొనునట్లు వారిని రేపుటకును (లేవనెత్తుటకు), దేవుడు సంఘము మరియు గృహము అను రెంటినీ పిలిచాడు. ఇది సంఘము మరియు గృహమునకు మధ్య ఏర్పడిన ఒక వ్యూహాత్మకమైన మరియు ప్రేమతో కూడిన భాగస్వామ్యము ద్వారా సాధ్యమౌతుంది. తల్లిదండ్రులు, పిల్లలతో వారికి గల సామీప్యత , అవకాశము మరియు దేవుని ఏర్పాటుననుసరించి, వారి పిల్లల విశ్వాసమును పెంచి పోషించే విశిష్టమైన బాధ్యతను కలిగి ఉన్నారు (ద్వితీ 6:4-7). ఈ భాగస్వామ్యములో సంఘ నాయకత్వము తల్లిదండ్రులను ప్రోత్సహించి వారికి అవసరమైన శిక్షణను ఇస్తూ అదే విధముగా పిల్లలకు మరియు యౌవనస్థులకు అవసరమయ్యే సూచనలిచ్చే పాత్రను మరియు బాధ్యతను కూడా నిర్వర్తించవలసి యున్నది.

***ముందుకు చూచుట:*** *ఈ తరమునకు చెందిన తల్లిదండ్రులు మరియు ఉపదేశకులు రాగల తరమునకు ఖచ్చితముగా దేనిని గూర్చి ఉపదేశించాలి.*

15 John Angell James, *Addresses to Young Men: A Young Man's Friend and Guide* (Morgan, Penn.: Soli Deo Gloria Publications, 1995. 1860 లో మొదట ప్రచురించబడింది). 32

## మూడవ నిబద్ధత

# దేవుని సంకల్పమంతటి యొక్క వెడల్పు మరియు లోతును గూర్చి ఉపదేశించుట

**మొదటి రోజు ఉదయాన్నే** సురేష్ సింగ్ తన స్నేహితులతో కలసి సండే స్కూల్ (ఆదివారము చిన్న పిల్లలకు జరుగు బైబిల్ తరగతి) కు వెళ్ళగా బోధకుడు నిర్గమ (కాండము) మును గూర్చిన కథను చెప్పాడు. దేవుడు ఇశ్రాయేలు ప్రజలను ఐగుప్తులోనుండి సూచక క్రియలు మరియు అద్భుతములు చేసి వెలుపలకు నడిపించిన ఆ కథను సురేష్ ఇంతకు ముందెన్నడూ వినలేదు. తరువాత వారము కూడా బోధకుడు అదే కథను మరల చెప్పాడు. ఆ తరువాత వారము, ఆ తరువాత వారము కూడా అదే కథను బోధకుడు చెప్పాడు.

దానిని జ్ఞాపకము చేసుకొంటూ, "నిర్గమమును గూర్చిన కథను నేను వారమునకు ఒకసారి చొప్పున రెండు సంవత్సరములు విన్నాను, కారణము? చెప్పటానికి వారికి వేరే విషయములు లేవు గనుక" అని అన్నాడు. ఆ కాలములో సురేష్ బైబిల్‌ను గూర్చి ఎక్కువగా తెలిసికోలేకపోవుటకు ఒక కారణమేమంటే, భారత దేశములోని అతని నివాసమైన మణిపూర్ రాష్ట్రములోని తన గ్రామములో అప్పటికి బైబిల్ హామర్ భాషలోకి అనువదించబడి 26 సంవత్సరములైనను, పిల్లలకు ఉపదేశించుటకు ఒక నిర్ధిష్టమైన పాఠ్య ప్రణాళిక లేకపోవుట.

ఏ సంఘములో కూడా నిర్గమమును గూర్చిన కథను రెండు సంవత్సరములు చెప్పుటను నీవు చూడలేవు. అయితే నా చింత ఏమంటే, పిల్లలకు బైబిల్‌ను బోధించుటకు అనేక వనరులు అందుబాటులో ఉన్న సంఘములు కూడా వారికి బైబిల్ నుండి ఒక చిన్న రొట్టెముక్కను తప్ప ఎక్కువ ఇవ్వలేకపోతున్నాయి.

లేఖనములలో ఉన్న విస్తారమైన విషయములను విస్మరిస్తూ పిల్లలకు చెప్పిన వాటినే మరల మరల చెప్పుచున్నారు. ఇది తరచూ జరిగే విషయమే. క్రైస్తవ కుటుంబాలలోని ఐదు సంవత్సరముల ఈడుగల పిల్లలు "నోవహు మరియు అతడు నిర్మించిన ఓడ" ను గూర్చిన కథను డజన్లసార్లు విని ఉంటారు. అయితే బైబిల్‌లోని

ఇతర ప్రాముఖ్యమైన విషయములను వారెరుగరు, వారికి అవి బోధింపబడుటలేదు. "ప్రతి లేఖనము దైవావేశము వలన కలిగి, ఉపదేశించుటకును, ఖండించుటకును, తప్పుదిద్దుటకును, నీతియందు శిక్షచేయుటకును ప్రయోజనకరమై" (2 తిమోతి 3:16) యున్న యెడల, పిల్లలు గ్రహించగలిగినంత మేరకు మనము లేఖనములను వారికి ఎందుకు తెలియచేయుట లేదు? లోతులేని కథలను పదే పదే చెప్పి వారికి విసుకు కలిగించే బదులు, వారి బైబిల్ జ్ఞానమునకు సంబంధించిన పునాదులను మనమెందుకు విశాలపరచకూడదు?

పిల్లలకు తెలియ చేయవలసిన లేఖన భాగములను మనము తగ్గించినప్పుడు దేవుని గూర్చిన వారి అవగాహనను కూడా మనము తగ్గించుట లేదా? దేవుని యొక్క బహుముఖ గుణములన్నిటిని ఆయన గాంభీర్యాన్ని తెలిసికోవలసి ఉన్నది. దేవుడు ఏర్పరచుకొన్న ఇశ్రాయేలీయులువారు అవిశ్వాసులైనను వారిపట్ల పలుమార్లు ఆయన వ్యవహరించిన విధానమును చెప్పకుండా, ఆయన విశ్వాస్యతను గూర్చి ఎలా చెప్పగలము? కడకు దేవుని కార్యములు ఫలమునిస్తాయని లేఖనముల ద్వారా మనము చూపించకపోతే దేవుని వాగ్దానములు సత్యములు అని మన పిల్లలు ఎలా తెలిసికోగలరు? బైబిల్‌లో ఉన్న వివిధ రకాలైన కథలను గూర్చి పిల్లలకు తెలియ చేసినప్పుడే వారు దేవుని స్వభావమును అనగా ఆయన కనికరము గలవాడు, అయినను న్యాయవంతుడు, దేవుడు సర్వోన్నతుడు అయినను ఆయన తన ప్రజల మధ్య నివసిస్తూ వారితో సహవాసము కలిగియుంటాడు అని నమ్ముతారు.

## దేవుని సంకల్పమంతయు తెలుపకుండా ఉండకూడదు

అపొస్తలుల కార్యములు 20:26-27 వచనములు నన్ను భయపెట్టినంతగా బైబిల్‌లోని ఏ ఇతర వచనములు నన్ను భయపెట్టలేదు. "కాబట్టి మీలో ఎవని నాశనము విషయమైనను (రక్తము విషయమై) నేను దోషిని కానని నేడు మిమ్మును సాక్ష్యము పెట్టుచున్నాను. దేవుని సంకల్పమంతయు మీకు తెలుపకుండా నేనేమియు దాచుకొనలేదు" అని పౌలు ఎఫెసు నుండి వచ్చిన పెద్దలతో చెప్పిన కంపింపచేసే మాటలు అక్కడ మనము కనుగొంటాము. ఈ వచనములో దాగివున్న భావమును గూర్చి ఆలోచిస్తే చాలు, అది ఏ కాపరిని లేక తండ్రిని లేక ఉపదేశకుని రాత్రి నిద్రపోనీయదు.

"నేడు నేను నీకాజ్ఞాపించు ఈ మాటలు నీ హృదయములో ఉండవలెను. నీవు నీ కుమారులకు వాటిని అభ్యసింపచేసి..." అని ద్వితీ 6:6-7 వచనములలో

మోషే ఇశ్రాయేలుకు ఇచ్చిన సూచన మనమెరుగుదుము గనుక మనము కూడా మన పిల్లలకు వాటిని శ్రద్ధగా నేర్పించవలెను. "రాబోవు తరములలో పుట్టబోవు పిల్లలు దాని నెరుగునట్లును వారు లేచి తమ పిల్లలకు దానిని వివరించునట్లును దేవుడు యాకోబు సంతతికి శాసనములను నియమించెను. ఇశ్రాయేలు సంతతికి ధర్మశాస్త్రమునను గ్రహించెను" అని కీర్తన 78:5 లో చదువుచున్నాము గనుక మనము కూడా మన పిల్లలకు దేవునిగూర్చి బోధించాలని ఆజ్ఞాపించబడుచున్నాము. మనకు అప్పగింపబడిన ఆ "మంచి పదార్థమును" "కాపాడవలసినవారమై" యున్నామని, 2 తిమోతి 1:14 లోని పౌలు మాటల ద్వారా మనము ఎరిగియున్నాము.

ఈ మాటలన్నియు మన బాధ్యతను అధిక శక్తివంతము చేసి దేవుని వాక్య సత్యమును రాబోవు తరము వారికి నమ్మకముగా వేగముగా అందించవలసిన అవసరమును తెలియచేస్తున్నాయి. అయితే అపొస్తలుడైన పౌలు మిలేతులో తన తోడి పెద్దలతో చివరిసారిగా చెప్పిన మాటలు ఆ బాధ్యత ఎంత ప్రాముఖ్యమైనదో తెలియ చేస్తున్నాయి. "దేవుని సంకల్పమంతయు" వారికి తెలియచేయవలసిన అవసరమున్నదని, అది తన బాధ్యత అని పౌలు తెలిసికొన్నాడు. ఆ విధముగా చేయుటను అశ్రద్ధ చేసిన యెడల వారి నాశనమునకు (రక్తమునకు) అది అతనిని దోషిగా చేస్తుంది. దీనికి రెండు అధ్యాయములు ముందు కొరింథులోని యూదులకు యేసే క్రీస్తని పౌలు దృఢముగా సాక్ష్యమిచ్చినప్పుడు వారు "ఎదురాడి దూషించి నప్పుడు", అతడు తన వస్త్రములు దులుపుకొని "మీ నాశనమునకు మీరే ఉత్తరవాదులు (మీ రక్తము మీ తల మీదనే యుండును), నేను నిర్దోషిని" (అపొస్తలుల కార్యములు 18:5-6), అని పలికిన మాటలను లూకా వ్రాసాడు.

దేవుడు మనకు అప్పగించిన దానిని ఇతరులకు తెలియ చేయుటలో గల మన బాధ్యతను అశ్రద్ధ చేసినయెడల మనము అపరాధులము అవుతాము అను ఆలోచన యొక్క మూలములను ప్రవక్తయైన యెహెజ్కేలుకు దేవుడు యెహెజ్కేలు 3:17-21 మరియు 33:1-9 లో చెప్పిన మాటలలో చూడగలము. యెహెజ్కేలు యొక్క బాధ్యత ప్రాకారము మీద ఉండు కావలివాని బాధ్యతతో పోల్చబడినది. "ఖడ్గము వచ్చుట కావలివాడు చూచినప్పుడు అతడు బాకా ఊది ప్రాకారము లోపట నున్న జనులను హెచ్చరించాలి. అది అతని బాధ్యత. సంభవించుటకు సిద్ధముగా ఉన్న ప్రమాదమును గూర్చి అతడు ప్రజలను హెచ్చరించక చేసిన అశ్రద్ధ వలన ఎవని ప్రాణమైనను పోయిన యెడల పోయినవాని ప్రాణమునకు కావలివాడు బాధ్యత వహించాలి. అయితే కావలి వాడు తన బాధ్యతను నమ్మకముగా నెరవేర్చి

హెచ్చరించినప్పటికి జనులు అతని హెచ్చరికలను లెక్కచేయక మరణిస్తే దానికి కావలివాడు బాధ్యుడు కాదు. వారి మరణమునకు వారే బాధ్యులు.

ఎలైజా స్పర్జన్ తన పిల్లల విషయములో, పెద్ద బిడ్డ చార్లెస్‌తో సహా, ప్రాకారము మీది కావలి వాని బాధ్యతను నిర్వర్తించినది అనుటలో ఏ సందేహము లేదు. అతడు అతని తల్లి చేసిన ప్రార్ధనను ఎన్నడూ మరచిపోలేదు:

> ప్రభువా, నా పిల్లలు పాపములో కొనసాగిన యెడల, వారి నాశనమునకు వారి అజ్ఞానము కారణము కాదు. వారు క్రీస్తును అంగీకరించని యెడల నా ప్రాణము (ఆత్మ) వారికి వ్యతిరేకముగా సాక్ష్యము చెప్పుటకు త్వరపడు తుంది.[16]

మనము రాబోవు తరములకు దేవుని సంకల్పమును నమ్మకముగా అందించాలనే బాధ్యత మనకు అప్పగింపబడియున్నది. దానికి పిల్లలు ఎలా స్పందిస్తారు అనుదానికి మనము బాధ్యులము కాదు, అయితే మనము మనకివ్వబడిన బాధ్యతను మనము సరిగా నిర్వర్తించనందున మన పిల్లలు నశించిపోతే గనుక వారి ప్రాణమునకు మనమే బాధ్యత వహించాలి. ఎందుకంటే దేవుని సంకల్పమంతటిని గూర్చి మన పిల్లలకు తెలియ చేసే బాధ్యతను మనము అశ్రద్ధ చేసాము.

## దేవుని సంకల్పము అంతా అంటే ఏమిటి?

ఈ బాధ్యతను మనము చేపట్టేముందు "దేవుని సంకల్పము అంతయు" అంటే ఏమిటి అను విషయమును గూర్చి మనము తెలిసికోవలసిన అవసరమున్నది. అలా కాని యెడల – మేము మాకు అప్పగింబడిన సత్యమును గూర్చి మా పిల్లలకు నమ్మకముగా తెలియ చేసాము. అందువలన వారి నాశనమునకు మేము బాధ్యులము కాము ఆ విషయములో మేము నిర్దోషులము అని ధైర్యముగా ఎలా చెప్పగలము? ఈ ప్రశ్నకు జవాబిచ్చుట చాలా ముఖ్యము మరియు సవాలుతో కూడినది కూడా. కారణము, తల్లిదండ్రులముగా ఇద్దరు కుమార్తెలను ప్రభువు యొక్క బోధలోనూ శిక్షలోనూ పెంచే బాధ్యత మాకు ఇవ్వబడినది. మరియు ఒక సంఘ కాపరిగా తల్లిదండ్రులకు మరియు సంఘమంతటికి ఈ ప్రశ్నకు జవాబు చెప్పుట నాకు మరి ఎక్కువవ ముఖ్యమైనది మరియు సవాలుతో కూడినది. వారికి అప్పగింపబడిన

16 Charles Spurgeon, *Charles Spurgeon Autobiography, Volume 1, The Early Years* (Carlise, Penn.: The Banner of Truth Trust, 1962), 44.

పిల్లల బాధ్యతను వారు నమ్మకముగా నెరవేర్చునట్లు వారికి తెలియచేసి నేర్పించాలి వారి బాధ్యతను వారికి జ్ఞాపకము చేయాలి.

బైబిల్‌ను చేత పట్టుకొని "దేవుని సంకల్పమంతా" ఇదే అని ఈ ప్రశ్నకు తేలికగా జవాబు చెప్పవచ్చును. ఇది తేలికే అయినను, మనము ఏమి బోధించాలి ఎప్పుడు బోధించాలి అను విషయమును ప్రత్యేకముగా నిర్ణయించవలసినప్పుడు ఈ విధానము సహాయపడదు. పౌలు ఎఫెసులో రెండు సంవత్సరములు గడిపాడు, ఆ కాలములో అతని బోధ యొక్క పరిధి మరియు క్రమము ఏమైయుంటుంది? బైబిల్ సత్యముతో నిండి యున్న దానిని తెలిసికొనుటకు ఒక జీవిత కాలము చాలదు. మరి రాబోవు తరములకు ఆ సత్యములను తెలియచేయుటకు ఇంకా ఎక్కువ కాలము పడుతుంది. మనము సరిపడినంతగా ప్రకటించాము అని ధైర్యముగా లేక నమ్మకముగా చెప్పగలుగుటకు అసలు దేవుని సంకల్పము ఏమి కలిగి ఉన్నదో తెలిసికొనుటను మనము ఎలా మొదలుపెట్టాలి?

## వెడల్పు మరియు లోతు

లేఖనములలో తెలియచేయబడిన దేవుని సంకల్పము వెడల్పు మరియు లోతు గలది అను భావమును మొదటిగా తల్లిదండ్రుల మీదను సంఘ నాయకులలోనూ కలుగజేయాలి. ఉదాహరణకు దేవుని ఇతర గుణములతోపాటు ఆయన ఉపకారము (మంచితనము), ప్రేమ, దయ, విశ్వాస్యత, న్యాయము, అధికారము, జాలి, ఆనందము మరియు పరిశుద్ధతలను గూర్చి మన తరువాత వచ్చు మన పిల్లలకు విస్తృతముగా వివరించి ఆయనను గూర్చిన జ్ఞానమును వారిలో అధికము చేయాలి. వీటితోపాటు దేవుని ఈ లక్షణముల యొక్క లోతును గూర్చి కూడా మన పిల్లలు గ్రహించునట్లు చేయాలి.

ఉదాహరణకు దేవుని ప్రేమను తీసికోండి. దేవుడు ప్రేమ స్వరూపి అనియు ఆయన మనలను ప్రేమించుచున్నాడనియు పిల్లలు ప్రతి సండే స్కూల్‌లోను నేర్చు కొంటారు. అయితే అతి తక్కువమంది పిల్లలు దేవుని ప్రేమ యొక్క లోతును గ్రహించ లేకపోతున్నారు. వారు పైపైనే చూస్తున్నారు. ఆ ప్రేమను పూర్తి స్థాయిలో గ్రహించ కుండానే మరియు దేవుని యొక్క ప్రేమను ఆయన పరిశుద్ధ స్వభావమును సరిగా నిర్వచించకుండానే, మనము మన సంఘములలోనూ మరియు ఇండ్లలోనూ, దేవుడు ప్రేమ అయి ఉన్నాడు అని మన పిల్లలు చెప్పగా విని ఆనందపడిపోతున్నాము. ఎఫెసు సంఘము లోని విశ్వాసులు అట్టి ప్రాణములేని ప్రేమను కలిగి యుండుటకు

పౌలు ఇష్టపడలేదు తృప్తి చెందలేదు. గనుక "ఈ హేతువు చేత" అతడు "పరలోక మందును, భూమి మీదను ఉన్న ప్రతి కుటుంబము ఏ తండ్రినిబట్టి కుటుంబమని పిలువబడుచున్నదో ఆ తండ్రి యెదుట మోకాళ్ళూని" వారు "అంతరంగ పురుషుని యందు శక్తి కలిగి ఆయన ఆత్మ వలన బలపరచబడునట్లుగాను" వారి "హృదయము లలో క్రీస్తు విశ్వాసము ద్వారా నివసించునట్లుగాను ప్రేమయందు వేరుపారి స్థిరపడి సమస్త పరిశుద్ధులతో కూడా దాని వెడల్పు పొడుగు లోతు ఎత్తు ఎంతో గ్రహించుటకు" మరియు "జ్ఞానమునకు మించిన క్రీస్తు ప్రేమను తగిన శక్తిగలవారు కావలెనని" ప్రార్థించాడు (ఎఫెసీ 3:14-15, 18-19). దేవుని గూర్చిన మన జ్ఞానము విషయములో కూడా ఆ విధముగానే చెప్పబడవచ్చును. దీనికి రెండు అధ్యాయముల ముందు పౌలు దేవుని యొక్క మహా బలాతిశయమును మరియు మహాత్మ్యమును ఈ విశ్వాసులు మరియు మనము కూడా తెలిసికొనవలెనని పౌలు మానక ప్రార్థన చేయుచున్నట్లు వ్రాసాడు (ఎఫెసీ 1:18-19).

మనము "జ్ఞానమునకు మించిన దేవుని ప్రేమను" గాని ఆయన బలాతిశయము మరియు జ్ఞానమును గాని గ్రహించజాలమని పౌలు ఈ రెండు లేఖన భాగములలోనూ తెలియ చేయుటను గమనించాలి. ఆయన ప్రేమను మరియు బలాతిశయము మనకు గ్రహింప లేక కొలవనలవి కాని పక్షములో మనము ఆయన సంకల్పమంతటిని మనము సంపూర్ణముగా ప్రకటించగలిగాము అను నమ్మకము మనలో ఎలా కలుగుతుంది? పెద్దలమైన మనకు దీనిని గ్రహించుట అసాధ్యమైనప్పుడు, ఈ సత్యములను మన పిల్లలకు నేర్పించుట మరి ఎక్కువ కష్టముతో కూడిన పని అవుతుందిగదా.

అందువలన నా జవాబు ఏమంటే, మనము బోధించుచున్న దాని విషయమై మరియు మనము బోధించని దాని విషయమై మనము మరి ఎక్కువ శ్రద్ధ కలిగి యుండాలి. ఈ అధ్యాయమును చదువుట ముగింపుకు పాఠకులు వచ్చి, తమ బిడ్డలను సత్యములో పెంచాలి అను భారమును కలిగి యుంటే, మరియు తమ తరువాతి తరమువారిని, దేవుని సంకల్పము యొక్క వెడల్పును మరియు లోతును సాధ్యమైనంత ఎక్కువగా తెలిసికొనునట్లు వారికి సహాయము చేయుటకు అవసరమైన చర్యలు తీసికోవాలనే ప్రేరణను నమ్మకముగా మరియు ఉద్దేశ్యపూర్వకముగా కలిగి యుంటే గనుక అట్టివారు తమ పిల్లలను నడిపించుటకు వాటితోపాటు సత్య స్వరూపి యగు ఆత్మను అనగా సర్వసత్యములోనికి నడిపించు (యోహాను 16:13) ఆత్మను వెదకుటకు మాతో చేరవచ్చును. దేవుని సంకల్పము యొక్క వెడల్పు మరియు లోతులను

తెలిసికొనుటవలన మన పిల్లలు మేలు పొందుదురని నా గట్టి నమ్మకము. అప్పుడు మనము వారి ప్రాణముల (రక్తము) విషయమై నిరపరాధులమౌతాము.

## దేవుని సంకల్పమంతా ఐదు వర్గాలుగా ఉన్నది

మన పిల్లలకు దేవుని సంకల్పమంతటిని గూర్చియు ఉపదేశించాలనే ఉద్దేశపూర్వకమైన మరియు నమ్మకమైన ప్రయత్నమును గూర్చి వివేచించుటకు క్రింద పేర్కొనబడిన ఐదు విధాలు దోహదము చేస్తాయి.

**1. *బైబిల్ ను పరీక్షించుట మరియు పుస్తకముల అధ్యయనము*** – పిల్లలు పాఠశాలకు వెళ్లు దశలోనే వారికి సత్యమును గూర్చి కాలక్రమము ననుసరించిన కథలను చెప్పాలి. ఈ విధానము వారికి ముఖ్యమైన వ్యక్తులను, స్థలములను, సంఘటనలను మరియు సంగతలను గూర్చి పరిచయము చేస్తుంది. ఆ విధముగా చేస్తూ, చెప్పబడిన ప్రతి కథలోనూ మరియు బైబిల్ అంతటిలోనూ దేవుడు ప్రధానమైన వ్యక్తి మరియు ముఖ్య సూత్రధారి అని తప్పక చెప్పాలి. ఈ విధానము పిల్లలకు బైబిల్‌ను గూర్చిన అవసర మైన ప్రాథమిక పునాదిని ఏర్పరచగా ఆ పునాది మీద మిగిలిన సత్యము ఆధారపడి ఉంటుంది. ఆ విధముగా చెప్పబడినవాటిలో పిల్లలు దేవుని వాక్యములోని వెడల్పును చూడగలిగితే అది బైబిల్‌లోని ప్రతి పుస్తకములోని లోతును మరి ఎక్కువగా చూడ గలుగుటకు సహాయపడగా పిల్లలు బైబిల్ ను గూర్చిన అవగాహనతో ఎదుగుతారు.

**2. *బైబిల్ సంబంధమైన దైవజ్ఞానము (శాస్త్రము).*** ఇది దేవుడు లేఖనముల ద్వారా క్రమముగా బయలుపరచిన విమోచన ప్రణాళిక మరియు అవి క్రీస్తు యేసునందు నెరవేరుటను గూర్చి విస్తృతముగా వివరిస్తుంది. బైబిల్‌నందు చెప్పబడిన అనేక వృత్తాంతములు, ఆయా కాలములలో రచించబడినను అవన్నీ ఒకే సందేశాన్ని తెలియచెప్పుచున్నవని విద్యార్థి గ్రహించునట్లు చేయుటయే దాని ధ్యేయము. లేఖనముల లోని అనేకమైన విషయములు చెప్పబడినను ఇవన్నియు క్రీస్తును మరియు ఆయన నెరవేర్చిన రక్షణ కార్యమును తెలియచేస్తున్నవని పిల్లలు చూడవలసియున్నది.

**3. *క్రమానుసారమైన దైవజ్ఞానము (శాస్త్రము).*** ఇది క్రైస్తవ విశ్వాసమునకు ఆధార మైన సిద్ధాంతములను బోధించుటకు అవసరమైన అంశములను అనుసరించుటను వివరిస్తుంది. క్రమానుసారమైన దైవశాస్త్రము అనేది బైబిల్‌లో ఉన్న అనేక అంశముల మీద, ఒకదాని తరువాత ఒకటిగా ఉపదేశిస్తూ, ప్రతి అంశమును లేఖనముల సంపూర్ణతతో వివరిస్తుంది.

**4. *సువార్త ప్రకటన.*** ఇది సువార్తలోని సమగ్రమైన మరియు స్పష్టమైన సత్యములను అనగా క్రీస్తు యేసును గూర్చియు మరియు ఆయన నెరవేర్చిన కార్యమును గూర్చియు తెలియ చేసి దానికి యథార్థముగా పశ్చాత్తాపముతో మరియు విశ్వాసముతో స్పందించుటను గూర్చి వివరిస్తుంది.

**5. *నీతి న్యాయములను గూర్చిన హెచ్చరికలు.*** ఇవి విద్యార్థులకు దేవుని ధర్మ శాస్త్రమును గూర్చియు ఆజ్ఞలను గూర్చియు మరియు జ్ఞానమునకు సంబంధించిన వాఙ్మయమును గూర్చియు యేసు క్రీస్తు ఆ తరువాత అపొస్తలులు చేసిన నీతి బోధలను విధ్యార్ధులకు పరిచయము చేస్తాయి. దేవుని స్వభావమును ఆయన ప్రమాణములను మరియు మనకు సువార్త యొక్క ఆవశ్యకతను గూర్చియు దైవభక్తిగల విశ్వాసుల నడవడిని గూర్చి తెలిసికొనుటకు ఇవి మనకు ఎంతో అవసరము.

మనము ఇవ్వబడిన సూచనల పరిధిని మరియు వాటి క్రమమును అనుసరించుటకును వీలుగా ఈ ఐదు విధానాలను మనస్సులో ఉంచుకొనుట ఎంతో అవసరము. ఇవి మనము పిల్లలకు దేవుని సంకల్పమంతటిని గూర్చి లేఖనానుసారముగా తెలియ చేయుటకు మనలను నమ్మకముగా నడిపిస్తాయి,

పౌలు మనస్సులో ఉన్న దేవుని సంకల్పమంతటిని మన ఉపదేశములో లేక బోధలలో ఉన్నదో లేదో తెలిసికొనుటకు డాన్ కార్సన్ చెప్పిన మాటలు మనకు ఎంతగానో ఉపయోగపడతాయి:

> దేవుడు బయలుపరచిన అంతటిలో ఉన్న భారమును , అత్యంత ప్రాముఖ్యమైన దానిలో దేనిని విడిచిపెట్టక, కఠినమైనవాటిని ముంచివేయక, విశ్వాసులు తమంతట తాముగా దేవుని సంకల్పమంతటిని తెలిసికొని బైబిల్ ను తెలివితో మరియు సమగ్రముగా (సంపూర్ణముగా) చదువుటకు సహాయ పడునట్లు చేయుటయే అతని భావము కావచ్చును.[17]

---

17 D. A. Carson, "Challenges for the Twenty-First-Century Pulpit" లో *Preach the Word: Essays on Expository Preaching: In Honor of R. Kent Hughes* (Wheaton, Ill: Crossway Books, 2007), 177-178.

## సారాంశము

ఈ తరమువారు రాబోవు తరము వారికి దేవుని సంకల్పమంతటిని గూర్చి బోధించాలి – అంటే క్రీస్తు నందలి విశ్వాసము ద్వారా రక్షణ పొంది విశ్వాసముతో జీవించుటకు అవసరమైన సారముతో కూడిన జ్ఞానమును లేఖనములనుండి గ్రహించుట అని అర్ధము. మొత్తము సంకల్పమును ఉపదేశించుటకు ఐదు విధానాలు ఉన్నాయి. ఇవి నిర్దిష్టమైన మరియు అవసరమైన ప్రశ్నలకు జవాబులు తెలియచేస్తాయి. బైబిల్‌ను గూర్చిన అవలోకనము అంటే బైబిల్‌లో ఏమున్నది? బైబిల్ ఎవరిని గూర్చి చెప్పు చున్నది? మరియు బైబిల్ సంబంధమైన వేదాంతశాస్త్రము అంటే బైబిల్ యొక్క ప్రధాన సందేశమేమిటి? క్రమానుబద్ధమైన దైవశాస్త్రము క్రైస్తవ విశ్వాసమునకు ప్రాముఖ్యమైన సిద్ధాంతములేవి? సువార్త ప్రకటన మనము రక్షణ పొందుటకు ఏమి అవసరము? మనము ఎలా రక్షింపబడ్డాము? మరియు నీతి న్యాయములకు సంబంధించిన ఉపదేశములు మనమెలా జీవించాలి?

***ముందుకు చూచుట:*** *సువార్తను గూర్చిన మన బోధలలో దేవుని సంకల్పమంతటిని గూర్చిన కీలకమైన విషయము ఏది?*

# నాలుగవ నిబద్ధత

# యేసుక్రీస్తు యొక్క మహిమ సువార్తను ప్రకటించుట

**ఈ క్రింది** దృశ్యమును నాతో కలసి ఊహించు. అది ఆదివారము, చక్కని అందమైన ఉదయము, ఒకానొక చోట బైబిల్ సంఘము. గ్రహమ్ జాన్సన్ అతని భార్య కరెన్‌తో కలసి ఒక సమావేశపు గదిలో 14 ఏళ్ల వయసుగల తమ కుమారుడు ఏతన్‌తో కలసి ఉన్నారు. ఏతన్ కొంచెము దిగులుగా ఉన్నాడు.

జాన్సన్ కుటుంబీకులు ఏతన్ ను అతడు పుట్టిన నాటనుండి ఎరుగుదురు. శ్రీమతి జాన్సన్ మరియు ఏతన్ తల్లి మంచి స్నేహితులు కూడా. జాన్సన్ చాలా "నెమ్మదస్తుడు." అయితే అతడు ఆ సంఘమునకు పెద్ద కూడా. ఎందుకో ఈ కూటమి కొంచెము అసహజముగా ఉన్నది. తాను ఏమి విననైయున్నాడో ఏతన్‌కు ఖచ్చితముగా తెలియదు.

ఏతన్ ఒక మంచి బాలుడు. అతని ప్రవర్తన సంఘములోనూ ఇంటి వద్ద కూడా బాగానే ఉంటుంది. అతడు చదువులో అందరికంటే ముందు ఉంటాడు, మంచి స్నేహితులు కూడా అతనికి ఉన్నారు. అతని ఉపాధ్యాయులకు అతడంటే చాలా యిష్టము. బాప్తిస్మము పొందాలనే తన కోరికను అతడు కొద్ది నెలల క్రిందటే తెలియ చేసాడు. అయితే దానికి ముందు అతడు ఒక పెద్ద చేత ముఖాముఖిగా ప్రశ్నించబడవలెను అని అతనికి తెలియదు.

అక్కడ ట్రెవర్ గిల్మోర్ కూడా ఉండుట చూచి అతడు సంతోషించాడు. ట్రెవర్ తొమ్మిదవ తరగతి చదువు వారి బృందానికి నాయకుడు. అందువలన ఏతన్ హాజరైన బాప్తిస్మపు పిల్లలను అతడు నడిపించుచున్నాడు.

అతనికి ఇష్టమైన ఆటను గూర్చి మామూలుగా అడిగినప్పుడు ఆ సంవత్సరము జరుగనై యున్న ప్రపంచ సిరీస్‌లోని బేటింగ్ సంగతులను గూర్చి అతడు నీళ్ళు వెదజల్లినట్లు మాటలాడుట మరియు ఆ సంవత్సరము ఫైనల్స్‌కు వచ్చు రెండు టీమ్‌లను గూర్చి అతడు మాటలాడుటను చూచిన ముగ్గురు పెద్దవారు నిజముగానే

ఆశ్చర్యపోయారు. గ్రహమ్ జాన్సన్ తన చేతి గడియారములో సమయమును చూచుకొని ముఖాముఖి ప్రశ్నలను చిరునవ్వుతో మొదలుపెట్టాడు. ట్రెవర్ ప్రార్థన ముగిసిన తరువాత సంభాషణ ఈ విధముగా కొనసాగింది:

**జాన్సన్:** ఏతన్, నీవు ఎలా క్రైస్తవుడవు అయ్యావో మాతో పంచుకోగలవా?

**ఏతన్:** చాలాకాలము క్రితము అనగా నాకు 7 సంవత్సరముల వయస్సు ఉన్నప్పుడు మా నానమ్మ చనిపోయింది. ఆ దినములలో ఒకానొక రాత్రి నేను ఆమెను గూర్చి ఆలోచిస్తున్నాను, ఆమె పని చేయుటను చూచిన నాకు ఆశ్చర్యమేసింది. మరియు మరణించుట అంటే ఏమిటో చూచిన నాకు ఆశ్చర్యమేసింది. నేను మరణించిన తరువాత నేను నిజముగానే పరలోకమునకు వెళతానా అని కూడా నేను ఆలోచించాను. నాకు నిజముగానే భయమనిపించి క్రింది అంతస్థులో ఉన్న మా అమ్మ నాన్నల దగ్గరకు వెళ్ళాను. నేను మరణించిన తరువాత నేను ఎలా పరలోకమునకు వెళతానో దానిని గూర్చి మా నాన్న నాకు వివరించాడు. మా అమ్మ నాన్నలు నాకు యోహాను 3:16 వంటి వచనములను చూపించి నాకు సువార్తను చెప్పారు. తరువాత నేను నా హృదయములోకి రమ్మని యేసును ఆహ్వానించాను.

**జాన్సన్:** మంచిది ఏతన్. ఆ రాత్రి మీ నాన్న దేని నుండి నీకు ఆ విషయములను చెప్పాడు? మరియు నీవు సండే స్కూల్ లోను నీ చిన్న బృందములోనూ నీవు ఏమి నేర్చుకొంటున్నావు, మరియు సువార్తను గూర్చి నీ అభిప్రాయమేమి?

**ఏతన్:** మనమందరము పాపులము గనుక మనము పరలోకమునకు వెళ్లలేమని బైబిల్ చెప్పుచున్నది. అయితే యేసు మన పాపముల నిమిత్తమై మరణించినందున మనము ఆయన యందు విశ్వాసముంచి ఆయనను మన హృదయములలోకి చేర్చు కొంటే మనము మరణించిన తరువాత పరలోకమునకు వెళ్తాము.

**జాన్సన్:** ఔనా, అయితే క్రీస్తునందు విశ్వాసముంచుట అంటే ఏమిటి?

**ఏతన్:** మంచిది. యేసు మన పాపముల నిమిత్తము మరణించాడనియు మరియు ఆయన దేవుని కుమారుడనియు మనము విశ్వసించాలి.

**జాన్సన్:** నీవు చెప్పినది సత్యమే. యేసు దేవుని కుమారుడు అనియు ఆయన మన పాపముల నిమిత్తము మరణించాడనియు బైబిల్ బోధిస్తున్నది. యేసు దేవుని కుమారు డనియు ఆయన మన పాపముల కొరకు మరణించాడని సాతాను నమ్ముతాడని నీవు అనుకొంటున్నావా?

**ఏతన్:** ఊ .. కావచ్చును.

**జాన్సన్:** సాతాను యేసును నమ్ముచున్నందున, వాడు పరలోకమునకు వెళ్ళునని నీవు అనుకొంటున్నావా?

**ఏతన్:** లేదు, ఎన్నటికి వెళ్ళలేడు!

**జాన్సన్:** పాపము మనలను పరలోకమునకు వెళ్ళకుండా ఆపుతుందని నీవెందుకను కొంటున్నావు?

**ఏతన్:** ఊ ..., నేను దానికి ఖచ్చితమైన జవాబును చెప్పలేను.

**జాన్సన్:** సరే, ఏతన్. కారణమేదైనను, పాపము ఒక పెద్ద సమస్య అనియు, మనము మరణించిన తరువాత అది మనలను పరలోకమునకు వెళ్ళనివ్వదనియు అని నీవు తెలిసికొన్నావు.

**ఏతన్:** అవును, అది నిజము.

**జాన్సన్:** యేసు మన పాపముల నిమిత్తము మరణించాడని నమ్ముట ముఖ్యమని నీవు చెప్పావు, అది గొప్ప సత్యము, దానియందు నీవు విశ్వాసముంచినందుకు నేను చాల సంతోషిస్తున్నాను. అయితే యేసు మన పాప సమస్యను ఎలా పరిష్కరించ గలదని నీవు అనుకొంటున్నావు?

**ఏతన్:** మంచి ప్రశ్న. యేసు మరణించినప్పుడు ఆయన మన పాపములను తానే భరించి మనము మరణించకుండా మన నిమిత్తము ఆయన మరణించాడు.

ఏతన్ మరియు జాన్సన్‌లు తమ సంభాషణను కొనసాగిస్తారు.

## సువార్త యొక్క వెడల్పు మరియు లోతు

మూడు దశాబ్దములకుపైగా రెండు సంఘములలో సంఘ కాపరిగాను మరియు సంఘ పెద్దగాను పనిచేసిన నాకు బాప్తిస్మమునకు లేదా సంఘ సభ్యత్వము కొరకు సిద్ధపడు వందలాది మంది సాక్ష్యములను వినగలిగే ధన్యత నాకు లభించింది. వారిలో ఎక్కువమంది యౌవనస్థులు మరియు వారి పరిస్థితులు మనము ఇప్పుడు వివరించిన సాక్ష్యమును పోలినవే. ఈ సాక్ష్యములలో ప్రతిది కూడా నమ్మదగిన విశ్వాసముతో కూడినదై మరియు సువార్తను గూర్చి చాలినంత అవగాహన కలిగినదే. ఇప్పుడు మనము గమనించిన దాని వంటి కొన్నిటి విషయములో అ విధమైన వివేచనను పొందుట కష్టము.

ఒక క్రైస్తవ కుటుంబములో ఎదిగిన ఒక యౌవ్వనస్థుడు,తన జీవిత కాలమంతా సువార్తను ప్రకటించు సంఘమునకు వెళ్లుచు, సండే స్కూల్ తరగతిగాని యౌవనస్థుల కూడికనుగాని మానక వెళ్ళేవానికి 14 వ యేడు వచ్చినను ఒకే అత్యంత అవసరమైన సత్యమును గూర్చి పూర్తి అవగాహన లేకుండా ఎలా ఉండగలిగాడు? ఈ సంభాషణ ఎంత నిరాశాజనకముగా ఉన్నదో ఏతన్ వయస్సు కంటే రెట్టింపు వయసు గలవాని విషయములో అతడిని ఇంటర్వ్యూ చేసేవానికి, బహుశా అతని తల్లిదండ్రులలో ఒకరికైనా మరి ఎక్కువ నిరాశాజనకముగా ఉంటుందనుటలో సందేహము లేదు.

సువార్త సత్యములోని కొన్ని భాగములు మాత్రమే ఏతన్‌కు తెలుసు. అయితే సువార్త సత్యము యొక్క వెడల్పును మరియు లోతును తెలిసికొనుటకు అది చాలదు. దానికి సరిపడే మంచి ప్రయత్నము కూడా జరుగలేదు అనేది విదితమే. ఎక్కువ వివరముగా చెప్పాలంటే, ఒకనికి సువార్తను గూర్చిన గ్రహింపు అధికముగా ఉంటే చాలదు, దానిని బట్టి అతడు నిజమైన విశ్వాసి అని చెప్పలేము. అలాగే సత్యమును గూర్చిన పూర్తి అవగాహన లేనంత మాత్రాన ఒకడు నిజమైన విశ్వాసి కాదు అని కూడా చెప్పలేము. ఇక్కడ ఉత్పన్నమయ్యే ప్రశ్న ఏమంటే, ఒకడు సువార్తను గూర్చి సరైన అవగాహన లేకుండా సువార్తను హత్తుకొని క్రీస్తు నెరవేర్చిన రక్షణ కార్యము నందు ఎలా విశ్వాసముంచగలడు? నమ్మకమునకు ఆధారము లేకుండా, దానిని అర్థము చేసికోకుండా మనము గాని (లేక మన పిల్లలుగాని) తిరిగి జన్మించామనే నిశ్చయతను ఎలా కలిగి యుండగలము? వారు అసలు విషయమును ఎరుగక, క్రీస్తు నెరవేర్చిన కార్యమునందు విశ్వసించక జీవితములో అనగా బాహ్య మరియు అంతరంగములో కలుగజేయు మార్పులను గ్రహింపలేని స్థితిలో ఉండి మునుగుటకు ఆసక్తి చూపే మన పిల్లలకు బాప్తిస్మమిచ్చుటకు మనము ఆశ కలిగి తొందరపడు చున్నామా?

యేసుక్రీస్తు యొక్క మహిమ సువార్తను ప్రకటించుము అను ఈ నాలుగవ బాధ్యత మన సంఘములలో ఎదుగుచున్నవారి యొక్క ఆసక్తితో కూడిన కోరిక నుండియు వారితోపాటు సువార్తను గూర్చిన బలమైన అవగాహన కలిగియుండి తమ నిరీక్షణను దేవుని పై నిలిపి దేవుడు చేసిన కార్యములను మరువక ఉండాలనే (కీర్తన 78:7) ఆశ వారిలోనుండి పుట్టింది. దేవుని యందలి ఈ నిరీక్షణ ఆయన కుమారుడును మన ప్రభువును అయిన యేసుక్రీస్తు యొక్క పరిపూర్ణమైన జీవితము మరణము మరియు పునరుత్థానములయందు భద్రపరచబడియున్నది. ఈ నిరీక్షణే

సువార్త ప్రకటించే నిరీక్షణ. సువార్త, నిరీక్షణకు ఆధారము లేని పాపులకు రక్షణ కేవలము కృప చేతనే అనియు విశ్వాసము ద్వారానే అనియు అది క్రీస్తులోనే అనియు తెలియ చేస్తూ నిరీక్షణను కలుగజేస్తున్నది!

అయితే సువార్త లేఖనముల యందంతట కనిపించే ముఖ్యమైన సిద్ధాంతములచే మలచబడి నిర్వచించబడినదను విషయమును అర్థము చేసికొనుట ఎంతైనా అవసరం. ఉదాహరణకు దేవుని గుణగణములు అనగా ఆయన త్రియేకత్వము కూడా సువార్త సందేశములో ప్రతిబింబింపబడి యున్నది. నరుని స్వభావము, అతని పతనము, ఆయన ప్రజలతో దేవుడు చేసిన నిబంధనలు, ధర్మశాస్త్రము మరియు ఇతరమైన అనేక సత్యములు ఒక క్రమములో పాత నిబంధనలో వివరింపబడియున్నవి. అయితే సువార్తను అర్థము చేసికొనుటకు ఇవి కూడా చాలా అవసరము.

కాబట్టి సువార్తను ప్రకటించుటకు మన నిర్ణయము మనము దానికిచ్చిన ప్రాధాన్యత, దేవుని సంకల్పమును దాని వెడల్పు మరియు లోతులను సంపూర్ణముగా తెలియచేయు విషయములో రాజీ పడకుండా మనము జాగ్రత్తపడవలెను. పాత నిబంధనను అర్థము చేసికొని దానిలో చెప్పబడిన సత్యములను సువార్తను దృష్టిలో పెట్టుకొని ప్రకటించుట చాలా అవసరము. అయితే ఇటీవలి కాలములో, బైబిల్ లోని ప్రతి పాఠమునకు అధిక ప్రాధాన్యత నిచ్చి వాటిని యేసుకు మరియు సువార్తకు జతచేసి చెప్పుట సాధారణమైపోయింది. నేను ఆ అంశముపై జాన్ పైపర్‌తో జరిపిన ఇంటర్వ్యూలో నమోదు అయ్యింది. ఇంటర్వ్యూలో అతడు ఈ ప్రాముఖ్యమైన అంశము సాధారణమైన అర్థము చెప్పు విధముగా మారుటను అతడు ముందుగానే చూడ గలిగాడు.

> సిలువకు ఒక అడ్డ గీతను అతి త్వరగా మరియు విధానముననుసరించి మరియు క్రమముగా గీయుటలో ప్రమాదము ఇమిడియున్నది. ఇది మొదటి ప్రమాదము. ఇది కృత్రిమముగా అనిపిస్తుంది. ఇది విసుగు పుట్టించేదిగా ఉంటుంది. అది వింతగాను నూతనముగాను అనిపిస్తుంది. కారణము అవి నిజముగా అక్కడ చెప్పబడలేదు, అట్టి వాటిని నీవు తెలివిగా కల్పించు కొన్నావు. అయితే అది అక్కడ ఉన్న ప్రాముఖ్యమైన సత్యాలను నీవు చూడకుండా చేస్తుంది, అని అతడు అన్నాడు. [18]

18 "Does Every Lesson Need to be a 'Jesus and the Cross' Lesson?" అంశంపై August 1, 2018.న John Piper ఇంటర్వ్యూలో ప్రస్తావించిన విషయాలు https://www.truth78.org/blog/post/ every-lesson-a-jesus-lesson/ చూడగలరు

పిల్లలకు మరియు యౌవనస్థులకు సువార్తను అంచెలంచెలుగాను పూర్తిగాను ఉపదేశించుటకు ఒక సమయము మరియు స్థలము కూడా ఉన్నాయి. కానీ మన గొప్ప ఆశయము ఏమంటే మన పిల్లలకు, క్రీస్తు యేసు నందలి విశ్వాసము ద్వారా రక్షణ పొందునట్లు తెలివిని కలుగజేయగల పరిశుద్ధమైన రచనలను పరిచయము చేయుట ద్వారా సువార్తకు ఒక పటిష్టమైన పునాదిని ఏర్పరచుట. “దైవావేశము వలన కలిగిన ప్రతి లేఖనము ఉపదేశించుటకును, ఖండించుటకును, తప్పు దిద్దుటకును, నీతి యందు శిక్ష చేయుటకును ప్రయోజనకరమైయున్నది” (2 తిమోతి 3:15-17). గనుక మనము మన పిల్లలకు సత్యమును గూర్చి నమ్మకముగా హెచ్చరించిన యెడల వారికి దేవుడు రక్షణను గూర్చిన జ్ఞానమును అనుగ్రహించి సువార్త యొక్క నిరీక్షణలో సజీవులనుగా ఉంచుతాడు.

## ముఖ్యమైన సత్యములు

సువార్త ప్రాధాన్యత గల శిష్యరికము అనేది సువార్తలోని ప్రాముఖ్యమైన సత్యములను అర్థము చేసికొనుట ద్వారా మొదలౌతుంది.

**1. *సమస్తమును సృజించినది దేవుడే.***

**భావము:** దేవుడు నిన్ను సృజించాడు. నీవు దేవునికి చెందినవాడవు. నీ యజమాని దేవుడే.

**2. *తన మహిమార్థము దేవుడు నరులను సృజించాడు.***

**భావము:** దేవుని నీవు తెలిసికోవాలని ఆయన యందు నీవు నమ్మకముంచాలని అన్నిటికన్నా అధికముగా ప్రేమించాలని ఆయన నిన్ను సృజించాడు.

**3. *దేవుడు పరిశుద్ధుడు మరియు నీతిమంతుడు***

**భావము:** దేవుని ఆజ్ఞలన్నియు పరిశుద్ధమైనవి మరియు నీతిగలవి. నీవు వాటికి ఎల్లవేళల విధేయుడవై ఉండాలి.

**4. *నరుడు పాపి***

**భావము:** నీవు దేవుని ఆజ్ఞలకు అవిధేయత చూపావు గనుక నీవు పాపివి.

**5. *పాపమునకు శిక్ష విధించుటలో దేవుడు న్యాయవంతుడు మరియు నీతిమంతుడు***

**భావము:** నీవు దేవుడు విధించు శిక్ష అయిన మరణమునకు మరియు నరకమునకు పాత్రుడవు.

**6.** ***దేవుడు కనికరము గలవాడు. యోగ్యతలేని పాపుల యెడల ఆయన కనికరము చూపును.***

**భావము:** రక్షణ పొందుటకు నీవు దేవుని కనికరముపై ఆధారపడాలి.

**7.** ***యేసు దేవుని కుమారుడు ఆయన పరిశుద్ధుడు మరియు నీతిమంతుడు.***

**భావము:** నిన్ను రక్షించుటకు యేసు ఈ లోకమునకు వచ్చాడు.

**8.** ***దేవుడు మన పాపములను యేసు మీద మోపి ఆయన నీతిని మనకు ఆరోపించాడు.***

**భావము:** యేసు తన వారి పాపము నిమిత్తము సిలువపై మరణించాడు.

**9.** ***పశ్చత్తాపపడి యేసు నందు విశ్వాసముంచువారికి దేవుడు రక్షణ వరమును ఉచితముగా ఇస్తాడు.***

**భావము:** యేసునందు విశ్వాసముంచి నీ పాపముల విషయమై పశ్చాత్తాప పడిన యెడల నీవు రక్షింపబడతావు అని దేవుడు నీకు చెప్పుచున్నాడు.

**10.** ***యేసునందు విశ్వాసముంచువారు ఆయనను సంతోషపరచుటకు జీవిస్తారు, అట్టివారు దేవుని సన్నిధిలో నివసించునట్లు నిత్య జీవమును గూర్చిన వాగ్దానమును పొందెదరు.***

**భావము:** రక్షణ కొరకు నీవు యేసు నందు నమ్మిక యుంచిన యెడల నీవు ఆయనను వెంబడించాలి. నీవు మరణించినతరువాత నీవు నిత్యము దేవుని సన్నిధిలో ఆనందించునట్లు నిన్ను పరలోకమునకు చేర్చెదనని యేసు వాగ్ధానము చేసాడు.[19]

## సువార్త ప్రకారము జీవించుట

దేవుని కృప వలన దీనిని గూర్చిన అవగాహన నిన్ను అవసరమైన, నిజమైన పశ్చాత్తాపమునకు మరియు క్రీస్తునందే నమ్మకము అను స్థితిలోనికి నడిపించాలి.

సువార్త ప్రధానమైన శిష్యత్వము సువార్త ననుసరించిన జీవితములోనికి నడిపించాలి. దానిలో శరీరాశలను విసర్జించి యేసు కొరకు జీవించుట (లూకా 9:23). ఆత్మానుసారముగా నడచుకొనుట (రోమా 8:4), అనుదినము ఆయన యందు నమ్మిక యుంచుట (మత్తయి 6:25-34), ఆయన చిత్తమునకు మార్గములకు లోబడి యుండుట (యాకోబు 4:7), పరిశుద్ధాత్మ యొక్క నడిపింపు మరియు శక్తి మీద ఆనుకొనుట (కీర్తన 32:8; జెకర్యా 4:6), పాపమును చంపి వేయుట (కొలొస్స 3:5-9), పరిశుద్ధతలో ఎదుగుట (2 కొరింథీ 3:18) మరియు అన్నిటి కన్న అధికముగా క్రీస్తును ఘనపరచుట (కొలొస్స 2:2-3) వంటివన్నీ ఉన్నాయి.

---

19 అనుబంధం 3: చూడండి. ప్రాముఖ్యమైన 10 సువార్త సత్యాలు

## దేవుని సర్వాధికారముతో కూడిన కార్యము

మహిమతో కూడిన సందేశము మనకు అప్పగింపబడినది. ఆ సందేశమును హత్తుకొనుటయే రాబోవు తరముల వారి రక్షణకు మరియు వారి నిత్యమైన ఆనందమునకు అవసరమైన ఒకే ఒక నిరీక్షణ. మన పిల్లలు సువార్త సందేశమును పూర్తిగా అంటే దాని సంపూర్ణతను మరియు దాని లోతును సమర్ధవంతముగా గ్రహించుటకు మనమెంతగా ప్రయాసపడుచున్నామో అదే రీతిగా సువార్త మన పిల్లల హృదయాలకు కూడా హత్తుకొనేటట్లు చేస్తే అది మనము చేయలేని అద్భుతములను చేస్తుందనే విషయాన్ని మనము మరచిపోకూడదు.

మన పిల్లలు వారి అతిక్రమములను బట్టియు పాపములను బట్టియు పుట్టుకతోనే మృతులు. అట్టి ఆత్మ సంబంధమైన మరణము నుండి మన పిల్లలను ఈ లోకములో ఉన్న దేవుని అత్యంత ప్రధాన అంశముగా తీసికొని రూపింపబడిన సువార్త పాఠ్య ప్రణాళిక గాని మరియు అత్యధికమైన ఆర్థిక వనరులు గల సంస్థలు గాని వయస్సును ప్రాతిపదికగా చేసికొని స్థాపింపబడిన పిల్లల మరియు తల్లిదండ్రుల సమగ్రతతో కూడిన ఏ సంస్థ గాని మన పిల్లలను బ్రదికించలేదు. మరియు అవి రాతి గుండెను మాంసపు గుండెగా కూడా మార్చలేవు (యెహెజ్కేలు 11:19).

చివరగా, పిల్లల రక్షణ మన దేవుని హస్తములలో ఉన్నది. "నన్ను పంపిన తండ్రి వానిని ఆకర్షించితేనే గాని యెవడును నా యొద్దకు రాలేడు" (యోహాను 6:44) అని యేసు మనతో చెప్పుచున్నాడు. గనుక దేవుడు తన సర్వాధికారమును బట్టి ఆయన ఎవనిని కరుణించగోరునో వానినే కరుణిస్తాడు (నిర్గమ 33:19). ఒక పిల్లవాని హృదయములో దేవుడు కార్యము చేయకపోతే గనుక మన ప్రయత్నములన్నీ నిరూపయోగమే (లూకా 18:27).

అయినను, దేవుడు తన ప్రణాళిక ననుసరించి రక్షణ కార్యమును జరిగించుటకు మన ప్రయత్నములు ఆయనకు అవకాశము కాగలవు. యేసుక్రీస్తు మహిమను గూర్చిన సువార్తను రాబోవు తరములను దేవునిలోకి నడిపించుటకు ప్రోత్సహించుటకు మరియు హెచ్చరించుటకు ప్రకటించునప్పుడు వారు ప్రేమ, నమ్మకము మరియు యేసు క్రీస్తు ద్వారా కలుగు దేవుని యందలి ఆనందము అను ఫలమిచ్చు సువార్తకు నిజముగా స్పందించునట్లు మనము పూర్ణ హృదయముతోను ప్రార్థనా పూర్వకముగాను నిలకడగాను శ్రమపడదాము. రాబోవు తరమువారి పట్ల మనకు గల ఆశ విషయములో దేవుడు ఆనందించి మనము ఆశించిన మార్పును దేవుడు తన ఆత్మ ద్వారా నెరవేర్చును గాక.

## సారాంశము

సువార్త చాలా సాధారణమైనది అయినను అది చాలా లోతైనది మరియు సంపన్నమైనది, ఉచితముగా ఇవ్వబడినది అయినను వెలకట్టలేనిది గనుక ఆ విధముగానే తెలియచేయాలి. మన పిల్లలకు మనము సువార్తను చెప్పుట సాధారణము అయితే మనము చెప్పే విధానము సాధారణమైనదిగా ఉండకూడదు. బైబిల్ అంతటా నిండియున్న సువార్త సంబంధమైన కీలకమైన మరియు అవసరమైన సత్యములను ఓర్పుతో తేటగా తెలియచేస్తూ మనము బలమైన మరియు లోతైన పునాదిని వేయాలి. వాటిని మరల మరల చెప్పుట మరియు లోతైన భావమును వివరించుట ద్వారా మన పిల్లలు దేవుని మహిమను ప్రభావమును మరియు పరిశుద్ధతను మరియు పాప సమస్య యొక్క దౌష్ట్యమును, మరియు దేవుడు క్రీస్తునందు వెల్లడి చేసిన చెప్పనశక్యమైన ప్రేమను తెలిసికొని తెలిసికొనుటవలన కలుగు పశ్చాత్తాపము మరియు నిజమైన విశ్వాసమును గూర్చి నిరీక్షణ కలిగియుందము.

***ముందుకు చూచుట:*** *విశ్వాసమును ప్రోత్సహించుటకు మనము ఏ విధముగా బోధించాలి?*

# ఐదవ నిబద్ధత

# మనసుకు, హృదయమునకు మరియు చిత్తమునకు శిక్షణ నిచ్చుట

**బైబిల్ ఏమి** చెప్పుచున్నదో ఏమి బోధించుచున్నదో తెలిసికొనుట మాత్రమే పిల్లలకు చాలదు. రాబోవు తరమువారి ఫలభరితమైన శిష్యత్వమునకు, మనస్సుకు ఉపదేశించు అవకాశము, హృదయమును నిమగ్నము చేయుట మరియు చిత్తమును ప్రభావితము చేయుట కీలకమైనవి. ఒక చేప కథను చెప్పిన బాలుని యొక్క మనస్సుతో హృదయముతో మరియు చిత్తముతో ఏ విధముగా మాటలాడినదో గమనించండి .

6 వ తరగతి పిల్లలకు సాలీ 32 వ కీర్తనలోని "విరిగిన స్థితి నుండి క్షమింప బడిన స్థితి" అను భావము కలిగిన పాఠమును బోధిస్తున్నది. ఆ పాఠములోని మాటలను నొక్కిచెబుతూ ఆ మాటల భావమును తెలియచేస్తూ ప్రశ్నలను అడుగుచు ప్రశ్నలకు జవాబులు చెప్పుచు మరియు ఆ వచనములలోని తార్కికతను (భావమును) అనుసరించుచు విద్యార్థులు పాపమును కప్పియుంచుట వేదనను కలుగ జేస్తుంది మరియు అది ప్రమాదము అనియు పాపమును యథార్థముగా ఒప్పుకొనుట వలన క్షమాపణ కలుగుతుంది అను సత్యమును కనుగొన్నారు. ఈ ఉపదేశము వారి మనసులకు సూచనలనిచ్చింది.

కాని, పాపమని తెలిసికొనినంత మాత్రాన పాపమునుండి విడుదల రాదు. అది పశ్చాత్తాపము వలన కలుగుతుంది. అది జరగాలంటే హృదయము పనిచేయాలి చిత్తములో మార్పు రావాలి (ప్రభావితము కావాలి). సాలీ పాఠమును బోధిస్తూనే, వారి హృదయాలను ఎలా చేరాలి అని ఆలోచిస్తూ ప్రార్థిస్తున్నది, అప్పుడు ఆమెకు, మీలో ఎవరైనా పాపము చేసి దానిని కప్పి ఉంచారా అయితే దానిని దాచి ఉంచుట వలన కలిగిన ఫలితమేమి అని అడగాలి అనిపించింది.

ఆమె ఆ ప్రశ్న అడిగిన వెంటనే ఒక బాలుడు తన చెయ్యి పైకెత్తి, తాను చేపలు పట్టు పోటీలో పాల్గొన్నాననియు, నిజానికి తానే రెండు చేపలను పట్టినా మూడు చేపలను పట్టానని అబద్ధము చెప్పినట్లు ఒప్పుకొన్నాడు. "మూడు చేపలు పట్టిన వానిగా" తాను విజేత పతకము అందుకొన్నాడు. అతడు నిజాయితీగా తన తప్పును ఒప్పుకొనుటను చూచి మిగతా విద్యార్థులు ఆశ్చర్యపోతూ నిశ్శబ్దముగా ఉండిపోయారు.

"ఈ పాపమును దాచి ఉంచినందుకు కలిగిన ఫలితమేమి?" అని నా భార్య అడిగింది.

అందుకు ఆ బాలుడు "నేను ఆ పతకమును చూచిన ప్రతిసారి నేను దోషిని అనే భావము నాకు కలుగుతుంది" అని బదులిచ్చాడు. అది ఆ తరగతి గదిలో ఒక గంభీరమైన సమయము చోటుచేసుకుంది.

దోషిని అను భావము ఒక ఆశీర్వాదము, అది పశ్చాత్తాపమునకు నడిపిస్తుంది అని సాలీ వివరించింది. ఒప్పుకొనుట ద్వారా పాపమునుండి ఎలా విడుదల పొందగలము అను విషయమును తరగతి పిల్లలందరూ కలసి చర్చించారు, అయితే తరగతి ముగిసే సమయానికి పాప దోషమునుండి విడుదల పొందుటకు ఎట్టి చర్యలు తీసికోవలెనో ఆ బాలుడు తెలిసికొన్నాడు. ఏమి చేయవలసి యున్నదో అతడు గ్రహించుటయేకాక అది అతని మనస్సుకు తెలియచేయబడినది. అయితే అతడు తాను చేసిన పాపమునుండి విడుదల కోరుతున్నాడు. ఆ పనిలో అతని హృదయము కూడా నిమగ్నమయ్యింది.

అయినప్పటికిని, అతడు తన పాపమును గూర్చి తల్లిదండ్రుల యొద్ద తరువాత దేవుని యొద్దను ఒప్పుకొని క్షమాపణ అడిగే అంతవరకు అతడు స్వేచ్ఛగా ఉండలేక పోయాడు. ఆ సమయములో అతని చిత్తము పని చేయనారంభించింది. ఆ పిల్లవాడు సత్యముననుసరించి నడిచాడు.

మన ఉపదేశముల ఫలితమును మనము అన్ని సమయములలోనూ చూడలేక పోయినను మనస్సుకు సత్యమును గూర్చి తెలియచేయుటకు సత్యమును తమ సొంత జీవితాలలో ఎలా అనువర్తింప చేయవలెను అను విషయములో మనము పిల్లలకు సహాయము చేయాలి. సత్యమును వారి హృదయములలో పదిలపరచుకొనిన యెడల, తమ చిత్తమునుపయోగించుకొని సత్యము ననుసరించి నడచుకొను అవకాశములను పరిశుద్ధాత్మ కలుగజేస్తాడు.

విద్యార్థికి నష్టము కలుగునట్లు కొన్నిసార్లు తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు కూడా మిగిలిన కోణములను విస్మరించి ఒక్క కోణమునకే ఎక్కువ ప్రాధాన్యతనిస్తూ ఉంటారు.

ఉదాహరణకు:

- మన ప్రవర్తనను మరియు దాని వెనుకనున్న హృదయమును గమనించ కుండా ప్రవర్తనను మనము దేవుని ప్రమాణమునకు అనుగుణముగా చూచిన యెడల, పిల్లలు క్రీస్తు నీతి మీద కాకుండా విశ్వాస రహితమైన స్వనీతి మీద ఆధారపడుటకు చూస్తారు.
- మనము మనస్సుకు నేర్పించుటను అశ్రద్ధ చేసి హృదయానికే ప్రాధాన్యత నిచ్చిన యెడల మనము  దేవుని చిత్తము లేక స్వభావమునకు విరుద్ధమైన ఆలోచనలను రెచ్చగొట్టి ప్రేరేపించిన వారమౌతాము.
- మనము మనస్సుకిచ్చు సూచనలకై ప్రాధాన్యతనిస్తూ దేవుని వాక్యమునకు స్పందించవలసిన తీరు (నడుచుకోవలసిన విధానమును, జీవించవలసిన తీరును వివరించుట విస్మరించిన యెడల మన పిల్లలు దేవుడు ఆయన వాక్యము మన జీవితాలకు సంబంధించినవి కావు అని వారు ఆలోచించే ప్రమాదములోకి వారిని నెట్టినవారమౌతాము.

అందువలన మనస్సు హృదయము మరియు చిత్తము ఈ మూడు కూడా అవసరమైనవే. అయితే వాటిని నీవు ఎలా చేరగలవు?

## 1. మనసుకు సూచనలివ్వవలెను

దేవుని ప్రణాళిక ననుసరించి బైబిల్ సంబంధమైన హెచ్చరిక మనస్సుతో మొదలౌ తుంది. లేఖనములలో ఉపదేశించుము, ప్రకటించుము, హెచ్చరించుము తెలియ చేయుము, చెప్పుము వంటి మాటలు ఎన్నిసార్లు కనబడతాయో పరిశీలించుము. దేవుని వాక్యమునకు జవాబుగా మనము దాని పట్ల శ్రద్ధ కలిగి ఉండాలి, తెలిసికోవాలి, దానిని గూర్చి ఆలోచించాలి, పరిగణించాలి, ధ్యానించాలి, ఇట్టివి ఇంకా ఎన్నో చేయాలి. ఇవి చేయాలంటే మనము కేవలము లేఖనములను చదువుట మరియు పిల్లలకు బైబిల్‌పరమైన విషయములను తెలియచేయుట అది ముఖ్యమైన మొదటి చర్యయే కాని అది మాత్రమే సరిపోదు, అంతకన్నా ఎక్కువే అవసరము.

జాన్ పైపర్ “A Compelling Reason for Rigorous Training of the Mind” అను శీర్షికన వ్రాసిన వ్యాసములోని ఈ మాటలను పరిశీలించండి:

> ఈ మధ్యన నేను హెబ్రీ పత్రిక చదువుచు దానిని గూర్చి ధ్యానించుచుండగా చదువుటకు ఒక ప్రాధమిక మరియు బలమైన కారణము ఉన్నది అను ఆలోచన మనస్సును బలముగా తాకింది. బైబిల్‌ను చదువువాడు అవగాహన

> కలిగి చదవాలంటే మనస్సుకు కఠినమైన శిక్షణ అవసరము, అని నాకు అనిపించింది.
>
> రాబోవు తరమువారు దేవుని వాక్యమునకు అర్థమును గ్రహించగలరా లేదా అనే సమస్య మన జీవనోపాధికి సంబంధించిన సమస్యకన్నా ఎంతో ప్రాముఖ్యమైనది. దేవుని గ్రంథమును చదువునప్పుడు మనము దానిని గ్రహించుటకు దోహదపడే విద్యకు మనము ఎంత మూల్యమైనా చెల్లించుటకు సిద్ధముగా ఉండాలి, దానికి, అంత ఎక్కువ ప్రాధాన్యత నివ్వాలి. అది దానిలో దాగి ఉన్న సకల సంపదలను వెలికితీసి జీవితకాలమంతా ఉపయోగపడుతుంది. రోమా పత్రిక యొక్క భావమును గ్రహించుటలో విఫలమగుట కన్న ఆకలితో ఉండుట శ్రేష్టము. ప్రభువా మేము మా రాబోవు తరము వారిని పాడుచేయకూడదు.[20]

మనస్సుకు సూచనలిచ్చుట లేక నేర్పించుట అంటే రాబోవు తరమువారికి దేవుని వాక్యములోని ఐశ్వర్యమును వెలికి తీయుట నేర్పించుటయే. అవసరమును బట్టి, వారు బైబిల్‌నే సంప్రదించాలి, జవాబుల కొరకు బైబిల్ లోనే వెతకాలి. నేటి సంఘములలో క్రైస్తవ విద్య ఏ స్థాయిలో ఉన్నదనుటకు ఒక గుర్తు ఏమంటే, సండే స్కూల్స్‌లో బైబిల్స్ కనబడకపోవుట. ఒకవేళ పిల్లల వద్ద బైబిల్స్ ఉన్నను, వారిని బైబిల్‌లో ఒక భాగమును చదువుమని అడిగే సందర్భాలు కనబడుట లేదు. రిఫరెన్స్ గూర్చి మాట్లాడేవారు గాని, నిర్దిష్టమైన ప్రశ్నలు అడుగుట గాని, విశ్లేషించుటగాని మొదలైనవి ఏవి నేటి సండే స్కూల్స్‌లో కనబడవు. మనస్సుకు సూచనలు లేక హెచ్చరికలు ఇచ్చు స్థానమును భౌతికమైన విద్య ఆక్రమించుకొన్నది. ఈ విధానము ఒక ప్రశ్నను లేవనెత్తుతున్నది, అదేమంటే, మన పిల్లలు పెద్దవాళ్ళైనప్పుడు వారు బైబిల్‌ను ఎలా చదవాలి, ఎలా ధ్యానించాలి, మరియు దానికి ఎలా అర్థము చెప్పాలి "సత్య వాక్యమును సరిగా విభజించగలరా" (2 తిమోతి 2:15) అని వారు తెలిసికోగలరా?" "ఈ లోకములో శ్రమలు మరియు చెడు ఎందుకు ఉన్నాయి?" వంటి "కఠినమైన" ప్రశ్నలకు వారు జవాబు చెప్పగలరా? దేవుని సత్యమును వ్యతిరేకించు సంతతిలో మన పిల్లలు వారి వాక్శక్తిని బట్టియు మాటల నేర్పుచేతను సూక్ష్మ ఆలోచన ద్వారాను దేవుని సత్యమును సమర్థించి కాపాడగలరా?

---

20 John Piper, "A Compelling Reason for Rigorous Training of the Mind," July 13, 2005. https://www.desiringgod.org/articles/a-compelling-reason-for-rigorous-training-of-the-mind

మనస్సుకు బైబిల్ ఇచ్చు సూచనలకు లేక హెచ్చరికలకు ప్రత్యామ్నాయము ఎక్కడలేదు. అది అత్యంత ప్రధానమైనది కావాలి మరియు అది మూడు కాళ్ళ పీటకు మూడవ కాలు ఎంత అవసరమో శిష్యరికమునకు (శిష్యునికి) ఇది కూడా అంతే అవసరము. పీటకున్న మూడు కాళ్ళలో ఏ ఒక్క కాలు లేకపోయినను ఆ పీట ఎలా నిరూపయోగమౌతుందో ఇది కూడా అంతే. మన ఎదురుగా ఉన్న సవాలు చాలా పెద్దది, మనము మన ఇండ్లలోను సంఘములలోనూ జ్ఞానముతో కూడిన సోమరితనమునకు అవకాశమిస్తే దానిని మనము జయించలేము. నేటి సండే స్కూల్స్ లో జరుగుచున్న సరదా కార్యక్రమములు, పై పై విషయాలను గూర్చిన బోధలు, అందరితో కలసి సంతోషముగా ఉండాలి అనే ధోరణి వంటివి దేవుని వాక్యమును చదువుట మరియు ధ్యానించుట వలన కలుగు ఉజ్జీవమును తీసుకురాలేవు.

“మనము క్రైస్తవ విశ్వాసమును గూర్చి తెలిసికొనగలుగుటకును క్రైస్తవ అలవాట్లతో కూడిన ఆలోచనలను పెంపొందించుకొనుటకును, బైబిల్ సత్య ఆధారిత మైన అవగాహనను పొందుటకును, క్రీస్తు బోధనలను అనుసరించి జీవించుటకును, క్రైస్తవ విశ్వాస్యతకును విశ్వాసి యొక్క మేధా శక్తి అభివృద్ధి చెందవలసిన అవసరత ఉన్నది” అని ఆల్బర్ట్ మెహ్లెర్ వ్రాసాడు. ఖచ్చితముగా చెప్పాలంటే ఇది అంత తేలిక కాదు. క్రైస్తవ శిష్యరికమునకు (క్రైస్తవునిగా ఉండుటకు) వృద్ధి మరియు అభివృద్ధి అవసరమైనట్లే జ్ఞానముతో కూడిన విశ్వాస్యత (నమ్మకత్వమునకు), భక్తితో కూడిన ధ్యానము, పవిత్రమైన ఆలోచన మరియు విశ్లేషణలతో కూడిన ప్రతిస్పందనలు జీవితకాలమంతా అవసరమే.[21]

## 2. హృదయమును నిమగ్నము చేయవలెను

క్రైస్తవులను తల్లిదండ్రులుగా కలిగియున్న పిల్లలు సంఘములో ఎదుగగలరు, బైబిల్‌ను ఎరిగి యుంటారు, సరైన జవాబులు కలిగి యుంటారు, అయినను ఆత్మ సంబంధముగా మరణాపాయములో ఉంటారు, ఎందుకంటే వారు సత్యమును గాని సత్యమునకు కర్తను (రచయితను) గాని వారు ఎన్నడు ప్రేమించలేదు. వీరు యేసు చెప్పినట్లు “ఈ ప్రజలు తన పెదవులతో నన్ను ఘనపరచుదురు గాని వారి హృదయము

21 Albert Mohler, “The Glory of God and the Life of the Mind,” November 12, 2010. https://albertmohler.com/2010/11/12/the-glory-of-god-and-the-life-of-the-mind/

నాకు దూరముగా ఉన్నది...వారు నన్ను వ్యర్థముగా ఆరాధించుచున్నారు" (మత్తయి 15:8-9) అని అధిక జ్ఞానము కలిగిన పరిసయ్యులవలే ఉన్నారు.

జాన్ పైపర్ దీనిని సరిచేసి చూపించాడు:

> రాబోవు తరము వారి నుండి మనము ఆశించేది, దేవుని కార్యములను గూర్చిన నిజాలతో నిండిన తలలు మాత్రమే కాదు. సరైన నిజాలతో నిండిన తలలు మరియు ఆ నిజాలకు ఆధారమైన దేవుని కొరకు మండే ప్రేమ గలిగిన హృదయాలు మనకు కావాలి. తమకున్న సమస్తమును (విడిచిపెట్టి) అమ్మివేసి ప్రపంచములో అత్యంత క్లిష్ట పరిస్థితులున్న ప్రాంతములకు యేసును వెంబడించువారు కావాలి.[22]

దేవుని గూర్చియు ఆయన చేసిన కార్యములను ఆయన మార్గములను గూర్చిన జ్ఞానము, మన హృదయములలో నిమగ్నమై సరైన కోరికలను మరియు నిజమైన ప్రేమను జనింప చేస్తేనే గాని, మనలను రక్షించవు. అయితే కీ.శే. పాస్టర్ మార్టిన్ లోయెడ్ జోన్స్ వివరించినట్లు హృదయము స్పందించాలంటే ముందు సత్యమును తెలిసికోవాలి.

> సత్యము మనస్సు లోనికి వచ్చినప్పుడు దానిని అర్థము చేసికొనే జ్ఞానమును పరిశుద్ధాత్మ కలుగజేస్తాడు. సత్యమును చూచిన క్రైస్తవుడు దానిని ప్రేమిస్తాడు. అది అతని హృదయమును కదిలిస్తుంది. క్రీస్తు ప్రేమను గూర్చి మహిమతో కూడిన సత్యమును నీవు చూచిన తరువాత నీవు దానిని ఆశపడతావు దానిని కోరుకుంటావు, ఆ విధముగా హృదయము నిమగ్నమౌతుంది - మార్టిన్ లోయేడ్.[23]

తల నుండి హృదయమునకు జరుగు ఈ కదలిక దేవుడు చేయు కార్యమే అయినను ఆ కార్యమును తల్లిదండ్రుల ద్వారా మరియు ఉపాధ్యాయుల ద్వారా జరిగించుటకు దేవుని ఆత్మ ఇష్టపడతాడు, కారణము వారు పిల్లల మనస్సులకు

---

22 John Piper, "One Generation Shall Praise Your Works to Another," March 19, 2000. https://www.desiringgod.org/messages/one-generation-shall-praise-your-works-to-another

23 Martyn Lloyd-Jones, *Spiritual Depression*: *Its Causes and Cures* (Grand Rapids: Eerdmans Publishing Company, 1965), 61.

సూచనలిచ్చుటయే కాక వారి హృదయములను ప్రేరేపింపగలరు. మొట్టమొదటిగా మనము చేయవలసిన ప్రాముఖ్యమైన పని ఏమంటే, వారు తమ పూర్ణ హృదయముతో క్రీస్తు యేసును నమ్మునట్లు మనము వారికి దారిచూపాలి, బ్రతిమిలాడాలి, ప్రోత్సహించాలి.

"వారు నిత్య జీవములో పాలుపొందాలంటే రక్షించే ఈ యేసు క్రీస్తును వారు విశ్వసించాలి" అని టెడ్ ట్రిప్ అను రచయిత వ్రాసాడు. "మన పిల్లలు ఆయనను చేర్చుకోవాలి. ఆయన తట్టు తిరగాలి. ఆయనను హత్తుకొని ఉండాలి మరియు రక్షణ కొరకు ఆయన యందే విశ్వాసముంచాలి. ఆ తరువాత, మన పిల్లలు తమ రక్షణ కొరకు క్రీస్తునందు మాత్రమే నమ్మిక యుంచునట్లు పరిశుద్ధాత్మ వారి జీవితాలలో మార్పు చేస్తాడు. దీనిలో మన పాత్ర ఏమంటే మనము వారికి సువార్తను అందించి రక్షకుడైన క్రీస్తును హత్తుకొనుమని వేడుకొనుటయే."[24]

ఈ విధముగా హృదయమును నిమగ్నము చేయుట లేదా పురికొల్పుట అనేది మార్పు చెందకముందు మార్పు చెందిన తరువాత కూడా ప్రాముఖ్యమైనదే. మన పిల్లల హృదయములను ప్రేరేపించుటకు మన ప్రయత్నాలకు దోహదము చేసే అంశమును క్లుప్తముగా వివరించుటకు నేను నాలుగు ప్రాథమిక సూత్రాలను సూచిస్తాను.[25]

### a. *పిల్లలు తమ హృదయము యొక్క నిజస్థితిని తెలిసికొనుటకు సహాయపడే ప్రశ్నలను అడుగుము.*

ఉదాహరణకు, "అందరును పాపము చేసి దేవుడు అనుగ్రహించు మహిమను పొందలేకపోవుచున్నారు" (రోమా 3:23) వంటి వచనములను చదివి వారిని "నీ విషయములో కూడా ఇది నిజమా? ఇది నీ సొంత ఆలోచనలలో, తలంపులలో, మాటలలో, చర్యలలో ఇది నిజమే అనుటకు రుజువు ఏమిటి?" వంటి ప్రశ్నలను నీవు వారిని అడుగవచ్చును. పాపము యొక్క ఫలితమేమి? ఈ విషయములో నీకు ఎవరు సహాయపడతారు?

---

24 Tedd Tripp, "A Child's Call to Conversion: Faith as a Christian Mark," October 1, 2010. https://www.ligonier.org/learn/articles/childs-call-conversion-faith-christian-mark/

25 ఈ అంశం యొక్క ఆచరణాత్మక పద్ధతి మరియు వ్యూహాలు శిష్యత్వానికి రెండవ ప్రాధాన్యత గురించి మరింత క్షుణ్ణంగా అందించగల వనరుల కోసం అనుబంధం 1 చూడండి.

### b. *నిజ జీవితములో వారు ఎదుర్కొనే అనుభవాలకు బైబిల్‌లోని సత్యములను జతచేయుము.*

దేవుని వాక్యమందలి సత్యము వారి జీవితాలకు వర్తించు విధానమును పిల్లలు మరియు యౌవనస్థులు త్వరితముగా చూడలేరు మరియు గ్రహించను లేరు. జీవితములోని ప్రతి విషయమును గూర్చి బైబిల్‌కు సంబంధమున్నదని వారికి చూపించవలసిన అవసరమున్నది. పిల్లలకు శిక్షణనిచ్చుటలో తల్లిదండ్రుల పాత్ర అనివార్యము అని చెప్పుటకు గల ఒక కారణములలో ఒకటేమంటే, నిజజీవిత పరిస్థితులకు సత్యమును అన్వయించుటను గూర్చి వివరించుటకు మిగిలినవారి కంటే వారికి ఎక్కువ అవకాశాలు ఉంటాయి.

ఉదాహరణకు, “యెహోవా నామము బలమైన దుర్గము. నీతిమంతుడు అందులోనికి పరుగెత్తి సురక్షితముగా నుండును” (సామెతలు 18:10), అను వచనమును దానిని ఎలా అన్వయించుకోవాలో ఎరుగకనే పిల్లవాడు దానిని నేర్చుకొంటాడు . తండ్రి లేక తల్లి తన బిడ్డ భయపడుటను గమనించవచ్చును. అప్పుడు వారు ఈ పరిస్థితిని ఆధారము చేసికొని తన బిడ్డకు సామెతలు 18:10 ను, సర్వశక్తిమంతుడైన దేవుడు మనకు కదిలింపబడని బలమైన దుర్గముగా ఉండి యేసు వద్దకు వచ్చు అందరికీ ఆశ్రయము కల్పిస్తున్నాడు అని చెప్పుటకు అవకాశమున్నది. మనకు భయము కలిగిన ప్రతిసారి ప్రార్థనలో మనము ఆయనను పిలవాలని దేవుడు కోరుతున్నాడు అని వారికి చెప్పవచ్చును.

### c. *సత్యముతో చురుకుగా సంకర్షణ అగునట్లును స్పందించునట్లును పిల్లలను ప్రోత్సహించవలెను.*

పిల్లలకు సత్యమును చెప్పుచు వారు దానిని కంఠతా పెట్టునట్లు చేయుట వలన వారు దానిని గ్రహిస్తారు అని గాని దానికి సమ్మతిస్తారు అని గాని, అనుసరిస్తారని గాని తలంచకూడదు. ఒక లేఖన భాగమునుండి కొన్ని నిర్ధిష్టమైన ప్రశ్నలను అడుగుట ద్వారా వారు స్పందించునట్లు వారిని నీవు చేయగలవు. ఉదాహరణకు లూకా 15 నుండి తప్పిపోయిన కుమారుని గూర్చి చదివి, “కొన్ని సార్లు నీవు కూడా ఆ కుమారుని వలె ఉంటున్నావా?” అని అడుగవచ్చును. నీకు దేవుడు ఇచ్చిన సంపద, ఆనందము మరియు ఉత్తేజము వంటి వాటికంటే ఈ లోకములోనివి ఎక్కువ ఇవ్వగలవా? ఒక ప్రత్యేకమైన రీతిలో అనగా బయటకు మంచిగా జీవించుచూ దేవునిచే అంగీకరింపబడతాను అని అనుకొంటున్నావా?

d. ***హృదయ వాంఛలను మరియు దేవుని ఆజ్ఞలకు భేదమును పిల్లలు చూడగలుగునట్లు వారికి నేర్పించు.*** బైబిల్‌లోని ఒక విషయమును గూర్చి లేక బైబిల్ సత్యమును గూర్చి నీవు "ఏమనుకొంటున్నావు" అని పిల్లలను అడుగుటకంటే, వాటి ద్వారా దేవుడు నీ నుండి ఏమి ఆశిస్తున్నాడో నీకు ఏమి ఆజ్ఞాపిస్తున్నాడు అని అడుగుట శ్రేష్ఠము. ఉదాహరణకు, "మారు మనస్సు పొంది సువార్తను నమ్ముడి" (మార్కు 1:15). "యెహోవాను బట్టి సంతోషించుము" (కీర్తన 37:4). "నీ పూర్ణ హృదయముతో యెహోవాయందు నమ్మకముంచుము" (సామెతలు 3:5). "ప్రభువు దృష్టికి మిమ్మును మీరు తగ్గించుకొనుడి" (యాకోబు 4:10).

### 3. చిత్తమును ప్రభావితము చేయవలెను

"నా దేవా, నీ చిత్తము నెరవేర్చుట నాకు సంతోషము, నీ ధర్మశాస్త్రము నా ఆంతర్యములో ఉన్నది" అని దావీదు కీర్తన 40:8 లో గానము చేస్తున్నాడు. "ధర్మశాస్త్రము వినువారు దేవుని దృష్టికి నీతిమంతులు కారు గాని ధర్మశాస్త్రమును అనుసరించి ప్రవర్తించువారే నీతిమంతులుగా ఎంచబడుదురు" అని పౌలు రోమా 2:13 లో చెప్పుచున్నాడు. "మీరు వినువారు మాత్రమైయుండి మిమ్మును మీరు మోసపుచ్చుకొనకుండ, వాక్య ప్రకారము ప్రవర్తించువారునై యుండుడి" అని యాకోబు 1:22 లో హెచ్చరించుచున్నాడు. యోహాను 14:15 లో "మీరు నన్ను ప్రేమించిన యెడల నా ఆజ్ఞలను గైకొందురు" అని యేసు చెప్పుచున్నాడు. మరియు 21 వ వచనములో "నా ఆజ్ఞలను అంగీకరించి వాటిని గైకొనువాడే నన్ను ప్రేమించువాడు" అని కూడా ఆయన చెప్పుచున్నాడు.

క్రీస్తుకు విధేయులమై జీవించాలనే కోరిక అధికమగు చుండుటయే నిజమైన విశ్వాసమునకు రుజువు. ఇది మనలో మార్పు తీసుకురాగల పరిశుద్ధాత్మ చేయు కార్యము మీద ఆధారపడినను, దేవుడు తన పిల్లలు కూడా తమ చిత్తమును ఆయన పరిపూర్ణమైన చిత్తమునకు అనుకూలముగా లోబరచుట ద్వారా దానికొరకు కొంత ప్రయాసపడాలని ఆశిస్తున్నాడు. ఈ విధమైన కృపతో కూడిన ఆత్మ శక్తి వలన జరుగు మార్పును మన పిల్లల జీవితాలలో మనము తీసుకురాలేము. అయితే మనము వారిని ప్రార్ధనలోకి నడిపించి, వారి హృదయములను మార్చుమనియు, వారిని "వినువారినిగా" కాక "ప్రవర్తించువారినిగా" చేయుమని దేవుని అడుగగలము.

యౌవనస్థుల మధ్య వాక్య బోధలో మరియు చర్చిలో, వారు విన్న సత్యమునకు బైబిల్‌పరమైన జవాబు వారు ఇచ్చునట్లుగా మనము వారిని ప్రోత్సహించాలి . వారిలో శిష్యుని (నేర్చుకొనే) హృదయమును చిత్తమును అభివృద్ధిపరచాలనే ఉద్దేశము మనము వారిపట్ల కలిగి, దేవుని వాక్యము వారినుండి ఏమి ఆశిస్తున్నదో వారికి చూపించి ఆ విధముగా వారు విశ్వాసముతో బయలువెడలునట్లు చేయాలి. మన పిల్లలు యేసును వెంబడించునట్లు, ఆయన మార్గములలో నడచునట్లు, వారి దైనందిన జీవితములలో "విశ్వాస సంబంధమైన మంచి పోరాటము పోరాడునట్లు" వారిని ప్రోత్సహించుట తలిదండ్రులమైన మన కర్తవ్యము.

పిల్లలు దేవునికి లోబడి విధేయత చూపునట్లు చేయుటకు కొన్ని సూచనలు ఇక్కడ తెలుపబడినవి:

## a. *వారి జీవితాలపై దేవునికిగల సర్వాధికారమును గూర్చి తెలిసేటట్లు చేయాలి.*

దేవుడు తమ సృష్టికర్త అను సత్యమును పిల్లలు తెలిసికోవాలి. వారిని ఆయన నిర్మించాడు వారు ఆయన సొత్తు. మన మందరము ఆయనకు జవాబుదారులము. ఈ విషయములో విశ్వాసి, అవిశ్వాసి అను తేడా ఉండదు. పిల్లలు మారుమనస్సు పొందక ముందుగానే, వారికి అధికారమును గూర్చియు ఆ అధికారమునకు లోబడుటను గూర్చియు తెలిసి ఉండాలి. అది తల్లిదండ్రుల అధికారము నుండి ఆరంభము కావాలి. రెండు సంవత్సరముల ప్రాయము గల పిల్లవాడు బొమ్మలను ఎంచుకొను విషయములో అమ్మ నాన్నల మాట వినాలని నీవు బోధించునప్పుడు, దేవుని గూర్చిన భక్తి విధేయతలను లోబడుటను గూర్చి ముందుగానే వానికి నేర్పిస్తున్నావు, ఆ విధముగా అతడు పెద్దవాడైన తరువాత, దేవుని చిత్తమైతే , నిజమైన భక్తితో ఆయన సేవ చేస్తాడు.

## b. *లేఖనముల అధికారమునకు ప్రాధాన్యత.*

మన ఆలోచనలు భావాలు, మాటలు, క్రియలు అన్నీ కూడా దేవుని వాక్యము ననుసరించే ఉండాలి. ఉదాహరణకు, ఎఫెసీ 6:1 లోని "పిల్లలారా, ప్రభువునందు మీ తల్లిదండ్రులకు విధేయులైయుండుడి ఇది ధర్మమే" అను వాక్యమును బోధిస్తూ, "నీకు ఇష్టమైనప్పుడు విధేయత చూపుమని దేవుడు అడుగుతున్నాడా? నీకు తోచినప్పుడు విధేయత చూపుమని ఆయన అడుగుతున్నాడా?" వంటి ప్రశ్నలను అడుగవలెను. లేఖనములకు బైబిల్‌పరమైన అర్థమునకు అధిక ప్రాధాన్యతనిచ్చి ప్రత్యేకముగా వివరించాలి.

### c. *లేఖనము మన మాటలు మరియు క్రియలన్నిటిని గూర్చి మాట్లాడుచున్నదని తెలియచేయుము.*

అనుదిన పరిస్థితులను గూర్చి లేఖనము తెలియ చేస్తున్నదని వాటిని ఎదుర్కొనుటకు అది చాలునను విషయమును యౌవనస్థులు ఎక్కువగా చూడలేక పోతున్నారు, గ్రహించలేకపోతున్నారు. ఉదాహరణకు, "మీలో ప్రతివాడును తన సొంత కార్యములను మాత్రమే కాక యితరుల కార్యములను కూడా చూడవలెను" అని ఫిలిప్పీ 2:4 లో చెప్పబడినది. ఈ మాటలు ఒక విద్యార్థిని గణితములో వెనుకబడిన మరొక విద్యార్థి విషయములో ఏ విధముగా ఉపకరిస్తాయి? నీ సోదరుడు ఒక ఆట ఆడాలని కోరుకొంటున్నాడు. కానీ నీవు వేరే ఆట ఆడాలనుకొంటే ఎలా? ఇల్లు శుభ్రము చేయుటకు నీ తల్లి సహాయము కోరుతున్నది, అయితే నీవు స్నేహితులతో కలసి పార్కుకు వెళ్ళాలనుకొంటున్నావా?

### d. *క్రీస్తుకు లోబడుట మరియు ఆయన వాక్యమునకు విధేయత చూపుట వారి ఆనందము కొరకే అని తెలియచేయుము.*

దేవుని ఆజ్ఞలను గూర్చి మాట్లాడుచు, "వాటి వలన నీ సేవకుడు హెచ్చరిక నొందును, వాటి వలన గొప్ప లాభము కలుగును" (కీర్తన 19:11) అని దావీదు అన్నాడు. దేవుని ఆజ్ఞలు మరియు మనము వాటికి విధేయత చూపుట అనేవి మన ఆనందమును తీసి వేసేవి కావు, అవి వాటిని పెంచి మనము వాటిని అనుభవించునట్లు చేస్తాయి.

### e. *దేవుడు అనుగ్రహించిన సహాయమును వారు చూచి దానిని ఉపయోగించునట్లు వారిని ప్రోత్సహించుము.*

మనము క్రీస్తు పోలిక కలిగి యుండుటకు అవసరమైన అన్నిటినీ (2 పేతురు 1:3), మరి ముఖ్యముగా వాక్యమును, మనలో నివసించుటకు పరిశుద్ధాత్మను మరియు ప్రార్థనను దేవుడు మనకు అనుగ్రహించాడు . అయితే పిల్లలు దైవభక్తిలో ఎదుగుటకు, సహాయపడుటకు తల్లిదండ్రులు సంఘము మరియు భక్తిగల దైవజనులు కూడా అవసరము. వారిని కూడా ఆయన ఇచ్చాడు.

### f. *విధేయత మరియు లోబడుట అనునవి కృప ఆధారపడి జీవిత కాలము కొనసాగవలసినవి అని వారు చూచునట్లు సహాయపడుము.*

యేసును వెంబడించుట మరియు విధేయత చూపుటలో ఎదుగుట అనేది క్రమముగాను నెమ్మదిగాను జరుగు ప్రక్రియ అను విషయమును గుర్తించాలి. మనము

అనుదినము పాపముతో పోరాడాలి. విశ్వాసముతో బయటకు రావాలి, నూతన పరిస్థితులలో యేసు నందు నమ్మిక కలిగి యుండాలి. మరియు కొన్ని ఆజ్ఞలను ఖచ్చితముగా పాటించాలి. అయిన గాని మనము అప్పుడప్పుడు విఫలమౌతూనే ఉంటాము. అయినను మన నిరీక్షణ యేసునందును ఆయన చూపిన పరిపూర్ణమైన విధేయత లోనే. మనము మన పాపములను ఒప్పుకొని ఆయన తట్టు తిరిగితే ఆయన కృపచేత మనకు క్షమాపణ అనుగ్రహిస్తాడు.

శిష్యులుగా ఉండుటకు (నేర్పించుటకు) మనము చేయు ప్రయత్నములు మన పిల్లలను ప్రోత్సహించేవిగాను ప్రేరేపించేవిగాను స్ఫూర్తిని కలుగజేసేవిగాను, మరియు వారికి అనుగ్రహింపబడిన జ్ఞానముననుసరించి, “తన దయాసంకల్పము నెరవేరునట్లు మనము యిచ్ఛయించుటకును కార్యసిద్ధి కలుగ జేసికొనుటకును మనలో కార్యసిద్ధి కలుగ జేయువాడు దేవుడే” అని ఎరిగి “వారి రక్షణను భయముతోను వణకుతోనూ కొనసాగించునట్లు చేయాలి” (ఫిలిప్పీ 2:12-13).

మనస్సుకు హృదయానికి మరియు చిత్తమునకు శిక్షణ నిచ్చుటకు సంబంధించి, చివరిది, ఎంతో ప్రాముఖ్యమైనదియునైన విషయమేమంటే: తల్లిదండ్రులముగా మరియు బోధకులముగా మనము జీవము గల ఈ సత్యముల విషయములో మాదిరికరముగా ఉండాలి. పిల్లవాని హృదయమును చేరుట అనేది తల్లిదండ్రుల మరియు ఉపదేశకుల హృదయము వద్ద ఆరంభమౌతుంది. ద్వితీ 6:6-7 లో ఈ శిక్షణను ఆరంభించవల్సిన క్రమమును మోషే తెలియచేసాడు. ఒక సారి గమనించండి. మొదటిగా “నేడు నేను నీకాజ్ఞాపించు ఈ మాటలు నీ హృదయములో ఉండవలెను.” తరువాత “నీవు నీ కుమారులకు వాటిని అభ్యసింపచేయవలెను.”

“మన పిల్లలకు సత్యమును బోధించుట ఎంతైనా అవసరము, అయితే అది చాలదు” అని రెండీ ఆల్కార్న్ వ్రాసాడు. జీవితమునకు బలమైన పునాది కావాలంటే కేవలము వింటే చాలదు, విని వాటి చొప్పున చేయాలి (మత్తయి 7:24-27).

> తల్లిదండ్రులముగా మనమే వారికి మాదిరిగా ఉండాలి, మనము దేవుని సత్యమును అనుసరిస్తూ విధేయత చూపుతూ మనము మన పిల్లలకు బోధించాలి. మనము దేవునితో ఎంత సమయము గడుపుచున్నామో చూపిస్తూ, వారు కూడా ఆ విధముగా దేవునితో సమయమును గడపాలి అని చెప్పాలి. మనము మన కుటుంబ సభ్యులను క్షమించుచూ, క్రీస్తు అనుగ్రహించు క్షమాపణను గూర్చి సత్యమును బోధించాలి. మనము

సువార్తను ప్రకటిస్తూ, సువార్త ప్రకటన అత్యంత ప్రాముఖ్యమైనది అను సత్యమును మన పిల్లలకు తెలియచేయాలి. తల్లిదండ్రులముగా మనము నమ్మిన సత్యముల విషయములో వాటిని ఒప్పుకొని ప్రకటించు విషయములో భక్తి మరియు ధైర్యము కలిగియుండి మన పిల్లలకు మాదిరిగా మనము నిలవాలి. అలా కానిచో మన క్రియలు బిగ్గరగా ప్రకటిస్తాయి గనుక, మనము చెప్పే మాటలలో ఒకదానిని కూడా వారు వినరు. కొన్ని సమయము లలో మన పిల్లలు మన మాట వినక పోవచ్చును. అయితే వారు మనలను అనుకరించకుండా ఉండుట మాత్రము సాధ్యము కాదు.[26]

## సారాంశము

బైబిల్ సత్యమును పిల్లలు తమంతట తాముగా తెలిసికొని హత్తుకొని అనుసరించునట్లు చేయుటకు మనము వారి మనస్సుకు హృదయానికి మరియు చిత్తానికి శిక్షణ నివ్వవలసి యున్నది. ఆ దిశలో మనము వారి మనస్సుకు సూచనలను శ్రద్ధతో ఇవ్వాలి. అందుకు అవసరమైన విధముగా చదువుటకు, ధ్యానించుటకు, అర్థము గ్రహించుటకు, లేఖనము లను అన్వయించుటకు అవసరమైన ఉపకరణములను అందించాలి.

క్రీస్తు యేసు నందుంచ  వలసిన నిజమైన విశ్వాసమును దేవుడు మాత్రమే తన ఆత్మ చేత కృప ననుసరించి ఇవ్వగలడు అనియు మరియు మనలను నమ్మకమైన శిష్యులనుగా ఆయన మాత్రమే నడిపించగలడను సత్యమును మనము పూర్తిగా ఎరిగిన తరువాతనే, మన పిల్లలను దేవుని సత్యముతో వ్యక్తిగతముగా/యథార్థముగా స్పందించునట్లు నడిపించుట, ప్రోత్సహించుట వంటివాటిని హృదయపూర్వకముగా చేపట్టగలము.

చివరిగా, దేవునిపట్ల విధేయత కలిగి జీవించాలనే కోరిక అధికమగుటయే నిజమైన రక్షణానుభవమునకు రుజువు. ఇది పరిశుద్ధాత్మ చేయు కార్యమే అయినను తన పిల్లలు కూడా ఈ విషయములో, అనుదినము క్రీస్తునందు విశ్వాసము కలిగి, ఆయనకు లోబడి విధేయత కలిగి వెంబడించుచు,  శ్రమించాలని దేవుడు ఆశిస్తున్నాడు. కాబట్టి, క్రీస్తు ఆలోచనలవంటి ఆలోచనలు, మాటలు మరియు క్రియలు కలిగి

---

26 Randy Alcorn, "Training Our Children" August 11, 1992. https://www.epm.org/resources/1992/Aug/11/training-our-children/ #ixzz3JTkNY8yu

ఉండునట్లు మన విద్యార్థులను నడిపించెదము, సవాలు చేయుదము మరియు ప్రోత్సహించెదము.

***ముందుకు చూచుట:*** *మనము ఇంతవరకు చెప్పుకొన్న బాధ్యతలన్నిటిని – బైబిల్ ననుసరించిన దర్శనమును కలిగియుండుట, సంఘమునకు, కుటుంబమునకు మధ్య బలమైన సంబంధమును నిర్మించుట, దేవుని సంకల్పమంతటిని బోధించుట, యేసు క్రీస్తు యొక్క మహిమ సువార్తను ప్రకటించుట మరియు మనస్సు, హృదయము మరియు చిత్తములకు శిక్షణనిచ్చుట వంటి వాటిని నెరవేర్చగలము. అయితే పిల్లలు ఇంకను తమ నిరీక్షణను దేవునియందు ఉంచలేకపోతున్నారు. ఇంతకంటే ఎక్కువ మనమేమి చేయగలము?*

# ఆరవ నిబద్ధత

# దేవుని సార్వభౌమత్వపు కృప మీద ఆనుకొని ప్రార్ధించుట

**1982 లోను 1985 లో** నేను మరియు నా భార్య సాలి కలసి మా చేతులలో చిన్న పాపను పెట్టుకొని క్రీస్తునందలి మా సోదరుల సోదరీల ఎదుట నిలబడి ఒక ప్రత్యేకమైన ప్రతిష్ట ఆరాధనలో ఐదు ప్రమాణాలు చేసాము. అప్పటి నుండి నేను రెండు సంఘములలో మూడు దశాబ్దములపాటు వందలకొలది తల్లిదండ్రులచే అవే ప్రమాణములను చేయించాను. ఆ వాగ్దానములలో చివరిది:

> దేవుడు నీకు సహాయము చేస్తున్నందున, దీనిని నీవు క్రమముగా ప్రార్ధించాలి. ఏమంటే, దేవుని కృప చేత నీ పిల్లలు వారి పాపములు క్షమింపబడుటకును మరియు ఆయన వాగ్దానములన్నియు, అంటే నిత్య జీవమును గూర్చిన వాగ్ధానము కూడా వారి జీవితములో నెరవేరులాగున మరియు వారు ఈ విశ్వాసముతో యేసు క్రీస్తును తమ ప్రభువుగా వెంబడిస్తూ ఆయన బోధలకు విధేయత చూపుతూ కొనసాగాలని నీవు ప్రార్ధన చేస్తావా?

తమ బిడ్డ నిత్య జీవములో ఉండుట మరియు యేసుక్రీస్తు సన్నిధిలో నిత్య సంతోషమును పొందుట అను దానికన్నా క్రైస్తవ తలిదండ్రులు ఎక్కువగా కోరుకొనేది వేరేమి ఉండదు. ఒక వేళ మన పిల్లల విషయములో అది మన కోరిక కాకపోతే అది చాలా విచారమే, అయినను తల్లిదండ్రులముగా మరియు సంఘనాయకులముగా, మనము మన పిల్లలను సువార్త యొక్క నిరీక్షణలో పెంచుటకు మనకు దేవునిచే అప్పగింపబడిన బాధ్యత నుండి తప్పించుకోలేము.

అంతేకాదు, మన పిల్లలు దేవుని కృపచేత క్రీస్తు యేసునందలి విశ్వాసము ద్వారా మాత్రమే రక్షింపబడెదరు (ఎఫెసీ 2:8) అను సత్యమునుండి కూడా మనము తప్పించుకోలేము. ఇది గంభీరమైన మరియు దైన్యముతో కూడిన వాస్తవము. మనము మన తరువాతి తరమువారిని శిష్యులనుగా (యేసును వెంబడించువారిగా) చేయాలనే ఆసక్తి కలిగియున్నను, విచారమేమంటే, మా ముందుంచబడిన కార్యమును

నెరవేర్చుటకు మేము సరిపోము (సమర్ధులము కాదు). మేము చేయు అత్యుత్తమ ప్రయత్నములలో దేనికి కూడా మా పిల్లలను ఆత్మానుసారమైన మరణము నుండి నిత్యజీవములోకి ప్రవేశపెట్టే శక్తి లేదు. మేము రాతి గుండెలను మాంసపు గుండెలుగా మార్చలేము.

యేసును వెంబడించాలనే మరియు ఆయన మార్గములలో నడవాలనే ఆశను గాని, కోరికనుగాని మేము వారిలో కలుగజేయలేము. వారిని నిత్యము దేవునికి దూరముగా ఉంచే వారి పాపమును మేము తీసివేయలేము. బైబిల్‌ను గూర్చిన అత్యుత్తమైన అవగాహన, పిల్లలను పెంచుటకు అందుబాటులో ఉన్న అత్యుత్తమ పద్ధతులు మరియు ద్వితీయోపదేశకాండము 6:7-9 లో ఇవ్వబడిన సూచనలను గూర్చిన క్రైస్తవ విశ్వాసము యొక్క సమగ్ర వివరణ వంటివేవి కూడా. పిల్లలు నూతనముగా జన్మించి సత్యము ననుసరించి నడచెదరనియు (3 యోహాను 1:4), దానిని చూచి తల్లి దండ్రులు సంతోషిస్తారు అనే హామీని ఇవ్వలేవు.

అందుకే మేము చేసిన ఐదవ ప్రమాణములో, "దేవుడు మీకు సహాయము చేసిన ... దేవుని కృపచేత దీనిని మానక ప్రార్థించుము" అను ప్రాముఖ్యమైన మాటలను తప్పనిసరిగా ఉపయోగించుట జరిగినది.

పిల్లలను రక్షణలోకి నడిపించుట అనేది దేవుని సహాయము చేతను మరియు జీవితాలను మార్చగల ఆయన కృప వలనను మాత్రమే సాధ్యపడుతుంది (లూకా 18:27). నా పిల్లల కొరకు నేను ఆశించినది నేను వారికి ఇవ్వాలంటే నేను చేయగల ప్రాముఖ్యమైన పని ఒక్కటే, అదేమంటే దేవుని సహాయమును వేడుకొనుట మరియు నా బిడ్డ హృదయములో నేను చేయలేనిదానిని చేయుమని ఆయన కృప కొరకు విజ్ఞాపన చేయుట.

ఏ పిల్లవానికైనా, రక్షింపబడుట అనేది దేవుని వరమే. అది క్రియల వలన కలిగినది కాదు, గనుక ఎవరును (తల్లిదండ్రులు గాని, సంఘకాపరి గాని, ఏ తాత గాని, ఏ సండే స్కూల్ ఉపాధ్యాయుడు గాని) అతిశయపడలేడు (ఎఫెసీ 2:8-9).

అందువలన, రాబోవు తరమువారిని శిష్యులనుగా చేయాలనే భారము అధికముగా కలిగి యుండుట అంటే, తరువాతి తరమువారి విశ్వాసము కొరకు తీవ్రముగా, క్రమముగా, ఆసక్తితో, మరియు బైబిల్ ప్రకారము ప్రార్థించు భారము కలిగి యుండుట అని అర్థము. మన ప్రార్థనలలో యేసు క్రీస్తును గూర్చిన సువార్తలో ఉన్న దేవుని శక్తి , మన పిల్లల యెడల ఆయనకు గల నిరాటంకమైన ప్రణాళికలు,

మరియు మనము పిల్లలను విశ్వాసములో పెంచవలసిన తప్పించుకోలేని బాధ్యత వంటివి అంశములు అన్నీ ప్రార్థనలో ఉండాలి.

యేసు సిలువ వేయబడుటకు ముందటి రాత్రి, పేతురుకు "...సాతాను మిమ్మును పట్టి గోధుమలవలె జల్లించుటకు మిమ్మును కోరుకొనెను గాని నీ నమ్మిక తప్పిపోకుండునట్లు నేను నీ కొరకు వేడుకొంటిని..." (లూకా 22:31-32) అని ఆయన చెప్పాడు, ఆశ్చర్యంగా లేదా? దేవుని కుమారుడు యేసు, తన మహత్తుగల మాట చేత ఈ విశ్వమంతటిని నిర్వహించు ఆయన, పేతురు విశ్వాసము తప్పిపోకుండు నట్లు ప్రార్థించుటయా, దీనికి ముందుగానే కదా ఈ మనుష్యుడు రాయి అనియు, "ఈ బండమీద నా సంఘమును కట్టుదును... దాని ఎదుట పాతాళలోక ద్వారములు నిలువనేరవని ..." (మత్తయి 16:18) సంపూర్ణ అధికారంతో చెప్పిన ఆయన పేతురు విశ్వాసము కొరకు ప్రార్థిస్తున్నాడు.

## రాబోవు తరముల కొరకు గృహములలో ప్రార్థన

రాబోవు తరముల కొరకు, లేక దేనికొరకైనా సరే ప్రార్థించాలి అను నిబద్ధత అది వ్యక్తిగతమైనదైనా, తల్లిదండ్రుల ప్రార్థన అయినా, కుటుంబ ప్రార్థన అయినా, క్రమము తప్పకుండా ఎల్లప్పుడు చేస్తే అది మంచి ఫలితాలను ఇస్తుంది. పిల్లల కొరకు ప్రార్థించుటకు కుటుంబ జీవనము ఎక్కువ అవకాశాలను కలిగి యుంటుంది. మా ఇంటిలో నా ఇద్దరు కుమార్తెల కొరకు, ప్రతి రాత్రి, వారు నిద్రకు వెళ్ళేముందు ప్రార్థించే ధన్యత నాకు ఉన్నది.

1991 లో వసంత కాలములో నేను ప్రార్థించుచున్న ఒకానొక రాత్రిలో, నేను ఒక తండ్రిగా నాకు ఎన్నో పరిమితులు ఉన్నను, నా కుమార్తెల విషయములో నేను ఎక్కువగా ఆశించే దాని కొరకు ప్రార్థించుచుండగా నా లోపమునకు సంబంధించిన ఒక భావము నాలో బలముగా కలిగింది. నేను ఆ ప్రార్థనను సంఖ్యా 6:24-26 లోని, "యెహోవా నిన్ను ఆశీర్వదించి నిన్ను కాపాడును గాక! యెహోవా నీకు తన సన్నిధిని ప్రకాశింపచేసి నిన్ను కరుణించునుగాక" అను ఆశీర్వాదము పలికి ముగించాను.

అప్పటి నుండి కూడా ఇక ఏ విధమైన మినహాయింపు లేకుండా, ఒక తండ్రిగా నాకున్న ఆధిక్యత ననుసరించి, ప్రతిరోజు నా కుడి చెయ్యి నా ఒక్కొక్క కుమార్తె తల మీద పెట్టి, బైబిల్‌లో చెప్పబడిన ఆశీర్వాదమును పలికేవాడిని, అలా చేయకుండా ఉండలేదు. ఆ సమయములో నా కుమార్తెలు వారి తండ్రి హృదయ వాంఛలు

నెరవేరుట కొరకు మరియు వారి జీవితముల దర్శనము కొరకు దేవునిపై ఎంతగా ఆధారపడ్డాడో ప్రత్యక్షముగా గమనించేవారు.

తన పిల్లల మరియు వారి పిల్లల విశ్వాసము కొరకు నా భార్య సాలీ మిగిలిన అన్నిటికంటే బహుశా ఎక్కువగా ప్రార్థించి ఉంటుంది. చాలా సంవత్సరముల క్రితము ఆమె లేఖనములను ఆధారము చేసికొని *రాబోవు తరము వారి కొరకు ప్రార్థించుట* అను ఒక మంచి గైడ్ వంటి పుస్తకము వ్రాసింది, అది రాబోవు తరము వారి కొరకు ఆమె చేసే అభిమానముతో కూడిన ప్రార్థన. ఒక తల్లి తన పిల్లల విశ్వాసము కొరకు విశ్వాసముతో చేసే ప్రార్థనల యొక్క నిత్యమైన ప్రభావమును మనము ఎప్పుడు తక్కువగా చూడకూడదు.

150 సంవత్సరములకు పూర్వము జీవించిన జార్జ్ మెక్ క్లస్కి ని నేను మాదిరిగా తీసికొని అతనిని నుండి స్ఫూర్తిని పొందాను. అతడు కూడా నా వలేనే, ఇద్దరు కుమార్తెలకు తండ్రి. అతడు కూడా ఒక తండ్రిగా తన బిడ్డలకు ఇవ్వాలని ఆశించే ఉత్తమమైన దానిని తాను ఇవ్వలేను అను గుర్తించిన వారిలో ఒకడు. బెస్సీ మరియు ఎల్లీ పుట్టిన కొంత కాలమునకు, ఉదయము 11 గంటలనుండి మధ్యాహ్నమయ్యే వరకు తన పిల్లల కొరకు మాత్రమే కాదు వారి పిల్లల పిల్లల కొరకు కూడా ప్రతి రోజు ప్రార్థించాలని నిర్ణయించుకొన్నాడు. ఆ ప్రార్థనలకు లభించిన ఫలమును గూర్చి దేవుడు మాత్రమే ఎరుగును గాని దేవుడు మెక్ క్లస్కి యొక్క విశ్వాసముతో కూడిన ప్రార్థనలను చెవి యొగ్గి విన్నాడని చెప్పుటకు ఒక బలమైన ఆధారమైతే ఉన్నది.

బెస్సీ మరియు ఎల్లీ పెద్దవాళ్ళై యేసు నందు విశ్వాసముంచి ఆయనను ప్రభువుగా చేసికొని వెంబడించారు. వారు వివాహమాడిన ఇద్దరు మనుష్యులు సంఘ కాపరులు అయ్యారు, ఆ తరువాత జార్జ్ తన నలుగురు మనుమరాండ్రు మరియు ఒక మనుమని కొరకు ప్రార్థించ నారంభించాడు. ఆ నలుగురు మనుమరాండ్రు, నలుగురు పాస్టర్స్‌ను పెండ్లి చేసికొనగా, మనుమడు కూడా పాస్టర్ అయ్యాడు. జార్జ్ యొకా మొదటి ఇద్దరు మునిమనుమలు (పిల్లల పిల్లల పిల్లలు) మగ పిల్లలు. వారిలో ఒకడు హెచ్.బి. లండన్. ఇతడు ఓరెగాన్‌లోను, కాలిఫోర్నియాలోను సంఘ కాపరిగా 30 ఏళ్ల పనిచేసి ఆ తరువాత 20 సంవత్సరములు పాస్టర్ల కుటుంబాలకు తన సొంత పరిచర్య "పాస్టర్ టు పాస్టర్" అను సంస్థ ద్వారా రిటైర్ కాక ముందు పరిచర్య చేసాడు, తరువాత మరొక ఏడు సంవత్సరములు స్థానిక సంఘ కాపరిగా పనిచేసి 2018 లో మరణించాడు.

లండన్ యొక్క పెద్ద సోదరుడు అంటే జార్జ్‌కి మొదటి మునిమనుమడు పాస్టర్ కాలేదు. దానికి బదులుగా అతడు మనస్తత్వ శాస్త్రమును చదివి, క్రైస్తవ తల్లిదండ్రులకు అనేక పుస్తకములను రచించి, కుటుంబ పరిచర్యను ఒక దానిని స్థాపించి, అనుదిన రేడియో కార్యక్రమమును నిర్వహించేవాడు. ఆ కార్యక్రమము క్రమముగా పన్నెండుకంటే ఎక్కువ భాషలలో, 7 వేల రేడియో కేంద్రములలో ప్రపంచ వ్యాప్తముగా ప్రసారము చేయబడేది. ఈ కార్యక్రమమును 164 దేశాలలో 22 కోట్లమంది ప్రజలు వినేవారు. ఇతడు 1980 మరియు 90 లలో అమెరికాను ఉర్రూతలూగించిన ప్రొ ఫేమిలీ ఉద్యమానికి ప్రముఖ నాయకునిగా ఖ్యాతి గడించి ప్రపంచములోని అత్యంత ప్రతిభావంతునిగా గుర్తింపు పొందాడు.

జేమ్స్ డాబ్సన్ అను మనుష్యుడు మరియు అతని సోదరుడు హెచ్.బి. లండన్‌ల ప్రభావము ప్రపంచముపై అంతగా ఉండుటకు కారణము, అతని పితరుల మరియు వారి వారసుల ప్రభావమునకు కారణము, ఐదు తరముల క్రితము వారి పితరుడు చేసిన ప్రార్ధనకు దేవుడు చెవియొగ్గి వినుటయే అనుటలో సందేహము లేదు.[27]

## రాబోవు తరముల కొరకు సంఘములో ప్రార్థన

రాబోవు తరము వారి పరిచర్య స్థానిక సంఘములో రూపుదిద్దుకొని స్థానిక సంఘముచే ప్రభావితమవ్వాలి, ఆ పరిచర్య యొక్క "విజయము" మన ప్రయత్నముల మీద కాక "దేవుడు అనుగ్రహించు సామర్థ్యము మీద ఆధారపడి ఉన్నది" (1 పేతురు 4:11). ఆ లక్ష్యము కొరకు మనమెలా ప్రార్థించాలి?

అత్యంత సమర్ధవంతమైన సంఘములలోని పిల్లలు ఆత్మానుసారమైన ఎదుగుదలకు అభివృద్ధికి ప్రధానమైన కారణము వారు ప్రార్ధనకు ఇచ్చు అధిక ప్రాధాన్యత అని జార్జ్ బర్న తాను జరిపిన పరిశోధనలో తెలిసికొన్నాడు. ఈ సంఘములు పెట్టే "ప్రార్ధన అను పెట్టుబడి పరిచర్యలకు బహుశా ఏకైక మరియు అత్యంత ప్రాముఖ్యమైన సాహస కార్యము కావచ్చును"[28] అని అతడు తెలియచేసాడు. పిల్లల పరిచర్యలో మంచి ఫలితాలు సాధించిన సంఘాలు ప్రధానముగా ఐదు

---

27 మెక్ క్లస్కి గురించి మరింత చదవడానికి: James Dobson, *Your Legacy: The Greatest Gift* (New York: Faith Books, 2014), 1-6 చూడండి.

28 జార్జి బర్నా, *Transforming Children into Spiritual Champions: Why Children Should Be Your Church's #1 Priority* (Ventura, Calif: Regal Books, 2003), 102.

అంశములను గూర్చి శ్రద్ధతో ప్రార్ధించినట్లు అతడు కనుగొన్నాడు. అవి: టీచర్స్ తమ విద్యార్థుల కొరకు ప్రార్ధించుట, టీచర్స్ ఇతర టీచర్స్ తో కలసి ప్రార్ధించుట, ఐచ్ఛికముగా విజ్ఞాపన చేయువారు టీచర్స్ కొరకు విద్యార్థుల కొరకు ప్రార్ధించుట, పిల్లల కొరకు ఏకీకృతమైన ప్రార్ధనలు, మరియు ఈ పరిచర్య కొరకు తల్లిదండ్రులు చేసే ప్రార్ధనలు.

## *తమ విద్యార్థుల కొరకు ఉపాధ్యాయుల ప్రార్థన*

అత్యంత సమర్థవంతమైన సంఘములు ప్రతి విద్యార్థి కొరకు క్రమముగా ప్రార్ధించమని తమ టీచర్స్‌ను, సిబ్బందిని, సంఘనాయకులను ప్రోత్సహించుటను కూడా బర్న గుర్తించాడు. ప్రార్థన మరియు విశ్వాసముతో కూడిన లేఖనానుసారమైన సూచనలు కలసి సాగుతాయి. ఈ అవసరమును గూర్చి చార్లెస్ స్పర్జన్ ప్రత్యేకముగా తెలియ చేసాడు.

> నీ రక్షణకు పరిశుద్ధ లేఖనములను విశ్వాసము ద్వారా సాధనముగా చేసికోవాలి. బైబిల్‌ను గూర్చి తెలిసిన, బైబిల్ చదువు, బైబిల్‌లో వెదుకు. అయితే అది మాత్రమే నిన్ను రక్షించదు. మన ప్రభువు స్వయముగా ఏమి చెప్పాడు? "మీరు నిత్యజీవము కలదని లేఖనములను వెదకెదరు, అయితే అవి నన్ను గూర్చి సాక్ష్యమిచ్చుచున్నాయి. మీకు జీవము కలుగునట్లు మీరు నా యొద్దకు రారు" అని అన్నాడు. నీవు యేసు యొద్దకు రాకుండా నిత్య జీవమును పొందలేవు. లేఖనముల పరిశోధన, క్రీస్తు యేసునందలి విశ్వాసము ద్వారా నీవు రక్షింపబడతావు, విశ్వాసము లేకుండా రక్షణ దొరకదు అని నీకు రక్షణను గూర్చిన జ్ఞానము నిస్తుంది. గనుక సండే స్కూల్ టీచర్స్ అయిన మీరు, ఈ విశ్వాసము మీరు బోధిస్తున్న పిల్లలలో పని చేయుట మీరు చూడాలని ప్రార్ధించండి. విశ్వాసమును గూర్చి లేఖనములనుండి పిల్లలకు తెలియచేయుటకు మీరు చేస్తున్న ఈ పునాది కార్యక్రమము ఎంతో ధన్యకరమైనది. అయితే ఈ పని పునాది కార్యమే గాని ఇదే భవనము అని పొరబడవద్దు, రక్షణ కేవలము విశ్వాసము ద్వారా మాత్రమే. [29]

---

29 "The Sunday School and the Scriptures, No.1866," అంశంపై Charles Spurgeon Metropolitan Tabernacle, Newington, England నందు October 18, 1885 న ఇచ్చిన సందేశం. www.spurgeongems.org నందు లభ్యమౌతుంది.

తరగతి లేక ఏదైనా సమావేశము ప్రారంభించే ముందు బృందములు సమకూడి వారి నోటి మాటలు మరియు చేతి పనులు ప్రతి విద్యార్థి జీవితములో నిత్యమైన ఫలము ఫలించాలని ఆసక్తితో ప్రార్థించుటను చూచుట నాకెంతో ఆనందము కలుగజేస్తుంది. నేను పనిచేసిన రెండు సంఘములలో చిన్న పిల్లలపట్ల ఐచ్ఛికముగా శ్రద్ధ తీసికొనేవారు. సమావేశ కాలములో ప్రతి పసివాని కొరకు ఖచ్చితముగా ప్రార్థించాలని ఎరిగి ఆ విధముగా ప్రార్థించేవారు. ఈ ప్రార్థనలలోని మాటలు వాటికి సంబంధించిన చిత్ర పటములు గోడలమీద ఉంటాయి. వాటి ననుసరించి వారు ప్రార్థించాలి. పిల్లలు మరియు వారి తల్లిదండ్రులు మరలా కలసినప్పుడు ఇచ్చే నివేదికలో వారి పిల్లల కొరకు ప్రార్థన చేయబడినది అని తెలపాలి.

పిల్లలు సమయానికి ముందే సమకూడినప్పుడు బృందములోని సభ్యులు ప్రార్థించవలసినవి:

- తరగతి గదిలో నెమ్మది మరియు క్రమము నెలకొల్పుటకు పరిశుద్ధాత్మ అక్కడ ఉండాలని
- పిల్లలకు వినగల చెవి గ్రహించగల మనస్సు మరియు హృదయము ఉండునట్లు దేవుడు కార్యము చేయాలని
- మన ఆలోచనలు, మాటలు మరియు క్రియలు దేవుని మహిమపరచేవిగా పిల్లలకు క్షేమాభివృద్ధిని కలుగజేసి వారిని పోల్చనశక్యమైన యేసు మహదైశ్వర్యము తట్టు నడిపించాలని
- శత్రువు వేయు బాణములనుండి మరియు దృష్టిని మళ్లించు నిరూపయోగ మైన వాటి నుండి కాపాడుమని దేవుని వేడుకొనుట
- దేవుని వాక్యమును టీచర్స్ తేటగా ప్రకటించగలుగునట్లును మరియు పిల్లలు గ్రహించగలుగునట్లును
- దర్శించువారు అప్యాయతను అనుభవించునట్లు వారిని స్వాగతించునట్లు
- ప్రత్యేకమైన అవసరములు గల పిల్లలకు ప్రేమ చూపునట్లు, సేవ చేయునట్లు
- పిల్లలు ఒకరి యెడల మరొకరు దయ, ఓర్పు మరియు ప్రేమ చూపగలుగునట్లు
- నిజమైన విశ్వాసముతో సువార్త సత్యములను అంగీకరించునట్లు

- ఆరాధనా సమయము నిజమైన ప్రేమతోను మరియు స్తుతులతోనూ నిండియుండునట్లు
- పిల్లలు చెప్పబడిన సత్యములకు ప్రతిస్పందించునట్లు చేయుటకు చిన్న బృందముల నాయకులకు అవసరమైన జ్ఞానము మరియు వివేచన కొరకు
- తిరుగుబాటు హృదయములు, నిర్లక్ష్యము మరియు అసందర్భమైన పరిహాసమునకు మేము దేవుని ఘనపరచు విధముగా జ్ఞానముతో బదులివ్వగలుగుటకు
- తల్లిదండ్రులు తమ గృహములలో తమ పిల్లలకు నేర్పించగలుగుటకు అవసరమైన సహాయము మరియు సహకారము అందించగలుగుటకు
- మరియు మా తరగతి లోని ప్రతి విద్యార్థి , దేవుని యొక్క సర్వాధికారముతో కూడిన కృప వలన, అతడు లేక ఆమె పెద్దవారైన తరువాత వారి జీవితాలను యేసు క్రీస్తుకు సమర్పించుకోవాలనియు ప్రార్థిస్తాము. [30]

## *ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల కొరకు ప్రార్థించే ప్రార్థనాపరులు*

ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల కొరకు నమ్మకంగా ప్రార్థించే ప్రార్థనాపరులను గురించి బర్న మాట్లాడాడు. [31]

సంవత్సరాలుగా మా సంఘములో ప్రతి యౌవనస్తుని కోసం ప్రార్థించేందుకు ఒక ప్రార్థనాపరుణ్ణి ఎన్నుకొంటున్నారు. ఆ వ్యక్తి తనకు కేటాయించబడిన యౌవనస్తుడి కోసం సంవత్సరం పొడుగునా ప్రార్థిస్తూ ఉంటాడు. అలా అతడు అనేక సంవత్సరాలు ఆ యౌవనస్తుడి కోసం ప్రార్థిస్తూనే ఉంటాడు. [32]

---

30 Jill Nelson, "Starting with Prayer." September 3, 2014. https://www.truth78.org/blog/post/starting-with-prayer/

31 Barna, 103.

32 One Hundred Years అనే పరిచర్య వ్యవస్థాపకుడు టోనీ సౌడర్ ద్వారా అభివృద్ధి చేయబడిన పరిచర్యకు అంకితం చేయబడి దేవుని గొప్పతనాన్ని రాబోయే తరాల వారి ఎదుగుదలకు మరియు సంఘాలు వృద్ధి చెందడానికి సహాయపడతాయి.

## పిల్లల పరిచర్య కొరకు ఏకీకృత ప్రార్థన

వీటితోపాటు అదనముగా, సంఘము కొరకు సంఘములన్నియు కలసి చేయు ప్రార్థనల ప్రాముఖ్యతను కూడా బర్న గుర్తించాడు.[33]

*Big, Bold, Biblical Prayers for the Next Generations*[34] అను శీర్షికతో 2018 లో నేనొక చిన్న పుస్తకమును వ్రాసాను. ఇది రాబోవు తరము వారిని శిష్యులనుగా చేయుటకు ఇచ్చు తర్ఫీదును ప్రోత్సహించుటకు ఉద్దేశించబడిన పరికరము. ఈ పుస్తకములోని మొదటి 30 పుటలు చదివి నాతో కలసి వారమునకు ఒకసారి బిగ్‌బోల్డ్ బిబ్లికల్ ప్రార్థన చేయుటకు ఇష్టపడిన సంఘములో ఉన్న ప్రతి సభ్యునికి ఒక ప్రతిని ఇస్తానని చెప్పాను.

సంఘ జీవనములో, ఆరాధన సమయములో రాబోవు తరము వారి కొరకు కాపరి చేయు ప్రార్థనకు చాలా ముఖ్యమైన స్థానమున్నది. నేను పనిచేసిన సంఘములలో సంఘములన్ని ఏకమై ఏకీకృత ప్రార్థనలు చేయుట యొక్క ఆవశ్యకతను గూర్చి ప్రసంగించే అవకాశములు నాకు కలిగినవి. చిన్న పిల్లలను ప్రతిష్ఠించు ఆరాధనలో సంవత్సరమునకు కనీసము 4 సార్లు నేను మాటలాడే అవకాశము కలిగేది. నేను సంఘముల తరపున, మన పిల్లలు దేవుని కలిగినవారై యుండాలనియు బైబిల్‌లో చెప్పబడిన విధముగా ప్రార్థించువారై యుండాలని, దేవునితో ప్రార్థనలో పెనుగులాడగా, జనులు వాటికి సమ్మతించి వారి పిల్లల విషయములో కూడా ఆ విధముగా ప్రార్థించుటను అలవరచుకొన్నారు.[35] సంవత్సరముల తరబడి, ఇది సంఘము రాబోవు తరము కొరకు ప్రార్థించునట్లు చేయుటయే కాక సంఘములో ఏకీకృత భావమును మరియు రాబోవు తరమును గూర్చిన నిరీక్షణను చొప్పించుటలో సమర్థవంతముగా పనిచేసింది.

## పరిచర్య కొరకు తల్లిదండ్రులు చేయు ప్రార్థన

బర్న దృష్టించి గుర్తించిన ప్రార్థన "తల్లిదండ్రులు చేయు ప్రార్థన." తల్లిదండ్రుల కొరకు కొన్ని సంఘములు ప్రార్థనా సమయములను లేక ప్రార్థన పత్రములను

---

33 Barna, 103.

34 *Big, Bold, Biblical Prayers for the Next Generation* Truth78.org. లో అందుబాటులో ఉన్నది.

35 ఈ ప్రార్థనల నమూనాలు *Big, Bold, Biblical Prayers for the Next Generation* అను శీర్షిక యొక్క వెనుక భాగంలో ఉన్నాయి.

నిర్వహిస్తుండగా, మరికొన్ని సంఘములు తల్లిదండ్రుల పిల్లల అభ్యర్ధనల కొరకు ప్రత్యేకించి ప్రార్థించుటకు పెద్దలను మరియు ఇతర ప్రార్థనా భాగస్వాములను నియమిస్తాయి.[36]

విధానమేదైన గాని, ముఖ్యమైన విషయము ప్రార్థన! మనకు అదే కావాలి. మన పిల్లలకు అది అవసరము. దేవుడు తన ప్రజలు చేయు ప్రార్థనలను ఆలకించి ఆనందించి వారి ప్రార్థనల ద్వారా నివారింపజాలని తన సంకల్పాలను కొనసాగిస్తాడు, ఆయనకు అదే కావాలి. గనుక మనము మొదటిగా ధైర్యముతోనూ మరియు బైబిల్ ఆధారముగాను, దేవుడు మన పిల్లల పట్ల కలిగియున్న నివారించజాలని ప్రణాళికలను వెదకుదము. మిగిలిన చిన్న చిన్నవాటిని ఆయనే తన మహిమార్థమును పిల్లల నిత్య సంతోషము నిమిత్తమును అనుగ్రహిస్తాడు అను నమ్మిక కలిగి సాగుదము.

## సారాంశము

రాబోవు తరము వారిని వాక్యములో, విశ్వాసములో పెంచవలసిన బాధ్యత నుండి ఈ తరపు తల్లిదండ్రులు, కాపరులు మరియు బోధకులు తప్పించుకోలేరు మరియు రాబోవు తరము వారు దేవుని కృప చేతను మరియు యేసు క్రీస్తునందలి విశ్వాసము ద్వారా మాత్రమే రక్షణ పొందగలరు అను సత్యమును కూడా విస్మరించలేరు. ఏ పిల్లవానికైనా, రక్షణ పొందగల విశ్వాసము అనేది దేవుని వరమే. అది క్రియల వలన కలిగినది కాదు గనుక ఏ తల్లి లేక తండ్రి, ఏ కాపరి, ఏ తాత లేక అవ్వ లేక ఏ సండే స్కూల్ టీచర్ అతిశయపడ వీలులేదు (ఎఫెసీ 2:8-9). మన పిల్లల పట్ల ఉన్న నిలువరింపజాలని దేవుని ఉద్దేశాలు మరియు పిల్లలను విశ్వాసములో పెంచ వలసిన, తప్పించుకోజాలని మన బాధ్యత. ఇవి రెండు ప్రార్థన ద్వారా సమకూడుతాయి.

***ముందుకు చూచుట:*** *ఏ అంతిమ ధ్యేయము కొరకు మన పిల్లలకు శిక్షణ నిచ్చుచున్నాము?*

36 Barna, 104.

# ఏడవ నిబద్ధత

# దేవుని మహిమ కొరకు దేవుని ఆరాధించుటను ప్రోత్సహించుట

**భవనములలో,** చివరన (పైన) ఉండే రాయి లేక ముగింపు రాయిని, ముద్దరాయి అంటారు. వంపు లేక మంటపము యొక్క అంచున చీలిక గల రాయిని ఉంచుతారు, అది నిర్మాణము పూర్తి అయినది, రాళ్ళు అన్నీ సక్రమముగా అమర్చబడినవి అనుటకు చిహ్నముగా ఈ రాయి ఉంటుంది. నేను చదువుకున్న బైబిల్ కళాశాలలో విద్యా భ్యాసమునకు కూడా ఒక ముద్దరాయి ఉంటుంది అని నేర్చుకొన్నాను. అక్కడ అంటే నేను నేర్చుకొన్న విద్య మరియు నా జ్ఞానానుభవముల సమ్మేళనమునకు పరీక్ష లేక పరాకాష్ట.

బైబిల్ కళాశాలలో నా చదువు పూర్తి అయ్యే సమయములో, నా విద్యకు పరాకాష్ట పరీక్షగా నేను నేర్చుకొన్న దానంతటిని గూర్చి నా నుండి నా విశ్వాసమునకు సంబంధించి ఒక వాంగ్మూలమును వ్రాత పూర్వకముగా కోరడమైనది. గడచిన సంవత్సరములలో నేను నేర్చుకొన్న దానంతటిని ఉపయోగించి, నేను నా దైవ శాస్త్ర జ్ఞానమంతా ఒకే ఒక్క పత్రములో వివరించాలి. ఆ వాంగ్మూలములో నా నమ్మకములకు ఆధారమైన వాటిని గూర్చి వ్రాయబడిన లేఖనములన్నిట పెనవేసుకొని ఉన్న దేవుడు బయలు పరచిన సత్యమంతటిని ఒకే వాక్యములో తెలియచేయాలి.

అనేక వారముల అధ్యయనము, ఆలోచన మరియు వ్రాతల తరువాత నేను ప్రతిపాదించిన మూలాంశము "దేవునికి నరునికి మధ్యగల సంబంధము." దానిని గూర్చి ఈలాగు వివరించాను, "సృష్టి ఆరంభములో దేవునికి నరునికి మధ్య పరిపూర్ణ మైన సంబంధము ఉండేది. అయితే పాపము లోకములోకి రాగా ఆ సంబంధము పాడైపోయింది. ఆ సంబంధమును తిరిగి నెలకొల్పుటకును, ఆయనయందు విశ్వాస ముంచువారు ఆ త్రియేక దేవుని సన్నిధిలో నిత్యము ఆనందించులాగున క్రీస్తు ఈ లోకమునకు వచ్చాడు.

## ఒక క్రొత్త ముద్దరాయి

నా అభిషేకము కొరకు నేను సిద్ధము చేసికొన్న ఆ వాంగ్మూలమునకు నేను మరల వచ్చులోపున 14 సంవత్సరములు గడిచిపోయాయి. అప్పటికి కూడా నేను 1979 లో సిద్ధపరచుకొన్న పాత్రములో నేను వ్యక్తము చేసిన విశ్వాసమునకు సంబంధించిన సిద్ధాంతములు మరియు నా నమ్మకములు ఏ మార్పు లేకుండా నా మనస్సులోను నా హృదయములోనూ చాలా మట్టుకు అలాగే ఉండిపోయాయి. అయినను నేను నా విశ్వాసమునకు సంబంధించిన ముద్దరాయిని తిరిగి వ్రాయవలసి యున్నది.

వాటిలో నాటకీయమైన మార్పు నా సమగ్రతకు సంబంధించిన మూలాంశములో వచ్చింది. జాన్ పైపర్ యొక్క నమ్మకమైన వాక్య పరిచర్యలో పన్నెండు సంవత్సరములు గడిపిన తరువాత, దేవుని గూర్చియు ఆయన వాక్యమును గూర్చియు మరియు ఆయన అంతిమ ఉద్దేశమును గూర్చియు నాకున్న ఆలోచనలన్నిటిలో మార్పు వచ్చింది. నా మనస్సులో అప్పుడు, ఇప్పుడు కూడా ఒకటే మూలాంశము. అది తెలుగులో రెండు పదాలు – దేవుని మహిమ.

1993 నాటికి జాన్ ప్రకటించుచున్న దేవుని వాక్యము వలన నా కన్నులు తెరువబడగా దేవుడు చేసిన ప్రతిదానిని, ఆయన చేస్తున్న ప్రతిదానిని మరియు ఆయన మహిమ నిమిత్తమే. ఆయన ఎన్నటికిని చేయు ప్రతిదానిని చూడగలిగాను. లేఖనము ఇప్పుడు నాకు తేటగా కనబడుచున్నది.

- తన మహిమను ప్రకటించుటకు దేవుడు సమస్తమును సృజించాడు (కీర్తన 19:1).
- నరుడు పాపము చేసినందున ఆ మహిమను పొందలేకపోతున్నాడు (రోమా 3:23).

దేవుడు చేయు కార్యములన్నీ – భూత, వర్తమాన మరియు భవిష్యత్కాలములలో, ఆయన మహిమ కొరకే.

- ఆయన తన ప్రజల పట్ల జాలి కలిగి యుండుట అన్య జనులు యెహోవా నామమునకును. భూరాజులు ఆయన మహిమకు భయపడుటకే (కీర్తన 102:15).

- ఫరోను శిక్షించకుండా ఆయన తన హస్తమును చాపకున్నది భూలోక మందంతట ఆయన నామము ప్రచురము చేయబడుటకే (నిర్గమ 9:16).

ఆయన నామము మహిమ పరచబడునట్లు తన కార్యములు చేస్తాడు:

- "నా నిమిత్తము, నా నిమిత్తమే ఆలాగు చేసెదను, నా నామము అపవిత్ర పరచబడనేల? నా మహిమను మరి ఎవరికిని నేనిచ్చువాడను కాను" (యెషయా 48:11).
- నిన్ను నిర్మూలము చేయకుండునట్లు నా నామమునుబట్టి నా కోపము మానుకొనుచున్నాను (యెషయా 48:9).
- దేవుడు తన నామమును బట్టి ఆయన మనలను రక్షిస్తాడు (కీర్తన 106:8)
- దేవుని మహిమపరచుటకే యేసు ఈ లోకమునకు వచ్చెను (యోహాను17:5)
- దేవుడు మహిమ పరచబడునట్లు యేసు స్వస్థపరిచాడు (యోహాను 11:4)
- దేవుని మహిమ కొరకు యేసు ప్రార్థించాడు (యోహాను 17:24).

"మీరేమి చేసినను సమస్తమును దేవుని మహిమ కొరకు చేయుడి" (1 కొరింథీ 10:31) అని అపొ. పౌలు మనలను హెచ్చరించుచున్నాడు.

> మరియు అంత్య దినములలో,
> "సముద్రము జలములతో నిండియున్నట్లు భూమి యెహోవా మహాత్మ్యమును గూర్చిన జ్ఞానముతో నిండియుంటుంది" (హబక్కూకు 2:14).
> "యేసు ప్రభువని ప్రతి నాలుక ఒప్పుకొంటుంది" (ఫిలిప్పీ 2:11).
> "తూర్పు దిశ మొదలుకొని పడమటి దిశవరకు అన్యజనులలో నా నామము ఘనముగా ఎంచబడును. సైన్యములకు అధిపతియగు యెహోవా సెలవిచ్చు చున్నాడు" (మలాకీ 1:11).

## వేరుపారిన ఆసక్తి

రాబోవు తరమువారిని శిష్యులనుగా చేయాలనే ఆసక్తి, దేవుడు తన మహిమ విషయమై కలిగియున్న ఆసక్తిలో వేరుపారినదై యుండాలి.

రాబోవు తరమువారిని క్రీస్తును వెంబడించు వారినిగా చేయుటకు మన సమర్పణ యొక్క అంతిమ ఉద్దేశము దేవుని మహిమ కొరకు మాత్రమే. ఆ కారణము కొరకే మనమును మన పిల్లలును సృజింపబడి ఉన్నాము. మరియు దాని కొరకే మనము జీవించియున్నాము: "దూరము నుండి నా కుమారులను భూదిగంతముల నుండి

నా కుమార్తెలను తెప్పించుము, నా మహిమ నిమిత్తము నేను వారిని సృజించిన వారిని నా పేరుపెట్టబడిన వారినందరిని తెప్పించుము, నేనే వారిని కలుగజేసితిని వారిని పుట్టించిన వాడను నేనే" (యెషయా 43:6-7).

మన ఆసక్తి దేవుని ఆసక్తికి అనుగుణమైనదైతే మరియు మన ప్రయత్నములు దేవుని సంకల్పముతో ఏకీభవించినదైతే, అప్పుడు శిష్యులనుగా చేయాలి అని మన ధ్యేయము దేవుని మహిమను గూర్చినదై అది ఆయన గొప్పతనము మరియు ఆయన ఔన్నత్యము భూదిగంతముల వరకును అన్ని తరములలోనూ వెల్లడి చేయబడుతుంది. ఇది ఏ విధముగా పనిచేస్తుందో రాజైన దావీదు ఈ విధముగా తెలియచేసాడు:

> యెహోవా మహాత్మ్యము గలవాడు, అధిక స్తోత్రము నొందదగినవాడు ఆయన మహాత్మ్యము గ్రహింప శక్యము కానిది, ఒక తరము వారు మరొక తరమువారి యెదుట నీ క్రియలను కొనియాడుదురు. నీ పరాక్రమ క్రియలను తెలియ చేయుదురు. నీ భీకర కార్యముల విక్రమమును మనుష్యులు వివరించెదరు. నేను నీ మహాత్మ్యమును వర్ణించెదను. నా మహా దయాళుత్వమును గూర్చిన కీర్తిని వారు ప్రకటించెదరు, నీ నీతిని గూర్చి వారు గానము చేసెదరు .. యెహోవా నీ క్రియలన్నియు నీకు కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచున్నవి. నీ భక్తులు నిన్ను స్తుతించెదరు. ఆయన రాజ్య మహోన్నత ప్రభావమును ఆయన బలమును నరులకు తెలియచేయుటకై నీ భక్తులు నీ రాజ్య ప్రభావమును గూర్చి చెప్పుకొందురు. నీ శౌర్యమును గూర్చి పలుకుదురు (కీర్తన 145:3-4, 6-7, 10-12).

## తన నామమును ప్రసిద్ధి చేయుటకు దేవునికి గల ఆసక్తి

దేవుడు తన కొరకు ఒక జనమును ప్రత్యేకపరచుకొని, ఆయన తన నామమును అన్ని జనముల మధ్యను మరియు అన్ని తరములవారికిని ప్రసిద్ధి చేయాలని ఆశించాడు. రాబోవు తరముల వారికి ఆయన నామము తెలియబడునట్లు ఒక ప్రత్యేకమైన తరమువారికి ఆయన చేసిన సూచనలను గమనించండి. తల్లి గర్భము నుండి పుట్టిన ప్రతి తొలిచూలు పిల్లను దేవుడైన యెహోవాకు ప్రతిష్ఠించవలెనని ఆయన మోషే ద్వారా తన ప్రజలకు తెలియచేసాడు. ఇక మీదట నీ కుమారుడు ఇది ఏమిటని నిన్ను అడిగినప్పుడు ... బాహుబలముచేత యెహోవా నిన్ను దాస గృహమైన ఐగుప్తులోనుండి మనలను బయటకు రప్పించెను" అని చెప్పుటకు ఆ విధముగా చేయవలెనని ఆజ్ఞాపించాడు (నిర్గమ 13:14).

ఏడు దినములు తమ ఇండ్లలో పొంగినది (పులిసినది) ఏదియు ఉండకూడదు, తీసివేయవలెనని మోషే ప్రజలకు తెలియచేసాడు. కారణము "ఈ దినమందే మీ సమూహములను ఐగుప్తు దేశములోనుండి వెలుపలికి రప్పించితిని గనుక మీ తరములన్నిటిలో ఈ దినము నాచరింపవలెను, ఇది మీకు నిత్యమైన కట్టడగా ఉండును" అని ఆజ్ఞాపించాడు (నిర్గమ 12:17).

విశ్రాంతి దినమును ఏర్పాటు చేస్తూ, "అది మీ తర తరములకు నాకును మీకును గురుతగును" అని యెహోవా చెప్పియున్నాడు (నిర్గమ 31:13).

"నేను ఐగుప్తు దేశములోనుండి ఇశ్రాయేలీయులను రప్పించినప్పుడు వారిని పర్ణశాలలో నివసింప చేసితినని మీ జనులు ఎరుగునట్లు ఏడు దినములు మీరు పర్ణశాలలో నివసింపవలెను, నేను మీ దేవుడనైన యెహోవాను" అని చెప్పి ఆయన పర్ణశాలల పండుగను ఏర్పాటు చేశాడు (లేవీ 23:42-43).

యొర్దాను నది అద్దరిని (పడమటి వైపున) 12 రాళ్ళను నిలువబెట్టవలెనని దేవుడు ఇశ్రాయేలీయులకు ఆజ్ఞాపించాడు, కారణము:

> "రాబోవు కాలమున మీ సంతతి వారు ఈ రాళ్ళేందుకని తమ తండ్రులను అడుగుదురుగదా, అప్పుడు మీరు ఇశ్రాయేలీయులు ఆరిన నేలమీద ఈ యొర్దానును దాటిరి. ఎట్లనగా యెహోవా బాహువు బలమైనదని భూనివాసు లందరు తెలిసి కొనుటకును, మీరు ఎల్లప్పుడును మీ దేవుడైన యెహోవా యందు భయభక్తులు నిలుపుటకును, మేము దాటువరకు మీ దేవుడైన యెహోవా తానే మా ఎదుట ఎర్ర సముద్రమును ఎండచేసినట్లు మీరు దాటు వరకు మీ యెదుట యొర్దాను నీళ్ళను ఎండచేసెనని చెప్పి యీ సంగతి వారికి తెలియ పరచవలెను" (యెహోషువ 4:21-24).

## దేవుని మహిమను దాచకుండుట

తన మహిమను గూర్చి ఒక తరమువారు మరొక తరమువారికి తెలియచేయు విషయములో దేవుడు కలిగియున్న ఆసక్తిని మరియు ఉద్వేగమును చూచిన పిమ్మట అది రాబోవు తరమువారిని శిష్యులనుగా చేయాలి అనే ఆసక్తిని రగులచేస్తుంది. ఈ కారణము చేతనే కీర్తన 78 లోని తండ్రులు, "యెహోవా చేసిన .. ఆశ్చర్య కార్యములు దాచకుండా వాటిని తమ పిల్లలకు వివరించవలెనని" ఆజ్ఞ ఇవ్వబడినది. 4వ

వచనము. ఆయన చేసిన ఆశ్చర్య కార్యములను చెప్పకుండా “దాచకూడదు” అను హెచ్చరిక కూడా అక్కడ ఇవ్వబడియున్నది.

> యెహోవా స్తోత్రార్హ క్రియలను ఆయన బలమును ఆయన చేసిన ఆశ్చర్య కార్యములను దాచకుండ వాటిని వారి పిల్లలకు మేము చెప్పెదము.

వారము తరువాత వారము జాన్ పైపర్ యొక్క ప్రసంగములలో దేవుని మహిమ విషయములోను రాబోవు తరములకు ఆయన కార్యములను గూర్చి తెలియ చేయవలసిన విషయములోను ఆయన ఉద్వేగమును గూర్చి వినుట వలన నా కన్నులు తెరువబడగా, నిజానికి మనకు తెలియకుండానే మనము దేవుని మహిమను గూర్చి మన పిల్లలకు చెప్పకుండా దాచివేస్తున్నామనియు ఆ విధముగా మనము ఆయన మహిమను దోచివేస్తున్నామనే సత్యమును కూడా చూడగలిగాను.

మనము కీర్తన 78:4 లో చెప్పబడిన రెండు స్పష్టమైన భావాలను గమనించలేక పోతున్నాము. మొదటిగా, మనము చెప్పవలసినది దేవుడు చేసిన కార్యములను గూర్చి, అయితే మనము వాటిని గూర్చి చెప్పేటప్పుడు, ఆయన చేసిన కార్యములను వేరెవరో వ్యక్తులు చేసినట్లుగా మనము కథల రూపములో వివరిస్తాము: “ఎస్తేరు తన ప్రజలను కాపాడినది…”, “యెహోషువ యెరికో పట్టణమును జయించాడు…”, “పేతురు కుంటివానిని స్వస్థపరిచాడు…”, “ఫరో కనిన కల భావమును యోసేపు తెలియచేసాడు” వంటివి.

రెండవ భావము ఏమంటే, ప్రభువు చేసిన ఈ కార్యములు మహిమకరమైనవైతే వాటిని గూర్చి మనము చెప్పేటప్పుడు ఆ మహిమ వేరేవరికో కాక దేవునికే చెందాలి. ఆ మహిమ ఘనపరచబడాలి. ప్రభువు యొక్క మహిమ ఆ విధముగా ఘనపరచబడి నప్పుడు వాటిని గూర్చి వినువారు కూడా ఆయనను ఆరాధిస్తారు.

ప్రతి వారము జరుగు ఆరాధనలో దేవుని మహిమ జాన్ పైపర్‌చే ఘనపరచ బడుచుండగా, అతడు దీనిని వివరణాత్మక ఉల్లాసము అని పిలుస్తాడు.[37] ఏకీకృత ఆరాధనలో నా అనుభవమునకు మరియు సండే స్కూల్‌లోని పిల్లల మరియు యౌవనస్థుల అనుభవానికి మధ్యగల అంతరము పెరిగిపోతున్నది. మహిమ గల దేవుడు తన వాగ్దానములను మోషే అను వానిని లేవనెత్తుట ద్వారా నెరవేర్చాడు అని మేము వింటుండగా, అక్కడ మిర్యాము తన సోదరుడైన మోషేకి ఏమి జరుగునో

37 John Piper, *Expository Exultation: Christian Preaching as Worship* (Wheaton, Ill.: Crossway Books, 2018). https://www.desiringgod.org/books/expository-exultation లో అందుబాటులో ఉన్నది

చూచుటకు నైలు నదికి వెళ్ళి తన తల్లికి సహాయపడినట్లు మీరు కూడా సహాయపడాలి అని మన పిల్లలు హెచ్చరించబడుతున్నారు.

“జగత్తును అందలి సమస్తమును నిర్మించిన దేవుడు తానే ఆకాశమునకును భూమికిని ప్రభువై యున్నందున హస్తగతములగు ఆలయములలో నివసింపడు. ఆయన అందరికీ జీవమును ఊపిరిని సమస్తమును దయచేయువాడు గనుక తనకు ఏదైనను కొదువ యున్నట్లు మనుష్యుల చేతులతో సేవింపబడువాడు కాడు (అపొస్తలుల కార్యములు 17:24-25) అని విని మేము గాలిలో హాయిగా విహరిస్తుండగా, యేసుకు సహాయకులు అవసరమైనందున ఆయన శిష్యులను పిలిచాడు, మీరు కూడా ఆయనకు సహాయకులుగా ఉండవచ్చును అను మాటలను మన పిల్లలు వింటున్నారు.

యేసు అందరి ఆకలిని తీర్చుటకు చేపలను విస్తరింపచేసినందున ఆయన ప్రతివాని హృదయ వాంఛను తీర్చగలడు అని మేము ఇక్కడ ఆయనను ఆరాధించు చుండగా, అక్కడ మన పిల్లలు ఒక బాలుడు తన వద్దనున్న చేపలను రొట్టెలను పంచినందున 5 వేలమంది ఆకలి తీర్చబడినది గనుక పంచుకొనుట యొక్క ప్రాముఖ్యతను కనుగొంటున్నారు.

మనము మనకు తెలియకుండానే దేవుని మహిమను మన పిల్లల నుండి అనేక విధాలుగా దాచివేస్తున్నాము. మనము దేవునికి చెందవల్సిన మహిమను మరియు ఆయనపై ఉంచవలసిన మన శ్రద్ధను ఆయన నుండి ఆ సందర్భములో చెప్పబడిన ఒకరు లేదా ఇద్దరు వ్యక్తుల వైపుకు మళ్లిస్తున్నాము. ఆ సందర్భమునకు సంబంధించిన ప్రధాన సత్యమును మనము అసందర్భమైన వ్యక్తులకు మళ్లిస్తూ, దానిని ఒక నైతిక ఆలోచనగా తరచూ వివరిస్తున్నాము. మనము సత్యమునే బోధించగలము గాని ప్రాధాన్యతను మాత్రము ఇతరవాటికి ఇస్తున్నాము. ఉదాహరణగా ఈ మూడు మాటలను చూడండి:

- దేవుడు నన్ను ప్రేమిస్తున్నాడు
- దేవుడు నా యెడల శ్రద్ధ కలిగియున్నాడు
- నేను ప్రార్థించినప్పుడు దేవుడు ఆలకిస్తాడు

పైన చెప్పబడిన మూడు కూడా పూర్తి సత్యములు అయినను అవి నన్ను గూర్చి ఎక్కువగాను దేవుని గూర్చి తక్కువగా చెప్పిన యెడల, మనము అబద్ధ

సమాచారాన్ని అందించి దేవుని మహిమను తగ్గించినవారమౌతాము. పిల్లలు తమ్మును గూర్చి మంచి ఆలోచనలు కలిగి యుండాలనే కోరికతో మనము "దేవుడు మిమ్మును ప్రేమిస్తున్నాడు, మీ విషయమై శ్రద్ధ కలిగి యున్నాడు, మీరు ప్రార్థించగా ఆలకిస్తాడు. కారణము మీరు ప్రత్యేకమైనవారు" అని చెప్పవచ్చును. అప్పుడు వారు మేము ప్రత్యేకమైనవారము అను భావముతో వెళ్లిపోతారు. అయితే వారు తమ్మును గూర్చియు దేవుని గూర్చియు, ఒక అబద్ధపు ఆలోచన లేక తలంపుతో కూడా వెళ్ళవచ్చును.

ఈ మూడు మాటలలోని సత్యమును మరొక విధముగా చెప్పితే ఎలా ఉంటుందో కూడా చూచెదము.

- దేవుడు ప్రేమ మరియు కృప గలవాడు గనుకనే అయోగ్యులమైన మిమ్ములను, నన్ను కూడా ఆయన ప్రేమిస్తున్నాడు.
- దేవుడు సమస్తమును ఎరుగును గనుక మనకు ఏమి అవసరమో ఆయనకు ఖచ్చితముగా తెలియును. దేవుడు సమస్తమును చేయగలడు, అందువలన మనకు కావలసిన అన్నిటిని ఇచ్చుటకు ఆయన సమర్థుడు. దేవుడు తన పిల్లల విషయములో నమ్మకముగా ఉంటాడు. గనుకనే ఆయన వారి యెడల శ్రద్ధ కలిగియుండి వారికి అవసరమైనవి అన్నీ ఇస్తాడు.
- ఈ లోకమును దేవుడు నిరంతరము కనిపెడెతూ కార్యములు చేస్తున్నందున ఆయన దృష్టికి కనబడనిది ఏదీ ఉండదు. దేవుడు తన పిల్లల పట్ల ఆసక్తి కలిగియున్నందున వారు ప్రార్థించగా ఆయన ఆలకిస్తాడు.

వీటిని వినినప్పుడు కూడా పిల్లలు దేవుని ప్రేమ, జ్ఞానము మరియు శ్రద్ధలను గూర్చి ఆనందించి ప్రోత్సహించబడతారు. అంతకంటే ముఖ్యముగా వారు దేవుని మహిమను గూర్చి ఆశ్చర్యపడుటకును మరియు, వారు ఆరాధించుటకు వచ్చిన సర్వశక్తిమంతుడగు దేవుని యొద్దకు తమ్మును తాము తగ్గించుకొని వచ్చుటకు కూడా అవకాశమున్నది.

ఒక పేరుగాంచిన బైబిల్ కథల సీరియల్‌లో షద్రకు, మేషాకు మరియు అబేద్నెగోల కథ ముగింపులో "పిల్లలారా జ్ఞాపకముంచుకోండి, దేవుడు మిమ్ములను ప్రత్యేకముగా కలుగజేసాడు మరియు ఆయన మిమ్మును బహుగా ప్రేమిస్తున్నాడు" అని చెప్పబడినది.

ఆ రచయిత యొక్క ఆలోచన పిల్లల దృష్టిని దేవునిపై నుండి వారి వైపుకు మళ్ళేలా చేసింది. షద్రకు, మేషాకు, అబేద్నెగో అనువారు ప్రత్యేకమైన వారైనందుకు దేవుడు వారిని కాపాడలేదు. సర్వశక్తిమంతుడగు దేవుడు నరుని దుష్ట ఆలోచనలను చెడగొట్టగలడు అని తెలియచేయుటకే ఆయన షద్రకు, మేషాకు మరియు అబేద్నెగో లను కాపాడాడు. భక్తిగల ఈ యౌవనస్థులు పూజించుటకు తిరస్కరించి ఈ బంగారపు ప్రతిమ కంటే ఈ దేవుడు గొప్పవాడు. ఈ దేవుడు అందరికీ ప్రభువు, ఆయన తప్ప వేరొక దేవుడు లేడు. ఈ ముగ్గురు దేవుని వారు గనుక వీరు ప్రత్యేకమైనవారు. ఆయన తన పిల్లల విషయములో నమ్మకముగా ఉంటాడు – ఆయన గొప్ప దేవుడు "దయా దాక్షిణ్యములు కలిగి దీర్ఘశాంతము కలిగి కృపా సత్యములతో నిండిన దేవుడు" (కీర్తన 86:15).

## దేవుని మహిమ కార్యములను ప్రకటించుట ఆరాధనలోకి నడిపిస్తుంది

మనము దేవుని ఆశ్చర్య కార్యములను గూర్చి ప్రత్యేకముగా వివరిస్తూ ఆయనను మహిమపరచునపుడు మనము దేవుని ఆరాధించుటకు దేవునిచే ఇవ్వబడిన ఇంధనమును ఇస్తున్నామని అర్థము. షద్రకు, మేషాకు మరియు అబేద్నెగోలు ఎంత ప్రత్యేకమైనవారో నీవు చెప్పినప్పుడు వారిని గూర్చి పాడుటకు నాకు ఏమీ కనిపించ లేదు. కానీ నీవు ఈ సృష్టినంతటిని పాలించుచు, ఆపజాలని ఆయన ప్రణాళికలను తన మహిమ నిమిత్తమును ఆయన జనుల ఆనందము కొరకును నెరవేర్చుటకు, దుష్టశక్తులను ఓడించు దేవుని గూర్చి నీవు నాకు చెప్పినచో "అప్పుడు నా ఆత్మ" నా దేవుని కృపా కనికరములను స్తుతించి ఆయన మహిమను మహాత్మ్యమును ఘనపరుస్తుంది.

నాకు ఇష్టమైన "దావీదు అను పేరుగల ఒక బాలుడు" అను సండే స్కూల్ పాట వింటూ పెరిగాను. ఆ పాటలోని సాహిత్యము ఆ కథను చాలా రమ్యముగా వివరించింది కానీ దానిలోని నాయకుని మరచిపోయింది. ఆ పాట ఇలా సాగుతుంది:

> దావీదు అను పేరుగల ఒక బాలుడు మాత్రమే, ఒక వడిసెల మాత్రమే
>
> దావీదు అను పేరుగల ఒక బాలుడు మాత్రమే, అతడు ప్రార్థించగలడు, పాడగలడు
>
> దావీదు అను పేరుగల ఒక బాలుడు మాత్రమే, ఒక యేటిలో చిన్న అలలు మాత్రమే
>
> దావీదు అను పేరుగల ఒక బాలుడు మాత్రమే, అతడు తీసికొన్నది ఐదు సన్నని రాళ్ళు మాత్రమే ...[38]

38 Arthur Arnott, "Only a Boy Named David" (Brentwood, Tenn: Lillenas Publishing Company, 1931).

ఆ పాట ఆ బాలుడు వడిసెలతోను మరియు రాయి గిరగిరా తిరుగుచు వెళ్ళి ఆ ఉన్నత దేహుని నుదుటిని కొట్టగా అతడు "దొరులుచు పడిపోయాడు" అని సాగుతుంది. ఒక బాలుడు ఈ పాటను ఇష్టపడి ఆనందముతో, ఒకప్పుడు నేను పాడినట్లే, పాడవచ్చును. అయితే ఏ దోషము లేని ఆ పాట "దావీదు అను పేరుగల ఒక బాలుని" మాత్రమే హెచ్చించింది గాని దావీదు యొక్క దేవుని మాత్రము ఘనపరచ లేదు. ఈ సత్యము అప్పటిలో నాకు మరుగుగా ఉన్నది.

ఈ కథను ఈ విధముగా చెప్పి ఉంటే, నా హృదయ స్పందన ఏ విధముగా ఉండునా అని నేను ఆశ్చర్యపోతాను:

*ఇశ్రాయేలు సైన్యమంతా గొల్యాతు అను ఒకనికి భయపడింది*
*అయితే గొల్యాతును ఓడించుటకు దేవునికి పెద్ద సైన్యము యొక్క అవసరములేదు*
*దేవునికి సమస్తము సాధ్యమే.*
*తాను దేన్నినైనా చేయగలను అని ఇశ్రాయేలుకు చూపుటకు*
*ఉన్నత దేహుని వధించుటకు దేవుడు ఒక బాలుని ఒక వడిసెలను ఒక రాయిని ఉపయోగించుకొన్నాడు.*
*ఉన్నత దేహుని ఎదుర్కొనుటకు దేవుడు దావీదును పంపాడు.*
*దావీదు తన వడిసెలను గిరా గిరా తిప్పాడు,*
*దేవుడు దావీదుకు సరైన గురిని ఇచ్చాడు*
*మరియు దేవుడు ఆ రాయి గొల్యాతు నుదుటికి తగిలేటట్లు చేసాడు*
*దేవుని రాయి ఉన్నత దేహుడైన గొల్యాతును వధించింది.*
*దేవునికి అసాధ్యమైనది ఏదీ లేదు*
*దేవుడు తన శత్రువులపై ఎల్లప్పుడు విజయము పొందుతాడు.*

ఏడు సంవత్సరముల ప్రాయముగల నా మనస్సుతో హృదయంతో ఈ పాటకు నేను ఏ విధముగా స్పందించానో ఖచ్చితముగా చెప్పలేను. అయినప్పటికిని, దేవుడు చేసిన మహా కార్యములను గూర్చి దేవుని ఘనపరచు రీతిలో ప్రకటించుట, పిల్లలను దేవుని మహిమపరచునట్లును, వారు ఆయనయందు ఆనందించునట్లును ఏ విధముగా ప్రేరేపిస్తుందో నేను మూడు దశాబ్దాలపాటు కన్నులారా చూచాను.

కీర్తన 145:4 లోని "ఒక తరము వారు మరియొక తరమువారి యెదుట నీ క్రియలు కొనియాడుదురు" అను అంశముపై జాన్ పైపర్ గంభీరముగా ప్రసంగిస్తూ చెప్పిన మాటలు:

> స్తుతి చెల్లించుట అంటే దేవుని యందు ఉల్లసించుట. రాబోవు తరము వారికి నేర్పించు విద్య కేవలము విద్య మాత్రమే కాకూడదు, దానిలో ఉల్లాసము ఉండాలి .... తమ బోధలలో దేవునియందు ఉల్లసించని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, దేవునియందు గల ఉల్లాసమును గూర్చి వివరించలేరు. ఇంటివద్దగాని లేక సంఘములో గాని వాడిపోయి సారములేని ఉద్వేగము లేని సందర్భరహితమైన బోధలో మహా అయితే సగము సత్యమే ఉంటుంది. అది దేవుని ఒక విషయము చెప్పి మరొక విషయమును చిత్రీకరిస్తుంది. ఆ బోధ స్థిరమైనది కాదు. దేవుడు గొప్పవాడు అని అది చెప్తుంది. కానీ బోధలో ఆయనను గొప్పవానిగా చూపించదు.[39]

బాధ్యత లేక సమర్పణను గూర్చిన ఈ ఏడవ అంశము దర్శనము మరియు నిరీక్షణ ఏమంటే, మన పిల్లలు దేవుని ఘనపరచువారిగాను, వారు దేవుని పట్ల అధిక ఆసక్తి, ప్రేమ, భక్తి, నమ్మకము కలిగి విధేయత చూపుచు స్తుతించుచు మరియు ఆరాధించువారిగాను ఉండాలి అని. వారి నిత్యమైన ఆనందమునకు మరియు సంతృప్తికరమైన జీవితమునకు ఇది ఒక్కటే మార్గము.

## సారాంశము

మన ఆసక్తి దేవుని ఆసక్తికి అనుగుణముగా ఉండి మన ప్రయత్నములు దేవుని ఆలోచనలతో ఏకీభవించిన యెడల, మన పిల్లలకు నేర్పించాలి లేక వారిని శిష్యులనుగా చేయాలి అను మన ఆశయము, భూదిగంతముల వరకు మరియు అన్ని తరములవారు దేవుని మహిమను తెలిసికొనునట్లు ఆయన కార్యములను ఘనపరచుటగా ఉంటుంది. దేవుడు చేసిన మహిమ మరియు ఆశ్చర్యకార్యములను గూర్చి ప్రకటించునప్పుడు, మనము ఆయన మహిమను గూర్చి సరైన విధముగా తెలియ చేసినపుడు, హృదయములో ఆయనను ఆరాధించాలనే ఆలోచన సహజముగా

---

39 John Piper, "One Generation Shall Praise Your Works to Another: Education for Exultation in the Next Generation," అంశంపై Bethlehem Baptist Church, Minneapolis, Minn., నందు March 19, 2000 న ఇచ్చిన సందేశం. ఈ సందేశానికి సంబంధించిన వివరణ అనుబంధం 4లో చేర్చబడింది.

కలుగుతుంది. దేవుడు చేసిన గంభీరమైన కార్యములను గూర్చి దేవుని మహిమ పరచు రీతిలో ప్రకటించుట, వారి ఆనందము కొరకును దేవుని మహిమ కొరకును, దేవుని ఆరాధించాలనే  కోరికను పిల్లలలో కలుగజేస్తుంది.

***ముందుకు చూచుట:*** *శిష్యత్వ క్రమశిక్షణ నిబద్ధతలలో దేన్నినైనా మనము విడిచిపెడితే ఏమి జరుగుతుంది?*

# అధైర్యపడవద్దు

*“కాబట్టి ఈ పరిచర్య పొందినందున*
*కరుణింపబడినవారమై అధైర్యపడము”*
(2 కొరింథీ 4:1)

**రాబోవు తరమువారికి** నేర్పించుటకు (శిష్యులనుగా చేయుటకు) వారిలో ఆసక్తిని ప్రేరేపించుటకు వ్రాయబడిన ఈ పుస్తకము యొక్క చివరి అధ్యాయమునకు మనము చేరినందున, అట్టి ఆసక్తి ఎంత తొందరగా ఆవిరి కాగలదో నేను నాకుగా ఎరుగుదును. నాకు సంబంధించినంతవరకు, పరిచర్య విషయములో నేను ఎదుర్కొను భయంకరమైన శోధనలలో ఒకటేమంటే అధైర్యము అను శోధన.

మన రాబోవు తరమువారికి నేర్పించుట లేక శిష్యులనుగా చేయుట అను పరిచర్యలో లెక్కించ దగినన్ని పరిస్థితులు మరియు అనుభవాలు మనము అధైర్య పడేటట్లు శోధిస్తాయి. మన ఆసక్తిని ఈ క్రిందివాటిని బట్టి కోల్పోవచ్చును:

- సంఘములో లేక తల్లిదండ్రులముగా మనము చేసే పరిచర్య మనము ఆశించిన విధముగా లేనప్పుడు.
- పురోగతి మందముగా ఉన్నప్పుడు , ఆటంక పరచబడినప్పుడు లేక అసలు కనబడనప్పుడు
- ఎదురయ్యే ఆటంకాలు ఎక్కువగా ఉన్నప్పుడు లేక అధిగమించుట అసాధ్యమని తోచినప్పుడు
- మన శ్రమ ఫలితము గణనీయముగా లేనప్పుడు లేక విలువలేనివి అనిపించినప్పుడు
- సమస్యలు, అవాంతరాలు, కష్టములు మరియు మన సమయముపై ఒత్తిడులు అధికముగా ఉన్నప్పుడు
- మనము చేయ ప్రయత్నించు. దాని విషయములో పేలవమైన నిర్ణయాలు తీసికొనినప్పుడు

- విమర్శ అధికముగాను, సహకారము తక్కువగాను, వ్యతిరేకత ఎక్కువగాను, మెప్పు తక్కువగాను, ఫిర్యాదులు ఎక్కువగాను, ప్రోత్సాహము తక్కువగాను మరియు సహకారము తక్కువగాను ఉన్నప్పుడు
- ఉద్దేశాలు మరియు క్రియలు అనుమానానికి గురైనప్పుడు మరియు మాటలను సరిగా అర్ధము చేసికోనప్పుడు
- తీసుకురావలసిన మార్పులను చేయుటకు మనకు అధికారము లేనప్పుడు

ఈ విధముగా ఈ పట్టిక పెరుగుతున్నందున, అధైర్యపడుటకు శోధన అధిక మౌతుంది!

ఎవరైనా అధైర్యపడవలసివస్తే గనుక అది అపొస్తలుడైన పౌలు మాత్రమే. అతడు శత్రుత్వమును, వ్యతిరేకతను మరియు లెక్కలేనన్ని సమస్యలను, మరియు అతడు స్థాపించిన సంఘములలో ఎదురయ్యే వివిధ సమస్యలు, తన ప్రాణమునకు ముప్పు మరియు తీవ్రమైన శారీరిక ఇబ్బందులను ఎదుర్కొన్నాడు. వీటితోపాటు అతడు ప్రకటించిన సువార్త నశించుచున్న వారి విషయములో మరుగు చేయబడుటను గూర్చిన చింత, ఈ యుగ సంబంధమైన దేవత అట్టివారి మానవ నేత్రములకు గ్రుడ్డితనమును కలుగజేయుటను గూర్చిన చింత (2 కొరింథీ 4:3-4), ఇంకా ఇట్టివి ఎన్నో అతడు ఎదుర్కొన్నాడు. ఇన్ని ఉన్నను అధైర్యపడకూడదని పౌలు నిశ్చయించుకొన్నాడు. ఎందుకంటే, అతని దృష్టిలో అధైర్యపడుట అంటే, ధైర్యమును కోల్పోవుట మరియు ముందుకు సాగాలనే ఆశను విడచిపెట్టుట. అంటే చేపట్టిన పనిని చేయకుండ విడిచిపెట్టుట.

ముష్టి యుద్ధములో పోరాడువాడు తన రుమాలును వలయము (రింగ్) మధ్యలో వేయుట ద్వారా తాను పందెమునుండి తప్పుకొంటున్నట్లు తెలియచేయవచ్చును. రుమాలును ఆ విధముగా విసరుట పోరాటము ముగిసినది అనుటకు సూచన. అధైర్యపడుట అనేది రుమాలు విసరుట వంటిది. చివరి గంట మ్రోగకుండానే పోరాటము నుండి విరమించుట లేక అంతిమ గురిని చేరకుండానే పరుగు మధ్యలోనే తొలగిపోవుట.

అప్పగింపబడిన పనిని పూర్తి చేయకుండానే ఆ పని నుండి వైదొలగుట. ఒక సారి మనము అధైర్యపడితే ఇక మన ఆసక్తి అంతా పోయినట్లే. మేము అధైర్యపడము అని ఒప్పుకొనుట మనకు తేలికే కావచ్చును. అయితే ప్రాముఖ్యమైన విషయము

మన కృషి లేక శ్రమకు మూలమైన ఆధారము. పౌలును తన పరిచర్యను ఆసక్తితో కొనసాగించునట్లు చేసినది. అతనికి ఆ పరిచర్య "దేవుని కనికరమును బట్టి ఇవ్వబడినదని", అతడు ఎరుగుట. దేవుని దాసునిగా ఉండుటకు మరియు సువార్తను గూర్చి ఎరుగని వారికి ప్రకటించు ఆ వరమును పొందుటకు తాను అయోగ్యుడనని పౌలు ఎరుగును. ఇదే కనికరము విశ్వాసులందరికి విస్తరింపచేసి మనలను దేవుని రాయభారులుగా నియమించినందున, క్రీస్తు యేసు నందుగల సమాధానము కలదనే మహిమ సువార్తను ప్రకటించుచు ఇతరులకు దేవుని మహిమను గూర్చిన జ్ఞానమును వెల్లడి పరచు చున్నాము (వచనము 6). మనము కూడా పౌలుతో కలసి "కాబట్టి ఈ పరిచర్యను దేవుని కనికరము చేత పొందినందున, మేము అధైర్యపడము" అని చెప్పగలము. మనము మధ్యలో రుమాలును విసరకూడదు (పారిపోకూడదు).

మనము అధైర్యపడి దేవుని కృప వలన పొందిన పరిచర్యనుండి వైదొలగకుండా ఆయన మనలను కాపాడునుగాక . అసలు ఆ ఆలోచనే మనలను వణికింపచేస్తుంది. దేవుని మహిమను గూర్చిన జ్ఞానమును వెల్లడి చేయుటలో మనము అధైర్యపడకూడదు. మనము లోకమునకు లేక మహిమ విషయములో ఒక స్థాయి నుండి మరొక స్థాయికి మార్పు చెందినవారికి అధిగమించలేని క్రీస్తు శక్తిని అధికారమును చూపించుటకు అధైర్యపడకూడదు. సువార్తపై రుమాలును విసరి విశ్వాసముంచుట వ్యర్థమే. అందుకే పౌలు:

> మరియు సహోదరులారా, నేను మీకు ప్రకటించిన సువార్తను మీకు తెలియపరచుచున్నాను. మీరు దానిని అంగీకరించితిరి. దానియందే నిలిచి యున్నారు. మీ విశ్వాసము వ్యర్థమైతేనే గాని, నేను ఏ ఉపదేశరూపముగా సువార్త మీకు ప్రకటించితినో ఆ ఉపదేశమును మీరు గట్టిగా పట్టుకొనియున్న యెడల ఆ సువార్త వలననే మీరు రక్షణ పొందువారై యుందురు" అని మందలించాడు (1 కొరింథీ 15:1-2).

నమ్మకము లేక విశ్వాసము అనేది ఆసక్తితో పట్టుకొనుట అను లక్షణము గలది.

"సాక్ష్యమిచ్చుటకై ప్రకటించువానిగా, అపొస్తలునిగా, విశ్వాస సత్యముల విషయములో అన్యజనులకు బోధకునిగా ఉండుట (1 తిమోతి 2:7). పౌలుకు అప్పగింపబడిన పని. తల్లిదండ్రులము, బోధకులము, సంఘ నాయకులమైన మనము కూడా, తరువాతి తరము వారిని, మనకివ్వబడిన విభిన్న పాత్రల ద్వారా శిష్యులనుగా చేయుటకు లేక నడిపించుటకు, దేవుని పిలుపును కలిగియున్నాము. అందువలన

రాబోవు తరమువారిని శిష్యులనుగా చేయుటలో అధైర్యపడి దానినిబట్టి తమ ఆసక్తిని కోల్పోయినవారిని మరల వారి పూర్వపు స్థితికి తీసుకువచ్చుటకు ఏమి చేయగలము?

మన పరిచర్యలో ప్రధాన కేంద్రముగా దేవుని చేసికొనుట ద్వారా, రాబోవు తరము వారిని ప్రభువు యొక్క శిక్షణలో నడిపించాలనే ఆసక్తికి మూలము. మన మేమైయున్నాము అను దానిని బట్టి కాక దేవుడు ఏమైయున్నాడు అను దానిని బట్టియే అని గుర్తించగలము. పౌలు తన పరిచర్య విషయములో తనను తాను ఈ విధముగానే చూచుకొంటాడు అనగా, పరిచర్యను అతడు దేవుని కనికరము వలననే పొందితినని తెలిసికొన్నట్లు కొరింథీ 2 వ పత్రికలో అనేక పర్యాయములు తెలియ చేసాడు. ఈ పత్రిక ద్వారా, దేవుడు నా ఆసక్తిని జీవింపచేసి అధైర్యపడకుండా నన్ను కాపాడిన మరి కొన్ని సత్యములను ఈ దిగువన ఇస్తున్నాను. అవి నిన్ను కూడా బలపరచునుగాక:

- ***ఇది కేవలము ఒక నౌకరీ కాదు, నేను ఒక కూలివాని కన్నా ఎక్కువే. దేవుని సన్నిధిలో పని చేయుటకు నేను దేవునిచే ఆజ్ఞాపింపబడితిని.***

  అనేకమంది ఇతరులవలె మనము దేవుని వాక్యమును కలిపి చెరిపెడి వారము కాదు. కాగా మనము యథార్థవంతులను పోలి, దేవునిచే ఇవ్వబడిన ఆజ్ఞను, క్రీస్తునందు దేవుని ఎదుట బోధించుచున్నాము (2:17).

- ***ఇది మా సామర్థ్యమును గూర్చి కాదు దేవుడు మాకు సామర్థ్యము కలుగజేసి మమ్మును సమర్థులనుగా చేసాడు.***

  "...మా సామర్థ్యము దేవుని వలననే కలిగియున్నది. ఆయనే మమ్మును క్రొత్త నిబంధనకు .. పరిచారకులమవుటకు మాకు సామర్థ్యము కలిగించియున్నాడు" (3:5-6).

- ***నేను కేవలము సువార్త సత్యమును అందచేయు వార్తాహరుడను మాత్రమే, ముసుగును తొలగించేది క్రీస్తే, నేను కాదు. వారు కలిగి యున్నది ఆయన మహిమను, నాది కాదు. వారి మెత్తని హృదయములు అను మెత్తని పలకల మీద వ్రాసినది జీవమునిచ్చు ఆత్మ, నాది కాదు.***

  రాతి పలక మీదగాని సిరాతో గాని వ్రాయబడక మెత్తని హృదయములు అను పలకల మీద జీవముల దేవుని ఆత్మతో మా పరిచర్య మూలముగా వ్రాయబడిన క్రీస్తు పత్రికయై యున్నారని మీరు తేటపరచబడుచున్నారు (3:3).

- ***నేను  కేవలము ఆయన వెలుగును ప్రతిబింబింప చేయు అద్దమును మాత్రమే***

  “అంధకారములోనుండి వెలుగు ప్రకాశించునుగాక అని పలికిన దేవుడే తన మహిమను గూర్చిన జ్ఞానము యేసు క్రీస్తునందు వెల్లడి పరచుటకు మా హృదయములలో ప్రకాశించెను” (4:6).

- ***నేను కేవలము దేవునిచే రూపింపబడిన మంటి ఘటమును మాత్రమే***

  “...ఆ బలాధిక్యము మా మూలమైనది కాక దేవునిదై యుండునట్లు మంటి ఘటములలో ఈ ఐశ్వర్యము మాకు కలదు” (4:7).

  మంటిఘటములతో పోలిక , మనలోని బలహీనతలు పరిమితులు మరియు అసమర్ధతలు అన్నీ దేవుని ప్రణాళికలో భాగమే, వాటిని కలిగిన మనము ఆసక్తితో చేయు ప్రయత్నముల ద్వారా దేవుడు తనను మహిమపరచు కొనుటకే అవి ఉపయోగపడతాయి.

  మనము మంటి ఘటములమైనందున మనము ఎటుబోయినను ఇరికింప బడుచున్నాము. అయినను దేవుని యొక్క మహా బలమును బట్టి మేము ఇరికింపబడువారము కాము (4:8).

  మేము మంటి ఘటములమైనందున, అపాయములో ఉన్నను ... దేవుని యొక్క గొప్ప అధికారమును బట్టి మనము ఉపాయము లేనివారము కాము (4:8).

  మనము మంటి ఘటములమైనందున, మనము తరుమబడుచున్నను  దేవుని యొక్క సర్వశక్తిని బట్టి మనము దిక్కులేనివారము కాము (4:9).

  మనము మంటి ఘటములమైనందున , మనము పడద్రోయబడినను దేవుని యొక్క మహా శక్తినిబట్టి మనము నశించువారము కాము  (4:9).

  మనము మంటి ఘటములమైనందున, మనము యేసు యొక్క మరణాను భవమును మన శరీరమందు ఎల్లప్పుడు  సహించుకొనిపోవుచున్నను దేవుని మహా శక్తినిబట్టి యేసు యొక్క జీవము మా శరీరమందు ప్రత్యక్షపరచ బడుచున్నది (4:10).

పౌలు యొక్క మంటిఘటము కనీసము 195 సార్లు కొరడాచే చీల్చబడినది. ముమ్మారు బెత్తములతో కొట్టబడినది, ఒకసారి రాళ్ళతో కొట్టబడినది, మూడుసార్లు ఓడ పగిలి శ్రమకు గురైనది, ఒక రాత్రింబగళ్ళు సముద్రములో గడిపితిని. అనేక పర్యాయములు ప్రయాణములలోను, నదులవలనైన ఆపదలలోను, దొంగల వలననైన ఆపదలలోనూ, యూదుల వలననైన ఆపదలలోను, అన్యజనుల వలననైన ఆపదల లోను, పట్టణములో ఆపదలలోను, అరణ్యములో ఆపదలలోను, సముద్రములో ఆపదలలోను, కపట సహోదరుల వలని ఆపదలలోను ఉంటిని. ప్రయాసతోను, కష్టముతోను, తరచుగా జాగరణములతోను, ఆకలిదప్పులతోను, తరచుగా ఉపవాసములతోను చలితోను, దిగంబరత్వముతోను ఉంటిని. ఇవియు గాక, సంఘములన్నిటిని గూర్చిన దిన దినము భారముతోను ఉంటిని (11:25–28).

అయినప్పటికీ అతని “అతిశయపడవలసి యుంటే నేను నా బలహీనత విషయమైన సంగతులను గూర్చియే అతిశయపడుదును” (11:30). ఈ మాటలు ఆశ్చర్యాన్ని కలిగిస్తాయి.

పౌలుకు ఒక “ముల్లు” కూడా ఇవ్వబడినది. దానిని గూర్చి అతడు, “నన్ను నలుగగొట్టుటకు ఉంచబడిన” “సాతాను దూత” అని అంటాడు. అది తొలగి పోవలెనని అతడు ప్రభువును “ముమ్మారు వేడుకొన్నాడు.” దానికి జవాబుగా ప్రభువు అతడు అధైర్యపడకుండునట్లు దానిని సహాయమిచ్చు శక్తికి ఆధారమును గూర్చి తెలియచేసాడు.

“అందుకు నా కృప నీకు చాలును; బలహీనత యందు నా శక్తి పరిపూర్ణ మగుచున్నది” అని చెప్పాడు (12:9).

అందుచేత పౌలు తన మంటి ఘటము యొక్క బలహీనతయందు అతిశయ పడ్డాడు.

“కాగా క్రీస్తు శక్తి నా మీద నిలిచియుండు నిమిత్తము, విశేషముగా నా బలహీనత యందే బహు సంతోషముగా అతిశయపడుదును. నేనెప్పుడు బలహీనుడనో అప్పుడే బలవంతుడను” (12:9–10).

మనము కూడా, “కాబట్టి ఈ పరిచర్య పొందినందున కరుణింపబడినవారమై అధైర్యపడము” అని చెప్పగలము.

యేసును ఆయన శిష్యులును యెరూషలేముకు వెళ్ళినప్పుడు తన మరణము సమీపముగాయున్నదని ఆయన ఎరిగియున్నాడు. ఆయన వారి నుండి దూరమగుటను వారు అధైర్యపడకుండుటకు వీలుగా ఆయన సిద్ధపరచిన ఒక మార్గమును గూర్చి ఒక ఉపమానము రూపములో వివరించినట్లు లూకా 18:1 లో తెలియచేసాడు. అదేమంటే వారు ''విసుకక నిత్యము ప్రార్థన చేయాలి.'' ఈ సందర్భములో ప్రభువు తన శిష్యులకు చెప్పిన ఉపమానము మనందరికి తెలిసినదే. ''న్యాయము చేయుమని ఒక విధవరాలు అన్యాయస్థుడైన న్యాయాధిపతి వద్ద విసుకక వేడుకొనుటను గూర్చిన ఉపమానము. ఆ విధవరాలు అధైర్యపడకుండా, అన్యాయస్థుడైన ఆ న్యాయాధిపతి యొద్దకు మాటి మాటికి వచ్చి, న్యాయము కొరకు గోజాడేది.

ఈ ఉపమానము చెప్పి ఆ తరువాత యేసు తాను చెప్పదలచిన విషయమును వారికి తెలియ చేసాడు.

> ''అన్యాయస్థుడైన ఆ న్యాయాధిపతి చెప్పిన మాట వినుడి. దేవుడు తాను ఏర్పరచుకొనినవారు దివారాత్రులు తన్నుగూర్చి మొఱ్ఱపెట్టుకొనుచుండగా వారికి న్యాయము తీర్చడా? ఆయన వారికి త్వరగా న్యాయము తీర్చును అని మీతో చెప్పుచున్నాను'' (లూకా 18:6-7) అని తెలియచేసాడు.

ఆయన చెప్పిన విషయము తేటగా ఉన్నది. దేవునికి భయపడని మనుష్యులను లక్ష్యపెట్టని అన్యాయస్థుడైన న్యాయాధిపతికి మాటి మాటికి వచ్చి విన్నవించుకొనుట ద్వారా ఈ విధవరాలు తన కార్యమును సాధిస్తే, పరలోకమందున్న నీతిమంతుడైన మన తండ్రికి మనము విన్నవించుకొనుట వలన మనమెంతో ఎక్కువ మేలు పొందగలము.

ఈ స్త్రీని ఆ న్యాయాధిపతి ఎరుగడు. అయితే మనము దేవునికి ప్రియమైన పిల్లలము. ఆమె ఒంటరిది. మనము ఒంటరివారము కాము. ఆ సింహాసనము నొద్దకు తమ విజ్ఞాపలతో వచ్చు అనేకమంది మనతో ఉన్నారు.

ఆమె వాదమును వినిపించుటకు ఆమెకు ఎవ్వరును లేరు, మనకైతే మన పక్షముగా విజ్ఞాపన చేయుటకు తండ్రి యొద్ద యేసు అను గొప్ప ఉత్తరవాది ఉన్నాడు.

ఆమె విస్మరించబడినది మరియు తిరస్కరింపబడినది కానీ మనమైతే దేవుని సన్నిధికి ఆహ్వానింపబడుచున్నాము. ఆమె ప్రవేశమునకు పరిమితులున్నాయి. మనమైతే రాత్రింబగళ్లు, ఏ సమయములోనైనా ఆయన సన్నిధికి ప్రవేశించవచ్చును.

సహాయమును అర్థించుటకు ఆమె ప్రోత్సహించబడలేదు, దానిని పొందే అవకాశము కూడా ఆమెకు చాలా తక్కువగా ఉన్నది. మనకైతే ధైర్యముగా వెళ్ళి అడుగుటకు, అడిగిన వాటిని పొందుటకు అవకాశమున్నది. విడువని ఆమె పట్టుదల ఆ న్యాయాధిపతికి కోపము రేకత్తించింది. అయితే మన పట్టుదల మన దేవునికి సంతోషము కలుగజేస్తుంది.

తన వ్యాజ్యమును అన్యాయస్థుడైన న్యాయాధిపతికి విన్నవించుటకు ఆ స్త్రీకి ఆసక్తి ఉంటే, మనము మన విన్నపములను నీతిమంతుడైన తండ్రికి విన్నవించు కొనుటకు ఇంకెంత ఆసక్తిని మనము కలిగి యుండాలి?

**"కాబట్టి ఈ పరిచర్య పొందినందున రాబోవు తరము వారిని శిష్యులనుగా సిద్ధపరచు, కరుణింపబడినవారమై అధైర్యపడము."**

మనము అనుభవించు ఏ కష్టమైన, మనలను బాధపరచు ఏ బాధ అయిన మరియు మనకు ఎదురయ్యే ఏ కష్టమైన అవి మనకు తగినవే. ఎందుకంటే "క్షణ మాత్రముండు మా చులకని శ్రమ మాకొరకు అంతకంతకూ ఎక్కువగా నిత్యమైన మహిమ భారమును కలుగజేయుచున్నది" (2 కొరింథీ 4:18). "యేసు నిమిత్తము మనము మరణమునకు అప్పగింపబడుచున్నాము" అన్నట్లు కనిపించే దినములలో, "యేసు యొక్క జీవము కూడా మన మర్త్యశరీరమందు ప్రత్యక్షపరచబడి..." మనలోని మరియు రాబోవు తరములోనూ మనము చూడలేనంత దూరములో మిక్కిలి వెలగల ఫలమును ఫలిస్తున్నట్లు కనుగొనగలము (వచనములు 10–11).

ఈ నిజము మన హృదయములను బలపరచి, మనము దేవుని దయ వలన పొందిన ఈ పరిచర్యలో పట్టుదలతో కొనసాగుటకు సామర్థ్యమును అనుగ్రహించును గాక. మనము తల్లిదండ్రులముగా, తాతలుగా, ఉపాధ్యాయులుగా, సంఘ కాపరులుగా మరియు రాబోవు తరమువారి విశ్వాసము కొరకు ప్రయాసపడు అందరిని అధైర్య పడకుండా దేవుడు కాపాడునుగాక. దేవుడు చేయుచున్న వాటియందు మరియు ఆయన చేయుదునని వాగ్దానము చేసిన అన్నిటియందు నమ్మకము గలవారమై మనము ఆత్మయందు తీవ్రత కలిగి మరియు దేవుడు అనుగ్రహించువాటి యందు నమ్మిక కలిగి ఈ తీర్మానము చేయుదము:

- రాబోవు తరమువారి విశ్వాసము కొరకు బైబిల్ యిచ్చిన దర్శనమును హత్తుకొనుము.
- సంఘమునకు గృహమునకు మధ్య బలమైన సంబంధమును పెంచుము.

- దేవుని సంకల్పమంతటి యొక్క వెడల్పును పొడవును గూర్చి ఉపదేశించుము.
- యేసు క్రీస్తు యొక్క మహిమ సువార్తను ప్రకటించుము.
- మనస్సుకు, హృదయానికి మరియు చిత్తమునకు శిక్షణ నిమ్ము.
- దేవుని యొక్క కృపమీద ఆనుకొని ప్రార్థించుము.
- దేవుని మహిమ కొరకు దేవుని ఆరాధించుటను ప్రోత్సహించుము.

వీటన్నిటిని ఆసక్తితో చేయుము. దీనంతటిని రాబోవు తరమువారి యొక్క స్థిరమైన నిరీక్షణ కొరకును, వారి నిత్యమైన ఆనందము కొరకును జరిగించుము.

మరియు "మనలో కార్య సాధకమైన తన శక్తి చొప్పున మనము అడుగువాటన్నిటి కంటెను, ఊహించువాటన్నిటికంటెను అత్యధిక్యముగా చేయ శక్తిగల దేవునికి, క్రీస్తు యేసు మూలముగా సంఘములో తరతరములు సదాకాలము మహిమ కలుగును గాక. ఆమేన్" (ఎఫెసీ 3:20–21).

రాబోవు తరమువారికి శిక్షణ నిచ్చుటకు
నీవు ఆసక్తి కలిగియున్నావా?

చెప్పబడిన ఏడు నిబద్ధతలను
నీ సొంతము చేసికొందువా?

ఒక తండ్రిగా, తాతగా, బోధకునిగా,
కాపరిగా లేక దేవుడు నీకిచ్చిన ఏ పాత్రలో
నీవున్నను వాటిని నీ పిల్లలకు శిక్షణ
నిచ్చుటలో వాటిని నీవు అనుసరించెదవా?

**రాబోవు తరాల అభ్యున్నతి కొరకు, ఆసక్తి విషయములో పరిణతి**
**చెందుటకు మీకు ప్రోత్సాహకరంగా, బాసటగా ఉండేందుకు**
**TRUTH78.ORG/ZEALOUS ను దర్శించండి.**

# కృతజ్ఞతలు

**ఈ పుస్తకము** మొదటి పుటలో నా పేరు ఒక్కటే ఉండకూడదు.

మన బలహీనతలయందు తన బలమును పరిపూర్ణము చేసికొనుటకు ఇష్టపడే మరియు మనము అడుగువాటన్నిటికంటెను అత్యధికముగా చేయ శక్తిగల దేవుని కృప లేకపోతే ఈ పుస్తకము ఉండే అవకాశము లేదు.

దేవుని యొక్క ఈ కృప నా భార్య రూపములో ప్రత్యక్షమయ్యింది. రాబోవు తరమువారిని శిష్యులనుగా చేయుటకు సాలికి ఉన్న ఆసక్తి నాకు కూడా సోకి నా మీద ప్రభావము చూపింది. అంతకన్నా అధికముగా ఆమె దీనిని గూర్చిన దర్శనమును మరియు నమ్మకములను ప్రభావితము చేసినందున రాబోవు దినములలో పిల్లలను యౌవనస్థులను పెంచుట అను ఆలోచనతో కూడిన ఈ ఏడు నిబద్ధతలకు రూపము, నిర్వచనము ఏర్పడింది. ఈ పుస్తకములో ఉన్న అనేక భావనలు మరియు ఆలోచనలకు మూలము సాలి అనేక వర్క్ షాప్స్ కొరకు తరగతులకు మరియు మీటింగులలో మాటలాడుటకు ఆమె గత మూడు దశాబ్దాలుగా సిద్ధపరచుకొన్న సందేశములలోనే ఉన్నది. ఆమె బైబిల్‌ను బాగుగా చదివే విద్యార్థిని మాత్రమే కాదు, ఆమె పిల్లలతో ఎలా సంభాషించాలో బాగుగా ఎరిగిన ఒక మంచి బోధకురాలు కూడా.ఇదే ఆమెను నాకు పిల్లల పెంపకములోనూ మరియు తల్లిదండ్రులకు పిల్లల మరియు యౌవనస్థుల పెంపకమును గూర్చిన పరిచర్యలోనూ వెలకట్టలేని మరియు అత్యవసరమైన భాగస్వామినిగా చేసింది.

ఒక విధముగా చెప్పాలంటే జాన్ పైపర్‌కు ఈ పుస్తకముతో ఏ విధమైన సంబంధము లేదు. మరొక విధముగా చూస్తే దీనికంతటికీ అతడే కారణము అని చెప్పక తప్పదు. దేవుడు జాన్ పైపర్‌ను పూర్తిగా దేవుని ప్రధానముగా చేసికొని సాగించిన పరిచర్య యొక్క ప్రభావము, ఈ పుస్తకము పైన మరియు Truth78 ను ఉనికిలోకి తెచ్చుటలో ఎంత ఉన్నది అని పూర్తిగా చెప్పుటకు సాధ్యము కాదు. దేవుని పట్ల అతనికి ఉన్న బైబిల్‌పరమైన తపన మరియు ఆయన సత్యము పట్ల అతనికి ఉన్న ఆసక్తి సాలిలో, నాలో మరియు నా సహచరులలో రాబోవు తరమును గూర్చిన ఆసక్తి విషయమై ఆర్పజాలని మంటలను రగిల్చి వాటిని ఇంకను మండిస్తూనే ఉన్నది.

"ఆసక్తి కలిగి యుండుట" అను మాటలు మరియు ఏడు నిబద్ధతలు అను భావాలు, కొన్ని వారములపాటు 2019 లో ఆకురాల్చు కాలమందు జరిగిన ప్రార్థనా కూటములలో జరిగిన చర్చల వలన పుట్టినవి. వీటిని గూర్చి అనేక చర్చలు జరిగాయి. ఈ చర్చలలో పాల్గొన్న బ్రియాన్ ఈటన్, స్టీవ్ వాటర్స్, డాన్ డుమాస్, జిల్ నెల్సన్, గ్యారి, సాలీ మైఖేల్‌లను బట్టి నేను దేవునికి వందనములు చెల్లిస్తున్నాను. వీరు ఈ పుస్తకములో వివరింపబడిన నమ్మకములను, Truth78 ను దాని ఉద్దేశమును సాధ్యమైనంత సంక్షిప్తముగాను మరియు సమగ్రముగాను రూపొందించు బాధ్యతను వహించారు. ఈ పుస్తకములోని విషయమంతా మేమందరము కలసి చర్చించిన చర్చల ఫలము మరియు నమ్మకమైనవారును నా జతపనివారునైన వీరి ఆలోచనల సారమే.

ఈ కృషిలోను ఈ దర్శనములోను మాతో పాలు పంచుకొన్న పరిచర్యలోని జత పనివారిని గూర్చి ఎక్కువగా చెప్పవలసి యున్నది. వీరు ఎంతో నమ్మకముగా ప్రార్థించి, వారి సమయమును మరియు వనరులను ఈ ప్రయత్నములో ఖర్చు చేసారు. మేమందరము కలిసి సంఘసేవ చేసి శిష్యులనుగా చేయుటలోను మరియు రాబోవు తరమువారికి నిత్యమైన ఆనందమును కలుగజేయుటకు బైబిల్ పరమైన బోధలను ప్రోత్సహించాలనే ఆశయము. పరిచర్యలో ఉన్న ఇంత అమూల్యమైన భాగస్వాములను బట్టి నేను దేవుని యందు ఎల్లప్పుడూ కృతజ్ఞత కలిగి ఉంటాను.

సంఘములో క్రీస్తు నందు దేవునికి ఎల్లప్పుడు మరియు తరతరములకు మహిమ కలుగునుగాక!

# అనుబంధము 1

## నిబద్ధతలను బలపరచు వనరులు

దిగువన పేర్కొనబడిన ప్రతి నిబద్ధతకు సంబంధించిన వనరులు మరియు శిక్షణకు అవసరమైన విషయములు వీటినుండి అందుబాటులో ఉన్నాయి లేదా అవి **Truth78** చే ప్రతిపాదింపబడినవి. **Truth78.org/training** మరియు వనరులు **Truth78.org/products** లో అందుబాటులో ఉన్నాయి.

***రాబోవు తరముల వారి విశ్వాసమునకు సంబంధించి బైబిల్ పరమైన దర్శనమును అనుసరించుము.***

- పరిచర్యకు అవసరమైన పునాదులు (Truth78.org/foundations-for-ministry)
- *Indestructible Joy for the Next Generations*

***సంఘమునకు మరియు గృహమునకు మధ్య బలమైన సంబంధమును పెంపొందించుము.***

- నీ సంఘముతో భాగస్వామ్యమును కలిగియుండుట (Truth78.org/partnering-with-your-church)
- తల్లిదండ్రులతో భాగస్వామ్యము కలిగి యుండుట (Truth78.org/partnering-with-parents)
- *Children in the Worship Service*

### *దేవుని సంకల్పమంతటి యొక్క వెడల్పు మరియు లోతును గూర్చి ఉపదేశించు*

- సండే స్కూల్, వారము మధ్యలో జరుగు బైబిల్ తరగతులు, ఒకేషనల్ బైబిల్ తరగతులు, వివిధ తరముల మధ్య జరుగు సమావేశములు (Truth78.org/curriculum-introduction)
- పరిధి మరియు క్రమమును గూర్చిన వివరణ (Truth78.org/scope-sequence-explanation)

### *యేసుక్రీస్తు యొక్క మహిమ సువార్తను ప్రకటించుట*

- *Helping Children to Understand the Gospel*
- *God's Gospel*
- *Established in the Faith*
- *Glorious God, Glorious Gospel*
- *The World Created, Fallen, Redeemed, Restored*

### *మనస్సుకు, హృదయానికి మరియు చిత్తమునకు అభ్యసింపచేయుట*

- పరిధి మరియు క్రమమును గూర్చిన వివరణ (Truth78.org/scope-sequence-explanation)
- *Discipleship through Doctrinal Teaching and Catechism*
- *Mothers: Disciplers of the Next Generations*

### *క్రైస్తవ విద్య నిర్దేశకులకు కొన్ని సూచనలు*

- *Teaching to Change Lives: Seven Proven Ways to Make Your Teaching Come Alive* రచయిత Dr Howard Hendricks
- *Creative Bible Teaching* రచయితలు *Lawrence O. Richards* మరియు *Gary J. Bredfeldt*

### తలిదండ్రులకు సూచింపబడిన ముఖ్యమైన వనరులు

- *Gospel Powered Parenting: How the Gospel Shapes and Transforms parenting* రచయిత William P. Farley
- *The Disciple Making Parents: A Comprehensive Guide book for Raising Your Children to Love and Follow Jesus Christ* రచయిత Chap Bettis
- *Teach them Dilligently: How to use the Scriptures in child training* రచయిత *Lou Priolo.*
- *Shepherding a Child  Heart* రచయిత Tedd and Margy Tripp
- Instructing a Child Heart రచయిత  Tedd and Margy Tripp

### దేవుని సర్వాధికారముతో కూడిన కృప మీద ఆనుకొని ప్రార్థించు.

- *Big, Bold, Biblical Prayers for the Next Generation*
- *Praying for the Next Generation*
- *A Father's Guide to Blessing His Children*
- *Utter Dependency on God, Through Prayer*

### దేవుని మహిమ కొరకు, ఆయనను ఆరాధించుటకు ప్రేరేపించుట

- David **మరియు** Sally Michael**లు రూపించిన** *A Vision of God-Centered, Gospel focused Teaching for Next Generation* **అను వీడియోను** *God Centered Children's Ministry* (truth78.org/foundations-for-ministry) **చూడవలెను.**

### పిల్లలకు అభ్యసింపచేయుటకు అందుబాటులో ఉన్న అదనపు వనరులు

- Fighter verses (fighterverses.com)
- *The Inductive Bible study Handbook* (truth78.org/ the-inductive-bible-study-handbook-print)
- Making HIM known books (truth78.org/products/making-him-known)
- *When I am Afraid* (truth78.org/when-i-am-afraid )

# అనుబంధము 2

## రాబోవు తరములను గూర్చిన దర్శనము

College Park Church ◆ Indianapolis ◆ Indiana # 5-4-15

### దర్శనము యొక్క సారాంశము

రాబోవు తరము ఆసక్తి కలిగి యేసును వెంబడించుట

### దర్శనమును గూర్చిన మాట

కాలేజ్ పార్క్ చర్చి వద్ద ఇవ్వబడిన దర్శనము రాబోవు తరము వారు దేవుని మహిమ కొరకు యేసును ఆసక్తితో వెంబడించునట్లును క్రీస్తును హెచ్చించుచు, ఆత్మ మీద ఆనుకొని, బైబిల్‌నందు సంపూర్ణత్వమునొంది, హితబోధననుసరించుచు, విశ్వాసముతో నింపబడి, ఇతర ప్రాంతములలో సువార్తను ప్రకటించాలనే మనస్సు కలిగి, ఆత్మ సంబంధముగా పరిపూర్ణులైన స్త్రీలుగా, పురుషులుగా వారిలో ఆసక్తిని రగిలించాలి.

### దేవుడు కేంద్రబిందువుగా

> "కాబట్టి మీరు భోజనము చేసినను, పానము చేసినను, మీరేమి చేసినను సమస్తమును దేవుని మహిమ కొరకు చేయుడి" (1 కొరింథీ 10:31).

***మన ధ్యేయము.*** రాబోవు తరమువారు దేవుని యొక్క ఆధిపత్యమును గుర్తించి అన్ని విషయములలోనూ సమస్త ఘనతా ప్రభావములు ఆయనకే చెందవలెను అను ఆయన సంకల్పమును అనుసరించుచు, మరియు ఆయన యందు ఆపేక్ష కలిగి, ఆయనకు భయపడుచు, ఆయన యందు ఆనందించుచు, ఆయనకు విధేయులై, ఆయన యందు నమ్మికయుంచుచు, ఆయనను ఘనపరచుచు మరియు ఆయన యందు తృప్తి నొంది, ఆయన మహిమను తరతరములకు ప్రకటించుచు, ఆయనను వారి జీవితాల ద్వారా లోకమునకు చూపించాలి.

*మన ప్రార్థన:*

- మన పిల్లలు దేవుని మహిమను కన్నుల యెదుట ఉంచుకొని ఆయన నామ మహిమ నిమిత్తము బైబిల్ చదవాలని.
- మన పిల్లల దృష్టి దేవుని వైపు మళ్ళాలని.
- రానున్న తరములవారు దేవుని యొక్క మహిమ ఘనత ప్రభావము మహాత్మ్యములను హెచ్చించుచు, స్తుతించుచు ఆయనను నిత్యము ఆరాధించాలని.
- వారు తమ జీవితాలలో దేవుని మహిమపరచే అనుభవాలను సదాకాలము వరకు కలిగి ఉండాలని (రోమా 11:36).
- వారు దేవునికి భయపడుచు, ఆయన మార్గములన్నిటిలో ఆనందించాలని (ద్వితీ 10:12).
- రాగల తరములవారికి మనము చేయు అన్నిటిలో దేవునికే ప్రాధాన్యత నిచ్చేవిగా ఉండాలని.
- యావత్ సృష్టితో కలసి (యెషయా 43:7) మన పిల్లలు కూడా దేవుని నామమును ప్రచురపరచేవారుగా ఉండాలని.

## క్రీస్తు హెచ్చింపబడుట

> “అందుచేతను పరలోకమందున్న వారిలో గాని , భూమిమీద ఉన్నవారిలో గాని, భూమి క్రింద ఉన్నవారిలో గాని, ప్రతివాని మోకాలును యేసు నామమున వంగునట్లును, ప్రతి వాని నాలుకయు తండ్రియైన దేవుని మహిమార్థమై యేసుక్రీస్తు ప్రభువని ఒప్పుకొనునట్లును దేవుడు ఆయనను అధికముగా హెచ్చించి ప్రతి నామమునకు పైనామమును ఆయనకు అనుగ్రహించెను” (ఫిలిప్పీ 2:9–11).

***మన ధ్యేయము.*** మన పిల్లల మాటలు, ఆలోచనలు, నిర్ణయాలు మరియు వారు చేసే క్రియలు అన్నీ కూడా క్రీస్తు నామములో, ఆయన శక్తిచేత మరియు ఆయన కృపననుసరించి జరగాలనియు, ఆ విధముగా అన్నిటిలో క్రీస్తు యేసుకు ప్రాముఖ్యము కలగాలనియు (కొలొస్స 1:18), వారియందు ఆయన, ఆయన యందు వారును మహిమ పొందాలని (రోమా 11:36; కొలొస్స 3:17; 2 థెస్స 1:11–12).

## మన ప్రార్థన

- రాబోవు తరములవారు క్రీస్తు పట్ల లోతైన మరియు నిలిచి యుండే ప్రేమ కలిగినవారై ఉండాలని (యోహాను 15:4-6).
- యేసు క్రీస్తు వారికి ప్రభువును, రక్షకుడును, రాజును మరియు వారి ఐశ్వర్యమునై ఉండాలని,
- రాబోవు తరములవారు మన ప్రభువైన యేసు క్రీస్తు మహిమను చూచి ఆయన ఉత్తముడని రుచి చూచి తెలిసికోవాలని.
- మన పిల్లల ఆలోచనలలో, క్రియలలో, తలంపులలో, వారు చేయు ప్రతి దానిలో ప్రభువైన యేసును వారు కలిగి ఉండాలని.
- మన పిల్లలు ఒక దినమున గొఱ్ఱెపిల్ల ఎదుటను, ఆయన సింహాసనము యెదుటను నిలవాలని. అప్పుడు “భళా, నమ్మకమైన మంచి దాసుడా, నీవు ఈ కొంచెములో నమ్మకముగా ఉంటివి, నిన్ను అనేకమైన వాటిమీద నియమించెదను, నీ యాజమానుని సంతోషములో పాలు పొందుము” (మత్తయి 25:23) అను మాటలు వారు వినాలని.

## ఆత్మ మీద ఆధారపడుట

> “బలహీనతతోను భయముతోను ఎంతో వణకుతోను మీ యొద్దనుంటిని. మీ విశ్వాసము మనుష్యుల జ్ఞానమును ఆధారము చేసికొనక, దేవుని శక్తిని ఆధారము చేసికొని యుండవలెనని, నేను మాటలాడినను సువార్త ప్రకటించినను, జ్ఞానయుక్తమైన తియ్యని మాటలను వినియోగింపక, పరిశుద్ధాత్మయు దేవుని శక్తియు కనుపరచు దృష్టాంతములనే వినియోగించితిని” (1 కొరింథీ 2:3-5).

***మన ధ్యేయము.*** మన పిల్లలు వారి బలహీనతలలో బలము కొరకు, సాక్ష్యమిచ్చుటకు ధైర్యము కొరకు, వ్యతిరేకతల మధ్య నిరీక్షణ కొరకు మరియు ప్రేమ, సంతోషము, సమాధానము, దీర్ఘశాంతము, దయాళుత్వము, మంచితనము, విశ్వాసము, సాత్వీకము, ఆశానిగ్రహము వంటి (గలతీ 5:22-23) వాటి యందు వేరుపారిన జీవితాలు జీవించుటకు, అవసరమైన శక్తికొరకు పరిశుద్ధాత్మపై ఆధారపడుటను నేర్చు కోవాలనియు మరియు సమస్త పరిశుద్ధులతో కలసి, జ్ఞానమునకు మించిన క్రీస్తు ప్రేమయొక్క పొడవు, వెడల్పు, ఎత్తు మరియు లోతు ఎంతో తెలిసికొనుటకు (ఎఫెసీ 3:18-19), తగిన శక్తి కలిగినవారుగా ఉండాలని.

*మన ప్రార్థన*

- మన పిల్లలు సువార్త నిమిత్తమును మరియు రాబోవు తరము ఆనందము కొరకు మితిలేని శక్తిని సృజనాత్మకతను మరియు వరములను కలిగి ఉండాలని.
- ఈ లోక సంబంధమైన లౌకికాత్మకు మన పిల్లలు లోబడకుండా ఉండాలని (1 కొరింథీ 2:12).
- వారి ఆలోచనలు, నడవడి మరియు ప్రవర్తన క్రీస్తు సువాసనను వెదజల్లేవిగా ఉండాలని (2 కొరింథీ 2:15).
- వారి మనస్సులు సత్యమైన, మాన్యమైన, న్యాయమైన, పవిత్రమైన, రమ్యమైన మరియు ఖ్యాతిగల వాటి మీద ధ్యానముంచాలని (ఫిలిప్పీ 4:8).

**బైబిల్ విషయంలో పరిపక్వము చెందుట:**

> "దుష్టుల ఆలోచన చొప్పున నడువక, పాపుల మార్గమున నిలువక, అపహాసకులు కూర్చుండు చోటను కూర్చుండక, యెహోవా ధర్మశాస్త్రము నందు ఆనందించుచు దివారాత్రము దానిని ధ్యానించువాడు ధన్యుడు" (కీర్తన 1:1-2).

***మన ధ్యేయము.*** రాబోవు తరమువారు బైబిల్ స్టడీ, బైబిల్ ధ్యానమునందు ఆనందంగా నిమగ్నులు కావాలి. కంఠస్థం చేయబడిన వాక్యభాగాలను యుక్తిగా క్రీస్తునందు విశ్వాసానికి మలుచుకోవాలి (2 తిమోతి 3:15). అర్థం చేసుకొన్న దేవుని వాక్యము దేవునిపై ఆధారపడేలా చేయగలగాలి. వారి నడవడిలోను, వారి ప్రార్థనలలోను, వారి తలంపులలోను, వారు తీసుకునే నిర్ణయాలలోను, వారి కార్యకలాపాలలోను, వారి ప్రాధాన్యతలలోను ప్రభావం చూపగలిగేలా ఉండాలి.

**మన నిశ్చయత:**

- బైబిల్‌లో మనకు వెల్లడి చేయబడినదాని ననుసరించి మన పిల్లలు, దేవుడు ఎవరు, ఆయన ఏమి చేసాడు. ఉపకారముతో కూడిన ఆయన ప్రణాళికలు, ఆయన తన ప్రజలను వారి పాపములనుండి ఎలా విడిపిస్తాడు మరియు మనము సరైన రీతిలో ఆయనకు ఏ విధముగా స్పందించాలి (2 తిమోతి 3:15; యోహాను 20:31) అనే విషయములను మన పిల్లలు నేర్చుకోవాలని.

- బైబిల్‌ను సరైన విధముగా చదివి దానిని అర్థము చేసికొనుటను మనము మన పిల్లలకు నేర్పించాలి మరియు బైబిల్‌లోని వచనములను గూర్చి చక్కగా ఆలోచించునట్లును మరియు జాగ్రత్తగా వాటిని వివరించునట్లును వారిని ప్రోత్సహించాలి.

## *మన ప్రార్థన: మన పిల్లలు*

- వారు బైబిల్‌లోని అనేక వచనములను చదివి కంఠస్థము చేసి వాటిని మనసులో పదిలపరచుకోవాలని.
- మారని దేవుని వాక్యమందు వారు అచంచలమైన విశ్వాసమును కలిగి యుండాలని.
- సత్య వాక్యమును సరిగా విభజించువారిగా ఉండాలని (2 తిమోతి 2:15).
- దేవుని వాక్యమునందు స్థిరులుగా ఉండాలని.
- వారు కంఠస్థము చేసిన వాక్యములను సందర్భము ననుసరించి ఉప్పు వేసినట్లు బుద్ధి కలిగి కృపా సహితమైనట్లు మాటలాడవలెనని.
- బైబిల్ అను గొప్ప ఐశ్వర్యమును హత్తుకొని ఉండాలని
- వారు బైబిల్ తెలియ చేయుచున్న దేవుని ఎరుగునట్లు "బాల్యము నుండి" వారు బైబిల్‌ను తెలిసికోవాలని (2 తిమోతి 3:15).
- జీవితములో ఎదురయ్యే సమస్యలను గూర్చి ప్రశ్నించువారికి జీవ గ్రంధమైన బైబిల్ నుండి పరిష్కారము చూపుటకు బైబిల్‌లో సంతృప్త (పరిపక్వ) మైన జ్ఞానమును కలిగి యుండాలని.
- ఎల్లవేళలా సూచనలిచ్చి ఆదరించి అర్థము చెప్పే వానిని కలిగియుండుటకు బైబిల్ విషయములో సంతృప్తమైన జ్ఞానము గలవారిగా పిల్లలు ఉండాలని.

## *మన దర్శనము*

- బైబిల్‌నందు సంతృప్తమైన జ్ఞానము కలిగి మన ప్రభువైన యేసు క్రీస్తును ఆసక్తితో వెంబడించు నూతన తరమునకు చెందిన దైవజనులను (స్త్రీలను, పురుషులను కూడా) చిన్న పిల్లల స్కూల్ నుండి లేవనెత్తుట.

- మన పిల్లలు దేవుని వాక్యమును తెలిసికొని ప్రభువైన యేసుక్రీస్తును ఆసక్తితో వెంబడించునట్లు దానిని బోధించుటకు తల్లిదండ్రులతో భాగస్వాములముగా ఉందాము.
- మన పిల్లలకు విసుగు పుట్టించే కథలు పదే పదే చెప్పి వారి ఆసక్తిని నీరు గార్చుటకు బదులు వారు గ్రహించగల శక్తి మేరకు వారికి లేఖనములను గూర్చి తెలియచేయాలి.
- "ఆకాశమందు నీవు తప్ప నాకెవరున్నారు? నీవు నాకుండగా లోకములోనిది ఏదియు నాకక్కర లేదు. నా శరీరము నా హృదయము క్షీణించి పోయినను దేవుడు నిత్యము నా హృదయమునకు ఆశ్రయ దుర్గమును, స్వాస్థ్యమునై యున్నాడు" (కీర్తన 73:25-26), అని పక్షవాయువు వలన అచేతనుడైన ఒకడు కర్ర మీద ఆనుకొని ఈ మాటలను పలుకుట వినాలని.

## సిద్ధాంతపరమైన హిత బోధ

"నీవు హితబోధకనుకూలమైన సంగతులను బోధించుము" (తీతు 2:1).

**మన ధ్యేయము.** రాబోవు తరమువారు దేవుని సంకల్పమంతటిని, మరియు ఆయన గుణలక్షణముల మహిమను, ఆయన ఘనతలోని ప్రభావమును, ఆయన మార్గముల లోని పరిపూర్ణతను, ఆయన కలిగియున్న విమోచన ప్రణాళికను వివరించు సువార్తల సౌందర్యమును, ప్రభావముతో కూడిన సంకల్పమును చూచి, గ్రహించి హత్తుకొనునట్లు వారిని సిద్ధపరచుట. ఆ విధముగా వారిని సిద్ధపరచినప్పుడు వారు ఆయన ఎవరో ఎరిగినవారై, ఆయన వాగ్దానము చేసిన అన్నిటిని నెరవేర్చుటకు సమర్థుడు అని నమ్మి ఆయన వాక్యమునకు మరియు ఆయన చిత్తమునకు విరోధమైన వాటిని వివేచించే శక్తిని పొంది సువార్త పరిచర్య కొరకు సిద్ధపడతారు.

### *మన నిశ్చయత*

- క్రైస్తవ విశ్వాసమనకు సంబంధించి అవసరమైన హితబోధను మన పిల్లలకు ఉపదేశించాలి (కొలొస్స 1:28; అపొస్తలుల కార్యములు 20:26-28; తీతు 2:1) మరియు దేవుని సంకల్పమంతా, ఒక బైబిల్ కథను ఆధారము చేసికొని కాలక్రమము ప్రకారము బైబిల్ యొక్క ప్రధాన ఉద్దేశమును, ఒక హితబోధ ప్రకారమైన దైవశాస్త్రము పద్ధతిని అనుసరించుచు, యేసు క్రీస్తును గూర్చిన సువార్తను ప్రత్యేకమైన రీతిలో వివరిస్తూ, వారిలో బైబిల్‌ను తగిన

విధముగా అర్ధము చేసికొనే నిపుణతను మరియు బైబిల్‌కు అర్ధము చెప్పగల స్థితిని కలిగించాలి.

- బైబిల్‌లోని గూఢమైన సత్యములను సాధారణమైన మాటలలో తేలికగా గ్రహించుటకు వీలగు ఉదాహరణాలతో పిల్లలకు ఉపదేశించాలి.
- పెరిగిన తరువాత పరిశుద్ధాత్మ తానే దేవుని వాక్యమును ఉపదేశించి సర్వ సత్యములోకి నడిపిస్తాడనియు వివేకము అనుగ్రహిస్తాడనియు వివరించాలి (అపొస్తలుల కార్యములు 20:26–28; 2 తిమోతి 2:7) .
- పిల్లలు వారి నమ్మకములయందు కదలని వారిగా లౌకికాత్మకు లోబడకుండా క్రీస్తునందలి విశ్వాసములో స్థిరముగా ఉండాలంటే వారిని విశ్వాసము నందును మరియు హిత బోధ యందును స్థిరపడునట్లు చేయాలి.

***మన నమ్మకము ఏమంటే:***

- సుబోధ నమ్మకమైన ఆరాధనను పెంపొందిస్తుంది.
- విద్య హెచ్చించుకొనకుండా నిలువరిస్తుంది
- బాల్యములో నేర్చుకొన్నవి జీవిత కాలమంతా ఉపయోగపడతాయి

***మన ఆశయము:***

- పిల్లలు సత్యముచే మలచబడిన ఆకలి , ఆలోచనలు మరియు క్రియలు కలిగి ఉండాలి.

## ***విశ్వాసపూర్ణులుగా***

> "నేను క్రీస్తుతో కూడ సిలువ వేయబడియున్నాను. ఇకను జీవించు వాడను నేను కాను, క్రీస్తే నాయందు జీవించుచున్నాడు. నేనిప్పుడు శరీరమందు జీవించుచున్న జీవితము నన్ను ప్రేమించి నా కొరకు తన్ను తాను అప్పగించు కొనిన దేవుని కుమారుని యందలి విశ్వాసమువలన జీవించుచున్నాను" (గలతీ 2:20).

***మన ధ్యేయము.*** రాబోవు తరమువారు దేవుని కుమారుని యందలి విశ్వాసము ద్వారా జీవించునట్లు, ఆయన త్రోవలలో నడచునట్లు, ప్రతి విషయములో ఆయన యందు నమ్మిక యుంచునట్లు, అపవాది తంత్రములను ఎదరించుటకు స్థిరముగా

నిలబడునట్లు, ఆయన మంచితనమునందు నమ్మికయుంచి, దానిని హత్తుకొని యుండునట్లు, ఆయన సర్వాధికారమును బట్టి నెమ్మది కలిగియుండునట్లు, వారి ముందు ఉంచబడిన పందెములో ఓపికతో పరుగెత్తునట్లు, నిరీక్షణను కాపాడుకొనునట్లు మరియు క్రీస్తు నందు దేవుని ఉన్నతమైన పిలుపు వలన కలుగు బహుమానము పొందుటకు అంతము వరకు విశ్వాసము కలిగి యుండునట్లు వారు సిద్ధపరచబడాలి.

### *రాబోవు తరము వారి విషయమై మన ప్రార్థన:*

- దేవుని వాగ్దానముల విషయమై వారు స్థిరులుగా ఉండాలని.
- తప్పించుకోజాలని కష్టములలో కూడా స్థిరముగా మరియు నిలకడగా ఉండు విశ్వాసమును కలిగి ఉండాలని (కీర్తన 125:1).
- జీవితములో ఎదురయ్యే పెను తుఫానులను ఎదుర్కొన గలవారిగా ఉండాలని.
- దేవుడు చేసిన ఆశ్చర్యకార్యములను గూర్చి పుట్టబోవు వారికి సాక్ష్యమివ్వగా, వారు దేవుడు చేసిన కార్యములను మరువక ఆయన యందు నిరీక్షణ యుంచునట్లు (కీర్తన 78:5).

## ఆత్మలో పరిణతి చెందుట

> "ప్రతి మనుష్యుని క్రీస్తునందు సంపూర్ణునిగా చేసి ఆయన యెదుట నిలువ బెట్టవలెనని, సమస్త విధములైన జ్ఞానముతో మేము ప్రతి మనుష్యునికి బుద్ధిచెప్పుచు, ప్రతి మనుష్యునికి బోధించుచు ఆయనను ప్రకటించు చున్నాము" (కొలొస్స 1:28).

***మన ధ్యేయము.*** రాబోవు తరము వారు దేవుని జ్ఞానము నెరిగి సాధారణముగాను, దైవ భక్తితో కూడిన యథార్థతతోను, ఆశానిగ్రహము కలిగి, మంచి మనస్సుతో మరియు మేలు కీడులను వివేచించగల శక్తి కలిగి (హెబ్రీ 5:14), క్రీస్తువలె ఉండుటకు అన్ని విషయములలో ఎదగాలని (ఎఫెసీ 4:11-16).

### *మన ప్రార్థన*

- మన పిల్లలు స్త్రీ పురుషులను గూర్చి బైబిల్ చెప్పిన సత్యమును గ్రహించి దానిని హత్తుకొనువారై యుండాలని.

- మన పిల్లలు ఆరాధనలో, అధ్యయనములో, ప్రార్ధనలో మరియు పరిచర్యలో క్రమముగా నడచుకోవాలని.
- మన పిల్లలు సంఘ జీవితములో మరియు పరిచర్యలో సమైక్యమై యుండాలని
- మన పిల్లలు వారికి అనుగ్రహింపబడిన వరములను గూర్చి అవగాహన కలిగి వాటిని సమర్థవంతముగా ఉపయోగించాలని.
- మన పిల్లలు తమ స్నేహితులతో, తల్లిదండ్రులతో మరియు ఇతర పెద్దలతో బలమైన మరియు జీవము కలిగిన సంతులనమైన సంబంధమును అభివృద్ధి చేసికొని దానిని కొనసాగించాలని.
- మన పిల్లలు దేవుని సంకల్పమంతా నమ్మకముగా తెలిసిన వారి తల్లిదండ్రుల నుండి, నర్సరీలో పనిచేసిన వారినుండి, సండే స్కూల్ టీచర్స్ నుండి, యువ నాయకుల నుండి, ప్రేరణ పొందాలని.
- మన పిల్లలు, వారి పిల్లలను విశ్వాసములో పెంచుటకు ప్రోత్సహించబడాలి, అవసరమైనవాటిని పొందాలి, ప్రేరణ పొందాలని మరియు సహకారమును కూడా పొందాలని.

## సువార్త ప్రకటన విషయమైన ఆసక్తి

> “అయినను పరిశుద్ధాత్మ మీ మీదికి వచ్చునప్పుడు మీరు శక్తినొందెదరు గనుక మీరు యెరూషలేములోను, యూదయ సమరయ దేశముల వరకును, నాకు సాక్షులైయుందురని వారితో చెప్పెను” (అపొస్తలుల కార్యములు 1:8).

***మన ధ్యేయము.*** రాగల తరములవారు ప్రపంచ క్రైస్తవులుగా, క్రీస్తు నిమిత్తము మరియు దేవుని మహిమను ప్రచురపరచుట కొరకును మరియు ఆయనను గూర్చిన గొప్ప కార్యములను స్తుతించుచు, అన్య జనములు మరియు పొరుగు దేశములవారు మరియు రాబోవు తరములవారు ఆనందించునట్లు వారికి సువార్తను ప్రకటించుటకు ధైర్యము కలిగి సన్నద్ధులై యుండాలని.

### *మన ప్రార్ధన*

- మన పిల్లలు అన్యజనములకు సువార్తను ప్రకటించునట్లు వారికి సమాచార మందించి వారిని సిద్ధపరచాలని, వారిని వినియోగించాలని.
- మన పిల్లలు సంఘము చేపట్టు పరిచర్యను ఆలోచనాపూర్వకముగా ఆకర్షణీయముగా ఫలభరితముగా కొనసాగించాలని

- మన పిల్లలు లోకానుసారముగా జీవించవలసిన ఒత్తిడులలో కూడా క్రీస్తు కొరకు ధైర్యము కలిగి జీవించాలని.
- మన పిల్లలు క్రీస్తు నిమిత్తము సంస్కృతిని ప్రభావితము చేయాలని.
- మన పిల్లలు వారి జీవితములలోని పిలుపు ననుసరించి ఆనందముతో కష్టపడాలని.
- మన పిల్లలు దేవుని మహిమ నిమిత్తము బైబిల్ ఆధారితమైన ప్రార్థనలో మునిగిన ఇతర ప్రాంతములలో సువార్తను ప్రకటించాలనే దృఢ నిశ్చయము కలిగి ఉండాలని.

రాబోవు తరములు దేవుడు చేసిన స్తుతికి యోగ్యమైన కార్యములను తెలిసికోవాలి. “వారు లేచి తమ పిల్లలకు దానిని వివరించునట్లు...” (కీర్తన 78:5).

# అనుబంధము 3

## ప్రాముఖ్యమైన 10 సువార్త సత్యములు

### *1. దేవుడు తన అధికారమును బట్టి సమస్తమును సృజించాడు*

**లేఖనము:** కీర్తన 19:1; కీర్తన 22:28; కీర్తన 24:1; యెషయా 44:24

**భావము:** దేవుడు నిన్ను సృజించాడు. నీవు దేవుని సంబంధివి. దేవుడు నీ యజమాని.

### *2. ప్రజలను దేవుడు తన మహిమ నిమిత్తము సృజించాడు*

**లేఖనము:** కీర్తన 29:1-2; యెషయా 43:6-7; 1 కొరింథీ 10:31

**భావము:** నీవు దేవుని ఎరగాలని, నమ్మాలని మరియు అన్నిటికంటే అధికముగా ఆయనను ప్రేమించాలని దేవుడు నిన్ను సృజించాడు.

### *3. దేవుడు పరిశుద్ధుడు మరియు నీతిమంతుడు*

**లేఖనము:** లేవీ. 19:2,37; ద్వితీ 32:4; రోమా 7:12

**భావము:** దేవుని ఆజ్ఞలు పరిశుద్ధమైనవి మరియు నీతి యుక్తమైనవి. నీవు దేవుని ఆజ్ఞలను నిత్యము అనుసరించాలి.

### *4. నరుడు పాపముతో నిండియున్నాడు*

**లేఖనము:** రోమా 3:10-18, 20,23

**భావము:** నీవు దేవుని ఆజ్ఞలను అతిక్రమించావు. అందువలన నీవు పాపివి.

***5. దేవుడు న్యాయవంతుడు మరియు నీతిమంతుడు గనుక ఆయన పాపమును శిక్షించును***

**లేఖనము:** యెషయా 59:2; రోమా 1:18; రోమా 6:23

**భావము:** దేవుడు విధించు మరణము మరియు నరకము అను శిక్షకు నీవు పాత్రుడవు. నిన్ను నీవు రక్షించుకోలేవు.

***6. దేవుడు కనికరము గలవాడు. అయోగ్యులైన పాపుల యెడల ఆయన దయ చూపించును***

**లేఖనము:** కీర్తన 145:8; ఎఫెసీ 2:8-9

**భావము:** నీవు రక్షణ పొందుటకు దేవుని కనికరము పైన ఆధారపడవలసి యున్నది.

***7. యేసు దేవుని పరిశుద్ధుడు మరియు నీతిమంతుడైన కుమారుడు***

**లేఖనము:** యోహాను 1:1; 1 తిమోతి 1:15

**భావము:** నిన్ను రక్షించుటకే యేసు ఈ లోకమునకు వచ్చాడు.

***8. పాపులకు విధించవలసిన శిక్షను దేవుడు యేసు మీద మోపి, ఆయన నీతిని పాపులకు ఆపాదించాడు***

**లేఖనము:** యెషయా 53:5; రోమా 5:8; 2 కొరింథీ 5:21; 1 పేతురు 2:24

**భావము:** యేసు నీకు బదులుగా సిలువలో మరణించాడు.

***9. తమ పాపముల విషయమై పశ్చాత్తాపపడి యేసునందు విశ్వాసముంచువారికి దేవుడు రక్షణ అను వరమును ఉచితముగా ఇస్తానన్నాడు.***

**లేఖనము:** మార్కు 1:15; యోహాను 3:16–17; అపొస్తలుల కార్యములు 4:12; ఎఫెసీ 2:8–9

**భావము:** యేసునందు విశ్వాసముంచి నీ పాపముల విషయమై పశ్చత్తాపపడిన యెడల నీవు రక్షింపబడుదువు అని దేవుడు నీతో చెప్పుచున్నాడు.

***10. యేసునందు విశ్వాసముంచువారు ఆయనను సంతోషపరచుటకు జీవించి, నిత్య జీవము అను వాగ్దానమును పొందుతారు. వారు పరలోకమందు దేవుని సన్నిధిలో నిత్యము ఆనందిస్తారు.***

**లేఖనము:** లూకా 9:23; యోహాను 11:25; 1 యోహాను 2:15; కీర్తన 16:11

**భావము:** నీ రక్షణ కొరకు నీవు యేసునందు విశ్వాసముంచినట్లయితే నీవు ఆయనను వెంబడించాలి. నీవు మరణించిన తరువాత నీవు దేవునితో సదాకాలము జీవించి ఆనందించునట్లు నిన్ను పరలోకమునకు చేర్చెదనని యేసు వాగ్దానము చేసాడు.

ప్రాముఖ్యమైన ఈ సత్యములు *Helping Children to Understand the Gospel* అను చిన్న పుస్తకములో మరింత విశదీకరింపబడినవి. ఇవి పిల్లలకు ఎక్కువగా ఉపయోగపడతాయి. ఇవి పిల్లల ఆత్మానుసారమైన ఎదుగుదలను దృష్టిలో ఉంచుకొని, వారికి బోధించుటకు మరియు వారిని సువార్త వినునట్లు చేయుటకు, తల్లిదండ్రులకు కూడ ఉపయోగపడుతుంది.

# అనుబంధము 4

## ఒక తరమువారు మరియొక తరములవారి యెదుట నీ క్రియలను కొనియాడుదురు

రాబోవు తరము వారి మధ్య హెచ్చించుటకు
అవసరమైన విద్య[1]

జాన్ పైపర్, బెత్లెహేమ్ బాప్టిస్ట్ చర్చ్

**"ఒక తరము వారు మరియొక తరమువారి యెదుట నీ క్రియలను కొనియాడుదురు"** (కీర్తన 145:4).

### రాబోవు తరము వారి పట్ల ప్రతి తరమువారు కలిగియున్న బాధ్యత

దేవుడు చేసిన మహత్కార్యములను గూర్చి రాబోవు తరము వారికి వివరించుట ప్రతి తరములోని క్రైస్తవులకు బైబిల్‌పరమైన విధి (బాధ్యత)గా గుర్తించాలి. నూతన తరము వారికి ఒక క్రొత్త బైబిల్‌ను దేవుడు ఆకాశము నుండి విసరడు. క్రొత్త తరము వారికి, పాత తరమువారు బైబిల్‌ను చదువుట, మరియు అందలి విషయములను గూర్చి ఆలోచించుట, వాటిని నమ్మి, వాటికి విధేయత చూపుట మరియు వాటియందు ఆనందించుటను గూర్చి నేర్పించాలి అని దేవుడు ఆశిస్తున్నాడు. దేవుడు ప్రతి క్రొత్త తరమువారిని చేరుకోవాలని ఆలోచనతో ఉన్నాడు అనేది సత్యమే. అయితే ఆ తరమువారు వారి ముందటి తరమువారినుండి నేర్చుకొన్న బైబిల్ సత్యముల ద్వారా ఆయన వారిని చేరుకొంటాడు. ఎక్కడైతే దేవుని సత్యము సమాంతరముగా పంచ బడుతుందో అక్కడ ఆత్మ నిటారుగా దిగివస్తాడు అని నమ్ముతారు.

---

1 https://www.desiringgod.org/messages/one-generation-shall-praise-your-works-to-another

కానీ, ఈ మన ధ్యానాంశమైన కీర్తన 145:4 లో అవసరమైన మరొక కారణమున్నది. ఈ వచనములో ఒక తరమువారు రాబోవు మరొక తరము వారికి ఆయన ఆశ్చర్య కార్యములను గూర్చి చెప్పాలి అని మాత్రమే తెలుపుట లేదు, ఏ విధముగా చెప్పాలి అని కూడా ఆ వచనము తెలియ చేస్తున్నది. అది ఆనందముతో కొనియాడాలి, కొనియాడుట యందు ఆనందించాలి. ఆ వచనములోని మాటలను ఒక సారి గమనించండి: "ఒక తరము వారు మరియొక తరమువారికి నీ క్రియలను గూర్చి ఉపదేశించాలి" అని అక్కడ చెప్పబడలేదు. "ఒక తరము వారు మరియొక తరము వారి యెదుట నీ క్రియలను కొనియాడుదురు" అని చెప్పబడినది. కొనియాడుట అంటే దేవుని యందు ఆనందించుట. రాబోవు తరమువారికి నేర్పించుట యొక్క ధ్యేయము కేవలము నేర్పించుట మాత్రమే కాకూడదు. నేర్పించు విధానము ఆనందము తోనూ, స్తుతితోను కూడినదై యుండాలి.

బోధకులు మరియు తల్లిదండ్రులు తమ పిల్లలకు అభ్యసింపచేయుట (నేర్పించుట) యందు ఆనందించకపోతే (కొనియాడకపోతే) వారు దేవుని కొనియాడువారు కాజాలరు. దేవుని గూర్చిన ఉపదేశము అది ఇంటివద్ద గాని సంఘములో గాని సారము లేనిదిగాను, భావోద్వేగములు లేనిదిగాను, ఉదాసీనతతో కూడినది గాను ఉంటుంది, అది సగము సత్యమే అవుతుంది. అది దేవుని గూర్చి ఒక విషయమును చెబుతుంది గాని చూపించేది మాత్రము వేరుగా ఉంటుంది. అట్టి బోధ అస్థిరమైన బోధ. అది దేవుడు గొప్పవాడు అని చెబుతుంది, అయితే బోధ మాత్రము దేవుడు గొప్పవాడు కాదు అన్నట్లు ఉంటుంది.

కీర్తన 145:4 మాత్రము వేరొక విధముగా మాట్లాడుచున్నది. "ఒక తరమువారు మరియొక తరము వారి యెదుట నీ క్రియలను కొనియాడుదురు." రాబోవు తరముల వారికి సత్యమును గూర్చి స్తుతులతో తెలియచేయాలి. కారణము సత్యము యొక్క ధ్యేయము స్తుతి. నేర్పించుట యొక్క ఉద్దేశము కొనియాడుట. అందువలన మనము నేర్పించునప్పుడు దానిలో కొనియాడుటకు కూడా స్థానము ఉండాలి.

## "రాజ్యమును గూర్చి మిక్కిలి ఆనందించుట"

గడచిన వారములో చేసిన ప్రసంగమునకు, ఈ ప్రసంగమునకు మధ్య వారధిని కట్టనివ్వండి. రాబోవు దశాబ్దాలలో ఇక్కడ మన బేత్లెహేము సంఘములోని పిల్లలను యౌవనస్థులను, అనగా తీవ్రమైన విధముగా యేసుకు విధేయులై, తీవ్రమైన రీతిలో ప్రపంచ సువార్తీకరణ కొరకు సమర్పించుకొన్న వీరిని, వాక్యములో పెంచాలని గత వారము చెప్పాను. "తీవ్రమైన రీతిలో సమర్పించుకొన్న" అంటే వారు దాని కొరకు ఎంత తీవ్రముగా సమర్పించుకొన్నారు అంటే , వారు యేసును వెంబడించుటలోగాని

ఆయన నడిపించు ప్రతి చోటుకు, అది ఎంత దూరమైన, ఎంత కష్టమైన, ఎంత ప్రమాదకరమైన వారు వెళ్ళకుండా ఏదియు వారిని ఆపలేదు అని అర్ధము.

మీలో ఒకరు 'జిమ్ ఎలియట్ జర్నల్' అనే పత్రికలోని ఈ మాటలను ప్రత్యేకముగా తెలియచేస్తూ నాకు పంపించారు. ఆ విధముగానే జరుగునుగాక.

> "అమెరికా సంయుక్త రాష్ట్రములలో జిమ్ ఎలియట్‌కు తన 22 వ యేట, మంచి పరిచర్య ఉన్నది. అతడు ఒక మంచి పాస్టర్‌గా లేక సువార్తికునిగా లేక టీచర్‌గా అయ్యుండేవాడేమో. దక్షణ అమెరికాలోని క్వెచువాకు అతడు వెళ్లాలన్న దేవుని పిలుపును బట్టి అతని తల్లిదండ్రులు సంతోషించలేదు. ఆ విషయాన్నే వారు ఒక ఉత్తరములో అతనికి తెలియచేసారు. దానికి అతడు చాలా ఖచ్చితముగా ఆగస్ట్ 8న ఈ విధముగా జవాబిచ్చాడు:
>
> "నేను దక్షణ అమెరికా వెళ్తున్నాను అను మాటను బట్టి మీరు విచారముతో ఉన్నారు, దానికి నేను ఆశ్చర్యపడుట లేదు. ఇది, యేసు ఆయన శిష్యులతో మాటలాడుచు వారికి చెప్పిన మాటలే తప్ప వేరేమీ కాదు. ఆయన తన శిష్యులతో, మీ పేరులు పరలోకమందు వ్రాయబడి యుండుటను బట్టి బహుగా ఆనందించుమని చెప్పాడు. ఈ లోకములోని ఏ బంధము ఆయనను వెంబడించకుండా ఆపలేదు. అట్టి బంధములు ఉన్నను అవి లేనట్లే. ఈ విషయములను ఆయన వారికి బోధించునప్పుడు, వీటి నుండి ఆయన కుటుంబ బంధములను వేరుచేసి ఎన్నడూ చెప్పలేదు. వాస్తవానికి , మనము అత్యంత సన్నిహితము అని భావించే బంధాలను, ఆయన పరిచర్యను కొనసాగించుటకు, మనము ద్వేషించాలని ఆయన చెప్పాడు. మీ కుమారులు మిమ్మును విడిచి పెట్టిన యెడల దుఃఖపడవద్దు. దేవుని చిత్తము నెరవేరుటను చూచి ఆనందించండి. పిల్లలను గూర్చి కీర్తన రచయిత ఏమి వ్రాసాడో జ్ఞాపకము చేసికోండి. "వారు యెహోవా అనుగ్రహించిన స్వాస్థ్యము అనియు, వారితో తన అంబులపొది నింపుకొనినవాడు ధన్యుడనియు, వాడు సిగ్గుపడ డనియు" అతడు అన్నాడు. అంబులపొది బాణములతో కాక మరి వేటితో నింపబడుతుంది? బాణములు సంధించుటకు కాక మరి దేనికి? కాబట్టి, ప్రార్ధన అను బలమైన చేతులతో విల్లు యొక్క నారిని సంధించి బాణము లన్నిటిని శత్రువు యొక్క సైన్యము మీదికి పంపించు."

*మహిమ సందేశమును చేరవేయుటకు నీ కుమారులను ఇమ్ము,*
*వారు మార్గములో వేగముగా ప్రయాణించుటకు నీ సంపదనిమ్ము.*
*వారు జయము పొందునట్లు నీ హృదయమును ప్రార్థనలో కుమ్మరించుము*
*నీవు వ్యయపరచునదంతా యేసును తిరిగి చెల్లించనిమ్ము.*[2]

రాబోవు తరము వారికి కొనియాడుచు నేర్పించుట అంటే అది. పిల్లలను మరియు యౌవనస్థులను ఆ విధముగా పెంచాలి. వారెక్కడనుండి వస్తారు? 22 సంవత్సరములు కలిగిన అలాంటి యువకులు చెట్ల మీద పెరగరు కదా. అట్టి వారెక్కడనుండి వస్తారు? దీనిని గూర్చి నేడు నేను మీతో మాట్లాడాలని ఆశిస్తున్నాను.

పై ప్రశ్నకు జవాబు, వారు దేవుని యొద్దనుండి వస్తారు. దేవుడు అట్టి హృదయములను కలుగజేస్తాడు. అంతేకాదు, ఆయన సర్వాధికారి. అట్టి హృదయమును ఆయన నిర్వీర్యమైన కుటుంబములోనూ మరియు క్షీణిస్తున్న సంఘములోనూ కూడా చేయగలడు. అది ఆయన సాధారణ మార్గము కాదు, అది ఆయన ఆజ్ఞాపించు విధానము కూడా కాదు. దేవుని కొనియాడు కుటుంబములలో మరియు "ఒక తరము వారు మరియొక తరమువారి యెదుట ఆయన క్రియలను కొనియాడు సంఘములలోను, ఆయన ఇట్టి హృదయములను కలుగజేస్తాడు." ఇది సాధారణ విధానము.

జిమ్ ఎలియట్ తన తల్లిదండ్రులకు ఇచ్చిన వివరణలోని ఒక ప్రాముఖ్యమైన మాటను గమనించండి, "రాజ్యమును గూర్చియు ఆయనను వెంబడించుటయందును, బహుగా ఆనందించుమనియు మిగిలిన బంధుత్వాలు ఎన్ని ఉన్నను అవి లేనట్టే" అనియు యేసు తన శిష్యులతో చెప్పాడు. "బహుగా ఆనందించుము" అను మాట ఎందుకు? కారణమేమంటే క్రైస్తవ్యము రాజ్యము గూర్చిన సరైన ఆలోచనకన్నా మిన్న అయినది. ఇది రాజ్యమును గూర్చిన సరైన భావము కూడా. ఇది కేవలము యేసును వెంబడించుడి అని చెప్పే బోధ మాత్రమే కాదు, ఇది యేసును వెంబడించుటలో గల మహదానందము.

కీర్తన 145:4 లోని "ఒక తరమువారు మరియొక తరమువారి యెదుట నీ క్రియలను కొనియాడుదురు" అనే మాటలలో ఉన్న మర్మమిది. రాబోవు తరమునుండి మనము ఆశించేది దేవుని ఆశ్చర్యకార్యములను గూర్చిన సత్యములతో నిండిన తలలను కాదు. మనకు కావలసినది, మనమాశించేది దేవుని సత్యములతో నిండిన తలలు,

---

2 Elisabeth Elliot, *Shadow of the Almighty: The Life and Testament of Jim Elliot* (New York: Harper & Brothers Publishers, 1958), 132. (ఇది "Oh, Zion Haste" అనే పాట రాగం నుండి తీసుకొనబడింది).

మరియు ఆ ఆశ్చర్య కార్యములను చేసిన దేవుని యందలి ప్రేమతో రగిలే హృదయాలు. యేసును వెంబడించుటకు మరియు ఆయన కొరకు ప్రపంచములోని అత్యంత ప్రమాదకరమైన చోట్లకు వెళ్ళుటకు తమకున్న సమస్తమును విడిచిపెట్టి (అమ్మివేసి) వెళ్లాలనే హృదయాలు.

## మనము నేర్పించు విధానమునకు రూపమిచ్చు నిశ్చయతలు

మనము దీనిని ఎలా చేయాలి? బేత్లెహేమునందు రాబోవు తరమువారికి ఎలా నేర్పించాలి మరియు కొనియాడువారినిగా ఎలా సిద్ధపరచాలి? పిల్లలను మరియు యువకులను మలచుటకు అవసరమైన మూడు నియమములను లేక నిశ్చయతలను గూర్చి మీకు తెలియచేస్తాను. ఈ మూడు నియమములను బలపరచు బైబిల్ వాక్యములను కూడా నేను మీకు చూపిస్తాను. కీర్తన 145:4, "ఒక తరమువారు మరియొక తరమువారి యెదుట నీ క్రియలను కొనియాడుదురు" అని చెప్పి, ఒక అద్భుతమైన ధ్యేయాన్ని మనముందు ఉంచినది: ఇతర లేఖన భాగాలు ఇది ఎలా అనే విషయాన్ని తెలియచేస్తాయి.

## 1. తల్లిండ్రులు పిల్లలకు నేర్పిస్తారు

పిల్లల మరియు యౌవనస్థుల పరిచర్యకు ఆధారమైనది, పిల్లలు తీవ్రమైన సమర్పణ, ఇబ్బందులను ఎదుర్కొనుటకు సిద్ధపడుట, భిన్న సంస్కృతుల మధ్య పని చేయుటకు ఇష్టపడుట, జ్ఞానము, ఆలోచన, ప్రేమ కలిగి ఉండుట వంటివి, అన్ని తల్లిదండ్రులు తమ పిల్లలకు నేర్పించి, వారిని దేవుని ప్రధాన ఆశ్రయముగా కలిగి యుండునట్లును, బైబిల్ నందలి జ్ఞానముతో పరిపూర్ణులనుగాను, ప్రపంచవ్యాప్తమైన ఆలోచన గలవారి గాను చేసి సిద్ధపరచుట, దేవుడు సాధారణముగా పనిచేయు విధానము. మనము ఆ నియమముతో ఎందుకు ప్రారంభిస్తున్నాము? కారణము ద్వితీయోపదేశకాండము 6:4-7 లో ఈ విధముగా చెప్పబడియున్నది:

"ఇశ్రాయేలూ వినుము. మన దేవుడైన యెహోవా అద్వితీయుడగు యెహోవా. నీ పూర్ణ హృదయముతోను, నీ పూర్ణాత్మతోను, నీ పూర్ణ శక్తితోను, నీ దేవుడైన యెహోవాను ప్రేమింపవలెను. నేడు నేను నీకాజ్ఞాపించు ఈ మాటలు నీ హృదయములో ఉండవలెను. నీవు నీ కుమారులకు వాటిని అభ్యసింపజేసి, నీ యింట కూర్చుండునప్పుడును, త్రోవను నడుచునప్పుడును, పండుకొనునప్పుడును, లేచునప్పుడును వాటిని గూర్చి మాటలాడ వలెను" (ద్వితీ 11:19 కూడా చూడండి).

శతాబ్దముల తరువాత కీర్తన 78: 5-8 లో ఆసాపు ఈ విధముగా అన్నాడు:

*"రాగల తరములలో పుట్టబోవు పిల్లలు దాని నెరుగునట్లును,*
*వారు లేచి తమ పిల్లలకు దానిని వివరించునట్లును*
*వీరును దేవునియందు నిరీక్షణ గలవారై, దేవుని క్రియలను*
*మరువక యుండి, యథార్థ హృదయులు కాక*
*దేవుని విషయమై స్థిరమనస్సు లేనివారై*
*తమ పితరులవలె తిరుగబడకయు మూర్ఖతను*
*తిరుగుబాటును గల ఆ తరమును పోలి యుండకయు,*
*వారు ఆయన ఆజ్ఞలను గైకొనునట్లును,*
*ఆయన యాకోబు సంతతికి శాసనములను*
*నియమించెను. ఇశ్రాయేలు సంతతికి*
*ధర్మశాస్త్రము ననుగ్రహించెను.*

"పిల్లలారా, ప్రభువునందు మీ తల్లిదండ్రులకు విధేయులైయుండుడి. ఇది ధర్మమే. **నీకు మేలు కలుగునట్లు నీ తండ్రిని నీ తల్లిని సన్మానింపుము. అప్పుడు నీవు భూమి మీద దీర్ఘాయుష్మంతుడవగుదువు"** అనే మాట వాగ్దానముతో కూడిన ఆజ్ఞలలో మొదటిది. తండ్రులారా, మీ పిల్లలకు కోపము రేపక ప్రభువు యొక్క శిక్షలోను బోధలోను వారిని పెంచుడి" (ఎఫెసీ 6:1-4) అని క్రొత్త నిబంధనలో చెప్పబడినది.

పిల్లలకు నేర్పించుటకు సంబంధించి బైబిల్ చెప్పిన విధానములో తండ్రులకు ప్రత్యేక బాధ్యత ఉన్నది. పిల్లలకు నేర్పించుటలోను మరియు వారి మనసులను హృదయములను మలుచుటలోనూ వారి ప్రాధమిక బాధ్యతను పాటించాలి, దానిని త్రోసిపుచ్చకూడదు. పిల్లలను దేవుని యందు భయభక్తులు గలవారినిగాను, బైబిల్‌లో సంపూర్ణత్వము గలవారినిగాను, చేయు విధానమును బైబిల్ తెలియచేస్తున్నది. కొనియాడుటకు అవసరమైన విద్య అనేది ప్రధానముగా తల్లిదండ్రుల స్థానములో సంఘమును ఎలా ఉంచాలో తెలియచేయు దర్శనము మాత్రమే కాదు గాని దేవునిచే వారికి ఇవ్వబడిన స్థానములో తల్లిదండ్రులను తిరిగి ఎలా చేర్చాలి అను దానిని గూర్చి మాత్రమే.

తల్లిదండ్రులు తమ పిల్లలకు నేర్పించుట అనునది ప్రాథమిక నియమము.

## 2. పిలలకు నేర్పించుటలో సంఘము తల్లిదండ్రులతో కలసి పని చేయాలి

ఇది చాల ప్రాముఖ్యమైనది అని చెప్పుటకు అనేక కారణాలున్నాయి. వీటిలో అనుభవసిద్ధమైన వాటిలో, 1) కొంతమంది పిల్లలకు విశ్వాసులైన తల్లిదండ్రులు

ఉండరు. 2) కొంతమందికి తండ్రి లేక తల్లి ఒక్కరే ఉంటారు. అట్టివారు అధిక భారము మరియు ఒత్తిడి కలిగి ఉంటారు, వారికి సహాయము అందినంత మేరకు కావాలి. వారికి తీరిక ఉండదు. 3) కొంతమంది తల్లిదండ్రులు అనేక రకాలైన సామర్థ్యాలను కలిగి ఉంటారు, వారు తమ సమయాన్ని సామర్థ్యాన్ని లోకములోని అవసరాలకు ఉపయోగిస్తారు. 4) ఇంటిలో అత్యుత్తమమైన ఉపదేశము అందుబాటులో ఉన్నను వెలుపట కార్పొరేట్ విధానములో జరుగు బోధన దీనికంటే ఎక్కువ ప్రయోజన కరముగా ఉంటుంది, మరియు 5) దేవుని స్వభావములోని కొన్ని లక్షణములను గూర్చి ఇంటిలో జరుగు ఉపదేశము కాక అందరు కలసి సమిష్టిగా కూడిన ప్రదేశములలోనే ఎక్కువగా తెలిసికొనుటకు అవకాశము ఎక్కువగా ఉంటుంది.

ఈ ఆఖరి అంశము కొరకు మనము ద్వితీయోపదేశకాండము 31:10–13 ను పరిశీలించెదము: "మోషే వారితో ఇట్లనెను – ప్రతి యేడవ సంవత్సరాంతమున, అనగా నియమింపబడిన గడువు (ఏడవ) సంవత్సరమున నీ దేవుడైన యెహోవా ఏర్పరచుకొను స్థలమందు ఇశ్రాయేలీయులందరు ఆయన సన్నిధిని కనబడి పర్ణశాలల పండుగను ఆచరించునప్పుడు ఇశ్రాయేలీయులందరి యెదుట ఈ ధర్మశాస్త్రమును ప్రకటించి వారికి వినిపింపవలెను. మీ దేవుడైన యెహోవాకు భయపడి యీ ధర్మశాస్త్ర వాక్యములన్నిటిని అనుసరించి నడుచుకొనునట్లు పురుషులేమి స్త్రీలేమి పిల్లలేమి నీ పురములలోనున్న పరదేశులేమి వాటిని విని నేర్చుకొనుటకై అందరిని పోగుచేయవలెను. ఆలాగు నేర్చుకొనిన యెడల దాని నెరుగని వారి సంతతివారు దానిని విని, మీరు స్వాధీనపరచుకొనుటకు యొర్దానును దాటబోవుచున్న దేశమున మీరు బ్రదుకు దినములన్నియు మీ దేవుడైన యెహోవాకు భయపడుట నేర్చుకొందురు."

13 వ వచనములోని మాటలను గమనించండి. ఆ వచనములో, "దాని నెరుగని వారి సంతతివారు" అను మాటలను ప్రత్యేకముగా గమనించవలెను. తండ్రులు వాటిని తమ పిల్లలకు నేర్పించుటలో అలసత్వము చూపెదరు గనుక, ఏడు సంవత్సరములకు ఒకసారి జరుగు ఈ సర్వసమాజము యొక్క కూడిక మార్పు తీసుకువస్తుందనేది మోషే మాటల భావమా? అలా కాకపోవచ్చును. అయితే ఈ విధమైన సామాజిక సమావేశములలో సాధారణముగా తమ ఇండ్లలో గ్రహించలేనివాటిని, ఇక్కడ గ్రహించి, చూచి, ఆస్వాదించుటకు అవకాశములెక్కువ అనేది మోషే అభిప్రాయము అయి ఉండ వచ్చును.

దీని భావమును పీటర్ క్రైజీ ఈ విధముగా వర్ణించాడు:

"ఈ పండుగను ఆచరించుట నేర్పించుట కొరకే. నూతన తరమునకు చెందినవారు (పిల్లలు), నిబంధన యొక్క పూర్తి అర్థమును మొదటిసారిగా నేర్చుకొంటారు. వారు

దీనిని గూర్చి ఇంతకు ముందే ఎరిగియున్నను, వారు ధర్మశాస్త్రమును గూర్చి ప్రజలందరితో కలసి వినుటకు, వారి గృహములనుండి, పురములనుండి వెలుపటికి వచ్చిన తరువాతనే (వ. 12) ఆ నిబంధన యొక్క ప్రాముఖ్యత వారు హృదయములలో పూర్తిగా ఉదయిస్తుంది.[3]

దీని నుండి మనము తెలిసికోవలసిన ఒక విషయము, పిల్లలకు వారి ఇంట తల్లిదండ్రులు ఉపదేశించుటకన్నా సంఘములో నేర్పించు బోధ ప్రాముఖ్యమైన ప్రోత్సాహము అని. అందువలన తల్లిదండ్రులకు మరియు సంఘమునకు మధ్య భాగస్వామ్యము అనేది మన బేత్లెహేము సంఘములో ఒక ప్రాముఖ్యమైన అంశముగా రూపు దిద్దుకొంటుంది.

అయితే ఇంట జరుగు ఉపదేశమునకు అధిక బలమును చేకూర్చు వెలుపటి ఉపదేశమును గూర్చి సూచించు ఒక విషయము క్రొత్త నిబంధనలో చెప్పబడినది గాని యూదులు దానిని గ్రహించలేకపోయారు. అపొస్తలుల కార్యములు 22:3 లో పౌలు యూదుల యెదుట తన వాదనను సమర్థించుకొంటూ పలికిన మాటలు “నేను కిలికియలోని తార్సులో పుట్టిన యూదుడను. అయితే ఈ పట్టణములో గమలీయేలు పాదముల యొద్ద పెరిగి...” అని ప్రకటిస్తాడు. యౌవనస్థులు నేర్చుకొనుటకు అనువైన స్థలము మంచి రబ్బీ పాదముల వద్ద. అయితే తల్లిదండ్రులు తమ పిల్లలకు నేర్పించాలనే ఆసక్తి లేనివారు అని దీని అర్థము కాదు. పిల్లల మనస్సులను హృదయాలను దేవునితట్టు మలచు ప్రధాన బాధ్యత తల్లిదండ్రులదే అని మనము అంటున్నప్పుడు దాని అర్థము వారి ప్రయత్నములకు సుబోధకుల బోధలతో పనిలేదు అని ఎంతమాత్రము కాదు.

### 3. తమ పిల్లలకు నేర్పించుకొనుటకు అవసరమైనవాటిని పొందుటకు సంఘము సహాయపడుతుంది

పిల్లలు పెరిగి పెద్దవారుగా ఎదుగునప్పుడు వారు నేర్చుకొనుట, ఎదుగుట ఆపరు. వారు ఆ విధముగా ఆపకూడదు (2 పేతురు 3:18; 1 కొరింథీ 14:20 చూడండి). కొంతమంది పిల్లల పెంపకము మరియు వారికి బోధించుట వైపు మళ్ళుచుండగా వారు బోధింపబడి బైబిల్ ప్రకారముగా మలచబడుటను కొనసాగించాలి. ఇది కొనసాగునట్లు చూచుటకు సంఘమునకు ఉన్నతమైన పిలుపు ఉన్నది.

---

3 Peter C. Craigie, *The Book of Deuteronomy* (Grand Rapids, Mich.: William B. Eerdmans Publishing Co., 1976), 371.

మోషే తన ప్రజలకు “అయితే నీవు జాగ్రత్త పడుము. నీవు కన్నులారా చూచిన వాటిని మరువక యుండునట్లును, అవి నీ జీవిత కాలమంతయు నీ హృదయములో నుండి తొలగిపోకుండునట్లు నీ మనస్సును జాగ్రత్తగా కాపాడుకొనుము. నీ కుమారులకును నీ కుమారుల కుమారులకును వాటిని నేర్పి...” (ద్వితీ 4:9) అని తెలియచేసాడు. ఈ మాటలననుసరించి, మోషే మొదట జనులకు తెలియచేయాలి, అవి వారి జీవిత కాలమంతా వారి హృదయములో నుండి తొలగిపోకుండునట్లు వారు జాగ్రత్తపడాలి. అప్పుడు మాత్రమే వారు వారి పిల్లలకు నేర్పించగలరు.

ఆలాగే, క్రొత్త నిబంధనలో కూడా పౌలు – “క్రీస్తు కొందరిని అపొస్తలులనుగాను, కొందరిని ప్రవక్తలనుగాను , కొందరిని సువార్తికులనుగాను, కొందరిని కాపరులనుగాను ఉపదేశకులనుగాను నియమించెను” (ఎఫెసీ 4:11–12) అని చెప్పుచున్నాడు. కాపరులు మరియు ఉపదేశకులు పరిచర్య ధర్మమును నెరవేర్చుటకు పరిశుద్ధులను సిద్ధపరుస్తారు. పిల్లల పెంపకమును గూర్చిన పరిచర్య మరియు సండే స్కూల్‌లో చిన్న పిల్లలకు ఉపదేశించు పరిచర్య మరియు శతవిధాలైన పరిచర్యలు అని అర్థము.

అంటే దీని అర్థము మరియు సారాంశము ఏమంటే, కొనియాడుటకు రాగల తరములకు నేర్పించు విధానము మూడు విషయములతో ముడిపడి ఉన్నది: 1) తల్లిదండ్రులు వారి పిల్లలకు నేర్పిస్తారు, 2) పిల్లలకు నేర్పించుటలో సంఘము తల్లిదండ్రులతో కలసి పనిచేస్తుంది. 3) పిల్లలకు నేర్పించుటకు సంఘము తల్లిదండ్రులను మరియు ఇతరులకు సహాయమందించి వారిని సిద్ధపరుస్తుంది.

నీవు చూడగలిగితే గనుక చివరన చెప్పిన దానిలో అందరు ఉన్నారని తెలిసికొంటావు. కేవలము పిల్లలకు మాత్రమే నేర్పించు సంఘము క్రమ క్రమముగా ఖాళీ అయిపోతుంది, అప్పుడు బైబిల్ బోధ అను ఆ జలాశయము నుండి ఎవరు త్రాగుటకును జీవవాక్యమును పొందుటకు దానిలో ఏమియు మిగిలి ఉండదు. ఒకప్పుడు బలమైన బైబిల్ ఉపదేశము, క్రీస్తును హెచ్చించే మరియు ఇతర ప్రాంతములలో సువార్త ప్రకటించాలనే బలమైన ధ్యేయముగా గల సంఘము, ఇప్పుడు బైబిల్‌ను నిర్లక్ష్యము చేయు, దేవుని హెచ్చించలేని సామాజిక క్రైస్తవముగా మిగిలిపోయింది.

దానినుండి కాపాడుకొనుటకును మరియు సత్యము మరియు సుబోధ అను స్వచ్ఛమైన వాటితో ఆ జలాశయములను నింపి అనేక తరములవారు త్రాగునట్లును రాబోవు తరము ఆయన కార్యములను కొనియాడునట్లు చేయుటను నేర్పించుట ధ్యేయము కావాలి. నీవు దానిలో పాలిభాగస్తుడవు కావాలని నా ఆశ, నా ప్రార్థన.

# Truth78 గురించి

**Truth78** అనేది రాబోవు తరములను గూర్చి దర్శనమును ఆధారముగా కలిగిన పరిచర్య వారు తెలిసికొనాలని, ఘనపరచాలని మరియు దేవుని తమ ఐశ్వర్యముగా చేసికొని, వారి నిరీక్షణకు క్రీస్తే ఆధారమై యుండాలని మరియు వారు దేవుని మహిమ పరచుచు నమ్మకమైన శిష్యులుగా జీవించాలనేది దీని ఆశయము.

దేవుని సంకల్పమంతయు తెలియచేసి సంఘములను మరియు గృహములను మనస్సుకు సూచనలిచ్చే, హృదయమును ఆయత్తపరచే మరియు చిత్తమును ప్రభావితము చేసే వనరులతోను శిక్షణతోను సిద్ధపరచుచు రాబోవు తరములవారి విశ్వాసమును పెంపొందించుట మా కర్తవ్యము.

## నీ సంఘమును మరియు నీ ఇంటిని సిద్ధపరచుము

సంఘమునకు మరియు గృహములకు Truth78 క్రింద తెలుపబడిన వివిధ రకముల వనరులను మరియు శిక్షణకు అవసరమైన వాటిని ఇవ్వడానికి సిద్ధముగా ఉన్నది.

## దర్శనమును తెలియచేయుట మరియు శిక్షణ నిచ్చుట

మేము బైబిల్ ననుసరించిన దర్శనములలో ఎదుగుటకు అవకాశములను కల్పించి, వాటిని ప్రోత్సహించి, రాబోవు తరములకు పరిచర్య చేయుటకు అవసరమైన, ప్రయోగాత్మకమైన విధానాలను అనేక చిన్న పుస్తకముల రూపములోను, వీడియో మరియు ఆడియో సెమినార్‌ల ద్వారాను, వ్యాసముల ద్వారాను మరియు మా దర్శనమును, మా పరిచర్య భారమును వాటి విలువలను అదే విధముగా విద్యను నేర్పించుటను గూర్చిన మా ఆలోచన మరియు మేము అనుసరించు పద్ధతులను గూర్చి ప్రత్యేకముగా వివరించు ఇతర విధములైన శిక్షణా కార్యక్రమముల ద్వారాను తెలియ చేయుచున్నాము. వీటిలో ఎక్కువ భాగము మా వెబ్‌సైట్ ద్వారా, పరిచర్య నాయకులకు, వాలంటీర్లకు మరియు Truth78 దర్శనమును, పరిచర్యను సంఘముల లోను మరియు గృహములలోను అనుసరిస్తున్న తల్లిదండ్రులకు ఉచితముగా అందిస్తున్నాము. Truth78 ఇ న్యూస్ లెటర్‌కు (**Truth78. org/enewsletter**) సభ్యులు కావడం ద్వారా ప్రతివారము జరుగు కార్యక్రమములను (నూతన వ్యాసములు, వనరులను) గూర్చి తెలిసికొనగలరు.

## పాఠ్య ప్రణాళిక

సాధారణమైన బైబిల్ సూచనలను వివరించు వ్యాసములను మేము ప్రచురిస్తాము. ఇవి పిల్లలకు, యువకులకు నేర్పించుటలో దేవుని సంకల్పమంతటిని వివరించాలనే మా ఆశయాన్ని దాని పరిధిని మరియు దాని క్రమమును ప్రతిబింబించేవిగా ఉంటాయి. ఈ వ్యాసములు మరియు రచనలు సండే స్కూల్స్, వారము మధ్యలో జరుగు బైబిల్ తరగతులు మరియు ఒకేషనల్ బైబిల్ తరగతులు మరియు వివిధ తరముల వారి అధ్యయనమునకు అనువైన పాఠ్య ప్రణాళికతో ఉంటాయి. వీటిలో ఎక్కువ భాగమును క్రైస్తవ పాఠశాలలోనూ మరియు ఇంటి వద్ద నేర్పించుటకును ఉపయోగపడతాయి. వీటిని గూర్చి మరి ఎక్కువగా **Truth78.org/curriculum-introductiom** ద్వారా తెలిసికొనవచ్చును.

## బిడ్డలను పెంచుట మరియు కుటుంబ శిష్యత్వము

తమ పిల్లలను శిష్యత్వపు క్రమశిక్షణలో పెంచుటకు తల్లిదండ్రులకు సహాయము చేయుటకుగాను మేము అనేక పుస్తకములు, విడియోలు, కుటుంబ ధ్యానమాలికలు, చిన్నపిల్లల పుస్తకములులాంటి అనేక ఉపయోగకరమైన శిక్షణా వనరులను తయారుచేసి ఉన్నాము. తరగతి గదులలో బోధించబడే పాఠ్యాంశములను కూడ మేము తల్లిదండ్రుల కొరకు సిద్ధముచేసి ఉంచాము. ఇవన్నీ కూడ పిల్లలను విశ్వాసములో పెంచేందుకు సహకరిస్తాయి. వీటిని గురించి **Truth78.org/family-overview** లో మరి ఎక్కువగా తెలుసుకోవచ్చు.

## బైబిల్ వచనములను జ్ఞాపకముంచుకొనుట (కంఠస్తము చేయుట)

మా "ఫైటర్ వర్స్‌స్" (పోరాడు వచనములు) (FighterVerses) అను బైబిల్ వచనములను కంఠస్థం చేయుట అను కార్యక్రమము, సంఘములు, కుటుంబములు, మరియు వ్యక్తులు వారి జీవిత కాలమంతా బైబిల్‌ను ప్రేమిస్తూ అందలి వచనములను జ్ఞాపకముంచు కొనునట్లు ప్రోత్సహించుటకు రూపొందించబడినది. బైబిల్ వచనములను తేలికగా జ్ఞాపక ముంచుకొనుటకు ఉద్దేశించబడి, విశ్వాస సంబంధమైన మంచి పోరాటము పోరాడుటకు సహాయపడే వచనములను జాగ్రత్తగా ఎంచుకొని రూపొందించబడినది. ఇది ముద్రణ రూపములో, **FighterVerses.com** నందు దొరుకుతుంది. మరియు స్మార్ట్ ఫోన్స్ మరియు ఇతర మొబైల్స్‌లో ఇంగ్లీషు, స్పానిష్, ఫ్రెంచ్, జర్మన్ భాషలలో పొందవచ్చును. ఇందులో క్విజ్‌లు, పాటలు మరియు భక్తికి సంబంధించినవి ఉంటాయి. అక్షరాభ్యాసము చేసిన చిన్న పిల్లలు 76 ముఖ్యమైన వచనములను జ్ఞాపకముంచు కొనగలుగునట్లు ప్రాథమిక వచనములను బొమ్మలతో ఇవ్వడమైనది. FighterVerses అధ్యయనమునకు సంబంధించి మరియు వీక్లీ డీవోషనల్ బ్లాగ్ కొరకు దయచేసి **FighterVerses.com** చూడగలరు.

Truth78 యొక్క పూర్తి సమాచారము కొరకు **Truth78.org/products** చూడవచ్చును.

## Truth78 తో కలసి పనిచేయుటకు

రాబోవు తరము వారు దేవుడు చేసిన ఆశ్చర్య కార్యములను గూర్చి విని ఆయన యందు వారు నమ్మకముంచునట్లు చేయుటకు, ఆయన త్రోవలయందు నడచునట్లు చేయుటకు, వారికి బైబిల్‌ను గూర్చి ఉపదేశించవలసిన అవసరత ప్రపంచవ్యాప్తముగా ఉన్నది. పిల్లలకు మరియు యౌవనస్థులకు బైబిల్ పరమైన ఆరోగ్యదాయకమైన వనరులను అందించుట, అదే విధముగా శిక్షణకు అవసరమైన వాటిని ఉత్తర అమెరికాలోనే కాక లోకమంతటా అందించాలనేది మా నిశ్చయత.

సాక్ష్యమును మరియు “యెహోవా చేసిన ఆశ్చర్య కార్యములను” గూర్చి రానున్న తరములవారు విని ఆయనయందు వారు నిరీక్షణ/ఆశ కలిగి యుండునట్లు, వాటిని ప్రచురము చేయుటకు నీవును సహాయపడగలవా?

## ప్రార్థించు

దేవునికి ధైర్యముగా విన్నవించుటకు నీవు మాతో కూడా చేరెదవా?

- దేవుని వాక్యమును ఒక తరము వారు మరొక తరము వారికి ప్రచురపరచునట్లును, మరియు ఈ తరమునకు చెందినవారముగా మేము రానున్న తరమువారికి ప్రకటించే మా బాధ్యతను నమ్మకముగా నెరవేర్చుటకును అవసరమైన కృపను అనుగ్రహించుమని ప్రార్థించు.
- క్రొత్త యజమాని తన కొత్త పని కొరకు ఎక్కువగా వారిని పంపించునట్లును, ఆయన చిత్తమంతయు నెరవేర్చుటకును అవసరమైన వాటిని అనుగ్రహించుమనియు మరియు నాగలి మీద నుండి మన చేతులను ఆయన పని పూర్తి అయ్యేంతవరకు తీయకుండు లాగునను ప్రార్థించు.
- రానున్న తరమువారు యేసును తమ రక్షకునిగాను మరియు నిత్య మహిమకు ఆధారముగాను తెలిసికొనునట్లు ప్రార్థించు.
- మనము అందించుచున్న వనరుల ద్వారా మరి ఎక్కువమంది వ్యక్తులు , సంఘములు మరియు పాఠశాలలు మేలు పొందునట్లు ప్రార్థించు.
- అనువాదము చేయు బృందముల ఎడతెగని ప్రయత్నముల కొరకును మరియు నూతన అనువాదకుల కొరకును ప్రార్థించు, తద్వారా ప్రపంచ వ్యాప్తముగా ఉన్న పిల్లలు వారి మాతృ భాషలలో ఈ వనరులను పొందగలరు.
- ప్రపంచములోని కోట్లాదిమంది విస్తారమైన కోత కోయుటకు వీలుగా ప్రార్థించి మరియు గుప్పిలి విప్పే భాగస్వాములను హెచ్చించుమని దేవునికి ప్రార్థించు.
- తరువాతి తరము వారికి నేర్పించాలనే ఆసక్తి కలిగిన వ్యక్తుల, సంఘముల మరియు క్రైస్తవ విద్యను బోధించు. వారందరు కలసి పనిచేయుటకు వీలు కల్పించుమని ప్రార్థించు.

## ఇయ్యుడి

మా బడ్జెట్‌లో 70% వరకు మా వనరుల అమ్మకము ద్వారానే సమకూరు చున్నది. మిగిలిన 30% దేవుని ప్రేరణ వలన మాకు ఆర్థిక సహాయము చేయు భాగస్వాముల ద్వారా సమకూడుతున్నది. ఈ విధానము మా పరిచర్య యొక్క ప్రభావమును పెంచుటకు మాతో కలసి పనిచేసే వారికి అవకాశమును కల్పిస్తూనే, సంఘ పరిచర్య చేయాలనే మా నిబద్ధతను నెరవేర్చుటకు వీలు కల్పిస్తున్నది. ద్రవ్య సంబంధమైన బహుమానములు మా దర్శనమును విస్తృతపరచి, శిష్యులనుగా చేయుటకు (నేర్పించుటకు) శిక్షణకు అవసరమైన వనరులను సిద్ధపరచుటకు, సంఘములో మరియు గృహములలో పని చేయు నాయకులను, తల్లిదండ్రులను బలపరచు సామర్థ్యమును కలుగజేయగలవు. అంతేకాక తక్కువ వనరులు కలిగియున్న ఉత్తర అమెరికాలోనూ మరియు ప్రపంచమంతటా ఉన్న సహోదరులకు మరియు సహోదరీలకు వనరులను అందించు శక్తిని కలుగజేయగలదు.

ఈ మా ప్రయత్నములో మీరు కూడా భాగస్వాములు కావాలని మిమ్మును ఆహ్వానిస్తున్నాము. “Truth78” అను ఈ సంస్థ (501) (C) (3) క్రింద లాభరహిత సంస్థ. మీరు అందించు విరాళములకు టాక్స్ మినహాయింపు కలదు. ఇచ్చుటను గూర్చి మీరు **Truth78.org/donate** ద్వారా ఎక్కువగా తెలిసికోవచ్చును.

**ట్రెయినింగ్ మెటీరియల్ మరియు శిక్షణా వనరులను గురించిన**
**మరింత సమాచారము కొరకు**
**ఈ క్రింది అడ్రసులో సంప్రదించండి:**

Truth78.org
info @Truth78.org
877.400.1414
@Truth78org

మీ గృహంలో, సంఘంలో పెరుగుతున్న పిల్లలు
క్రీస్తుపై నమ్మకం ఉంచాలన్న **భారం** మీకు ఉన్నదా?

రక్షణార్థమైన విశ్వాసానికి వారిని నడిపించడానికి
**సరియైన పనులు** చేస్తున్నానా? అనే ప్రశ్నలు నీలో ఉన్నాయా?

రాబోవు తరానికి బోధించి, మార్గదర్శకత్వం చేసే ప్రయత్నాల్లో
**నిస్పృహ చెంది** చాలించుకున్నావా?

"ఆసక్తి విషయములో మాంద్యులుగా ఉండకుడి", "ఆత్మలో తీవ్రత కలిగి ప్రభువును సేవించుడి" అని పౌలు కోరాడు. రాబోవు తరాల వారిని శిష్యత్వపు బాటలో నడిపించడంలో తల్లిదండ్రులు, అధ్యాపకులు, సంఘ నాయకులు అవసరం. అయితే ఈ ఆసక్తి ఎక్కడనుండి వస్తుంది? అనుదినం ఇలాంటి ఆసక్తి ఏ విధంగా బయలుపడుతుంది?

ఆసక్తి అనే ఈ పుస్తకంలో అనేక సంవత్సరాలు సంఘకాపరిగా పనిచేసిన Truth78 ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డేవిడ్ మైఖేల్ దేవుని పట్ల, ఆయన మహిమ పట్ల ఉన్న ఆత్మనివేశంలో పుట్టిన ఆత్మ తీవ్రత, శ్రద్ధను వర్ణించాడు. రాబోయే తరానికి శిష్యత్వ శిక్షణ కోసం దర్శనాన్నీ, నిర్మాణాన్నీ సూచించగలిగే ఏడు పద్ధతులను చూపుతున్నారు. ఆ విధంగా వారు తమ నిరీక్షణను దేవునికై నిలుపుకోగలుగుతారు (కీర్తనలు 78:1–8).

Truth:78
Truth78. org/zealous

ISBN 978-1-952783-64-7